ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఇరవై రెండవ రోజు)

మంగళవారము, 29 మార్చి, 1994

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్కిక్ల్):– ప్రెస్ లేదు సార్····

శ్రీ పి· నాగేశ్వరరావు:– బోసి పోయినట్లు వుంది సార్·····

మిస్టర్ స్పీకర్:– లేకుంటె ఏమి చేస్తాము· అందరిని · రమ్మని కోరుతున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):– ప్రెస్‌కు ఏదో ఆవేదన కలిగి వుంటుంది సార్···· మేము ఇద్దరమూ కోరుకునేది ప్రెస్ వుండాలని····

మిస్టర్ స్పీకర్:– అందరూ వుండాలని కోరుకుంటున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– విమర్శించుకున్నా డెమోక్రటిక్ సిస్టమ్‌లో ఒక పద్ధతిగా మనం వున్నాం· అందుకని అవి అన్ని రిఫ్లెక్ట్ కావాలని కోరుకుంటున్నాను· మా మాటనూ మీ మాటలన్ని బయటకు చెప్పేది ప్రెస్సే కదా···· వారి కొలీగ్ ఒకాయన ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడని – ఉదయం విలేకరి – కమీషన్ రిపోర్ట్ బాగా లేదని అభిప్రాయం· అందుకు రిసెంటుమెంటుగా ఆబ్సెంట్ అయ్యారు· మా ఫ్రెండ్స్ ఏమో బాయికాట్ చేశారు· (తెలుగు దేశం గౌరవ సభ్యులు కూడా సభకు హాజరు కాలేదు)·

మిస్టర్ స్పీకర్:– 'తెలిసిన వారికి అధికంగా చాయవద్దని పల్లెటూరు వారు అనేది·'

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ వి. నాగేశ్వరరావు:– క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఛైర్ మాకు అవకాశం యిస్తే మేము డెమోక్రటిక్ ప్రాసెస్‌లో చెబుతాము.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):– గతంలో కూడా ప్రెస్‌వారు బాయికాట్ చేశారు. ఏమిటంటే, ఒక ముఖ్యమైన యిబ్బందికరమైన పరిస్థితులు వారికి ఎదురు అయినప్పుడు బాయికాట్ చేయడం జరిగింది. అప్పుడు ఛైర్ చొరవతీసుకున్నారు. పాలకపక్షం చొరవ తీసుకుంది. వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ యిచ్చారు. వారు కార్యక్రమాలకు హాజరు అయ్యేటట్లు చూశారు. మీ ద్వారా కోరుతున్నాను; కాస్తవారి సమస్యలు ఏమిటో తెలుసుకుని, మీరు చేయగలిగిన న్యాయమైన హామీలు యిచ్చి యీ సభా కార్యక్రమానికి హాజరయ్యేటట్లు మాడాలి వారు రాకుండా, ఏ కార్యక్రమం నిర్వహించినా ఏమి ప్రయోజనం, తప్పకుండా ప్రయత్నించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ప్రెస్సు వారు ఇదివరకు కూడా బాయికాట్ చేశారు. దానిమీద స్పీకరుగారు చొరవ తీసుకుని, ప్రభుత్వం కూడా చొరవ తీసుకుని పిలవడం జరిగింది. మునం జరిపే సమావేశాలు ఏవీ అయితే వున్నాయో, అవీ ప్రజలకు అర్థం కావలసిన అవసరం వున్నది. ప్రజలకు తెలియాలంటే, ప్రెస్, మీడియా వుండాలి. యీ మీడియా లేకుంటి ఉపయోగం వుండదు. అందుకని, దయచేసి యిప్పటికైనా వారిని పిలవాలి.

మిస్టర్ స్పీకర్.– నిజమే ప్రెస్‌ను పిలవాలి. నేను ఏమి చేయాలి?

శ్రీ కె. సాయిరెడ్డి (మంజూరాబాద్).– అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్:– ఎందుకు మీకు? ప్రెస్ రాలేదు ఇవాళ – అయితే.....

శ్రీ కె. సాయిరెడ్డి:– వారు వుండాలి, తృప్తిగా వుండాలి, అట్లా అయితేనే ప్రజలకు సేవ చేస్తున్నాము; మూడు రోజుల ముందు వారు అల్టిమేటమ్ యిచ్చారు – 'We are going to boycot the Question-Hour in the Assembly on 29th March, 1994.' అని. సమాచారశాఖమంత్రిగారు, హోంమినిస్టరుగారు, గానీ స్పందించి వారిని పిల్చుకుని మాట్లాడితే అయిపోతుంది కదా? యింత పొద్దున మనం అందరం కూడా – మీడియా లేకపోతే ఎట్లా సార్? తమరు ఏడ్నైనా చొరవతీసుకుని చేయాలి. ప్రభుత్వానికి ఇంటరెస్టు లేనప్పుడు, స్పీకరుగారు ఇంటరెస్టు వుంటే మాట్లాడ వచ్చు. 5 నిమిషాలు మాట్లాడినా, పేర్లు కూడా ప్రెస్‌లో రాకుండా ఉంటుంది. ఎవరు సార్ వ్యాసేది? తమరు స్పందించి వారు వచ్చేటట్లు చేయండి సార్?....

మిస్టర్ స్పీకర్:– చెప్పిన తరువాత మళ్ళీ మాట్లాడితే ఎట్లా చెప్పాలి? నథింగ్ టు బి సెడ్.

శ్రీ కె· రోశయ్య (చీరాల):– సారీ, నేను, బెంచీలన్ని ఖాళీగా వుంటె, నిన్న సాంస్కృతిక కార్యక్రమాలకు వారు కూడా హాజరై బహుశ: అలసిపోయి తెల్లారేవరకు లేవలేదో ఏమో అనుకున్నాను· నాగేశ్వరరావుగారు చెప్పినదాన్నిబట్టి, వేరే కారణం వున్నది అరేబుకని వెళ్ళారని చెప్పారు· క్వశ్చన్ అవర్ ప్రారంభించడానికి ఐదు నిముషాలు అయిన తరుణంలో గవర్నమెంట్ వైపునుంచి పిలిపించేది గాని, చెప్పేది గాని ఎటువంటి పరిస్థితి లేదు· వారు చెప్పుతున్నటువంటి మాట నిజం· దాని గురించి చర్చకు యిది సమయం కూడా కాదు· ప్రజాప్రతినిధులుగా మనకు మామూలుగా ప్రజలకు తెలియబరిచే సాధనాలు వున్నాయి· పెన్‌కూడా ఇంపార్టెంటు రోలు కలిగివున్నది· అంతేకాకుండా యితర మీడియా కూడా వున్నది· ఎలక్ట్రానిక్ మీడియా వున్నది· Let us continue our business. వారి యిస్యూకు సంబంధించినంతవరకు సెపరేట్‌గా ఆలోచిస్తాము·

శ్రీ ఎం· ఓంకార్ నర్సంపేట):– న్యాయంగా వుండదు అండి····

మిస్టర్ స్పీకర్:– ఓంకార్‌గారు నేను ఎట్లా చెపాలి?· ·

శ్రీ ఎం· ఓంకార్:– ఏదో రకంగా మాట్లాడితే సంతృప్తిపరచే విధంగా వుండాలి· పొలిటికల్ కారణాలు వేరే సంగతి····

శ్రీ కె· రోశయ్య:– ఓంకార్‌గారు అనడంలో – యిప్పుడు మీరు రేజ్ చేస్తే ఎట్లా? నిన్న మీలాంటివారు పెద్దలు అని వుండవచ్చు కదా? నిన్న మీకు ఎందుకు అనిపించలేదు·

శ్రీ ఎం· ఓంకార్:- ఆ పొరపాటు మా వైపునుంచి జరిగింది·

శ్రీ కె· రోశయ్య:– అందరి వైపునుంచి జరిగింది·

మిస్టర్ స్పీకర్:– యిట్ యీజ్ బెటర్ టు బ్రై····

ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు

సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌వద్ద స్థలం

244–

*9427– శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి (బాల్కొండ):– యువజన సంక్షేమం, క్రీడలు, స్వయం ఉపాధికల్పనా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సికిందరాబాద్, పెరేడ్ గ్రౌండ్స్ సమీపంలో ఒక స్పోర్ట్స్ స్థలం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా;

(ఆ) క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కేంద్రాలలో పలు మినీ స్థలాలను ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, వర్తమాన ఆర్థిక సంవత్సరంలో వాటికోసం కేటాయించిన నిధుల పరిమాణమెంత; క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తీసుకున్న చర్యలేవి?

క్రీడలు, యువజన సంక్షేమం, స్వయం ఉపాధి శాఖమంత్రి (డి. ప్రసాద రావు):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ. అన్ని జిల్లా ప్రధాన కార్యస్థానాల్లోను క్రీడల సముదాయాలను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

(ఇ) వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి రూ. 1.60 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. క్రీడాకారులకు మంచి సౌకర్యాలను సమకూర్చడానికి సికింద్రాబాదులోని జింఖానా గ్రౌండ్సులో సింథటిక్ ట్రాక్ సౌకర్యాలను ఏర్పాటు చేయడమవుతుంది. లాల్ బహదూర్ స్టేడియం సముదాయంలోని ఫుట్‌బాల్ స్టేడియంలో హాకీ కోసం ఆస్ట్రోటర్ఫ్‌ను వేయడమవుతుంది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయ స్థాయిలోను పాల్గొనే క్రీడాకారులకు ప్రయాణభత్యం, కరువు భత్యాలను ఆంధ్రప్రదేశ్ క్రీడల సంస్థ భరిస్తున్నది. క్రీడాకారులకు మంచి శిక్షణా సౌకర్యాలు వుండే రీతిగా వారికి అవసరమయ్యే సాధన సామాగ్రిని సరఫరా చేయడమవుతున్నది.

8.40 ఉ. Sri K.R. Suresh Reddy:- Mr. Speaker, Sir, I would appreciate the Hon'ble Minister's stand that he has proposed to construct sports complexes in all the district headquarters. But, he has not mentioned the budgetary allocation for all the sports complexes. To take up the construction of the sports complexes in the district headquarters has the Government identified and obtained the required infrastructure in the form of land and other things from the district administration? If so, can he say or give us the details of the quantum of funds the Hon'ble Minister provided to take up the infrastructure? Is it a fact that, in order to encourage sports in the rural areas, the Government announced the scheme of providig sports equipment to recognised youth clubs? In case they want to provide equipment to the youth in the rural areas I would like to say that the delivery of this equipment takes a very long time. To overcome the hindrance in this respect, will the Government expediate the process of providing the equipment? The most important factor is that sports till today has remained one sided affair. The Government has announced that it is making all out efforts to encourage sports in the rural areas. We have seen that sports have been treated as an extra curricular activity. ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా స్పోర్ట్స్‌ను ఎంకరేజ్ చేయడానికి Sports has always been treated as an

extra curricular activity. అది గాకుండా స్పోర్ట్సును ఒక సబ్జెక్ట్‌గా అంటే ఏ విధంగా మ్యాత్స్, సైన్సులకు విద్యార్థులకు మార్కులు ఇస్తారో ఆ విధంగా స్పోర్ట్సును కూడా ఒక సబ్జెక్ట్‌గా చేస్తే It will create more enthusiasm and keen interest among the sportsmen and finally జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకువస్తున్న క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తున్నాం అనే మాట మంత్రిగారు చెప్పారు· అయితే మన రాష్ట్రంనుంచి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకువచ్చిన క్రీడాకారులకు ప్రత్యేకంగా ఏదయినా ఫెసిలిటీస్ క్రియేట్ చేయడానికి వర్యలు తీసుకున్నారా? ముఖ్యంగా నా మిత్రుడు, నా క్లాస్‌మేట్ అయిన అజహరుద్దీన్ క్రికెట్ ఆటలో ఈ రాష్ట్రానికి చాలా పేరు తీసుకువచ్చారు· అలాంటి మహమ్మద్ అజహరుద్దీన్‌కు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఏమయినా అనౌన్స్ చేస్తుందా?

Sri M. Narasimha Reddy (Shyampet):- The Hon'ble Minister has announced a house site to Mohammed Azaruddin.

Sri K.R. Suresh Reddy:- That is not all, Sir.

Mr. Speaker:- You are taking a lot of time to put question.

Sri K.R. Suresh Reddy:- Sir, I will just sum up.

Mr. Speaker:- Why do you take such long time to put question? You must maintain time also.

Sri K.R. Suresh Reddy:- Just to elaborate the question.

శ్రీ డి: ప్రసాదరావు (నర్సన్నపేట):- ఎంట్రెర్ డిపార్ట్‌మెంట్ యాక్టివిటీ అంతా వచ్చే విధంగా సభ్యులు ప్రశ్న అడిగారు: అయినప్పటికి నా దగ్గర వున్న సమాచారం అంతా వారికి ఇవ్వడం జరుగుతుంది· అంతర్జాతీయ స్థాయిలో అత్యంత పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన అజహరుద్దీన్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమి చేస్తున్నదని సభ్యులు అడిగారు· మొన్ననే ఫిబ్రవరి నెలలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫునుంచి ఒక లక్ష రూపాయలు అవార్డును ప్రజంట్ చేయడం జరిగింది· అదే గాకుండా ఒక గృహ నివేశన స్థలాన్ని యివ్వాలని హైదరాబాద్ కలెక్టర్‌కు, కమీషనర్‌కు పరిశీలించమని చెప్పడం జరిగింది· ఆ స్థలాన్ని యివ్వడానికి ప్రభుత్వం సుముఖంగా వున్నట్లు తెలియచేయడానికి నేను సంతోషిస్తున్నాను· అలాగనే ఈ సంవత్సరం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కోసం అని శాఖలో రూ· 1 కోటి 60 లక్షలు పెట్టుకోవడం జరిగింది· అది వేరు, వేరు జీల్లాల్లో ఒక పర్‌పస్ కోసం అని మెన్షన్ చేయడం జరిగింది· ఇప్పుడు మనం స్టేట్ మొత్తం మీద ప్రొవైడ్ చేస్తున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కూడా మనకు ప్రపోర్షనేట్‌గా ఆ స్కీమ్‌ను బట్టి, ఆ ప్రాజెక్టు వాల్యూను బట్టి, క్యాటగరీనిబట్టి కొంత మొత్తం వస్తుంది· దానికోసం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు వెళ్ళిన ప్రపోజల్స్‌కు వాళ్ళు రిలీజ్ చేసిన మొత్తంకు గాకుండా ప్రపోర్షనేట్‌గా మనం రిలీజ్ చేయవలసిన మొత్తానికి ప్రతి సంవత్సరం ఒక జీల్లాకు, ఒక పర్‌పస్‌కు కొంత మొత్తాన్ని మనం ఎలకేట్ చేయడం జరిగింది· ఇది చదవాలంటే చాలా సమయం తీసుకుంటుంది· ఆ వివరాలను తరువాత సభ్యునికి పంపడం జరుగుతుంది· ఇదే గాకుండా మెరుగైన

సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఎస్.వి.డి.ఏ. అనే కొత్త ప్రాజెక్టును ఏర్పాటుచేయడం జరిగింది. ఇప్పుడు రాష్ట్రంలో మూడు స్థలాలను ఎంపిక చేసి నాలుగవ స్థలమును కూడా ప్రపోజల్స్ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. స్పెషల్ ప్రాజెక్టు డెవలప్‌మెంట్ ఏరియా అనే ఈ పథకం ఒక ప్రాంతంలో, ఒక కేంద్రంలో కొన్ని డిసిప్లిన్స్‌ను తీసుకుని ప్రత్యేకమైన శిక్షణ, మెరుగైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మంచి కోడ్‌ను ఏర్పాటుచేసి తర్వాత యిచ్చాలనేదే ఈ పథకం తాలూకు లక్ష్యం. దీనిలో రూ. 50 లక్షలు కేంద్ర ప్రభుత్వం, ఇంకో రూ. 50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా ఈ పథకం వున్నది. ఈ పథకానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మూడు సెంటర్స్‌లో ఈ కార్యక్రమం కోసం నిధులు రిలీజ్ చేయడమే గాకుండా ప్రాథమికంగా కావలసిన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇరుకో కేంద్రానికి ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. మొన్ననే కేంద్ర మంత్రి వచ్చినప్పుడు దీనికోసం అంగీకారం కూడా తెల్పడం జరిగింది.

శ్రీ పి. వెంకట్రావు (నూజివీడు):– మనం క్రీడలలో బాగా వెనుకబడి వున్నామని ప్రభుత్వం ఇచ్చే రూ. 1 కోటి లేక రూ. 2 కోట్లతో ఈ రాష్ట్రంలో బాగుచేసే దానికి అవకాశం లేదు. రెండున్నర సంవత్సరాల నాడు మాకు ఇండోర్ స్టేడియంకు ఫౌండేషన్ వేస్తే వేసిన రాయి అక్కడనే వున్నది. ప్రభుత్వం ఇచ్చే రూ. 2 కోట్లతోనో, రూ. 3 కోట్లతోనో మనం డెవలప్ చయేడం సాధ్యం అయ్యే పని కాదు. రాష్ట్రంలో వుండే పారిశ్రామికవేత్తలను ఉపయోగించుకుని ఏ జిల్లాకు ఆ జిల్లాలు వాళ్ళతో ఎడాప్ట్ చేయించుకుని, గ్రామాలలోను, తాలూకాలలోను, మండలాలలోను చిన్న, చిన్న స్టేడియంలు కట్టే దానికి ప్రయత్నం చేయాలి. హైదరాబాద్ లాంటిచోట్ల స్టేడియంలో పెద్దపెద్ద ఫ్లడ్‌లైట్స్ వేస్తే గేమ్స్ అభివృద్ధి కావడానికి అవకాశం లేదు. కాబట్టి బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి పారిశ్రామిక వేత్తలను ఉపయోగించుకొని అక్కడ స్టేడియంలు కట్టే దానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి. ప్రసాదరావు (నరసన్నపేట):– అధ్యక్షా, సభ్యులు చెప్పిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. అందుచేతనే కేంద్ర మంత్రి మొన్న ఆంధ్రప్రదేశ్‌ను విజిట్ చేసినప్పుడు కనిఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అనే అసోసియేషన్‌గా కూర్చుని పారిశ్రామిక వేత్తలు అందరిని సమావేశపరచి వాళ్ళ తాలూకు సహకారాన్ని ఆర్థించడం జరిగింది. వారితో నెగోషియేషన్ మన టాప్ అఫీషియల్స్ జరుపుతున్నారు. వారి సహకారం తీసుకోవడం జరుగుతుంది. ఎవ్వరయినా పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చినట్లయితే సభ్యులు ప్రభుత్వానికి, డిపార్ట్‌మెంట్‌కు తెలియచేసినట్లయితే తప్పకుండా వారి సహకారం తీసుకోడానికి అవసరమయిన నెగోషియేషన్స్ జరుపుతామని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఒక్కటే యాక్టివిటీని ప్రమోట్ చేయడం అనేది కష్టం. రూ. 1 కోటి, 2 కోటి అక్కడే కాదు. రూ. 10 కోట్లు పెట్టినప్పటికీ కూడా ప్రజలనుంచి, ఇతర సంస్థలనుంచి సహకారం అందిస్తే తప్ప ఈ యాక్టివిటీని ప్రమోట్ చేయలేమని ప్రభుత్వం పదే పదే చెబుతున్నది. ఆ దిశగా ఇతర ప్రయత్నాలు కూడా జరుగుతూవున్నవి.

శ్రీ మహ్మద్‌జానీ (గుంటూరు):– అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ఎస్·పి·డి·ఎ· సెంటర్స్ ఆంధ్ర రాష్ట్రంలో మూడు చోట్ల పని చేస్తున్నాయని చెప్పారు· నాలుగవ సెంటర్ విషయంలో కేంద్రానికి ప్రతిపాదనలు పంపించామని అన్నారు· ఈ మూడు సెంటర్స్ ఎక్కడ వున్నాయి? నాలుగవ ప్రపోజల్ ఏ పట్టణంలో కావాలని ప్రతిపాదించారు? నేను ప్రత్యేకంగా క్రీడల మంత్రిగారికి ఉత్తరం వ్రాసాను· గుంటూరు స్టేడియం చాలా పెద్దది· లాల్‌బహదూర్ స్టేడియం తరువాత గుంటూరు స్టేడియం అటులకు అనువైనది· అక్కడ ఎస్·పి·డి·ఎ· సెంటర్ పెడితే ఆ ప్రాంతంలో వుండే క్రీడాకారులకు తర్ఫీదు యివ్వడానికి వీలు వుంటుందనే విషయం ఉత్తరం వ్రాసాను· ఆ ప్రపోజల్ అంగీకరించారా?

శ్రీ డి· ప్రసాదరావు:– ఎస్·పి·డి·ఎ· సెంటర్స్ మూడు పట్టణాలలో ఏలూరు, కర్నూలు, నిజామాబాద్‌లలో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది· శ్రీకాకుళంలో పెట్టడానికి మొన్ననే మంత్రిగారు వచ్చినప్పుడు వివరాలు ఇస్తే వారు అందకు అంగీకరించడం జరిగింది· ఈ ప్రాజెక్టు క్రింద సెలెక్ట్ చేసేప్పుడు రాష్ట్ర ప్రభుత్వం రూ· 50 లక్షలు ఖరీదు చేసే ఇతర ఫెసిలిటీస్ చూపించనప్పుడు మిగతా రూ· 50 లక్షలు కేంద్ర ప్రభుత్వం ప్రతి సెంటర్ కోసం కేటాయింపు చేస్తుంది· సభ్యులు వ్రాసిన ఉత్తరం నా నోటీసుకు రాలేదు· నేను తెలుసుకుంటాను· ఇంకొక కేంద్రం యివ్వడానికి అవకాశం వుంటే దానిని ప్రయారిటీలోకి తీసుకుని చేస్తాము·

శ్రీ జె· రత్నాకరరావు (బుగ్గారం):– అధ్యక్షా, కరీంనగర్‌లో నాలుగు సంవత్సరాల క్రితం అప్పుడు ఉన్న క్రీడల మంత్రి హనుమంతరావుగారు స్టేడియం శంకుస్థాపన చేశారు· దాని తరువాత ఫౌండేషన్ లేకపోతే, తమరు, మేము అందరం ఒక లక్ష రూపాయలు స్టేడియం కొరకు ఇచ్చాము· కనీసం ఈ సంవత్సరం అయినా ప్రభుత్వ పరంగా కరీంనగర్‌లో స్టేడియం ఏర్పాటుకు కొంత డబ్బు ఎలాట్‌చేసిందా, లేదా? 8·50

శ్రీ డి· ప్రసాదరావు:– కరీంనగర్‌లో స్టేడియం కోసం రూ· 10 లక్షలు లోను అడిగారు· లోను ఫార్వేడ్ చేశాము· ఎమౌంట్ రిలీజ్ చేయడం జరిగింది·

శ్రీమతి పి· శమంతకమణి:– అనంతపురం జిల్లాలో హిందూపురంలో ఇండోర్ స్టేడియం అర్ధాంతరంగా నిలిపి వేయడం వాస్తవమా? ఈ సంవత్సరం దానిని పూర్తి చేయడం జరుగుతుందా?

శ్రీ డి· ప్రసాదరావు:– అర్ధాంతరంగా నిలిపి వేసినది నా దృష్టికి రాలేదు· సభ్యులు అడిగినది తప్పనిసరిగా తెలుసుకుని తగిన సమాచారం సభ్యులకు పంపించడం జరుగుతుంది·

శ్రీ కె·ఆర్· సురేష్‌రెడ్డి:– మన రాష్ట్రంలో ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతంలో యూత్ క్లబ్స్ ఎంకరేజ్ చేయడానికి మినీ జిమ్స్ రాష్ట్ర ప్రభుత్వం ఫార్వేడ్ చేస్తుందా? చేస్తే ఇంతవరకు ఎన్ని చేశారు? దాని వెల ఎంత? దాని ఎలిజిబిలిటీ ఏమిటి?

శ్రీ డి. ప్రసాదరావు:– యూత్ క్లబ్స్ మినీ జిమ్స్ ఎంకరేజ్ చేయడం అంటే పరిమిత మైన ఎక్విప్‌మెంట్స్ ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:– యూత్ క్లబ్స్ కొరకు రూ. 14 వేలు ఇచ్చారు. ప్రొపోజర్ వుండి యూత్ క్లబ్ ఫండ్స్ వుంటే ఇస్తారు.

శ్రీ డి. ప్రసాదరావు:– ఇంకా కొన్ని క్లబ్స్‌ను ఐడింటిఫై చేసి ఈ సంవత్సరం ఎక్విప్‌మెంట్‌తో బాటు ఇస్తాము.

Mr. Speaker:– Q.No. 245 (9467) is postponed.

నరసన్నపేట గ్రామంలో కల్తీకల్లు సరఫరా

246–

*9559– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), డి.చినమల్లయ్య (ఇందుర్తి), సి.విఠల్‌రెడ్డి (నర్సాపూర్), మహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్):– ఆబ్కారీ, మద్య నిషేధశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లా, ఇంటిమిట్ట మండలం, నరసన్నపేట గ్రామంలో, కల్తీకల్లు త్రాగిన కారణంగా 50 మంది అనారోగ్యంపాలైన విషయం వాస్తవమేనా;

(ఆ) అందుకు బాధ్యులైనవారిపై తీసుకున్న చర్య ఏమి?

ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి):– (అ) కాదండీ. ప్రకాశం జిల్లాలో, నరసన్నపేట అనే ఊరుగాని, ఒంటిమిట్ట అనే మండలంగాని లేదండీ. ఒంటిమిట్ట మండలం కడపజిల్లాలో ఉంది. సదరు ఒంటిమిట్ట మండలంలో, నరసన్నగారి పల్లి అనే ఊరు వుంది. నరసన్నపేటకాదు. కడప జిల్లా, ఒంటిమిట్ట మండలంలోని నరసన్నగారిపల్లి గ్రామంలో దాదాపు 40 మంది వ్యక్తులు కల్లు సేవించగా, వారిలో 15 మంది వ్యక్తులు అనారోగ్యానికి గురి అయినట్లు నివేదించడమయింది.

(ఆ) కల్లును అనధీకృతంగా అమ్మిన శ్రీ మాలకృష్ణ నాయక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి, కడప జిల్లా, ఒంటిమిట్ట రేంజిలో నెం. 27/93–94 నేరంలో ఒక కేసు నమోదు చేయడమయింది. నిందితుడిని జుడీషియల్ కస్టడీకి రిమాండు చేయడమయింది. తమ కర్తవ్యాలను ఉపేక్షించినందుకుగాను, ఒంటిమిట్ట రేంజిలోని సంబంధిత ఆబ్కారీ సబ్–ఇన్‌స్పెక్టరును, హెడ్ కానిస్టేబులును సస్పెన్షనులో ఉంచడమయింది. గంగాపురం గ్రామం సేల్సుమన్ శ్రీ కె. వెంకట నారాయణను, ఈ కేసులో ప్రమేయం కలిగివున్న శ్రీ గోగు వెంకట సుబ్బయ్య, శ్రీ జి. బాబురావు, శ్రీ జి. పెంచలయ్యను, ఎన్‌సెన్స్‌దారు శ్రీ వి. వెంకట సుబ్బయ్యను అరెస్టుచేసి, వారిని జుడిషియలు కస్టడీకి పంపడమయింది.

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, అనధీకృతంగా అమ్మిన వారిని అరెస్ట్ చేశారు అంటే ఫరవాలేదు· కానీ కారణం లేకుండా అధీకృతంగా అమ్ముతున్న వారిని నలుగురు లేక అయిదు మందిని అరెస్టు చేసి కేసు పెట్టినట్లు చెబుతున్నారు· దానికి గల కారణాలు ఏమిటి?

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):– నరసన్నగారిపల్లిలో సంఘటన జరిగింది· అక్కడ కల్లు దుకాణం లేదు· దానిని ఒరిజినల్‌గా లీజుకు తీసుకున్న వాళ్లు అంటే టి·ఎఫ్·టి· వాళ్లు చలపతిరావు, వెంకట సుబ్బయ్యగార్లు· వెంకట సుబ్బయ్యగారిని అరెస్ట్ చేయడం జరిగింది· చలపతిరావును అరెస్ట్ చేయలేదు· బాబురావు, జి· వెంకట సుబ్బయ్య సబ్ లీజుకు తీసుకున్నారు· వారిని అరెస్ట్ చేయడం జరిగింది· కల్లును అమ్మినవారిని అరెస్ట్ చేయడం జరిగింది – 37–ఎ పీనల్ సెక్షన్ క్రింద – ఇది పెద్ద సెక్షన్· కొత్తగా అమెండ్‌మెంట్ యాక్ట్ పెట్టాము· అరెస్ట్ చేయడం జరిగింది· వారికి బెయిల్ వచ్చింది· Except one man who is a licence holder and who is not arrested so far, the others are arrested. We are searching for that man.

శ్రీ డి· చినమల్లయ్య:– లీజు, సబ్ లీజు ఇందులో ఏ విధంగా అనువర్తింపచేస్తున్నారు? లీజు, సబ్ లీజు అనేది ఎక్సైజ్‌లో వుండడానికి అస్కారం లేదు· ఎవరయితే కల్లు గీస్తారో వారు అమ్ముకుంటారు· అనవసరంగా అనధీకృతంగా అమ్మిన వాడు నేరస్థుడు అవుతాడు· లీజు, సబ్ లీజు అనే వివరణ ఏ విధంగా గుర్తించగలిగారు? కల్లు పోసిన దగ్గర కల్లే అయిందా, లేక అమ్మిన దగ్గర కల్లే అయిందా? విచక్షణ ఏ విధంగా చేస్తారో సెలవిస్తారా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, కల్లు అమ్మిన వారి స్టేట్‌మెంట్ ఆధారం చేసుకుని చలపతిరావు, వెంకట సుబ్బయ్యలకు టి·ఎఫ్·టి· లైసెన్సులు వున్నాయి· ఆ లైసెన్సులు ద్వారా వారు సబ్ లీజుకు ఇచ్చారు· వాళ్లు అమ్ముతున్నారు· ఇది కల్లే కల్లు, అనాథర్మైడ్‌గా అమ్ముతున్నారనే విషయం అమ్ముతున్న వారి స్టేట్‌మెంట్ ఆధారం చేసుకుని కేసు రిజిస్టర్ చేయడం జరిగింది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– మంత్రిగారు మమ్మల్ని కరెక్ట్ చేసినందుకు ధన్యవాదాలు· 9·00 ప్రకాశం జిల్లా అని మేము ప్రశ్నలో అడిగాము· కడప జిల్లా అన్నారు· 15 మంది కల్లు ఉ· త్యాగిన వారు అస్వస్థులయినారు· దీనికి కారణం ఏమిటి? జవాబులో ఎక్కడా కూడా ఏ కల్లు త్యాగారు, కల్తీ కల్లు త్యాగారా, మంచి కల్లు త్యాగి అస్వస్థులైనారా అన్నది లేదు· క్లోరో హైడ్రేట్ త్యాగారా? ఏం త్యాగారు? దీనికి ఏ రెమిడీ తీసుకుంటున్నారు? లైసెన్సులు క్యాన్సిల్ చేసినట్లు ఎక్కడా లేదు· చేశారా లేదా?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– లైసెన్సులు క్యాన్సిల్ చెయ్యడం జరిగింది· అడల్టెరేటెడ్ డ్రింక్ అనే నిర్ణయానికి వచ్చిన తరువాత ఈ కేసులు బుక్ చేశాము· శేకరాతిపల్లి అనే

గ్రామంలో టి.ఎఫ్.టి. లైసెన్సులు ఎవరికైతే ఉన్నాయో, వారి లైసెన్సులను రద్దు చేశాము. గంగవేరూరు, నర్సన్నగారిపల్లిలలో షాప్స్ లేవు. శేకరాతిపల్లిలో ఎవరైతే టి.ఎఫ్.టి వారున్నారో వారే వేరే వారికి సబ్ లీజుకు ఇచ్చి, వారి ద్వారా అమ్మించి, లాభాలు పొందుతున్నారు. అందువల్ల అక్కడి లైసెన్సులను రద్దుచేశాము. 15 మంది అనారోగ్యం పాలయ్యారు. అడల్టెరేషన్ కెమికల్ ఎగ్జామినేషన్‌ద్వారా తేలింది. ఒక వ్యక్తి పనిపోయాడు మార్గమధ్యంలో కడప నుంచి తిరుపతి తీసుకుపోతుంటే ఒక మనిషి పని పోయాడు అందువల్ల సవరణ చట్టంలోని 37 (ఎ) సెక్షన్ క్రింద కల్తీ సారా అమ్మినా, సప్లయ్ చేసినా దానికి ఎవరు బాధ్యులో వారికి పీనల్ ప్రొవిజన్ ఉంది. 2 సంవత్సరాలు నుంచీ ల్తెఫ్ ఇంప్రిజన్‌మెంట్ వరకూ అవకాశముంది. 37–ఎ క్రింద కేసులు బుక్ చెయ్యడం జరిగింది.

శ్రీ సిహెచ్. విరల్‌రెడ్డి (నర్సాపూర్).– నర్సన్నగారి పల్లెలో మాల కృష్ణ నాయక్ కాంట్రాక్టరు లైసెన్సుదారుడు కాదు. డ్రెజోఫామ్ క్రింద వారిని పట్టుకున్నారు. 15 మంది అనారోగ్యానికి గురి అయినట్లు చెప్పారు. ఎంతమంది చనిపోయారు? ఎంత మంది అనారోగ్యం పాలయినారు? వారికి నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యతీసుకుంటారా? నష్ట పరిహారం ఇవ్వాలి. గంగాపురం అదనంగా చేర్చారు. ఇక్కడ కల్తీ కల్లు లేనట్లు స్పష్ట మవుతుంది. గంగాపురం వేరు. ఈ నర్సన్నగారిపల్లి వేరు. గంగాపురంలో కల్తీ కల్లు పట్టుకున్నారా? లేదా? గంగాపురంలో పట్టుకోకపోతే దీనిని ప్రశ్నలో ఎందుకు చేర్చారు? అడగలేదు కదా? మంత్రిగారు పునరాలోచించాలి. నర్సన్నగారిపల్లిలో డ్రెజోఫామ్ క్రింద పట్టుకున్నారు. ఆ కాంట్రాక్టరును అరెస్టు చేశామన్నారు. 15 మంది అనారోగ్యానికి గురయినట్లు చెప్పారు. నష్టపరిహారం ఇవ్వాలి. డ్రెజోఫామ్ క్రింద తీవ్రమైన కేసు ఉంది కనుక ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీ గాదె వెంకటరెడ్డి – మాల కృష్ణ నాయక్ ఓనర్ కాదు, అతనికి లైసెన్సు లేదు. టాడీ షాపు లేదు. సేల్స్ చేస్తాడు. గంగాపురం కాదు. గంగవేరూరులో కూడా అన్‌లైసెన్స్‌డ్ టాడీ సేల్స్ జరుగుతున్నాయి కనుక రైడ్ చేశాము. డ్రెజోఫామ్ అని కానీ కల్తీ కల్లు అని కానీ నిర్ధారణ జరగలేదు. నరసన్నగారిపల్లిలో కల్తీ కల్లు అమ్మినట్లు, చేసినట్లు ఉంది. సెక్షన్ 37 (ఎ) క్రింద రీసెంట్‌గా సవరణ చేశాము. కల్తీ కల్లు సప్లయ్ చేసిన వారు శిక్షతో పాటు కాంపెన్‌సేషన్ చెల్లించాలి. అది కోర్టు డిస్మెడ్ చేస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– సొసైటీలలో బీఫ్ ప్రమోటర్స్ అని పేరు పెట్టి పట్టణాలలో, చెట్లు లేని గ్రామాలలో కల్లు గీయడం రాని వారికి, మాజీ కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరుగుతోంది. ఒకసారి వారిని పరిశీలించి చెట్లు ఎక్కని వారిని సొసైటీల నుంచి తొలగించే చర్య తీసుకుంటారా? బాలాగౌడ్ అనే అతి బీఫ్ ప్రమోటర్ పేరుతో తీసుకుంటే బాలాగౌడ్‌కి చెట్టు ఎక్కడం రాదు, బీఫ్ ప్రమోటర్‌కూ రాదు. వీశాఖపట్నం వెడతారు. అటువంటి వారు హైదరాబాదులో కావలసినంత మంది ఉంటారు. జిల్లా కేంద్రాలలో చెట్లు ఎక్కడం రాని వారుంటే కల్తీ తప్ప కల్లు ఎక్కడుంది?

శ్రీ గాదె వెంకటరెడ్డి:– శేకరాతిపల్లిలో బి·సి·ఎస్·లు లేవు· రెండూ బి·ఎఫ్·బి·లే· వ్యక్తిగతంగా ట్యాపర్‌కు ఇచ్చిన లెసెన్సు విషయం· ఇతర విషయాలలో వారు వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాను·

కావలి కాలువ వ్యవస్థకు మరమ్మత్తులు

247–

*9378– సర్వశ్రీ బి· వెంకటేశ్వరరావు (మధిర), ఎన్· రాఘవరెడ్డి, పి· రామయ్య (నిడుమోలు), డి· రాజగోపాల్ (ఆచంట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పంటలకు నీరు సరఫరా అయ్యేటట్లు చేయడానికి, నెల్లూరు జిల్లాలోని ఆళ్ళ మడుగు బ్రాంచి కాలువతోసహా కావలికాలువ వ్యవస్థకు వెంటనే మరమ్మత్తు చేయవలసిన అవసరం ఉన్నదను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని మరమ్మత్తు చేయడానికి తీసికొన్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకరరావు):– (అ) అవునండీ·

(ఆ) చిట్వేలివరి భూములు అంటే కావలిచెరువు 67·500 కిలోమీటర్లవరకు నీరందించడానికి వీలుగా కావలి కాలువకు అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తులను ఇదివరకే చేపట్టడమయింది· ఈ సీజనులో అంటే 1993, అక్టోబరు నుండి 1994, జనవరి వరకు కూడ నీటిని సరఫరా చేయడమయింది: ఇప్పుడుకూడా నీటి సరఫరాను కొనసాగించడమవుతున్నది· ప్రస్తుతం కాలువలో నీరు ప్రవహిస్తున్నందున, కాలువను మూసివేసిన పిదప అంటే 1994, మే తరువాత మిగిలిన సుమారు 30 శాతం మరమ్మత్తులను చేపట్టడం జరుగుతుంది· కావలి కాలువ క్రింద "ఆళ్లమడుగు" అనే బ్రాంచి కాలువ ఏదీ లేదు·'ఆళ్ల మడుగు' అన్నది పొరపాటుగా వచ్చింది· రెక్టిఫై చేశాము· 9·10 ఉ·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– వ్రాసిన దానిలో అల్లిమడుగు బ్రాంచ్ కెనాల్ అని అడిగాము· మొదటి ప్రశ్నకు ఆళ్లమడుగు బ్రాంచి కాలువ లేదన్నారు·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అన్నెమడుగు అది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– దీనికి ఉత్తర కాలువ, కనుపూర్ కాలువ అని ఉన్నాయి· ఇటీవల కాలంలో అగర్వాల్ చీఫ్ సెక్రెటరీగారు వెళ్లి, ఇన్స్పెక్ట్ చేసి వచ్చారని తెలిసింది·

ఇచ్చిన నిధులను అక్కడ కాకుండా వేరే చోటకు మళ్ళించినట్లు వదంతులున్నాయి. ఇది వాస్తవమా? ఎప్పటిలోగా వీటిని పూర్తిచేస్తారు? చాలా కీలకమైన కాలువ ఇది. కనుపూర్, ఉత్తర కాలువలున్నాయి. అన్నమడుగు కాలువ బ్యాంచి తెగిపోయింది. దానికి మరమ్మత్తుల కార్యక్రమంలో చేర్చారా లేదా? ఇటీవల చీఫ్ సెక్రెటరీ అగర్వాల్ వెళ్ళిన మాట వాస్తవం అవునా, కాదా? నిధులను మళ్ళించారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– కావలి కాలువలో బ్యాంచెస్ ఉన్నాయి. ఉత్తర కాలువ ఇవన్నీ బ్యాంచ్‌లే. ఫండ్స్ డైవర్షన్ అన్నారు. డైవర్ట్ చేసే ప్రసక్తి లేదు. చీఫ్ సెక్రెటరీ అగర్వాల్ విజిట్ చేశారన్నారు. రొటీన్‌గా తెలుగుగంగ ప్రాజెక్టును చూస్తూ రొటీన్ విజిట్‌కు వెళ్ళారు తప్ప, ఒక లిటిగేషన్ వచ్చి విచారణకు కాదు. కావలి కాలువ సుమారు 67.5 కిలోమీటర్ల పొడవు గలది. ఇందులో 32వ కిమ.మీ. నుంచి 35 కి.మీ. వరకు పని జరగలేదు. ఒక కాంట్రాక్టరు లిటిగేషన్ పెట్టడం వల్ల జరగలేదు. అయినప్పటికీ పని మొత్తాన్ని ఆపకుండా ప్రక్క నుంచి నీరు ఇవ్వడం జరుగుతోంది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు అడిషినల్ ల్యాండ్ ఇవ్వాలి. నెల్లూరు కలెక్టరును సంప్రదించాము. వారు భూమిని ఐడెంటిఫై చేసి ఉందన్నారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు శాటిస్‌ఫై అయితే ఆ భూమి ఇస్తాము. మిగతా పని అంతా రూ. 30 లక్షల వీలువగల పని చెయ్యాల్సి వుంది. 1994 జూన్‌లోగా చేస్తాము. అన్నమడుగు ట్యాంక్ గురించి అడిగారు. నేను చెప్పిన ఈ విషయం దానికి సంబంధించినదే. ఫారెస్ట్ ల్యాండ్ ఇవ్వడం జరుగుతుంది. 25 వేల ఎకరాల ఆయకట్టును స్టెరిలైజ్ చెయ్యవచ్చు. 50 వేల ఎకరాలకు క్రొత్త ఇరిగేషన్ క్రింద ఐ.డి. క్యాప్‌కి చేసే అవకాశముంది. 25 వేల ఎకరాలలో 18 వేల ఎకరాలకు ముందే వాటర్ రిలీజ్ చేశాము. మరొక 9230 ఎకరాలకివాటర్ రిలీజ్ చెయ్యడమైంది. 1996–97కి ఆయకట్టుకు నీరు సరఫరా చెయ్యడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– నోమశిల ప్రాజెక్టుకు గల కావలి కాలువ, ఉత్తరకాలువ, కనుపూర్ కాలువ, అన్నమడుగు బ్యాంచి వీటికి సంబంధించిన డబ్బుని వేరే పనులకు మళ్ళించిన మాట నిజం కాదా? అగర్వాల్ చూసి వచ్చిన తరువాత ఆ డబ్బు ఖర్చు చెయ్య వద్దని ఆపేసిన మాట యదార్థమా? నీరు పారుతోంది కనుక రిప్లేర్‌కు ఆస్కారం లేదన్నారు. నీరు పారుతున్న కాలంలోనే టెండర్లు పిలిచి, మెటీరియల్ సమకూర్చుకుని, నీరు ఆగిన కాలంలో రిప్లేర్స్ చేయవచ్చు కదా? ఆగిన తరువాత మొదలుపెడితే, టెండర్లు పిలవడం, ఎస్టిమేట్స్ తయారుచెయ్యడం అయ్యేసరికి, నీరు పారుతుంది. కనుక ముందే చేస్తే బాగుంటుంది. ఆ మేరకే ఆదేశాలిస్తారా?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– 70 శాతం పని అయింది. 30 శాతం పని ఆగింది. మిగతా పని కూడా చెయ్యడం జరుగుతుంది. చీఫ్ సెక్రెటరీ అగర్వాల్ విజిట్ చేసింది ఇన్వెస్టిగేషన్ కోసం కాదు. రొటీన్‌గా తెలుగుగంగ ఏరియాలో గల వర్క్స్ విషయంలో జనరల్ సూపర్‌విజన్‌లో భాగంగా వెళ్ళారు.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– వారు అక్కడికి వెళ్లిన సందర్భంలోనే వారి దృష్టికి వచ్చింది·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అడిషినల్ ఫండ్స్ కావాలని చీఫ్ సెక్రెటరీకి రిప్రజెంట్ చెయ్యడం జరిగింది· 28 ఫిబ్రవరిన వారు వెళ్ళారు· స్పెషల్ పర్పస్ ఏమీ లేదు· ఆ టైంలో అడిషినల్ ఫండ్స్ కోసం వారి వద్ద ప్రాజెక్టు చేశారు·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– పదే పదే చీఫ్ సెక్రెటరీ అగర్వాల్ అంటున్నారు· ఇది దురదృష్టకరం· తెలుగుగంగ ద్వారా మద్రాసుకు 1995లో నీరు ఇవ్వాలి· వెంకటరాజాబాదులో, మద్రాసులో పీరియాడికల్ మీటింగ్స్ ఉంటాయి· దానికి వెడతారు· దానిలో భాగంగా విజిట్ చేశారు· మద్రాస్ ప్రభుత్వం ముందే రూ· 33 కోట్లు డబ్బు కూడా ఇచ్చింది· నిధుల డెవరష్షన్ కాదు· మంత్రిగారు చెప్పారు· సరిగ్గా వినలేదేమో· 70 శాతం పని అయింది· 30 శాతం వర్క్ అవుతుందన్నారు· వారు సృష్టించుకున్నట్లు జరగదు· అబువంటి వారి కారు మాకొద్దు·

శ్రీ బి· సుందరరామిరెడ్డి '(అత్మకూరు):– కావలి కలువ 1978లో ప్రారంభమయింది· నోమశిల మొదటి దశకు చెందినది· దాంతోపాటు నోమశిల ఉత్తర కాలువ, దక్షిణ కాలవ ఈ కాలువ నోమశిల ప్రాజెక్టుకు చెందినవి· సి·డబ్ల్యు·సి· క్లియర్ అయింది· ఈ మూడు కాలువలు పూర్తి చెయ్యాలంటే రూ· 40 కోట్లు ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి పంపారు· కావలి కాలువ పూర్తి చెయ్యడానికి రూ· 11 కోట్లు కావాలని ఎస్టిమేషన్ వేసి పంపారు· నార్త్ కెనాల్‌కి రూ· 11 కోట్లు, సౌత్ కెనాల్‌కు రూ· 15 కోట్లు మొత్తం రూ· 37 కోట్లు కావాలని ప్రభుత్వానికి ఎస్టిమేషన్ పంపారు· ప్రభుత్వం రూ· 8 కోట్లు నోమశిలకు కేటాయించింది· రూ· 8 కోట్లలో రూ· 6 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంట్‌కే పోతుంది· రూ· 2 కోట్లతో మూడు కాలువల పని ఎప్పటికి పూర్తిచేస్తారు? కావలి కాలువ కాంట్రాక్టరు ఇన్‌కంప్లీట్ చెయ్యడం వల్ల అసంపూర్తిగా ఉందన్నారు· అదే పరిస్థితి నార్త్ కెనాల్‌కు కూడా ఉంది· ఇప్పటికి కూడా పూర్తికాలేదు· నోమశిల ప్రాజెక్టుకు రూ· 200 కోట్లు ఖర్చు చేశారు· అదనంగా ఆయకట్టు సాధించింది ఏమీ లేదు· అదనపు ప్రయోజనం పొందాలంటే కావలి కాలువ, ఉత్తర, దక్షిణ కాలువలు పూర్తిచేస్తే కానీ నోమశిల ప్రాజెక్టు వల్ల ప్రయోజనం, అదనపు ఆయకట్టు వచ్చే అవకాశం లేదు· ముఖ్య మంత్రిగారికి మనవిచేస్తున్నాను· అదనంగా ప్రభుత్వం నిధులు కేటాయించి, మూడు కాలువలు పూర్తిచేసే అవసరం ఉంది· ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి· ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్టు విషయంలో పనిచేస్తున్నారు, వారికి కృతజ్ఞతలు· ఇటీవల నోమశిలకు సంబంధించి రూ· 18 కోట్లు విడుదల చేశారు· కాంపెన్‌సేషన్ చెల్లిస్తున్నారు· ఇన్ని చేసినా కానీ, అదనంగా ఆయకట్టుకు నీరు ఇవ్వాలంటే ఈ మూడు కాలువలు పూర్తిచెయ్యాలి· ఎప్పటిలోగా చేస్తారు?

మిస్టర్ స్పీకర్:– మొత్తం డిస్టర్బ్ చెప్పి, ప్రశ్న వెయ్యకపోతిరి· మంత్రిగారూ చెప్పండి·

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అన్నమడుగు ట్యాంక్ గురించి అడిగారు· దానికి సంబంధించిన సమాచారం ఉంది· బడ్జెట్ సరిపోవడం లేదని అన్నారు· రూ· 8 కోట్లు మొదట బడ్జెటు ప్రొవిజన్ ఇచ్చారు· అది కాకుండా ఇటీవల సోమశిల ప్రాజెక్టుకు రూ· 7 కోట్లు ఇవ్వడం జరిగింది· చీఫ్ సెక్రటరీ వెళ్లినప్పుడు ఇంకా అదనంగా ఫండ్స్ కావాలని అక్కడ గల డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ ప్రాజెక్ట్ చేశారు· మిగతా పని గురించి, ప్రోగ్రెస్ గురించి నేను అధికారులను కనుక్కుంటాను ఆ సమాచారం నావద్ద లేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– ఇది ప్రధాన ప్రశ్నకు సంబంధం లేదు కానీ నీటి విషయం· మళ్లీ అవకాశం రాదు కనుక అడుగుతున్నాను· ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు· నిన్న నాగేశ్వరరావుగారు అడిగారు· నాగార్జునసాగర్ క్రింద లెఫ్ట్, రైట్ కెనాల్స్ క్రింద పంటలు బాగా వున్నాయి· 15 టి·ఎం·సి· వరకూ ఇవ్వాలని అడిగారు· ముఖ్య మంత్రిగారు చెబితే బాగుంటుంది·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– ఈ ప్రశ్నకు సంబంధం లేదు కానీ వారికి తరువాత చెబుతారు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– సరే·

తిరుపతిలో 'ద్రవ నైట్రోజన్ కర్మాగారం'

249–

*9358– శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపెదరా:

(అ) తిరుపతిలో ఉన్న 'ద్రవ నైట్రోజన్ కర్మాగారం' 1990 నుండి పనిచేయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో ఆ కర్మాగారాన్ని పునరుద్ధరించడానికి తీసుకొన్న చర్యలేమి?

పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎన్· రఘువీరారెడ్డి):– (అ) అవునండీ, జిల్లా గ్రామీణాభివృద్ధి ఏజన్సీల వారి నిధులతో తిరుపతిలోని కేంద్రీకృత ఇండ్రియ సేకరణ కేంద్రం వద్ద 1981–82 సంవత్సరంలో లిక్విడ్ నైట్రోజన్ ప్లాంటును నెలకొల్పడమయింది· ఎయిర్ కాంప్రెసర్ దెబ్బతిన్న కారణంగా 1989, మేనలలో ప్లాంటు మూతపడింది·

(ఆ) ఉత్పత్తిను మెరుగు పరచడంలో సహాయపడవలసిందిగా ప్రధాన సరఫరాదార్లను కోరడమయింది· కాని వారు తమ సహాయ, సహకారాలను అందించలేదు· ప్రస్తుతమున్న కాంప్రెసర్ స్థానే కొత్తదానిని అమర్చడం ఖర్చుతో కూడుకున్నదని తెలియవచ్చింది· అద్దె

ప్రాతిపదిక మీద యూనిట్‌ను తీసుకుని, శాఖకు అవసరమయ్యే లిక్విడ్ నైట్రోజన్‌ను సరఫరా చేసేందుకు తయారీదార్లనుండి ధరఖాస్తులను కోరడం జరుగుతున్నది·

శ్రీమతి జి· కుతూహలమ్మ (వెపంజెరి):– ద్రవ నైట్రోజన్ కర్మాగారాన్ని 1981లో ప్రారంభించారన్నారు· ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశమేమిటి? ఎంత ఖర్చుచేశారు? 1990 నుంచీ పని చెయ్యకుండా ఉండడం అంటే పశు సంవర్ధకం వద్దు అనుకుంటున్నారా? మానవ జనాభా వలే పశు జనాభా కూడా పెరగరాదని ఉద్దేశం ఉందా? మంచి జాతి పశువులను ఉత్పత్తి చెయ్యాలనే ఉద్దశంతో సెమన్ నోర్‌రేజీ చెయ్యడానికి ఉపయోగించే కెమికల్ కోసం అప్పుడు ప్రారంభించారు· 1990 నుంచీ పని చెయ్యకపోతే 1994లో కూడా ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి (ముడకనిర):– అధ్యక్షా, 1981లో తిరుపతిలో లిక్విడ్ నైట్రోజన్ ప్లాంటును స్థాపించినపుడు 25 లక్షల రూపాయల ఖర్చు అయింది· ఈ రోజు దానిని పునరుద్ధరించాలంటే 15 లక్షల రూపాయల ఖర్చు అవుతుంది· 15 లక్షల రూపాయల ఖర్చు పెట్టి ఆ కేంద్రాన్ని పునరుద్ధరించడంలో మాకు ఎటువంటి ఇబ్బంది లేదు గాని, ఈ రోజు ఒక లీటర్ లిక్విడ్ నైట్రోజన్ తయారుచేయడానికి దాదాపు 12 నుండి 18 రూపాయలు ఖర్చు అవుతుంది· అయితే కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ గాని, రామగుండంలో గాని ఒక లీటర్ 5 రూపాయలకే దొరుకుతున్నది· అది ఒక బై ప్రాడెక్ట్· అంతేకాకుండా, రాణిపేటలో కేవలం 10 నుండి 12 రూపాయలకే దొరికే అవకాశం ఉంది· అందుకోసం, ఒక్క తిరుపతిలోనే కాకుండా, ఇటువంటి అన్‌వయబుల్ యూనిట్స్‌ను క్లోజ్‌చేసి, కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న పరిశ్రమల నుండి తక్కువ ధరకే లభిస్తున్నందున వాటి ద్వారా కొనాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది· 1993–94వ సంవత్సరంలో ఈ ఆర్థిఫిషియల్ ఇనిసెమినేషన్ సెంటర్స్ నుండి 1993–94లో 16 లక్షల వీర్య కణాలను తయారుచేయగా, 1994–95లో వాటిని 24 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది అని గౌరవ సభ్యురాలికి తెలియచేస్తున్నాను· 9·20

శ్రీ ఎం· ఓంకార్:– ఇందులో నావి రెండు ఉప–ప్రశ్నలండీ· "రాజుని చూచిన కళ్లతో మొగుడ్ని కొట్టబుద్దినట్టు"గా ఇంతకన్నా చౌకగా బయట పరిశ్రమల్లో దొరుకుతున్నది కాబట్టి అక్కడినుండి తీసుకొనే ఆలోచన ఉందని మంత్రిగారు చెప్పారు· అయితే, ఈ కేంద్రాల నిర్వహణలో ఏదైనా ఆధునీకరణ చేసి, ప్రొడక్షన్ కాస్ట్ తగ్గించడానికి ఏదైనా ప్రయత్నం చేస్తారా? రెండవది ఈ రోజు రాష్ట్రంలో కృత్రిమ గర్భధారణ విషయంలో రైతాంగంలో చాలా చైతన్యం వెల్లివిరిసింది· ప్రతి పోట ఇటువంటి కేంద్రాలు కావాలంటున్నారు· ఇప్పుడు ఉన్న కేంద్రాలు చాల తక్కువ· ఈ దృష్ట్యా, కేంద్రాలు ఎక్కువ చేయడం, పశువుల అవసరాలను తీర్చడం కోసం తీసుకొంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ఇదివరలో రెండు, మూడుసార్లు, ఉన్నతాధికారులతోనూ, దానికి సంబంధించిన నిపుణులతోను సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది· మరి కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న సంస్థల ద్వారా చౌకగా లిక్విడ్ నైట్రోజన్

దొరుకుతున్నప్పుడు, తిరుపతిలోని కేంద్రాన్ని పునరుద్ధరించడం అన్నది మృధాతోకూడిన శ్రమ. ఈ విషయంలో ఇప్పటికే ఒక రిపోర్టు వచ్చింది. 10 ప్లాంట్‌లను క్లోజ్ చేయాలని రిపోర్టు వచ్చింది. అది ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. రెండవది వారు చెప్పినట్లు ఈ ఆర్టిఫిషియల్ సెంటర్స్‌ను ఎక్కువ చేయాలన్నది మంచి సూచన. ఇదివరకే ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఆయా జిల్లాల్లో ఉన్నటువంటి రిసోర్సెస్ ఆధారంగా చేసుకొని కేంద్రాలను ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పుడు ఉన్న మూడు వేల కేంద్రాలను ఎక్కువ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఉదాహరణకు, ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఈ సంవత్సరం 90 కేంద్రాలను అదనంగా ఏర్పాటుచేయడం జరిగింది. రాష్ట్ర మొత్తం మీద ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, మన భారతదేశంలో పశుసంపద చాల ఎక్కువగా ఉన్నప్పటికీ, మన రాష్ట్రంలో ఉన్న పశుసంపద అంత నాణ్యమైనది కాదు. మన పశువులు ఇచ్చే పాల ఉత్పత్తి చాల తక్కువగా ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మేలు జాతి పశువుల వీర్యాన్ని సేకరించి, దానిని నిలువ చేసేందుకు, ఆర్టిఫిషీయల్ ఇన్‌సెమీనేషన్ సెంటర్స్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సెంటర్స్‌కు కావలసిన లిక్విడ్ నైట్రోజన్ కొరకు మన రాష్ట్రంలో రెండు ప్లాంట్లను ఏర్పాటుచేయడం జరిగింది. ఒకటి చిత్తూరు జిల్లాలోను, రెండవది మహబూబ్‌నగర్ జిల్లాలో పెట్టారు. చిత్తూరు జిల్లాలోని లిక్విడ్ నైట్రోజన్ ప్లాంట్ 1990 నుండి పనిచేయడం లేదని ఈనాడు వచ్చిన ప్రధాన ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు చెప్పారు. మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో లిక్విడ్ నైట్రోజన్ ప్లాంట్ ఏర్పాటుచేసిన రెండు, మూడు సంవత్సరాల లోపలే అది అవుట్ ఆఫ్ ఆర్డరు అయింది. ఇంతవరకు దానిని రెక్టిఫై చేయలేదు. మహబూబ్‌నగర్ జిల్లాలో పశుసంపదను ఎక్కువ చేయాలనే ఉద్దేశ్యంతో 90 ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ సెంటర్స్‌ను కొత్తగా ఈ సంవత్సరం మంజూరు చేశామని మంత్రిగారు చెప్పారు. చాల సంతోషం. కాని ఈ ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ సెంటర్స్ నడవాలంటే, లిక్విడ్ నైట్రోజన్ సరఫరా ఎక్కువుగా ఉండాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ ప్లాంట్ 10 సంవత్సరాల నుండి అవుట్ ఆఫ్ ఆర్డరు. దానిని రిపేరు చేయడానికి ఏమైన ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గరవున్నాయా?

శ్రీ ఎన్. రాఘువీరారెడ్డి.– అధ్యక్షా, తిరుపతిలో ఉన్న కేంద్రం 1990లో కాదు, 1989, మే నెలలోనే మూతపడింది. రెండవది, లిక్విడ్ నైట్రోజన్ బయటదొరకని రోజుల్లో ప్రభుత్వం ఆ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ రోజుకే కాదు, రాబోయే 100 సంవత్సరాల వరకు కేంద్ర ప్రభుత్వ సంస్థల ద్వారా లిక్విడ్ నైట్రోజన్ దొరికేటప్పుడు, కేంద్రాన్ని పునరుద్ధరించవలసిన అవసరం లేదు. అంతకంటే నాణ్యమైనది, తక్కువ ధరకు బయట దొరుకుతున్నది. ఈ రోజు మనకు అవసరమయ్యే నాలుగు లక్షల లీటర్లేకాదు, 40 లక్షల లీటర్ల వరకు సరఫరాచేయడానికి వాళ్ల దగ్గర కెపాసిటీ ఉంది. దాని గురించి ఎటువంటి ఇబ్బంది లేదు. ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్రమొత్తం మీద సంకర జాతి

పశువులను పెంపొందించడానికి, దానికి అవసరమైన లిక్విడ్ నైట్రోజన్ ఏర్పాటుచేయడానికి అన్నీ చర్యలు తీసుకొంటాము·

శ్రీ జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట):– మన రాష్ట్రంలో రెండు కోట్ల పశుసంపద ఉంది· అందులో దేశవాళి పశువులు అనంతపురం, మహాబూబ్‌నగర్, నల్గొండ మరియు ఖమ్మం జిల్లాల్లో ఎక్కువుగా వుంది· ఈ నాలుగు జిల్లాల్లో ఉన్న దేశవాళి పశు సంపదను తగ్గించి, అధిక పాల ఉత్పత్తి ఇచ్చే పశు సంపదను పెంచడానికి ప్రభుత్వం ఏమైన ప్రత్యేక చర్యలు తీసుకొంటుందా? తీసుకొంటే, ఎప్పటినుంచి ప్రారంభిస్తారు?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– మెట్ట ప్రాంతాల్లో కృత్రిమ గర్భధారణ సెంటర్స్ ఎక్కువ చేయడానికి చర్యలు తీసుకొంటాం·

శ్రీ సి· నర్సిరెడ్డి (మక్తల్):– అధ్యక్షా, మహబూబ్‌నగర్, చిత్తూరు జిల్లాల్లో గ్రామీణ అభివృద్ధి సంస్థల ద్వారా 20 లక్షల రూపాయల వొప్పున ఖర్చుపెట్టి ప్లాంట్లను ఏర్పాటుచేశారు· గ్రామీణ అభివృద్ధి జరగలేదు కాని డబ్బులు మాత్రం ఖర్చు అయి పోయాయి· లిక్విడ్ నైట్రోజన్ ప్లాంట్ నిరుపయోగం అయిపోయింది· దానిని ఇతరత్రా ఉపయోగించుకోవడానికి ఏమైనా ఆలోచన చేస్తున్నారా?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, ఇదివరలో చెప్పాను తిరుపతి కేంద్రానికి సంబంధించినంతవరకు అతిత్వరలోనే టెండర్లను పిలుస్తూ నోటిఫికేషన్ ఇస్తాను· ఈ విషయంలోపూర్తి నిర్ణయం తీసుకొన్న తరువాత క్లోజ్ చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది· అందులో పనిచేసే సిబ్బందిని అవసరమైన చోట్ల తీసుకోవడం జరుగుతుంది·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, లిక్విడ్ నైట్రోజన్ తయారుచేసే కర్మాగారాలు మూతపడటంవల్ల అనేక గ్రామాల్లో సెమన్ సప్లయ్ కావడం లేదు· దానివల్ల అక్కడ పశు ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి· నిరాటంకంగా సెమన్ సప్లయ్ చేయడానికి, సెంటర్స్ పనిచేయడానికి తగు చర్యలు తీసుకొంటారా?

శ్రీ ఎన్· రఘువీరారెడ్డి:– అధ్యక్షా, లిక్విడ్ నైట్రోజన్ యూజ్ డిఫరెంట్ ఫ్రమ్ ఆర్టిఫిషియల్ సెమినేషన్· మంచి జాతి పశువులను ఏర్పాటుచేసేటందుకు ఎటువంటి ఇబ్బంది లేదు· అయితే ప్రస్తుతం కావలసినంత మేరకు వీర్యం ప్రభుత్వం దగ్గర లభ్యంగా ఉంది· దాంట్లో నాణ్యత పెంచడానికి, తద్వారా మేలు జాతి పశువులను ఎక్కువ చేయడానికి మేము ప్రయత్నిస్తాం·

శ్రీరామసాగర్ ప్రాజెక్టు క్రింద పనులను రద్దుచేయుట

250–

*924:– శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1991లో ప్రపంచ బ్యాంకు నిధులతో ప్రారంభించిన శ్రీరామసాగర్ ప్రాజెక్టు పనులను ప్రభుత్వం రద్దుచేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పనుల వివరాలేమి;

(ఇ) రద్దుచేసిన పనులకు అంచనాలు తయారుచేసినారా; అయినచో ఆ మొత్తమెంత;

(ఈ) ఇప్పుడు తయారుచేసిన అంచనాల విలువకు, రద్దుచేసే నాటికి జరిగిన పనుల విలువకు తేడా ఏదైనా ఉన్నచో, అది ఎంత?

గౌరవ ముఖ్యమంత్రిగారి తరఫున వాణిజ్య పన్నుల శాఖమంత్రి (శ్రీ కుడుపూడి ప్రభాకరరావు):– (అ) అవునండీ.

ప్యాకేజి నెం.		కాంట్రాక్టు మొత్తం (రూ. లక్షలలో)
1. యల్. 3–01	: (–) 0.196 కి.మీ. నుండి 116.50 వరకు – గట్లు ఎత్తు పెంచడం. (–) 0.196 కి.మీ. నుండి 78.00 కి.మీ. వరకు – లైనింగు పెంచడం డి.బి.ఎం. 6, 7 లకు అభివృద్ధి పనులు	
	కాకతీయకాలువ 0.00 కి.మీ. నుండి 234 కి.మీ. వరకు.	738.83
2. జె 4–02	: కాకతీయ కాలువ డి.బి.ఎం. 7–8 నుండి డి.బి.ఎం. 30 వరకు	831.10
3. సి 5–03	: డి.బి.ఎం.31	
	కాకతీయ కాలువ 0.00 కి.మీ. నుండి 42.800 కి.మీ. వరకు	896.02
4. సి 3–04	: కాకతీయ కాలువ 234.00 కి.మీ. నుండి 25.00 కి.మీ. వరకు	808.12

5· పైచ్· 1-05· డి·బి·ఎం·37, డి·బి·ఎం· 38:

కాకతీయకాలువ
0·00 కి·మీ· నుండి 20·00 కి·మీ· వరకు 743·80

6· పైచ్· 1-06· డి·బి·ఎం·38:

కాకతీయ కాలువ కాకతీయ కాలువ
20·00 కి మీ· నుండి 40·00 కి·మీ· వరకు 813·73

(ఇ) అవునండీ· 1992-93 ఎస్·ఎస్·ఆర్·ల ప్రకారం రూ· 8,824·04 లక్షల అంచనా వ్యయంతో అంచనాలు తయారుచేయడమయింది·

(ఈ) తేడా, మిగిలిన పనుల విషయంలో రూ· 5,720·09 లక్షలు అధికంగా ఉంది·

శ్రీ టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– అధ్యక్షా, గౌరవమంత్రిగారితో బాటు 9·30 ముఖ్యమంత్రిగారు కూడ సభలో వున్నారు· దయచేసి సానుభూతితో ఈ విషయాన్ని పరిశీలించ ఉ·, వలసిందిగా కోరుతున్నాము· ప్రధానంగా ఈ పనులు 1991లో రద్దుచేస్తున్న సందర్భంలో – యిలా రద్దు చేయడం వల్ల కాలం గడవిపోవడమే కాకుండా ధరలు పెరగటం, కాంట్రాక్టర్లు రింగ్ అయ్యి ఎక్కువ కోట్ చేయడం జరుగుతాయని ప్రతిపక్షాల వారు చెప్పారు· ప్రధానంగా అయకట్టు, అభివృద్ధి కాకుండా పోవడం, కాంట్రాక్టర్లు రింగు కావడం, ధరలు పెరగడం వంటివి జరుగుతాయి· వీటిని దృష్టిలో వుంచుకుని ఇన్‌డిస్క్రిమినేట్‌గా రద్దు చేయవద్దని, 30-40 శాతం పనులు జరిగిన చోట్ల పనులు కొనసాగించవలసిందిగా అడిగితే అప్పటి ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారు అన్నిటినీ రద్దుచేశారు· దాని వల్ల వరంగల్లు జిల్లాలో లక్షా 25 వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశం వున్నప్పటికీ కాలువ చివరి ప్రాంతంలో పనులు పూర్తి అయినప్పటికే ప్రధాన కాలువ పనులు మాత్రం మిగిలిపోయాయనే కారణంగా రద్దుపరిచారు· పిల్లకాలువ పనులు పూర్తి అయినాయి· డిస్ట్రిబ్యూటర్ పనులు పూర్తి అయినాయి· కాని మెయిన్ కెనాల్‌లో పనులు మిగిలిపోయిన కారణంగా 80-90 కోట్ల రూపాయల పనులు-పూర్తి అయినప్పటికీ వినియోగంలోకి తేసుకు రాలేకపోతున్నాం· సంవత్సరం క్రితం 304లో కుడుపూడి ప్రభాకరరావుగారు జవాబు చెబుతూ త్వరగా చేస్తామన్నారు· అప్పుడు వచ్చిన కాంపెన్సేషన్స్ అన్నీ కూడా యిపుడు కరెక్టు అని యిప్పుడు మంత్రిగారిచ్చిన జవాబులో స్పష్టంగా తెలుస్తోంది· ప్యాకేజీ నెంబరు 7, 8 లో పొందుపరిచినట్లు దానికి సుమారుగా 100 కోట్లకు అతీతంగా అంచనాలు అయిన మాట వాస్తవమా? దానితోబాటే కాంట్రాక్టరు ఎంత ఎక్కువ కోట్ చేశారు? ఎక్కువ కోట్ చేయడం వల్ల 4 – 5 సంవత్సరాల క్రితమే టెండర్లు యిచ్చి నప్పటికీ వాటిని డిస్మెడ్ చేయలేదు· దానివల్ల వర్కింగ్ సీజన్ జరిగిపోతోంది· ఈ నేపథ్యంలో, గతంలో యిచ్చిన హామీ మేరకు ఈ పనులన్నీ ఎ·పి· 2 ప్యాకేజీకు క్రింద శాంక్షన్ అయినవి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఎప్పుడు టెండర్లు ఫైనల్చేజ్ చేస్తారు? ప్యాకేజీ

నెంబరు 7-8లో ఎంత ఎక్కువ అంచనాలతో అయింది? ఇప్పుడు వచ్చిన టెండర్లులో ఎంత ఎక్కువ కోట్ చేశారు? ఎక్కువ కోట్ చేసిన నెపం మీద టెండర్లు యిప్పటివరకూ ఫైనలైజు చేయలేదు. ఎప్పటిలోగా ఫైనలైజు చేసి పనులు పూర్తి చేస్తారు?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– ఈ ప్రాజెక్టు మనం వరల్డ్ బ్యాంకు స్టాండర్డ్సుతో వారి అసిస్టెన్సుతో చేస్తున్నాం. వారు యిచ్చిన నారమ్సు ఖచ్చితంగా అనుసరించాల్సిన అవసరం వుంది. మొట్టమొదట 1987-88 స్టాండర్డ్సులో ఎస్టిమేట్ చేసినపుడు మొత్తం 6 ప్యాకేజీలకు అప్పటి ఎస్టిమేట్ ప్రకారం 54 కోట్ల 41 లక్షల రూపాయలు. అది 1987-88 ఎస్.ఎస్.ఆర్. ప్రకారంగా, దాని బీట్ వాల్యూ 48 కోట్ల 32 లక్షలు. తక్కువ వేశారు. కాంట్రాక్టు అగ్రిమెంటు డిసెంబరు, 1988లో జరిగింది. మొబిలైజు చేసిన ఎడ్వాన్సు 6 ప్యాకేజీలకు కలిపి, 15 శాతం బిల్ వాల్యూ 7 కోట్ల 24 లక్షల 51 వేల రూపాయలు మనం ఇచ్చాం. మొబిలైజేషన్-ఎడ్వాన్సు కండిషన్సు ఏమిటంటే, they have to procure the required machinery. సిమెంటు లైనింగుకు కావలసిన మెషినరీ పేవర్స్ వాళ్లు యుటిలైజు చేయాలని, that is the condition precedent to that agreement. వాళ్లు నిజానికి పనులు ప్రారంభించింది 1988 డిసెంబరు, 1989 జనవరిలో, నిజానికి 3 సంవత్సరాలలో 1992 జనవరి నాటికి అనగా 36 నెలల్లో, by Janauary, 1992 within 36 months they are supposed to complete the work. కాని ప్రోగ్రామ్ ఆఫ్ ది వర్క్ 36 నెలల అయితే, కాంట్రాక్టర్లు కేవలం 7 శాతం నుంచి 59 శాతం వరకూ మాత్రమే వేశారు. కొంతమంది 7 శాతం, కొంతమంది 30 శాతం, యింకొంచరు 40, 50 శాతం చేశారు. సగటుగా 35-36 శాతం వచ్చింది. ఈ 3 సంవత్సరాలలో, ఫైనాన్సు ప్రోగ్రాం ప్రకారం 48 కోట్ల 2 లక్షలు ఖర్చు పెట్టాల్సి వుంటే కేవలం 16.38 కోట్లు మాత్రమే వారు చేయడం జరిగింది. అంటే సగటున 34 శాతం మాత్రమే పని జరిగింది. పేవర్స్ మెషీన్ పెట్టమంటే అక్కడకు తీసుకు వెళ్లడానికి కష్టం అవుతుందని, కేవలం 3 నెలలు మాత్రమే మాకు మాన్యువల్ లేబర్‌తో చేయడానికి పరిక్షను కావాలని వారు కోరారు. 3 నెలల మాత్రం ఆ విధంగా మాన్యువల్ లేబర్‌తో చేయండని, ఇమీడియెట్‌గా by the end of the third month, you must deploy paverse machinery. అని చెప్పడం జరిగింది. పేవర్స్ మెషీన్‌వారు డిప్లాయ్ చేయకుండా గవర్నమెంటుకు వ్యతిరేకంగా వారు లిటిగేషన్ పెట్టి కోర్టుకు వెళ్లారు. వారు కోరినవిధంగా, వారి కొరకు యిస్యూచేసిన జి.ఓ.లకు యాడ్‌వెర్సుగా వారు కోర్టుకు వెళ్లారు. ఈ విధంగా they resorted to all sorts of litigation. దానివల్ల ట్రాక్ రికార్డు బాగాలేదు. వారు చేసే పరిస్థితి లేదు. They don't have the required machinery also. లిటిగేషన్‌లోకి వెళ్లి ఈ పని కావాలని చేశారు కాబట్టి, వాళ్ల వల్ల పని కాదని, కొంత నష్టం అయినప్పటికీ మళ్లీ టెండర్లు కాల్‌ఫర్ చేశాం. వరల్డ్ బ్యాంక్ స్టాండర్డ్సు ప్రకారం అనుకున్న వర్కు కంప్లీట్ చేయక పోతే వాళ్ల పైన లిక్విడేటెడ్ డామేజి ఇంపోజ్ చేసే అవకాశం వుంది. కాని ఆ వ్యవధికి ముందే ట్రాక్ రికార్డు బాగులేనందున మొత్తం కాన్సిల్ చేసి మళ్లీ టెండర్లు పిలిచాం. ప్యాకేజ్ నెంబర్లు 7-8 ఏ స్టేజీలో వున్నాయని అడిగారు. ఎర్లియర్ ఎస్టిమేట్ 1987-88లో

9.7 కోట్ల రూపాయలుంది. ప్రస్తుతం 1992-93 ఎస్టిమేట్ ప్రకారం 18.13 కోట్లు అవుతుంది; అలాగే ప్యాకేజీ నెం. 8 గత ఎస్టిమేట్ ప్రకారం 22 కోట్లు వుంది. 1993 ప్రస్తుత ఎస్టిమేట్ ప్రకారం 25 కోట్లు. ఎట్టి పరిస్థితులలోను 1994 డిసెంబరు నాటికి ఒక లక్ష ఎకరాలను, we must create this irrigation potentiality.

శ్రీ ఎం. ఓంకార్:- ఉభయభ్రష్టత్వం అపరసన్యాసం లాగా పరిణమించింది సార్ ఇది. ఇప్పుడు వివాదాస్పదమయిన ఈ రీచెస్ గురించి రెండు అంశాలు వచ్చినమాట వాస్తవం. పేవర్స్ మెషనరీ ఊహించని విధంగా అలాంటివి ఉత్పత్తి చేసేవారు లేరు. సప్లయి చేసేవారు లేరు; అవి స్థానిక పరిస్థితులకు వర్తించవు కాబట్టి మాన్యుయల్ లెవెల్ ద్వారా లెవెలింగ్ వేయడానికి పర్మిషన్ ఇవ్వమని కోరారు. రెండవది టెండర్స్ విషయం. షెడ్యూల్ ప్రకారం లేబర్ చార్జీలు ఏవయితే ప్రపోర్షనేట్‌గా పెరిగాయో వాటిని కట్టి ఇవ్వాలి. పాతరేట్లు మీదనే పనిచేస్తామని అన్నమాట వాస్తవమేనా? కావాలని ప్రభుత్వం మొండిపట్టు పట్టిన మాట వాస్తవమేనా? ఆ రోజే మేము హెచ్చరించాము. మీరు రీ టెండర్స్ పిలిస్తే 100 శాతం రేటు ఎక్కువ పెరుగుతుంది అని. ఇప్పటికయినా పనులు ఎప్పటివరకు పూర్తిచేస్తారు? టెండర్స్ ఫైనలైజ్ అయిందా? వర్క్ నడుస్తోందా? ఎప్పటివరకు పూర్తి అవుతుంది? 9.40 ఉ.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:- రెండు ప్యాకేజీలు ఇప్పటివరకు గ్రౌండ్ చేయడం జరిగింది; పోగ్రస్ కూడా బాగుంది. పని అనుకొన్న ప్రకారమే జరుగుతుంది. 3 ప్యాకేజీలు ఫిబ్రవరిలో గ్రౌండ్ చేయడం జరిగింది. 2, 3 18 ఈ మూడు 100 కోట్ల ఖర్చు కాగలవి. మిగిలిన ప్యాకేజీలు 150 కోట్లతో గ్రౌండ్ చేయడం జరుగుతోంది. 1993-94లో 40 కోట్ల 80 లక్షల ఎక్స్‌పెండిచర్. అలాగే ఎట్టి పరిస్థితులలోనూ ఈ సంవత్సరం లోపల 1 లక్ష 30 వేల ఎకరాలకు పొటెన్షియాలిటీ క్రియేట్ చేయాలని కమిట్‌మెంట్ ఉందని మనవిచేస్తున్నాను. డౌట్ ఏమిటంటే క్యాన్సిల్ చేయకుండా వారిద్వారా చేయించితే మనకు డబ్బు మిగులుతుందా అని. ఆ కంట్రాక్టరు మొదటినుండీ వరల్డ్ బ్యాంకుకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు. డేవరెట్ మెషినరీ సప్లయిచేయడం కోసం ఎడ్వాన్స్ తీసుకున్నారు. మొదటినుండీ లిటిగేషన్ మైండ్‌తో గవర్నమెంట్‌కు ఎట్లా కోర్టులోకి డ్రాగాన్ చేయడానికి ప్రయత్నం చేశారు తప్ప పనిచేయాలనే సంకల్పం లేదు. Because of their bad track record and because they don't have required machinery to deploy as per the World Bank standards we cannot but cancel the contract and to see that the things are extracted.

శ్రీ నిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- ఇప్పుడు మంత్రిగారి సమాధానంలో 1991లో ప్రపంచబ్యాంకు నిధులతో ప్రారంభించిన శ్రీరాంసాగర్ పనులు రద్దుచేసినట్లు మాట నిజమేనా అంటే నిజమే అంటే సరిపోతుంది. మంత్రిగారు అడిగారు కాబట్టి గౌరవనీయులైన చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆ జి.ఓ. గురించి శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. వర్క్ క్యాన్సిల్ కావడానికి కారణం అప్పుడు ఇచ్చిన జి.ఓ. అధికార యంత్రాంగం

తప్పువలన 100 కోట్ల పైన నష్టం వాటిల్లినందుకు మాట వాస్తవం. డిఫెక్టివ్ జీ.ఓ ఇచ్చి అందులో మాన్యుయల్ లేబర్‌కు ఇచ్చారు. మూడు నెలలో చేయాలని ఎగ్రిమెంట్ ఉంటే, మాన్యుయల్‌లేబర్‌తో చేయబడిన ఆడిట్ అబ్జక్షన్స్ ఇస్తే మీరు మీ ఇంజనీర్లు రెస్పాన్సిబుల్ అని జి ఓ. ఇస్తారా జీ.ఓ. డిఫెక్టివ్ ఉందని ప్రభుత్వాన్ని ఉపసంహరించుకోమని అంటే క్యాన్సిల్ చేశారు. దానిమీద ఎంక్వయిరీ చేసి ఏమీ చేయలేదు. శ్రీరాంసాగర్ వ్యాకెక్కు కింద వర్క్స్ కావాలి. ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాము. గతంలో జనార్ధనరెడ్డిగారికి మనవిచేశాము మీరు ఇచ్చిన డిఫెక్టివలన వచ్చింది అంటే జనార్ధనరెడ్డిగారు అప్పటి కప్పుడు క్యాన్సిల్ చేశారు. ప్రతిపక్షాల సూచనను అంగీకరించకపోవడంవలన వందల కోట్ల నష్టం వచ్చింది. ఇప్పటికయినా ఈ వర్క్స్ ఏ విధంగా టేకప్ చేస్తారు? ఎప్పటిలోగా చేస్తారు? చాలా 75 వేల ఎకరాలకు కెనాల్స్, డిస్ట్రిబ్యూటరీస్ అన్నీ అయిపోయింది. బాటిల్ నెక్ పని కాకపోవడం వలన ఇది సాగుకావడం లేదు. దీనిని గురించి ప్రత్యేకశ్రద్ధ వహించి నిర్ణయం లేసుకుంటారా? ఎప్పటిలోగా వర్క్ పూర్తిచేస్తారు? టెండర్స్ పైనలైజ్ చేశారా? ఇప్పటివరకు చేయకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– అధ్యక్షా, విద్యాసాగరరావుగారు నేను సమాచారం చెప్పినా కూడా తప్పుగా భావిస్తున్నారు; అంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. అబ్జెక్షన్ అంటే It only requires more information from the Government, instead you are restraining me.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మేము రెయిజ్ చేస్తే మీరు క్యాన్సిల్ చేశారు. We know that answer.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:– కంట్రాక్టర్లు మాకు మూడు నెలలు టైమ్ రావాలి మాన్యుయల్ లేబర్‌తో చేయడానికి మేము బేవర్స్ తెస్తాము. ఈ మూడు నెలలు మెషినరీ తీసుకొనే అవకాశం కలిగించమని స్పెసిఫిక్‌గా అడిగిన మీదట they have been allowed by the Government beyond that three months period అని జీ.ఓ. ఇచ్చారు. జీ.ఓ. చూశాను. అందులో నాకు డిఫెక్ట్ ఏమీ కనిపించలేదు. సవ్యంగానే ఉంది. దురదృష్టం ఏమిటంటే గవర్నమెంట్‌కు ఎగ్జిక్యూటివ్‌గా కోర్టులో డ్రాగాన్ చేశారు. They are interested in dragging on the litigation.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– డిఫెక్టివ్ జీ.ఓ. అని ప్రభుత్వం క్యాన్సిల్ చేస్తే, అసలు అధికారులకు బాధ్యతను ఫిక్స్ చేయాలి. అధికారులు ఇచ్చిన బాధ్యతారహితమయిన జీ.ఓ. ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వస్తే Now, you want to defend the G.O.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:– జీ.ఓ. తప్పు కాదు. 3 నెలలు మాకు కావాలని అడిగారు. దానిమీద జీ.ఓ. ఇచ్చారు. 100 కోట్ల నష్టం రాలేదు. That is wrong contention, at their request G.O. has been issued.

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– పాతచరిత్ర మర్చిపోతారా సార్· మేము మర్చిపోడానికి సిద్ధంగా వున్నాము· బెండర్స్ ఎప్పుడు ఫైనలైజ్ చేస్తారు? ప్రపంచ బ్యాంకు సహాయం ఏవిధంగా ఉపయోగించుకుందాము చెప్పమనండి·

మిస్టర్ స్పీకర్:– కమీషనరేట్ ఆఫ్ బెండర్స్ వారు పిలిచినదాంట్లో నష్టం వచ్చిన దాని మీద ప్రభుత్వం చర్య ఏమిటి అనేదే ఇది· ఇంతకంటే ఏమీ లేదు·

శ్రీ కుడుపూడి ప్రభాకరావు:– కొత్తగా బెండర్స్ పిలవడం జరిగింది· పనులు ఇప్పటికే గ్రౌండ్‌చేశారు· ఇంకో రెండు కన్సిడర్ చేయవలసి ఉంది· Already works have been grounded. They are going as per schedule.

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– ఎవరో అన్నారు శ్రీరాంసాగర్ ప్రాజెక్టును రద్దు చేయడం కోసం రంగం సిద్ధం అయింది అని· ఒకవేళ రేపు క్యాన్సిల్ చేస్తున్నారు అనే అభిప్రాయం వస్తుంది కనుక మీద్వారా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను· శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన 'వర్క్స్ సి·ఓ· 2 లో క్లియర్‌చేసి వెంటనే గ్రౌండ్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– మళ్లీ బెండర్స్ పిలుస్తున్నారా?

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– మళ్లీ బెండర్స్ అని·మీరు మా కొంపముంచకండి· అభిప్రాయం మీరు చెబుతున్నారు· లక్షలాది ఎకరాలు సాగు అయ్యే అవకాశం ఉంది·

శ్రీ కె· విజయభాస్కరరెడ్డి:– మీరు ముగ్గురు అడిగింది ఒకే ప్రశ్న· ఆయన మూడుసార్లు రిపీట్ చేశారు; 1994లో మేము షెడ్యూల్‌కు సిక్స్ అన్ అవుతున్నాము; 1994లో నీరు ఇస్తాము;; ఇప్పటికి గ్రౌండ్ అయినాయి;; తప్పకుండా శ్రీరాంసాగర్ షెడ్యూల్ చేస్తాము;; దీనిని వరల్డ్‌బ్యాంకు వాళ్లు క్వాలిటీ బాగాలేదని బ్లాక్‌లిస్ట్‌లో వేసినా చేయమని చెప్పడానికి నేను సిద్ధంగా లేను;; అందువలన మళ్లీ బెండర్స్ పిలిచి క్వాలిటీ బాగా మెయిన్‌టెయిన్ చేసేలా చూస్తున్నారు;; మొన్ననే శ్రీరాంసాగర్ మూవివచ్చాము;; ఎస్;;ఆర్;;బి;;సి;; కల్‌దుర్తి మూడడం జరిగింది;; దానిగురించి బాధలేదు;; 1994వరకు షెడ్యూల్ ప్రకారం నీరు ఇస్తాము;;

హోటళ్లు, ఆటోమొబైల్స్ యూనిట్లలో బాలకార్మికుల నియామకం

251–

*9067– శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):– ఉపాధికల్పనా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలోని హోటళ్లు, ఆటోమొబైల్ వర్కుషాపులలో అనేకమంది బాలకార్మికులు నియమింపబడుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయములో, వారి హక్కులను కాపాడడానికి ప్రభుత్వం తీసికొన్న చర్య ఏమి?

కార్మిక మరియు ఉపాధిశాఖామాత్యుల తరఫున పౌరసరఫరాల శాఖామాత్యులు (శ్రీ పి· జనార్ధనరెడ్డి):– (అ) అవునండీ·

(ఆ) బాల కార్మికులను నియమించినందుకు గాను, శాఖ ఇన్స్పెక్టర్లు యజమానులను శిక్షార్హులుగా చేస్తున్నారు· బాల కార్మికులను నియమించడాన్ని అరికట్టి, చట్టప్రకారం సంస్కరణ చర్యలు చేపట్టడం కోసం తదనంతర చర్యలు తీసుకోవడం, అభియోగాలు మోపడం కూడా జరుగుతున్నది·

9:50 శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, బాల కార్మికుల హక్కులను కాపాడడానికి,
ఉ: ఇప్పుడు ఉన్నచట్టాలు కాకుండా ఇంకా పకడ్బందిగా ఏమైనా చట్టాలు చేసే అవకాశాలు వున్నాయా? అంతేకాకుండా మన రాష్ట్రంలో హోటల్స్‌లో కాని, ఆటోమొబైల్ వర్క్‌షాపులలో కాని, ఇతరత్రా కాని ఎంతమంది బాల కార్మికులు పనిచేస్తున్నట్లుగా లేబరు డిపార్ట్‌మెంట్ లెక్కలు తీసిందో చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ పి· జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, బాల కార్మికుల గురించి ఇప్పుడు ఉన్న చట్టాలు బాగానే వున్నాయి· సామాజిక సమస్యలవల్ల, వారి వ్యక్తిగత ఇబ్బందులవల్ల కొంతమంది బాల కార్మికులు పనిచేయవలసి వస్తోంది· ఇప్పటివరకు 2555 కేసులు పెట్టడం జరిగింది, రూ· 10,400/– ఫైన్ కూడా వేయడం జరిగింది· హోటల్స్‌లో పనిచేస్తున్న బాల కార్మికులకు సంబంధించి 1,115 మందిపై కేసులు పెట్టడం జరిగింది· సుమారు 25 లక్షల మంది దాకా బాల కార్మికులు ఉన్నారు·

28·3·1994 నుండి 29·3·94 నాటికి వాయిదా వేయబడిన ప్రశ్న·

జిల్లా పరిషత్ పాఠశాలలకు గ్రాంట్–ఇన్–ఎయిడ్

241–

*9272– సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి (నకిరేకల్), డి· రాజగోపాల్ (ఆలంపూర్), బి· వెంకటేశ్వరరావు (మధిర), పి· రామయ్య (సిడుమోలు):– ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) జిల్లా ప్రజాపరిషత్తుల ఆధీనంలోని 1988–89 నుండి ప్రైశ్రేణికి పెంచబడిన అనేక ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలకు సహాయానుదానం (గ్రాంట్–ఇన్–ఎయిడ్) మంజూరు చేయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ పాఠశాలలకు ఎప్పటిలోగా గ్రాంట్–ఇన్–ఎయిడ్ మంజూరు చేయబడుతుంది?

ప్రాథమిక మరియు సెకండరీ శాఖామాత్యులు(డా·పి·వి· రంగారావు):– (అ) అవునండీ

(ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇది దగ్గర దగ్గర నాలుగైదు ఏళ్లనుంచి ఇదే మాట వినవస్తుంది· ఇప్పుడు వస్తున్న చావు ఎక్కడంటే, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ పెట్టి, ముగ్గురూ, నలుగురూ స్కూలు టీచర్లు ఉంటున్నారు· ఆ అప్పర్‌ప్రైమరీ స్కూల్స్‌లో స్కూలు అసిస్టెంట్స్ లేరు· ఒక్కరితో ఏడు క్లాసులు కూడా నడుపుతున్న ఉదాహరణలు కూడా వున్నాయి· ఇటువంటి స్కూల్స్ నడిపేకంటే మానెయ్యండి, తగాదాలేకుండా పోతుంది· ప్రభుత్వం ఆలోచిస్తుంది, పరిశీలిస్తుంది అని ఈ నాలుగేళ్లనుంచీ అంటున్నారు· ఆ విద్యార్థుల విద్యను నష్టపరిచేకన్నా, మొత్తం ఈ పాఠశాలలను ఎత్తివేయండి· ఎందుకొచ్చిన గొడవ? ఆ విధంగా ఎత్తివేసేలా వుంటే చెప్పండి, కనీసం వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభ దశలో అయినా ఈ పోస్టులన్నిటినీ ఫిలప్ చేస్తారా? ఐదవ తరగతి నుంచి పిందే పెట్టి, పిందే టీచర్ లేకుండా పిందే ఎట్లా వస్తుంది? పిందే లేదు, తెలుగు లేదు, స్కూలు అసిస్టెంట్ లేడు· అయినా ఏడవ తరగతికి చెప్పాలి· వాడు చదువుతున్నట్లు లెక్క, వీడు చదువుతున్నట్లు లెక్క· అసలు ఆ చదువు ఎందుకొచ్చిందని అడుగుతున్నాను· దానికంటే ఊరికే ఎత్తివేయండి·

డాక్టర్ పి·వి· రంగారావు (హన్మకొండ):– అధ్యక్షా, రిలీఫ్ ఆఫ్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ జి·ఒ·ఎంఎస్·నెం·238, తేదీ 27·5·86 ద్వారా ఇస్యూచేసారు· దీని ప్రకారం 1–9–85కు ముందు ఉన్న పాఠశాలలకు తప్పకుండా గ్రాంట్–ఇన్–ఎయిడ్ శాంక్షన్ చేయవలసిందిగా కొన్ని నియమనిబంధనలను ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకోవడం జరిగింది· దీని ప్రకారం బాలుర పాఠశాలలు అప్పటికి 5 సంవత్సరాలు పని చేయాలి ఓరియంటల్ పాఠశాలలు 4 సంవత్సరాలు అప్పటికి పనిచేస్తూ ఉండాలి, బాలికల పాఠశాలలు అప్పటికి మూడు సంవత్సరాలు పనిచేస్తూ ఉండాలి· దాని ప్రకారం 1·9·85 నాటికి పనిచేస్తున్న పాఠశాలన్నిటికీ గ్రాంట్–ఇన్–ఎయిడ్ రిలీఫ్ చేయవలసిందిగా జి·ఒ·ఎంఎస్·నెం·238, 27·5·86 నాడు ఈ ఆర్డర్ పాస్ చేయడం జరిగింది· అయితే మంత్రివర్గం సమావేశం 1986 ఏప్రిల్‌లో

జరిగింది. దాని ప్రకారం 1.4.77 నుంచి 1.9.85 దాకా గల మధ్యకాలంలో ప్రారంభించిన పాఠశాలలు కూడా అందులో ఇన్‌క్లూడ్ చేయవలసిందిగా, వాటికి కూడా గ్రాంట్–ఇన్–ఎయిడ్ రిలీజ్ చేయవలసిందిగా అనాడు మంత్రివర్గం నిర్ణయం చేయడం జరిగింది. అయితే 1988–89లోనే, అది ఎన్నికల సంవత్సరం, చాలా విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. దాని ప్రకారం 900 ప్రైమరీ పాఠశాలలను అప్పర్‌ప్రైమరీ పాఠశాలలుగానూ, 766 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌ను 766 హైస్కూల్స్‌గా మార్చడం జరిగింది. ఇందువల్ల రాష్ట్రానికి రూ. 80 కోట్ల దాదాపుగా అదనపు వ్యయం పడే అవకాశం వున్నది. అందువల్ల ఇప్పటికి 3336 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ వున్నాయి. వాటికి, వీటికి కలిపి అదనంగా వచ్చే రూ. 47.81 కోట్లు....

(అంతరాయం)

అధ్యక్షా, మీరు నాకు సమాధానం చెప్పే అవకాశం ఇవ్వాలి. పెద్దలు రాఘవరెడ్డిగారు సుదీర్ఘమైన ప్రశ్న ద్వారా తన ఆవేదన వెలిబుచ్చారు.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– అధ్యక్షా, రంగారావుగారి సమాధానాలు మేము నాలుగు సంవత్సరాల నుంచీ వింటూనే ఉన్నాము. ఇప్పటిదాకా ఏ సమస్యా పరిష్కారం కాలేదు. ముఖ్యమంత్రిగారు సభలోనే వున్నారు. వారి దీనికి సంబంధించి ఒక హామీ ఇస్తే బాగుంటుంది. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారు బోక్యం చేసుకోవాలని కోరుతున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, దాదాపు రూ. 80 కోట్ల అదనపు వ్యయం ప్రభుత్వంపై పడే అవకాశం వున్నది. ఈ లెక్కల ప్రకారం. 3336 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు డబ్బు ఇవ్వవలసివస్తే, రూ. 80 కోట్ల అదనపుభారం ప్రభుత్వంపై పడేటట్లు ఉంది. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకుని, వెంటనే హామీ ఇచ్చే అవకాశం లేదు. అయినా, వీలైనంత తొందరగా ఆర్థిక పరిస్థితులు బాగా చక్కబడితే తప్పకుండా ప్రభుత్వం వీటన్నిటి గురించి ఆలోచిస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎత్తివేయడానికి హామీ ఇవ్వడానికేమి? చదువు చెప్పలేనపుడు ఎత్తివేస్తామని చెప్పవచ్చు కదా?

మిస్టర్ స్పీకర్:– అంతకంటె ముఖ్యమైన విషయాలపై సి.ఎం.గారు స్టేట్‌మెంట్స్ ఇస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, 1986లో జి.ఒ. వచ్చింది అంటున్నారు కదా? 1985 తరువాత నల్గొండ జిల్లా పెదమూరు మండలం చెరువు అన్నారం వద్ద ఇద్దరు స్కూలు అసిస్టెంట్స్ కూడా లేరు. ఇది 1986కు పూర్వం దాకా లెక్క చూసుకొండి. అట్లాగే

ఓలేపల్లి, అట్లాగే పాముల గుళ్ళ. మీకు ఎన్ని వివరాలు ఇవ్వమంటే మేము అన్ని వివరాలూ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. వారు చెప్పేది కూడా పాటించబడలేదు. కొంత మంది స్పెషల్ టీచర్లను ఇచ్చారు. ఉన్న వారిని ఎత్తివేశారు. ఆ గ్యాంట్–ఇన్–ఎయిడ్ వస్తే, టీచర్స్ రాకుండా గ్యాంట్–ఇన్–ఎయిడ్ ఎక్కడకు పోయింది? ఒకవేళ మీరు భరించ లేమని అనుకుంటే మీరు ఎత్తివేయండి. లేకుంటే కర్ర పట్టుకుని, గొడ్లు కాసుకునే పని అయినా నేర్పండి, ఇదే మా అభివృద్ధి అని.

మిస్టర్ స్పీకర్:– సి.ఎం.గారి స్టేట్‌మెంట్ ఉన్నది.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, 3336 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఉన్నాయి. అదనంగా ఒక్క సంవత్సరంలో, బహుశ, నేను అనాలోచితంగా అన్న పదం ఉపయోగించకూడదు. కాని 900 పాఠశాలలను అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా 766 అప్పర్ ప్రైమరీ పాఠశాలలను హైస్కూల్స్‌గా, కొన్ని నియమాలను కూడా పాటించకుండా, కొన్ని ఫీడర్.... అది ఒక విరమిడ్‌లా ఉంటుంది. అప్పర్ ప్రైమరీ పాఠశాలలను ఫీడ్ చేయడానికి 10:00
ప్రైమరీ పాఠశాలలు అవసరము. ఎన్ని ప్రైమరీ పాఠశాలలు అవసరమో వాటికి మాత్రమే ఉ.
అప్పర్ ప్రైమరీ పాఠశాలలు అప్‌గ్రేడ్ చేయాలి. ఒక హైస్కూల్‌ని ఫీడ్ చేయడానికి ఎంత మంది విద్యార్థులు అవసరమో అది దృష్టిలో పెట్టుకొని అప్పర్ ప్రైమరీ పాఠశాలలు అప్‌గ్రేడ్ చేయాలి. ఈ కనీస విద్యార్థుల సంఖ్య ఉందా లేదా అనే ఆలోచన లేకుండా దాదాపు 900 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు చేయడంతో విద్యార్థుల సంఖ్య లేకుండా కొన్ని ప్రాంతాలలో ఉంది. కొన్ని ప్రాంతాలలో 1:50 అంటే ఒక టీచర్ 50 మంది విద్యార్థులూ వున్నారు, ఒక్కొచోట ఒక టీచర్, 100 మంది విద్యార్థులూ వున్నారు. విచిత్రమయిన పరిస్థితి ఏమంటే ఉపాధ్యాయులు ఎక్కువ మంది వున్నారు. విద్యార్థులు తక్కువ మంది వున్నారు. ఇలా అనానుచితంగా ఒక సంవత్సరంలో 900 ప్రైమరీ పాఠశాలలను ప్రారంభం చేయడం, 760 హైస్కూల్స్‌ని అప్పర్ ప్రైమరీ పాఠశాలలను ప్రమోట్ చేసి అప్‌గ్రేడ్ చేయడంవల్ల రూ. 80 కోట్లు అదనపు వ్యయం రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. ఇలా క్లోజ్ చేయడం చాలా సులభమని శ్రీ రాఘవరెడ్డిగారు అంటారు. విద్యార్థులు లేక మేము పాఠశాలలు క్లోజ్ చేస్తే, విచిత్రం ఏమంటే పాతబస్తీలో కొన్ని పాఠశాలలు ప్రారంభం చేశాము, అక్కడ విద్యార్థులు లేరు, విద్యార్థులు లేని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఏమి చేస్తారని, అదనంగా పనిచేసే ఉపాధ్యాయులను ప్రక్క పాఠశాలలకు ట్రాన్స్‌ఫర్ చేస్తే, విద్యార్థులు లేకపోయినా ఫరవాలేదుకానీ ఉపాధ్యాయులు మాత్రం ఉండాలి అంటే ఎలా? జిల్లా పరిషత్తు పాఠశాలలో ఇదే పరిస్థితి ఉంది. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులను ప్రైమరీ పాఠశాలలకు ప్రమోట్ చేస్తే తప్ప లాభం లేదు. అదే విధంగా హైస్కూల్‌లో విద్యార్థులు కావాలంటే అప్పర్ ప్రైమరీ నుండి విద్యార్థులు అవసరం. ఇలా కనీస నియమ నిబంధనలు లేకుండా 760 హైస్కూల్స్‌ని అప్‌గ్రేడ్ చేసినా, చాలాచోట్ల విద్యార్థులు లేని పరిస్థితి ఏర్పడింది. చాలా చోట్ల విద్యార్థులు ఉండి, ఉపాధ్యాయులు లేకపోతే ప్రభుత్వానికి చెప్పవచ్చుకానీ, ఉపాధ్యాయులు ఉండి విద్యార్థులు లేకపోతే అది విచిత్రమయిన పరిస్థితి. 1988–89లో జరిగిన నిర్ణయం.

(అంతరాయం)

ప్రస్తుతం రూ. 80 కోట్లు అదనపు వ్యయాన్ని భరించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. ఆర్థిక పరిస్థితులు బాగుపడితే దీనిని పరిశీలించడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– సమాధానం చాలా? ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ ఉంది. అక్విజిషన్ అయిపోయింది. అదర్ స్టేట్‌మెంట్స్.

(అంతరాయం)

మహమ్మద్ వీరాసత్ రసూల్ ఖాన్ (చార్మినార్):– హీ యీజ్ గివింగ్ రాంగ్ స్టేట్‌మెంట్.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మంత్రిగారి సమాధానం ఎలా ఉందంటే, అయ్యగారి గుర్రాన్ని పెద్దపులి తిన్నట్లు ఒకసారి చెప్పమంటే మొదటికే మోసం పెట్టారు. బొంకరా, బొంకరా బొల్లన్నా అంటే మా ఊరి మిరియాలు తాటికాయంత లావు అన్నారు. ఆయన చెప్పింది అలా ఉంది. పాఠశాలల్లో పిల్లలు లేని.....

డాక్టర్ పి.వి. రంగారావు:– వారి ఇంటి పేరు 'బి' కాబట్టి బొంకరం వారికి అలవాటు అయిపోయింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– నేను సామెత చెప్పాను. వర్తింపచేసుకోండి. నాకు అభ్యంతరం లేదు. వారు వర్తింపచేసుకోవాలనే నా కోరిక కూడా. పిల్లలు లేని చోట్ల ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రిగారు ఇక్కడ వున్నారు. విచారణ కమిటీని వేయమనండి.

(అంతరాయం)

నాకిది అర్థం కాని విషయం. ఈ సమాధానం గత 4 సంవత్సరాల నుండి వేస్తే ఈనాడు చెప్పారు రూ. 80 కోట్లు వ్యయం అవుతుందని అన్నారు. రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో వ్రాసుకుంటాము, అక్షరాస్యత కల్పిస్తాము, నిరక్షరాస్యత రూపుమాపుతాము అని. కానీ రూ. 80 కోట్లు అవుతుంది, ఉన్న పాఠశాలలు పీకేస్తామని చెప్పండి. 4 సంవత్సరాల నుండి ఒక యాక్టివ్ కన్‌సిడరేషన్ అంటే మాకు అర్థం కావడం లేదు- అసలు స్కూల్స్ ఉంచుతారా, ఎత్తివేస్తారా? ఎత్తివేయమనండి.

మిస్టర్ స్పీకర్:– యాక్టివ్ కన్‌సిడరేషన్ అని ఇంగ్లీష్‌లో.

డాక్టర్ పి.వి. రంగారావు:– సమాధానం అది కాదు, క్లోజ్ చేస్తారా? ఓపెన్ చేస్తారా? అసలు పాఠశాలకి తగినంతమంది హైస్కూల్ విద్యార్థులు లేకుండా అప్‌గ్రేడ్ చేయడానికి వీలులేదు.

(అంతరాయం)

ఆర్థిక శాఖామాత్యులు లేచారు మాట్లాడడానికి· రూ· 80 కోట్లు ఇప్పిస్తే నాకు అభ్యంతరం లేదు అన్ని ఓపెన్ చేయవచ్చు·

(అంతరాయం)

శ్రీ కె· రోశయ్య:– ఒక రిక్వెస్ట్· ఈ ప్రశ్న మీద చాలామందికి ఆసక్తి ఉంది· మజిలీస్ నుండి రసూల్‌ఖాన్, మస్కతీ లేస్తున్నారు· ఇలా క్వశ్చన్ అవర్‌లో అయ్యేట్లు లేదు· ఈ మధ్య చూస్తున్నాము, సెమినార్‌లో కొన్ని థీమ్స్ ఎక్స్‌పేన్ చేయమంటే స్లైడ్స్ పెట్టి, గ్రాఫ్స్ పెట్టి మొదలయినవి చేయడం ఉన్నాయి· వీరు ఒక మాట వారి గదికి వెళ్లి కూర్చోమనండి· ఆయన ఎక్స్‌పేన్ చేస్తారు· ఫిరమిడ్ ఎలా ఉంటుంది, ఫీడర్ ఛానల్ ఎలా ఉంటుంది, ఇవన్నీ ఈ క్వశ్చన్ అవర్‌లో జవాబుచెబితే అర్థం అయ్యేది కాదు· నాకూ అసలు అర్థం కాలేదు· రంగారావుగారిని అడిగి ఒక గంటసేపు సమయం తీసుకొని ఆయన గదికి వెళ్లి స్లైడ్స్‌లో గ్రాఫ్స్ మొదలైనవి ఎప్పుడయినా నేర్చుకుందాము· ఈ పూటకు వదిలేయండి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– రోశయ్యగారూ రావాలి·

డాక్టర్ పి·వి· రంగారావు:– నాకేమీ అభ్యంతరం లేదు· ఫీడర్ ఛానల్, ఫిరమిడ్ గురించి అందరికి చెప్పడానికి సిద్ధంగా వున్నాను· ప్రభుత్వానికి విద్యారంగంపట్ల చాలా చిత్తశుద్ధి ఉంది· మా ముఖ్యమంత్రిగారికి విద్యార్థులంటే చాలా ప్రేమ· కాబట్టి మాకు విద్యారంగంలో ఏ అపోహలూ ఉండవు· తప్పకుండా వారిని మాట్లాడమనండి· వారి సలహాలు తీసుకొని ప్రభుత్వ పరిస్థితిని వివరిస్తాము· ఏ మాత్రం అవకాశం వున్నా సలహాలను పాటించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ప్రయత్నం చేస్తూనే ఉంటుంది·

(అంతరాయం)

శ్రీ పి· నాగేశ్వరరావు:– మేము రంగారావుగారికన్నా ముందే వదివాము· వెనక వదవలేదు· కాబట్టి వారి దగ్గర క్లాస్ తీసుకోవలసిన అవసరం లేదు· రోశయ్యగారూ మాతో వస్తే మంచిది·

(అంతరాయం)

మంత్రిగారి రూమ్ క్లాస్ వద్దు, తమరి రూమ్‌లో క్లాస్ పెట్టుకుందాము, రోశయ్యగారూ పార్మిసిపేట్ చేస్తే బాగుంటుంది· కాబట్టి తమరి రూమ్‌లోనే పెడదాము· మీరు విందురు, బాగాలేకపోతే మేము ఇబ్బంది పడ్తాము·

మిస్టర్ స్పీకర్:– నా రూమ్‌లో అవసరం లేదనుకుంటా· మీరూ, వారూ కూర్చుని తేల్చుకోండి· మీరు సాటిస్‌ఫై అవ్వడం లేదు, నేనేమి చేయాలి? అయన క్లియర్‌గా చెప్పారు·

డాక్టర్ పి·వి· రంగారావు:- మామూలుగా ప్రతిపక్ష నాయకులకి, ప్రజలకూ కొన్ని అపోహలు వున్నాయి, సామాన్యంగా ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉండరనే అపోహ ఉంది· కానీ వివిత్రమయిన వాస్తవాలు తెలుసుకోవాలి· కొన్ని చోట్ల ఉపాధ్యాయులు ఉంటారు తగిన సంఖ్యలో విద్యార్థులూ ఉంటారు· ఓరియంటల్ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉంటారు కనీసం 9 మంది విద్యార్థులు లేకుండా ఉన్న పరిస్థితి ఉంది· ఈ పరిస్థితులన్నీ వారికి వివరించడానికి నాకు అబ్జక్షన్ లేదు· నా వద్దకు వస్తే ఫిరమిడ్ ఏమిటి, విద్యార్థుల సంఖ్య ఏమిటో అనేది చెప్పడానికి నాకు అభ్యంతరం లేదు·

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ منسٹر کہہ رہے ہیں کہ بچے نہیں ہونیکی وجہ سے اسکولس ختم کردیئے جارہے ہیں۔ یہ سب جھوٹ بول رہے ہیں۔ ہمارے سنہ پر ہی یہ جھوٹ بول رہے ہیں۔

شری پی وی رنگاراؤ:۔ آپ کے ساتھ بات کرنے کیلئے تیار ہوں لیکن کے اندر کچھ اسکولس بند کردیئے ہیں۔ کچھ ٹیچرس کے تبادلے کردیئے ہیں۔ وہاں پر طلبا نہیں ہیں۔ ۱۰۹ بھی نہیں ۹ بچے بھی نہیں آرہے ہیں۔ پوری لسٹ آپ کو دیدونگا۔ آپ دیکھ سکتے ہیں۔ اسمیں کوئی راز کی بات نہیں ہے۔

شری ابراہیم بن عبداللہ مسقطی:۔ یہ سب جھوٹ ہے اگر ایسا ہے تو میں استعفیٰ دیکر چلے جاؤنگا۔ میں کبھی جھوٹ میں بولتا۔ آپ کبھی بھی اولڈ سٹی میں گورنمنٹ اسکولس کے فنکشن میں نہیں آتے سوائے آپ خانگی اسکولس کے فنکشن میں آتے ہیں۔ آپ اپنے بلاس پر آنے نہیں دیتے۔ آپ بات کرنے کیلئے کبھی وقت نہیں دیتے۔

(At this stage the MIM Members, lead by Sri Ibrahim Bin Abdullah Masquati, staged a walk out)

Dr. P.V. Ranga Rao:- I stand by what I said. In old city, there is lack of students. Some teachers were not posted in nearby schools because of lack of strength. I can give you the names of such schools, their numbers, address and area - absolutely there is no secrecy in the Department of Education.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- మంత్రిగారు ఏమంటున్నారంటే చాలా చోట్ల పిల్లలు లేరు, ఉపాధ్యాయులు ఎక్కువగా వున్నారని చెపుతున్నారు· అది డిపార్ట్‌మెంట్ అసమర్థతో లేక మంత్రిగారిదో కానీ, అధ్యాపకులు ఎక్కువగా ఉన్న దగ్గర నుంచి తక్కువగా ఉన్న దగ్గరకు పంపవచ్చు కదా, ఎందుకు పంపించడం లేదు·

డాక్టర్ పి·వి· రంగారావు:- అదే చేస్తున్నాము అధ్యక్షా····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- దయచేసి పూర్తిగా వినండి, సబ్జక్ట్ టీచర్స్ లేకుండా ఆ విద్యార్థులు ఎట్లా ఉంటారు, చదివి వారు ముందుపడడానికా లేక ముంచడానికా ఈ పాఠశాలలు పెట్టింది అన్నది ఇక్కడ సమస్య· సబ్జక్ట్ టీచర్స్ లేకుండా, ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు లేకుండా అప్పర్ ప్రైమరీ స్కూల్ ఉన్నాయి· ఈ రోజు ఎస్·జి·బి·టి· టీచర్స్ 5వ తరగతి లెక్కలు చెప్పలేకపోతున్నారనేది మంత్రిగారు గుర్తించారా, తెలుగు పండిట్స్

లేరు, హిందీ పండిట్స్‌లేరు, ఈ సబ్జెక్ట్‌ను పెట్టి మేము చెపుతున్నామని మోసము చేస్తున్నారు కదా· ఎక్కువగా ఉపాధ్యాయులు ఉన్నచోటనుండి తక్కువగా వున్నచోటకి మార్చడానికి జిల్లా అధికారులకు అధారాలు ఇవ్వండి, అది కూడా చేయలేదా?

డాక్టర్ వి·వి· రంగారావు:– పెద్దలు రాఘవరెడ్డిగారు మేము చేసిన పనిని కూడా అప్రీషియేట్ చేయడం లేదు· అన్ని జిల్లా పరిషత్‌లకు ఇవ్వడం జరిగింది· ఎక్కువగా వున్న చోట నుంచి ఉపాధ్యాయులను తక్కువగా ఉన్నచోటకి ట్రాన్స్‌ఫర్ చేసి, రేషనలైజేషన్ చేయమని అందరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది· ఆ పని జరుగుతోంది· అదే విధంగా 18 వేల టీచర్ పోస్టులు రిక్రూట్ చేయడానికి ప్రయత్నంచేస్తున్నాము, వీల్లైనంత త్వరలో చేస్తాము· రాఘవరెడ్డిగారి ఆవేదన మాకు అర్థమయ్యింది, వారికి విద్యార్థుల పట్ల ప్రేమ ఉన్న సంగతి మాకు తెలుసు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అసలు జరగడం లేదు, అటువంటి ఆదేశాలే రావడం లేదు· నేను అడుగుతున్నాను ఏ ఆర్డర్ ప్రకారంగా అని·

ముఖ్యమంత్రి ప్రకటనలు.

1· నాగార్జునసాగర్ నీటిని 15·4·94 వరకు రిలీజు చేయుట గూర్చి

Chief Minister (Sri Kotla Vijaya Bhaskara Reddy):- Sir, on the representation of a large number of farmers of Nalgonda, Krishna and Prakasham District, I have instructed to release water from Nagarjunasagar Project for Irrigation upto 15.4.1994, to save standing crops and to ensure drinking water needs of the people.

(The statement of the Chief Minister was met with applause)

2· ఎర్రకాలువ రిజర్వాయరు గురించి·

Sri K. Vijaya Bhaskara Reddy:- The Yerrakalva Reservoir is a Medium Irrigation-cum-Flood moderation scheme proposal across Yerrakalva River. The Project is constructed as a flood moderation scheme to protect about 20,000 Acres, from floods in addition to 25,000 acres will be brought under cultivation (Khariff wet) under the two canals i.e., Left Main Canal of 7.59 K.M.s long and Right Main Canal of 45.00 K.M.s long.

In 1981, Government have sanctioned a sum of Rs. 245.00 lakhs for works involving head works and reservoir only. While sanctioning this amount for Yerrakalva Reservoir Project, the then Government decided that the cost of the distributories and rest the work should be met by the beneficiaries under the Project. The reservoir work is completed

and storage is available now. The District Collectlor reported that the farmers are unable to contribute towards the cost of distributory system.

On the representation of the farmers, my Government has now decided to take up the distributory system of Yerrakalva Reservoir Project entirely with Government funds without insisting for the contribution from beneficiaries.

A sum of Rs. 250.00 lakhs has already been allocated during 1994-95 for taking up the excavation of this distributory system.

(3) గ్రామీణ నీటి సరఫరా గురించి·

Sri K. Vijaya Bhaskara Reddy:- The policy of the Government right from the beginning has been to concentrate maximum on the augmentation, acceleration of rural water supply programmes either by providing spot sources or P.W.S. schemes or comprehensive schemes wherever required. As the Hon'bel Members are aware that Government has adopted ia strategy of not "fire fighting", only during the scarcity periods but to systematically attend to the long term mitigation in the chronically drought prone areas. That is why especially during this year 1993-94 funds under C.R.F. and regular R.W.S. have been systematically and scientifically integrated and allocations have been doubled in the case of rural water supply and tripled in the case of urban water supply (in the case of funds released under Calamity Relief). That is why under rural water supply we have allocated on all time high amount of Rs. 150.00 crores under all heads put together during 1993-94 (C.R.F. and R.W.S.). To attend to the scarcity towns under urban water supply of Rs. 18.00 crores was allocated as against about Rs. 6.00 crores allocated during 1992-93 which itself was an all time high.

While attending to the scarticy areas we have been carrying out a systematic survey of problem village especially fluoride affected and saline affected areas and trying to mobilise not only State resources but also the funding from Government of India and also external assistance. As a major achievement in this direction we have obtained a sanction for Rs. 100.64 crores for 12 projects spread over 10 districts (details enclosed in Annexure-I). We will continue to press for projects in the remaining fluoride affected and other problem areas.

In this connection, I would also like to mention the proposal of A.P. III Project under Netherlands Aid programme for the district of Nalgonda and Ranga Reddy covering as many as 660 fluoride affected hamlets and villages at a cost of Rs. 273.86 crores.

Ministry of Rural Development,
Rajiv Gandhi National Drinking Water Mission
Paryavaran Bhawan, C.G.O. Complex,
Lodhi Road, New Delhi.

From Sri C. Ganapathi, Deputy Adviser (T.R.C.)

To

Sri P. Kondala Rao
Engineer-in-Chief,
Panchayat Raj Engineering Department,
Government of Andhra Pradesh,
Gagan Vihar, M.J. Road, Hyderabad.

I am directed to inform that:-

I2 Schemes for providing water supply to 894 villages and 73 habitations at an estimated cost of Rs. 1,064.40 LAC under submission of control of Fluorasis, Salinity and Scarcity for the Districts of Kurnool, Guntur, Mahabubnagar, Nellore, Rangareddy, Prakasam, Nizamabad, Cuddapah, Karimnagar and East Godavari in Andhra Pradesh have been approved by Government of India as per the details given below:

Sl. No.	Name of the project	Number of villages and habitations	Approved cost (Rs. in lakhs).
(1)	(2)	(3)	(4)
1.	Providing comprehensive piped water supply scheme to Pulivendla and 182 other villages of Cuddapah District.	182	2236.30
2.	Providing comprehensive P.W.S. to Pondalur and 55 other villages of Cuddapah District.	57	207.90
3.	Providing comprehensive P.W.S. to 41 in Vontimitta Mandal Cuddapah District.	41	83.40

ప్రకటనలు : (1) ప్రభుత్వ బిల్లులకు సవరణలు సమర్పించు వివరాల గురించి.

(1)	(2)	(3)	(4)
4.	Providing comprehensive P.W.S. to 14 habitations in Tallaruva Corangi and Codidmogi Panchayati in East Godavari District.	31 14 hab.	1306.20 169.20
5.	Providing C.P.W.S. to 75 Vill. + 6 hab. Karimnagar District.	81	1306.25
6.	Providing comprehensive piped water supply scheme to Hellamkonda and 16 other villages Guntur District.	17	253.75
7.	Rural Water Supply Project in Nizamabad District.	128 59 hab.	2132.65
8.	Providing drinking water supply to 71 fluoride affected villages in Prakasam District.	71	224.75
9.	Rural Water Supply Project in Mahabubnagar District.	68	1023.95
10.	Providing drinking water supply to 97 fluoride affected villages in Ibrahimpatnam area of Rangareddy District.	97	377.60
11.	Providing C.P.W.S. schemes and individual schemes in Kurnool District.	126	1388.40
12.	11 C.P.W.S. schemes and 95 individual P.W.S. schemes in Atmakur area of Nellore District.	97	660.25
	Total 894 Villages + 73 Habs.		10064.40

ప్రకటనలు.

(1) ప్రభుత్వ బిల్లులకు సవరణలు సమర్పించు వివరాల గురించి.

Mr. Speaker:- I am to announce to the House that amendments to the following Bills will be received upto 1.30 p.m. on 29th March, 1994.

సభా కార్యక్రమము·

1. The Andhra Prade[illegible] Bill 29 of 1993).

2. The Andhra Prad[illegible] Bill 1994 (L.A. Bill N[illegible]).

3. The Andhra Pr[illegible] Bill, 1994 (L.A. Bil[illegible]).

re: Electio[illegible] Committe[illegible]

Mr. Speak[illegible] of the follow[illegible]

1. Smt[illegible]
2. Sri[illegible]

Have [illegible] Committee[illegible]

I dec[illegible] Estimates.

సభా కార్యక్రమము

శ్రీ పి· నాగేశ్వరరావు.– అధ్యక్షా, మా యిం[illegible] క్రైనాల్స్ నుంచి నీరు ఇచ్చినందుకు సంతోషం సార్· మేము దానికి [illegible] యానికి వచ్చి ముందు పర్మిషన్ తీసుకొన్నాము తరువాత ఒక అంశం ఎత్తి చెప్

మిస్టర్ స్పీకర్.– సర్వీస్ మ్యాటర్స్ వున్నాయి· ··

శ్రీ పి· నాగేశ్వరరావు:– టి·ఎల్·ఎన్· రెడ్డి రిపోర్ట్ ఇచ్చారు, దానిపై చర్చ జరపాలని అడిగాము, జర్నలిస్టుని తీసుకుపోయి కాల్చి చంపారు· అతను ఉదయం పిలేఖరి· దానిపై చర్చ జరపని కోరాము· ప్రభుత్వం వారు డిస్కస్ చేయడానికి విముఖత చూపారు· ఇది అవాస్తవికంగా కినిపిస్తోంది, అతనిని తీసుకువెళ్లి కాల్చాలని కాల్చి చంపారు, దానిని ఎన్‌కౌంటర్ అని చెప్పారు· మీరు దీనిపై చర్చకు విద్యంగా లేనందువల్ల మేము నిరసన తెలుపుతూ మా పార్టీ వాకౌట్ చేస్తున్నది·

(సి·పి·ఐ· పార్టీకి చెందిన సభ్యులు వాకౌట్ చేసిరి)

శ్రీ బి· వెంకటేశ్వరరావు.– అధ్యక్షా, పోలీసులు ఫేక్ ఎన్‌కౌంటర్ అయితే వెప్పారో అదే వర్షన్‌లో రిపోర్ట్ వచ్చింది· ఉదయం పిలేఖరి శ్రీ లసూర్తిని చంపినదాంట్లో చర్చ కావాలని

మేము అడిగినా ప్రభుత్వం నిరాకరించినది దానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(సి.పి.ఐ. (ఎం.) పార్టీ సభ్యులు వాకౌట్ చేసిరి)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– రసూల్ జర్నలిస్టు ఎన్‌కౌంటర్ పేరుతో చన్పోవడం జరిగింది, దీనికి మా బాధ ఇదివరకే వ్యక్తం చేశాము. రాష్ట్రములో ఇటువంటి పరిస్థితులు పునరావృతము కాకుండా లెజిస్లేచర్ వెపన్స్‌తో జరుగుతున్న హత్యలు, అన్ లెజిస్లేచర్ వెపన్స్‌తో జరుగుతున్న హత్యలను పూర్తిగా మళ్ళీ జరుగకుండా. శాంతిభద్రతల పరిరక్షణ కోసం అన్ని పార్టీల వారూ ఆలోచించవలసిన అవసరం వుంది. అప్పుడు ఆలోచించనప్పుడు ఇటువంటి హత్యా కమీషనునుగానీ వాటికి గానీ ఆస్కారం వుంటుంది. అలా కాకుండా వుండాలన్న దానికి అందరి తోడ్పాటును కోరుతూ నేను కూర్చుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– ఈ సమస్యపైన ఇంతవరకూ ప్రశ్నా సమయాన్ని ఫిలేఖరులు బహిష్కరించారు. ప్రధాన ప్రతిపక్ష మైన టి.డి.పి. వారు కూడా వారికి సానుభూతిగా ప్రశ్నా సమయాన్ని బహిష్కరించారు. మేము ఈ సందర్భంగా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతోబాటు చర్చకు అవకాశం యివ్వమని ప్రభుత్వాన్ని కోరాము, అయినా ప్రభుత్వం ఎందుచేతనో అందుకు సిద్ధపడలేదు. నేను విలేఖరులయొక్క ఉద్యమానికి సానుభూతిగా, ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్‌గారు సభనుంచి వాకౌట్ చేశారు)

(అంతరాయం)

శ్రీ ఎన్ వి.కృష్ణయ్య:– అధ్యక్షా, బి.ఎల్.ఎన్. రెడ్డి కమీషను వచ్చిన మరుసటి రోజే ఈ విషయాన్ని మేము తమ దృష్టికి తెచ్చాము. అయినా ఇటువంటి న్యాయవిచారణ సంఘాత మీద, అసెంబ్లీమీద మిగిలిన జనాలకు కూడా సంపూర్ణంగా విశ్వాసం పోతున్నది. పట్టపగలు, నట్టనడిబజారులో సాయంత్రం 5 గంటలకు గులాం రసూల్‌ను, ఆయన స్నేహితుడు శ్రీ విజయసారధిరావును ఇద్దరినీ అరెస్టు చేసి సరూర్‌నగర్ పోలీసు స్టేషనులో చంపేసి, హత్యచేసి, ఆ తరువాత ఒకానొక పాడుబడిన యింటిలో పెట్టి ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని పోలీసులు ప్రకటిస్తే – న్యాయవిచారణలో కూడా పోలీసులు అదే బలపరిచారు. ఇది ఎలాంటి న్యాయవిచారణ? కనుక ప్రభుత్వంపై, పోలీసులపై విశ్వాసం సంపూర్ణంగా ప్రజలలో పోతున్నది. ఈ న్యాయవిచారణ పూర్తిగా అబద్ధం. కనీసం దాని మీద శాసనసభలో చర్చకు అవకాశం ఇవ్వకుండా చేయడంపట్ల, అన్నిటికీ నిరసనగా సి.పి.ఎం.ఎల్. నుంచీ మేమిద్దరం వాకౌట్ చేస్తున్నాము.

(ఎన్.వి. కృష్ణయ్య, గుమ్మడి నర్సయ్య వాకౌట్ చేశారు)

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ انکونٹر کے نام پر جیسے چاہے مار ڈالا جارہا ہے ۔ ہر ایک کے ساتھ ایسا ہی سلوک کیا جارہا ہے ۔ آج اخبار والوں کے ساتھ بھی وہی سلوک کیا جارہا ہے ۔ سیفٹی کسی کی بھی نہیں ہے ۔ انکونٹر کے نام پر مار ڈالا جارہا ہے ۔ حکومت ہر ایک کا منہ بند کردے رہی ہے ۔ اس تعلق سے احتجاج کرتے ہوئے ہم اپنی سیٹوں پر بیٹھ جاتے ہیں ۔

సభా సమక్షములో వుంచిన పత్రములు

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Mr. Speaker:- All papers are deemed to have been laid on the Table of the House: 10·2 &·

Copies of the following notifications pertaining to Transport, Roads and Buildings (Tr. II) Department, issued as required under Section 9 (2) of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963.

Sl. No.	Government Orders.	Date
1.	G.O.Ms.No. 1037	28.10.1992
2.	G.O.Ms.No. 1038	28.10.1992
3.	G.O.Ms.No. 1055	02.11.1992
4.	G.O.Ms.No. 279	19.11.1992
5.	G.O.Rt.No. 1200	11.12.1992
6.	G.O.Rt.No. 48	12.01.1993
7.	G.O.Rt.No. 57	18.01.1993
8.	G.O.Rt.No. 125	10.02.1993
9.	G.O.Rt.No. 187	03.03.1993
10.	G.O.Ms.No. 75	27.04.1993
11.	G.O.Ms.No. 76	27.04.1993
12.	G.O.Ms.No. 77	27.04.1993
13.	G.O.Ms.No. 78	27.04.1993
14.	G.O.Ms.No. 79	27.04.1993
15.	G.O.Ms.No. 80	27.04.1993
16.	G.O.Ms.No. 81	27.04.1993
17.	G.O.Rt.No. 486	15.05.1993
18.	G.O.Ms.No. 95	21.05.1993
19.	G.O.Ms.No. 96	21.05.1993
20.	G.O.Ms.No. 97	21.05.1993
21.	G.O.Ms.No. 98	21.05.1993
22.	G.O.Ms.No. 114	08.06.1993
23.	G.O.Ms.No. 115	08.06.1993

2. A copy of the Eighteenth Annual Report of Sponge Iron India, Limited, for the year 1992-93 together with Audit Report and comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with section 619-A(3) of Companies Act, 1956.

3. Copies of the Report of the Comptroller & Auditor-General of India for the year ended 31.3.1993 No. (1) (Commercial) and No. 2 Revenue Receipts 1993, as required under clause (2) of Article 151 of the Constitution of India.

III. Presentation of Reports of the Committees:

Presentation of the Report of the Select Committee on the A.P. Municipal Laws (Third Amendment Bill), 1993.

Report of the Select Committee on the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1993.

Presentation of the Reports of the Committee on Public Accounts:

Reports of the Committee on Public Accounts.

1. Twenty-first Report on the Report of the C. & A.G. of India (Civil Autonomous Bodies) for the year 1986-87 pertaining to the A.P. Sports Council Wing of Employmnt Generation and Youth Service Department.

2. Twenty second Report on Finance Accounts, Appropriation Accounts and Report on the C. & A.G. of India (Civil) for the year 1987-88 pertaining to General Administration, Municipal Administration and Urban Development, Energy and Forests (Forests) and Irrigation and C.A.D. Departments.

3. Twenty third Report on Finance Accounts, Appropriation Accounts and Report of the C. & A.G. of India (Civil) for the year 1988-89 pertaining to Panchayati Raj and Rural Development, Women Development, Child Welfare and Labour, Home (Judiciary), Municipal Administration and Urban Development, Transport, Roads & Buildings, Animal Husbandry and Fisheries and Irrigation and C.A.D. Departments.

4. Twenty fourth Report on the Report of the C. & A.G. of India (Civil) for the year 1989-90 pertaining to Housing Department.

PRESENTATION OF THE REPORT OF THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION.

The Fourth Report of the Committee on Subordinate Legislation (1993-94).

Government Bill:

THE ANDHRA PRADESH CINEMAS (REGULATION) (AMENDMENT) BILL, 1994.

Sri D. Srinivas (Minister for Information and Public Relations, Cinematography and Film Development Corporation): Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1994.

Mr. Speaker:- Motion moved.

The question is:

That leave be granted to introduce the Andhra Pradesh Cinemas (Regulation) (Amendment) Bill, 1994.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమము

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– మీరు సర్వీసు మాటర్స్ మాత్రమే తీసుకోండి దానికి మేము కట్టుబడి వున్నాము· నిన్న పానల్ స్పీకర్‌గారిని 304 తీసుకోమని మీరు చెప్పి పోయారు· అప్పుడు 304 లు రెండు మాత్రమే తీసుకున్నారు· సంఘి ఇండస్ట్రీస్ గూర్చి 304లో మాట్లాడడానికి సిద్ధంగా వున్నాము· ఆ సమయంలో హౌస్‌ను అడ్జర్న్ చేశారు·

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు సర్వీసు మాటర్స్ మాత్రమే· 304లు పోస్టుపోను అయితే సమాధానం వాళ్లు యిస్తారు·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– ప్రభుత్వం జవాబు చెప్పడం జరిగింది· సంఘీ ఇండస్ట్రీస్ గూర్చి·····

(అంతరాయం)

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– మీకు తెలియడానికి చెపుతున్నాను· గవర్నమెంటు స్టేడ్ క్లియర్‌గా రిపోర్టు ఉంది·····

Mr. Speaker:- I am not allowing anybody to speak on matters other than on Service Matters as listed in the agenda.

శ్రీ పి· నాగేశ్వరరావు:– సెషన్స్ బిగిన్ అయినప్పటినుంచీ తమరిని ప్రార్థిస్తున్నాను· అనేక మంది ఉద్యోగస్తుల సమస్యలు పెండింగులో వున్నాయి· అవి చాలా సంవత్సరాలనుంచీ ఆ అంశాలను లేవనెత్తడానికి ఒక గంట మాత్రమే టైము వుంది· చాలా పార్టీల వాళ్లు మాట్లాడాలి· నేను 10, 15 నిమిషాలలో మొత్తం మూవ్ చేస్తాను· మొదటి పాయింట్ వృత్తి విద్యా ఉపాధ్యాయుల గురించి·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్రభుత్వం ప్రకారం డిస్కషన్ చేయలేదు· అంటే మీకు డెమోక్రసీ వుంది· ఇష్టం లేకపోతే బయటకు వెళ్లి రావచ్చు· నేను చెప్పడమే గానీ ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేస్తామంటే వారిని నేను అడగను·

(అంతరాయం)

10.30 ఇవాళ రేపు, ఎల్బ్లాండి 304 లేపు. దాని విషయం లేదు కనుక మీరు సర్వీస్ మాటర్సు
ఉ. కానియండి. నేను సమాధానాలు మీకు పంపిస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, గత 10 సంవత్సరాల నుంచి వృత్తి విద్యా ఉపాధ్యాయులు నెలకు 600 రూపాయల చొప్పున పనిచేస్తున్నారు. వాళ్లను రెగ్యులరైజ్ చేయమని.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సమాధానాన్ని మీకు పంపిస్తున్నాను. అదిటు సర్వీస్ మ్యాటర్స్ బి.ఎ.సి. డిసిషన్ ప్రకారం నడుచుకుంటున్నాము. మీరు గొంతు పోయేటట్టు మాట్లాడకండి. లా బ్రేకర్స్ అని నన్ను అననీయకండి. మీ సుత్తాలు బ్రేక్ చేయకండి. I asked the Government to reply for the service matters. ఎర్చికు అనుమతించడం లేదు. ఇవాళ, రేపు, ఎల్బ్లాండి 304 లేదు.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఈ వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కావాలని సర్వీస్ రెగ్యులరైజ్ చేయాలని మేము పదే పదే డిమాండ్ చేస్తున్నాము. కేవలం 600 రూపాయలకు మాత్రమే వృత్తి విద్యా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. రెగ్యులరైజ్ చేయమని గత 10 సంవత్సరాల నుంచి ఆందోళన చేస్తున్నారు. ఈ వృత్తి విద్యా ఉపాధ్యాయుల సమస్యపరిష్కారం కోసం ప్రభుత్వం ఏదైనా చర్య తీసుకోవాలి. టెము స్కేలు ఇచ్చి సర్వీస్ రెగ్యులరైజ్ చేసి వాళ్లకి రక్షణ కల్పించేటట్టువంటి బాధ్యత తీసుకోమని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మేము మీకు సహాయం చేయాలి. మీరు మాకు సహాయం చేయండి. మీరు కూర్చోండి. మరిచిగా ఉండండి. Please resume your seat.

(Interruptions)

Sri P. Nageswara Rao:- Sir, let me tell you.

Mr. Speaker:- You want that I should name you? I have to name Balreddy and Ravindra Reddy. Please resume your seats. దయచేసి కూర్చోండి. నేను ఇంత కఠినమైన చర్యతీసుకోవడం మంచిది కాదు. ఎన్ని సార్లు గొంతుపోగొడుతున్నారు. మరొకసారి చెబుతున్నాను మీరు కూర్చోండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అగ్రికల్చర్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ 1983 నుంచి దాదాపు పుష్కర కాలం నుంచి...

(అంతరాయం)

శ్రీ ఎ నరేంద్ర (వీమాయత్‌నగర్):– అధ్యక్షా, నిన్న తమరులేరు 304 జరిగే టప్పుడు ప్యానల్ ఆఫ్ స్పీకర్ 304 రేపు కంటిన్యూ ఛేస్తామని ఎడ్జర్న్ చేశారు· రెండు 304 మాత్రమే తీసుకొన్నారు· సంఘీ ఇండస్ట్రీస్ విషయం మేము అడుగుతున్నాము·

మిస్టర్ స్పీకర్:– నిన్న అయిన తరువాత బి·ఎ·సి· డిసిషన్ ఏమంటే ఇవాళ, రేపు, ఎల్లొండి 304 లేవు· అవి రానప్పుడు ఆటోమ్యాటిక్‌గా పోస్ట్‌పోన్ అయి వాళ్లకి సమాధానాలు వస్తాయి·

శ్రీ ఎ· నరేంద్ర:– అధ్యక్షా, మేము కొత్త వాటిని అడగడంలేదు· ఉన్నవాటిని చర్చకు····

మిస్టర్ స్పీకర్:– ఉన్నా వాటికి సమాధానం రాదు అని డిసిషన్ తీసుకొన్నాము· దాని తరువాత ఏమీ లేదు· I request Narendra to resume his seat.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 143 మంది పాస్ అయిన వారు వున్నారు· 1983 నుంచి కాని కేవలం 40 మందికే ఉద్యోగాలు····

శ్రీ సివాచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, సర్వీస్ మ్యాటర్స్‌లో ఇంటరప్ట్ కావాలని మా ఉద్దేశ్యం కాదు· మా ఉద్దేశ్యం ఒకటే ఈ శాసనసభ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఈ సంఘి ఇండస్ట్రీస్ విషయం శాసనసభలో ప్రస్తావించాలని మా ఉద్దేశ్యం· మా ఆరుగురు సభ్యులం విశ్వప్రయత్నాలు చేస్తున్నాము మీకు నోటీసు ఇచ్చాము· మీరుకూడా అడ్మిట్‌చేశారు· చివరకు మా నోటీసు నిన్న చర్చకు వచ్చేటప్పటికి హౌస్‌ఎడ్జర్న్ అయిపోయింది· తరువాత మాకు జవాబుతీసుకొనే అవకాశం కలుగలేదు· మేము పార్లమెంటరీ బాధను వ్యక్తంచేస్తున్నాము· ప్రభుత్వంలో ఈ సంఘీఇండస్ట్రీస్ చేసినవాటిని అన్యాయం అని వారు ఒప్పుకొన్నారు· హరిజనులకు సంబంధించిన ఇళ్లు ధ్వంసం చేస్తున్నారు· హరిజనుల గిరిజనుల ఇళ్లను వందల, వేల ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకొంటూ ప్రభుత్వ శీలింగును చట్టాలను అతిక్రమిస్తున్నారు· డబ్బులు ఉన్న కోటీశ్వరులకు ఈనాడు రెవిన్యూ అధికారులు, మిగతా అధికారులు బానిసలు అయిన పరిస్థితి ఈనాడు ఇంటనగరాల ప్రక్కనే జరుగుతున్నది· ఈ అంశం శాసనసభలో ప్రస్తావనకు రాలేదు· భవిష్యత్తులో మేము నిన్న దీనిపైన చర్చ జొతుందని భావించాము· చర్చకు అవకాశం అంటే మేము మీకు వ్యతిరేకము కాదు· ప్రభుత్వ భూమి కొన్ని వేల ఎకరాలు స్వాధీనం చేసుకొన్నా ఎలాంటి చర్య వాళ్ల మీద తీసుకోలేదు· Not a single proceedings has been issued against Sanghi industries. దానికి వ్యతిరేకంగా మాపార్టీ వాళ్లము వాకౌట్ చేస్తున్నాము·

(బి·జె·పి· సభ్యులు వాకౌట్ చేసిరి)

లఘు చర్చ .

ఉద్యోగ సంబంధ విషయాలకు సంబంధించిన సమస్యపై-

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అగ్రికల్చర్ ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ 143 మందికి ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ మాపించలేకపోయింది. గత 12 సంవత్సరాలలో 40 మందికి మాత్రమే మాపించారు. 12 సంవత్సరాలు అయినా సరే 143 మందికి ఉద్యోగాలు కల్పించడంలో వైఫల్యం చెందారు. అగ్రికల్చర్ ఇంజనీరింగ్ చదువు ఎందుకు చెప్పారు. ఉద్యోగానికి పనికిరానిది ఎందుకు చెప్పారు. There were so many protests and agitations. The High Power Committee has submitted a report. It said 'agriculture may be eventually be developed as a full-fledged department as agriculture engineering on the lines of Tamilnadu State with special measures like creating employment opportunities in several corporations. అనేక యాజిటేషన్స్ జరిగిన తరువాత హైపవర్ కమిటీ వేశారు. తమిళనాడు ఇతర రాష్ట్రాలు తిరిగి ఇచ్చిన తరువాత రిపోర్టు సబ్‌మిట్ చేసారు. అగ్రో ఇంటస్ట్రీస్‌లో ఉద్యోగాలు ఇవ్వవచ్చు. ఇక్కడ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు సంబంధించిన విషయం. అట్లాగ మనకు ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ డిపార్టుమెంటు ఒకటి క్రియేట్ చేస్తే బాగుంటుంది. ఇప్పుడు గ్రౌండ్ వాటరు కోసం పోవాలి అంటే ఇంజనీరింగు కాకుండా మామూలు వారికి ఏమి తెలుస్తుంది. అందువల్ల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగ సమస్య పరిష్కారం చేయడం కోసం ప్రయత్నం చేయాలి. చదువుకొని 10, 12 సంవత్సరాలు ఖాళీగా ఉన్నటువంటి వారు 147 మంది వున్నారు. ఇప్పుడు ఆ సబ్జక్ట్ క్లోజ్ చేయండి లేకపోతే అక్కడ చెప్పడం మానివేయండి. దేనికీ పనికిరాని సబ్జక్ట్ ఎందుకు చెప్పాలి? దానికి పరిష్కారమార్గం చూపించాలని అగ్రికల్చర్ మినిస్టరుగారిని అడుగుతున్నాను.

మూడవ సర్వేస్ మాటరు సివిల్ సబ్-ఇన్‌స్పెక్టరుకు సంబంధించినది. 1989లో ఇంటర్వ్యూ తీసుకున్నారు. వీరితోబాటు ఎక్సయిజ్ సబ్-ఇన్‌స్పెక్టర్సుకు కూడా ఇంటర్వ్యూ తీసుకున్నారు. ఎక్సయిజ్ సబ్-ఇన్‌స్పెక్టర్సు ఇంటర్వ్యూకు సంబంధించి స్పెషల్ జి.ఓ. ఇచ్చి వారిని సర్వీసులోకి లేకొనడానికి అవకాశం కల్పించారు. ఈ డిస్క్రిమినేషన్ ఏమిటి? ఒకే బ్యాచులో సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్సుకు, ఎక్సయిజు సబ్-ఇన్‌స్పెక్టర్సుకు ఇచ్చిన అడ్వర్‌టైజ్‌మెంటులో డిఫరెంటు యాటిట్యూడ్స్ ఏమిటి గవర్నమెంటుకు. జి.ఓ.ఎమ్ఎస్. నెం. 46, తేదీ 18.1.1989 ద్వారా ఎక్సయిజ్ సబ్-ఇన్‌స్పెక్టర్సు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయి. తరువాత అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు పోయారు. వారు ఆదేశాలు ఇచ్చారు. అయినా ఈ ప్రభుత్వానికి ఉలుకు, పలుకు లేదు. అయినా ఒకరికి ఒక న్యాయం, ఇంకొకరికి ఇంకొక న్యాయం చెబుతున్నారు. అందువల్ల ఎట్లాగైతే ఎక్సయిజ్ సబ్-ఇన్‌స్పెక్టర్సుకు అవకాశం ఇచ్చారో అట్లాగే సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్సుకు కూడా అవకాశం ఇవ్వాలని ఈ సభ మినిస్టరుగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

నాల్గవ సర్వీసు మాటరు అంగనవాడి వర్కర్లుకు సంబంధించినది. మొన్న కూడా వారు పెద్ద ఉరేగింపుచేసి మన లాబీలో స్పీకర్‌గారిని, మిమ్మలను, మమ్మలను కలియడానికి వచ్చారు. దేశవ్యాప్తంగా ఐ.సి.డి.ఎస్. స్కీమ్‌ను వచ్చిన తరువాత కొద్దోగొప్పో శిశు విహార్, బాల విహార్‌లు – ఇవన్నీ అంగనవాడి కేంద్రాలద్వారా ఉపయోగం జరుగుతున్నదనే అభిప్రాయంతో ఉంటే వారికి ఉద్యోగ భద్రత లేదు. దేశం అంతా కలిపి 33 ప్రాజెక్టులలో దాదాపు 4600 మంది అంగనవాడి వర్కర్లు పనిచేస్తున్నారు. వీరిని ప్రాయివేటైజేషన్ చేయాలనే ఆలోచన ఉంది వీరికి ఉద్యోగ భద్రత లేకుండా ప్రాయివేటైజేషన్ చేయాలనే ఆలోచన చేస్తున్నారు ఇది మంచిది కాదు. ప్రపంచ బ్యాంకునుంచి ఋణాలు తీసుకొని వచ్చి ఈ స్కీమును మరింత అభివృద్ధి చేస్తామని అని చెప్పే వ్యాక్‌గ్రౌండులో అంగనవాడి వర్కర్లుకు ఉన్నటువంటి ప్రాముఖ్యాన్ని సాల్వు చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మేడ్యా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

5 సోషల్ ఫారెస్టు వర్కర్లుకు సంబంధించిన సిపయిం. ఫారెస్ట్ మినిస్టరుగారు నన్ను కూడా చెప్పారు. సోషల్ ఫారెస్టులో దిన వేతనాలపైన పనిచేస్తున్న వర్కర్లు ఉన్నారు. వారికి వీరకమ్మెకు గ్యారంటీ లేని పరిస్థితి ఉంది ఎప్పటినుంచో వర్మనెంటు చేయమని వారు అడుగుతున్నారు. నెలకు 450 రూపాయలు మాత్రమే జీతం అంటే రోజుకు 15 రూపాయలు కూలీతో పనిచేయడం ఎంతో కష్టం. అట్లాంటి వారితో పనిచేయించుకొంటున్నారు. మినిమం వేజెస్ అయినా ఇవ్వాలి కదా. అందుకని ఈ సోషల్ ఫారెస్టులో గత 7 సంవత్సరాలనుంచి పనిచేసే వర్కర్లు ఎవరెవరైతే ఉన్నారో వారిని పర్మనెంటుచేసి మినిమం వేజ్ ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాను. వారు రాష్ట్రం మొత్తంమీద 1200 మంది ఉన్నారు. వారు ఎడేపడే అసెంబ్లీకి వచ్చి మీ ఛాంబరు ఎగ్గరకు, ఆ దగ్గరకు వచ్చి రిప్రజెంటు చేస్తున్నారు అందుచేత ఈ సోషల్ ఫారెస్ట్ వర్కర్లుకు సంబంధించిన విషయం పరిష్కారం కావాలని కోరుతున్నాను.

6 ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులోని కాంట్రాక్టు వర్కర్లుకు సంబంధించిన విషయం డీనిలో ఒడ్డమెంటు కూడా ఉంది. మంత్రిగారు మా ఓల్డ్ ఫ్రెండు. వారికి కూడా తెలుసు. పాల్గంచ పీషయం ఉంగి. 2208 మంది కాంట్రాక్టు వర్కర్లు ఉన్నారు. దానికి చాలా కారణాలు వున్నాయి. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, రామగుండం, విశాఖపట్టణం, నీలేరు వీటన్నింటిలోను కలిపి మొత్తం ఉన్నటువంటి వర్కర్లు 2288. ఈ సమస్య 15 సంవత్సరాలనుంచి ఉంది. వారిని పర్మనెంటు చేయాలని కోర్టు ఆర్డరు కూడా ఉంది. ఇప్పుడైతే ఎన్.ఎమ్.ఆర్.లను తీసుకోవద్దని చట్టం తీసుకొనివచ్చారు. కాని వారు 15 సంవత్సరాలనుంచి వున్నారు. ఈ చట్టం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ చెయ్ కదా అందుచేత ఆ చట్టం వీరికి పట్టించడానికి అవకాశం లేదు. అసలు ఈ చట్టం కన్నా ముందే తీర్పు వచ్చింది. దానిని అమలుపరచడం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదు. అందుచేత కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషనులో, విజయవాడ థర్మల్ పవర్ స్టేషనులో రామగుండం, విశాఖపట్టణం, నీలేరులలో పనిచేసే వారిని పర్మనెంటు

చేయాలని కోరుతున్నాను· వాసుదేవ్ కమిటీ రిపోర్టు ఉంది· ఆ రికమెండేషన్స్‌ను అయినా అమలుచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను· 1988లో ఒక రిట్ పిటిషన్ హైకోర్టులో ఎలౌ చేసారు· ఫ్యాక్టరీస్‌లోని క్యాంటీన్‌లలో పనిచేసే వర్కర్సును పర్మనెంటు చేసారు· మిగిలిన డిపార్టుమెంట్స్‌లో పనిచేసే వర్కర్సును పర్మనెంటుచేయలేదు· ఈ డిస్క్రిమినేషన్ సర్వెనది కాదనే ఉద్దేశ్యంతో తరువాత గవర్నమెంట్ జి·ఓ·ఎమ్ఎస్·నెం·29, తేదీ 14·12·90 ద్వారా permitting for the absorption of contract workers on regular basis.... 1990లో సింగరేణి కాలరీస్‌లో చేసారు· ఇది అన్యాయం· కొన్ని ప్రభుత్వరంగ సంస్థలలో పర్మనెంట్ చేస్తూ జి·ఓ·లు ఇస్తూ కె·టి·పి·ఎస్·, పి·టి·సి·ఎస్·, రామగుండం, నీలేరులలో పనిచేసే వారిని చేయకపోవడం మంచిపద్ధతి కాదు· వారు 15 సంవత్సరాలనుంచి పనిచేస్తున్నారు· కోర్టు సపోర్టు ఉన్నా ఈ ప్రభుత్వం ఉలకకుండా, పలకకుండా ఉండే పరిస్థితి ఉంది· మనం 7, 8 మాసాలలో ప్రజల ముందుకు ఎలక్షన్సు కోసం పోతున్నాము· కనుక కోర్టు జడ్జిమెంట్సును అయినా అమలుచేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా విద్యుత్ శాఖామాత్యులను కోరుతున్నాను·

తెలంగాణా పంచాయతీ రాజ్ క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్, పార్టు టైం మరియు గ్రామ పంచాయతీ వర్కర్సుకు సంబంధించిన విషయం ఇది· వారి సంఘంనుంచి మాకు రిప్రజంటేషన్ వచ్చింది· పార్టు టైం షరాఫ్స్ – పి·టి·ఎఫ్· గ్రామ పంచాయతీ స్వీపర్సు ఫిక్స్‌డ్ స్కేల్స్‌లో పనిచేస్తున్నారు· ఈ పార్టు టైం వర్కర్సును రెగ్యులరైజ్ చేయమని మనవిచేస్తున్నాను· అట్లాగే పాఠశాలలలో వాచ్‌మెన్ లేనిచోట, అటెండర్స్ లేనిచోట ఈ పి·టి·ఎఫ్· వారితో పనిచేయిస్తున్నారు· వారికి పర్మనెంటు వేజ్ ఇచ్చేట్లు, మినిమం గ్యారంటీ ఇచ్చేట్లు చేయమని చాలాకాలం నుంచి వారు ఆందోళన చేస్తున్నారు· శ్రీ సమర సింహారెడ్డిగారు, పంచాయతీ రాజ్ శాఖామాత్యులు దయతో వారి·సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను·

అధ్యక్షా, ఇది ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేసే ఇంజనీర్సుకు సంబంధించిన విషయం· వారు వర్కు టు రూల్ అబ్‌జర్వ్ చేయడం జరుగుతున్నది· వారికి తీర్పులు ఇచ్చారు· మేము ఇదివరకు డిప్లమో ఇంజనీర్స గురించి కూడా మాట్లాడాము· గ్రాడ్యుయేట్ ఇంజనీర్సుకు సంబంధించిన అంశం· వారికి న్యాయం కలుగచేయాలని, వారు ఇచ్చినటువంటి రిప్రజంటేషన్స్ పరిశీలించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· అది మొత్తం చదివితే చాలా టైం పడుతుంది· అందుచేత 1, 2 అంశాలు మనవిచేస్తాను· ఇందులో ఎ·ఇ·, ఎ·ఇ·ఇ·లు ఉన్నారు· ఎ·డి· పోస్టులు 4:1 నిష్పత్తిలో ఉండాలని అంటున్నారు· డిప్లమో హోల్డర్సుకు అనుభవం ప్రాతిపదిక మీద ఇస్తున్నారు· వీరు డైరెక్ట్ రిక్రూట్స్· డిప్లమో ఇంజనీర్సుయొక్క హక్కులను పరిరక్షిస్తూ వీరికి ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని అమలుచేయడంతోబాటు గ్రాడ్యుయేట్ ఇంజనీర్స సమస్యలను కూడా పరిష్కారం చేయాలని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను·

అధ్యక్షా, వీరి అంశం. అనియత విద్యా బోధకులు, పర్యవేక్షకుల అసోసియేషన్ గురించి మనవిచేస్తాను. మనకు నోటీసు ఇవ్వలేదు. అయినా నేను మనవిచేస్తాను. ఈ సార్వజనీన ప్రాథమిక విద్య, నిరక్షరాస్యతా నిర్మూలన క్రింద ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. నాన్-ఫార్మల్ ఎడ్యుకేషన్ ఇనిస్ట్రక్టర్స్, సూపర్‌వైజర్స్ ఎసోసియేషన్ తరఫునకూడా వారి సర్వీస్ మేటర్స్‌ను గురించి ప్రస్తావించమని మాకు నివేదించారు. అది మంత్రిగారికి కూడా తెలుసు. సర్వే వారి విషయం బోడేపూడి వెంకటేశ్వరరావుగారు మాట్లాడతారు. నేను చెప్పిన తొమ్మిది అంశాలమీద ప్రభుత్వంనుంచి ఏదైనా సమాచారం రాబట్టుకొనడానికి ఇప్పుడు 11.30 గంటలకు ఎప్రాప్రియేషన్ బిల్లుపై చర్చ ఉంది కాబట్టి ఈలోగా మాకు అవకాశం కల్పించి సమాధానం ఇప్పించే ప్రయత్నంచేయాలని మీద్వారా మనవిచేస్తున్నాను. థ్యాంక్యూ సర్.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈవేళ డిమాండ్‌పై ఆన్సర్‌చేసేది కూడా లేదు. మన టెక్నికల్ బెంచెస్‌పైపు చూస్తే మంత్రులలో 80 పర్సెంట్ గైరు హాజరు అయ్యారు. ఇదివరకు మంత్రులైనా ఉండేవారు; మేము సర్వీస్ మేటర్స్‌పై చర్చకు ముందే నోటీసు ఇచ్చి ఉన్నాం. ఉన్నవారు అందరి తరఫునా ఏం సమాధానాలు చెపుతారో మాకు అర్థం కాకుండా ఉంది. మాది అరణ్యరోదన అయ్యే పరిస్థితి ఉంది తప్ప అంతకంటే న్యాయం జరిగేటట్టు నాకు కనిపించడంలేదు....

డాక్టర్ జి. చిన్నారెడ్డి:- సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. నాకు ఒక అనుమానం- సర్వీస్ మేటర్స్ అంటే కేవలం ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారా లేక ఆల్‌రెడీ సర్వీస్‌లో ఉండేవారిచే ఎట్లా పనిచేయిద్దాం, అవినీతి పెరిగిపోతున్నది, దానినీ ఎట్లా అరికట్టాలి అన్న విషయాలపై మాట్లాడతారని ఆశించాను. కాని వారు కేవలం పార్టీ టైం లెక్చరర్స్ అని మాట్లాడుతున్నారు....

శ్రీ పి. నాగేశ్వరరావు:- అవకాశం ఇస్తే అది కూడా చర్చిద్దాం. మేము ప్రస్తుతం నోటీసు ఇచ్చింది మాత్రం వారికి వున్న సమస్యల పరిష్కారంకొరకు. మొత్తం చర్చించేందుకు వారు ప్రభుత్వంచే సమయాన్ని కేటాయింపజేస్తే మనం చర్చించవచ్చు.....

డాక్టర్ జి. చిన్నారెడ్డి:- ఉన్నటువంటి అడ్మినిస్ట్రేషన్ ఎఫెక్టివ్‌గా పనిచేసేటట్టు సూచనలు ఇస్తే బాగుంటుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నా ప్రియమైన స్నేహితులు చిన్నారెడ్డిగారు అత్యంత ఉన్నత విద్యావంతులు. ఈరోజు అనేక రకాలైన కుంభకోణాలు వగైరాలు చూస్తున్నాం. కాబట్టి వాటన్నింటినీ కలిపి చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. హక్కులతోపాటు బాధ్యతలు కూడా ఉండాలనే వాళ్ళలో నేనూ, నాగేశ్వరరావుగారూ, మా పార్టీ, వారి పార్టీ మొదటివాళ్ళం. నేనుగానీ, వారుగానీ హక్కులతోపాటు బాధ్యతలు

ఉండాలనే వాళ్లలో మొదటివాళ్లం. అధ్యక్షా, సర్వీస్ మేటర్స్‌కు సంబంధించిన సమస్యలు చాలా దీర్ఘకాలంగా పెండింగులో ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా సర్వీస్ మేటర్స్ గురించి చర్చించడానికి సమయాన్ని కేటాయించుకోవడం, ఏదో గొడవ జరిగి ఆ అవకాశం రాకుండా పోవడం జరుగుతోంది ఈసారి ఎట్లాగో తాము దయతో చర్చకు వచ్చాయి అందువల్ల నేను కొన్ని కీలకమైన పాయింట్స్ మాత్రం చెపుతాను. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ పొందినట్లయితే వారు భవిష్యత్తులో స్వయం పోషకం కావడానికి, తమంతట తాను బ్రతకడానికి అవకాశం వుంటుందని ఉద్దేశంతో పాఠశాల స్థాయిలో వృత్తివిద్యాకోర్సుల్ని ప్రవేశపెట్టారు. ఈ స్కీమును ప్రవేశపెట్టిన తరువాత విద్యార్థులకు శిక్షణనివ్వడానికి డి.ఎస్.సి.ల ద్వారా, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలద్వారా తగిన విద్యార్హతులు కలిగిన అభ్యర్థుల్ని రిక్రూట్‌చేసుకొన్నారు కాని దురదృష్టం ఏమంటే వీరికి ప్రతి సంవత్సరం సెలవులముందు టర్మినేట్ చేస్తారు. ఇంతకంటె ఘోరం మరొకటి లేదు. పోతే నెలకు కన్సాలిడేటెడ్ పే 600 రూపాయలు ఇస్తున్నారు వారిని సెలవుల తరువాత తిరిగి నియమిస్తారు. అయితే టర్మినేట్ చేసిన పీరియడ్‌లో జీతాలు ఉండవు. బాండెడ్ లేబర్‌కు కూడా ఇంత అన్యాయం లేదండీ. అంతేకాదు, వారి జీతాలు కూడా నెలనెలా రావు, ఆరు నెలలకు ఒకసారి వస్తాయి. విద్యార్హతలు కలిగిన వారిని ఈ విధంగా 600 రూపాయల వేతనంపై నియమించి ఏడిపించడం ప్రభుత్వానికి ఎంతమాత్రం క్షేమకరం కాదు. వారి డిమాండ్స్‌పై ప్రభుత్వానికి అనేక విజ్ఞాపనలు పంపుకొన్నారు. అందువల్ల వృత్తి ఉపాధ్యాయులందరికి భద్రత కల్పించండి. అదే విధంగా నిడుమాకపు తేదీనుంచి వారి సర్వీసులను క్రమబద్ధం చేయండి. వేసవి సలవులలో టర్మినేట్ చేయడం మానివేయండి వారికి 12 నెలలు వేతనాలు చెల్లించండి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి ప్రస్తుతం ఇస్తున్నట్టు 600 రూపాయలు కాకుండా కనీం స్కేల్ నెలకు 2,500 రూపాయలైనా ఇవ్వాలని కోరారు. అది చాలా సబబైన కోరిక. ప్రభుత్వం ఈ విషయంలో సరైన పద్ధతిలో స్పందిస్తుందని ఆశిస్తున్నాను. అదే విధంగా ఏ.పి.ఎస్.ఇ.బి. కాంట్రాక్ట్ లేబర్ విషయం ఉంది. వారు సుమారు 22 వేల మంది ధాకా ఉన్నారని నాగేశ్వరరావుగారు చెప్పారు. ఇందులో విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ 8 వేలు, వివిధ జనరేషన్ స్టేషన్లలో, మినీ స్టేషన్లతో సహా వివిధ స్టేషన్లలో 4 వేలు, బిల్లింగ్ ఏజెన్సీలో 2 వేలు, కలక్షన్ ఏజెన్సీలో 2 వేలు, బిల్స్ సెంటర్స్‌లో 4 వేలు, స్టోర్స్‌లో వెయ్యి, జూబ్ బ్రెపిసువు వెయ్యి, చీట్ ఎగ్జిమెంట్స్ వెయ్యి, సెక్యూరిటీ 500; రోజువారీ సర్వీసెస్ 5 వేలు – ఇలా మొత్తం 22 వేల మంది ఉన్నారు. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరిని పర్మినెంట్ చేయమంటే ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. నేను తమకు వినవిచేశాను, వాసు దేవన్ కమిటీ తీర్పు ఇవ్వడమేకాకుండా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా వలంటరీ ఆర్బిట్రేషన్‌ను అంగీకరించమని చెప్పింది. సుప్రీం కోర్టు తీర్పులలో యాజమాన్యం, కార్మిక సంబంధాలు తేల్చమని చెప్పారు; వీళ్ల సమస్య పరిష్కారం చేయమన్నారు. మీరు కోర్టు అంటే అత్యంత ఉన్నతమైన గౌరవంతో ఉంటామని చెప్పి అసలు ఈ సమస్యనే పట్టించుకోవడంలేదు 22 వేల మందికి సంబంధించిన ఈ సమస్య ఇంకా ఎంతకాలం ఇలా రావణాసురుడి కాష్ఠంలా తగలబడుతూ ఉండాలి? ఇప్పటికే నిరుద్యోగ సమస్యతో దేశమంతా, రాష్ట్రమంతా

అల్లకల్లోలంగా ఉంది కాబట్టి ఈ సమస్యను వెంటనే పరిష్కరించేయాలని కోరుతున్నాను. ఇక సివిల్ సబ్‌ఇన్‌స్పెక్టర్స్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి వయోపరిమితి 28 సంవత్సరాలు ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దీనిని అకస్మాత్తుగా తగ్గించారు. ఎందుకు ఇలా చేశారో అర్థం కావడంలేదు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో వయో పరిమితి 30 సంవత్సరాలు ఉంది, అదే విధంగా కర్ణాటకలో అంతే ఉంది. మన రాష్ట్రంలో జనార్ధన్‌రెడ్డిగారి హయాములో సివిల్ సబ్–ఇన్‌స్పెక్టర్ల వయోపరిమితి 28 సంవత్సరాలు ఉండింది కాని దానిని అకస్మాత్తుగా మీరు 25 సంవత్సరాలకు తగ్గించారు. ఇప్పటికే ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీలలో పేర్లు నమోదుచేసుకొన్న లక్షలాది మంది నిరుద్యోగులకు అవకాశం లభించలేదు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజీలలో పేర్లు నమోదుచేసుకొని 7, 8 సంవత్సరాలైనా వారికి కాల్స్ రావడం లేదు. ఇక్కడ పోలీసు మంత్రిగారు లేరు. నేను మనవిచేసేది ఇప్పటికైనా ఉదారంగా వ్యవహరించి మొదట మీరు పెట్టినట్టుగా వయోపరిమితి 30 సంవత్సరాలు లేకుంటే లేకపోయె కాని కనీసం 28 సంవత్సరాలన్నైనా నిర్ణయించమని మనవిచేస్తున్నాను. ఇప్పటికే ఎంతో మంది చదువుకొన్న నిరుద్యోగులు అవకాశాలు లేకుండా ఉన్నారు కాబట్టి వయోపరిమితిని 28 సంవత్సరాలుగా నిర్ణయించమని కోరుతున్నాను. ఇక పోతే అంగన్‌వాడీ వర్కర్స్ ఉన్నారు. 1975వ సంవత్సరంలో అక్టోబర్ 2వ తేదీన ఈ పథకాన్ని దేశమంతటా ప్రారంభించారు. 2600 కు పైగా కేంద్రాలు ఉన్నాయి, 6 లక్షల మంది వర్కర్స్ పనిచేస్తున్నారు. ఎక్కడైతే అంగన్‌వాడీలు ఉన్నాయో అక్కడ శిశు మరణాల రేటు కూడా తగ్గినట్టు ప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయి. అయితే ప్రభుత్వానికి అర్ధరాత్రి ఎందుకు ఆలోచన కలిగిందో తెలియదు కాని దీనిని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగించాలను కొన్నారు. ఇది చాలా అనాలోచితమైన చర్య. అందువల్ల అలాకాకుండా యథాతథంగా ఉంచాలని కోరుతున్నాను. వాటిని ప్రభుత్వ అధీనంతోనే ఉంచి సరైన వాతావరణంలో నిర్వహించే విధంగా చూడాలి. ఇప్పటికే వాళ్ల జీవితం నికృష్టంగా ఉంది. వారికి ఇచ్చే వేతనాలు చాలా తక్కువ, వారు 6, 7 గంటలు పనిచేస్తారు. వారికి యిచ్చేది 200; 350 11.00 రూపాయలు మాత్రమే. ఇంటి అద్దె అసలు వుండదు. ఏరకమైన సౌకర్యము వుండదు. ఉ. కాబట్టి, మనిషి కనీసం పల్లెటూరిలో జీవించాలంటె 400 రూపాయలు కావాలి. అటువంటిది, రెండువందలు, మూడువందల యాభై రూపాయలకు చేస్తున్నారు. వీరి డిమాండ్స్ కూడా యిదివరకు చెప్పుకున్నారు – ప్రభుత్వం దగ్గరికి వేల మంది రాష్ట్రవ్యాప్తంగా వచ్చి చెప్పారు. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే, ఎట్టిపరిస్థితుల్లో కూడా దీన్ని ప్రైవేటు మేనేజ్‌మెంట్‌కు అప్పగించడానికి పూనుకోవద్దు. భారతదేశంలో శిశుమరణాల సంఖ్య ఎక్కువ – అటువంటిది, వీరివల్ల అది తగ్గింది. కాబట్టి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వర్కరుకు నెలకు 1000 రూపాయలు వుండాలి – న్యాయంగా. 600 లకు తక్కువ లేకుండా అయినా వుండాలి. పట్టణాలలోగాని, పల్లెల్లో గాని కనీసం యింటి అద్దె యివ్వాలి. పల్లెల్లో అయితే రూ. 100; పట్టణాలలో అయితే రూ. 200 యీ రకమైన పద్ధతిలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. దీన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పచెప్పవద్దని, కష్టపడి పనిచేసేవారికి అన్యాయం చేయవద్దని మనవిచేస్తున్నాను. పంచాయతీరాజ్‌లో నాలుగవ తరగతి ఎంప్లాయీస్ వున్నారు. కారోబార్స్, పనిచేస్తున్నారు.

మినిస్టర్‌గారు పాజిటివ్‌గా స్పందిస్తున్నారు· వారికి ధన్యవాదాలు చెప్పేందుకైనా కనీసం మంత్రిగారు వారిపట్ల సానుభూతితో ఆలోచించాలని మనవిచేస్తున్నాను· పారు్ట టైమ్ ఫర్కాస్ – కారోబార్స్ – వీరి జీతం కేవలం 300 వుంది· వీరు 10–20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు· రూ· 12 1/2 వీరికి యిచ్చే జీతము· 1975 నుంచి, అంతకుపూర్వం నుంచి కూడా పనిచేస్తున్నారు· వీరి జీవితం అత్యంత నికృష్టంగా వున్నది· కాబట్టి, 413 జీ·ఓ· వీరికి కూడ వర్తింపచేయాలి· వీరికి, తెలంగాణా ప్రాంతంలో పనిచేస్తున్న వారికి ఎలాంటి ప్రమోషన్స్ లేవు· అనంతపూర్ జిల్లాలో 413 జీ·ఓ·ను వర్తింపచేశారు· 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారిని పర్మనెంటు చేయకుండా, వేతనాలు పెంచకుండా యీ రకంగా మాడ్పడం సర్నెంది కాదు· దీన్ని ఆలోచించి, పర్మనెంటు చేయడంతోబాటు అవసరమైన కనీస జీవన భృతి కల్పించడానికి చర్య తీసుకోవాలని తమద్వారా కోరుతున్నాను అటవీశాఖ గురించి – అటవీశాఖా మంత్రిగారు వున్నారు· వీరు గ్రామాల్లో యిప్పటికే 7 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు· వీరికి ఏరకమైన సౌకర్యాలు లేవు· గ్రాడ్యుయేట్స్ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారు· ధీర్ఘకాలికంగా ఏడు సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా గ్యారంటీ లేదు· వారిని పర్మనెంటు చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను· గ్రాడ్యుయేట్స్, వారి స్థాయినిబట్టి, ప్రమోషన్స్ యివ్వవలసిన అవసరం వున్నది· యీ విషయంలో కూడా మంత్రిగారు పాజిటివ్‌గా స్పందిస్తారని తమద్వారా కోరుతున్నాను· 9 సమస్యలతో కూడిన నోట్ యిచ్చాము· నేను ప్రతి దిన్న విషయంల్లోకి పోవడం లేదు· ప్రభుత్వానికి యిచ్చిన నోటులో ఆ విషయాలు వున్నాయి కాబట్టి, దయచేసి, ఈ సర్వీసు మాటర్స్ విషయంలో నిర్దుష్టమైన సూచనలు చేశాము· ప్రభుత్వం పాజిటివ్‌గా స్పందించి వృత్తి విద్యా ఉపాధ్యాయుల సమస్యలు, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు, సివిల్ సబ్ ఇన్‌స్పెక్టర్స్ వయోపరిమితి, మిగతా సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని కోరుతున్నాను· చివరకు ఒక్క మాట చెప్పి ముగిస్తాను· మనకు ఒక సామెత వున్నది – 'కలకంఠి కన్నీరు ఒలికిన సరి ఇంటినోలలాడదని' సుమతి శతకములో కలదు· ప్రభుత్వ ఉద్యోగులు, వీరంతా మూల స్థంభాలు· వీరి పరిస్థితి బాగా వుంటేనే ప్రభుత్వ యంత్రాంగం బాగా వుంటుంది· కాబట్టి, కుటుంబంలో స్త్రీ కంట తడిపెడితే ఆ సంసారం ఎట్లాముందుకు రాదో అట్లాగే కష్టపడే వారి పరిస్థితి బాగుచేయడానికి పూనుకోకుంటే ప్రభుత్వ యంత్రాంగం కూడా బాగుండదు· బలహీనవర్గాలు, వారు, వీరు సంక్షేమం గురించి చెప్పే ప్రభుత్వం నిర్దుష్టంగా మీరు చెప్పిన సూచనలు కూడా మీరు పాటించకుండా, అమలుపరచకుండా వుండె పరిస్థితి వున్నది· అందుకని, దయచేసి, ఈ సమస్యను పరిష్కారం చేయాలి – యీ ఉద్యోగుల సమస్యలపట్ల నేను చెప్పిన కనీస సూచనలను ప్రభుత్వం దృష్టిలోపెట్టుకొని తగినచర్య తీసుకోవాలని కోరుతున్నాను· నాకు యీ అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీ పి· ఇంద్రారెడ్డి (వేవేళ్ల):– అనేక సంవత్సరాలనుంచి వివిధ శాఖల్లో పని చేస్తున్నటువంటి అనేకమంది ఉద్యోగ సోదరులు తమయొక్క ఉద్యోగ భద్రతపట్ల గాని, సర్వీసు రెగ్యులరైజేషన్ విషయంలో గాని తీవ్రమైన ఆందోళన చెందుతున్న తరుణంలో యీనాడు అతి ముఖ్యమైన సమస్య శాసనసభలో చర్చకు రావడం అందరికి తెలిసిన

విషయమే. ప్రభుత్వం కూడా ఏ విధంగా చర్చించడానికి అనుమతించిందో అదే విధంగా యీ ఉద్యోగుల భవిష్యత్తు కోసం నిర్ణయం తీసుకుని, యీనాడు శాసనసభలో పరిష్కరిస్తుందని ఆశాభావంతో తెలుగుదేశం పార్టీ తరఫున కొన్ని సూచనలు యివ్వవలసిన అవసరం వున్నది. యీరోజు రాష్ట్రంలో ముఖ్యంగా వృత్తి విద్యా నూతనాధ్యాయాన్ని నెలకొల్పింది. నేను వున్నటువంటి సమయంలో, అనేక సంవత్సరాలు విద్యామంత్రిగా మౌలికమైన మార్పులు ప్రవేశపెట్టి, యువతీయువకులు స్వంత కాళ్లమీద నిలబడగలిగే విధానం రూపకల్పన చేయడానికి ప్రాథమిక విద్యాపాఠశాలలోనే ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న కాలంలో జిల్లా పరిషత్తులలో ఇంటర్‌మీడియట్ స్థాయిలో సుమారు 800 సెక్షన్స్ ప్రవేశపెట్టామనీ యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. అదే విధంగా, సుమారు 480 ఉన్నత విద్యా పాఠశాలల్లో వృత్తివిద్యా విధానం ద్వారా 8-9 తరగతులలో విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వంత కాళ్లమీద నిలబడే విధానం రూపొందించడం జరిగింది. ఆనాడు వున్నటువంటి సర్వీసు నియామకాల్లో యిబ్బందుల వల్ల తక్షణమే వృత్తి విద్యా విధానాన్ని కొనసాగించడానికి పాఠశాలల్లో సుమారు 780 మందిని - శిక్షకులను నియమించడం జరిగింది. దీని విషయంలో విద్యాశాఖమంత్రి, శ్రీ పి.వి. రంగారావుగారికి తెలియనిది కాదు. ఆయనకు అన్నీ తెలుసు. సానుభూతితో పరిశీలించి యీ పాఠశాలల్లో పనిచేస్తున్న వృత్తివిద్యా ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజ్ చేయడానికి ఒక కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఆ రిపోర్టును తెప్పించుకోవడానికి ప్రయత్నం చేయాలి. యీ వృత్తి విద్యా ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాల్సిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. దీని మాదిరిగానే ఇంటర్‌మీడియేట్ స్థాయిలో సుమారు 418 సెక్షన్స్ ప్రవేశపెట్టడం జరిగింది. అందువల్ల అక్కడ వృత్తి విద్యను బోధించడం కోసం శిక్షకులను - ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. సైంటిఫిక్‌గా, శాస్త్రీయ అవగాహనతో విద్యను అందించాలనీ ప్రవేశపెట్టిన విద్యను నీరుగార్చకుండా ఆ రంగంలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు, ఉపాధ్యాయుల యొక్క సమస్యలను పరిష్కరించాలి. వారికి విశ్వాసం కల్పించి వృత్తి విద్యను బోధించడానికి, వృత్తి విద్యను కొనసాగించడానికి వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాల్సిందిగా మనవిచేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో బాపట్ల అగ్రికల్చర్ యూనివర్సిటీలో సుమారు 460 మంది పనిచేస్తున్నటువంటి విషయం పరిశీలిస్తే ఇంజనీరింగ్ పట్టభద్రులు, వ్యవసాయ ఇంజనీర్లుకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. గతంలో మేము ప్రభుత్వంలో ఉన్నకాలంలో సుమారు 48 మందికి ఉద్యోగాలు కల్పించబడింది. గ్రామాల్లో గాని, పట్టణాల్లో గాని అగ్రికల్చర్ ఇంజనీర్లు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేయడం జరిగింది. యీ రోజు అతి తక్కువగా వున్న అగ్రికల్చర్ ఇంజనీర్లు, గ్రాడ్యుయేట్స్‌కు ఏడ్ బార్ అవుతున్నది. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటులో సర్వీసు రిక్రూట్‌మెంట్ అనేక సందర్భాలలో వీరందరిని ఇంటర్వ్యూకు కాల్ ఫర్ చేయడం, ఇంటర్వ్యూ కండక్ట్ చేయడం జరిగింది. నాలుగున్నర సంవత్సరాల నుంచి, ఇంటర్వ్యూ కండక్ట్ చేసినప్పటికీ ఉద్యోగాలు యివ్వడం లేదు. అగ్రికల్చర్ మినిస్టరుగారు సభలోలేరు. వారికి సంబంధించిన అంశం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. సబ్-ఇన్‌స్పెక్టర్ల రిక్రూట్‌మెంటు విషయంలో స్పీకరుగారితో మనవిచేశాను. ఎక్సయిజ్ సబ్-ఇన్‌స్పెక్టర్లకు, 1989లో ఇంటర్వ్యూ చేసి వారికి ఏజ్ రిలాక్స్ చేయడం

ఎ డిగింది. ఇవాళ సబ్ ఇన్‌స్పెక్టర్లు ఇంటర్వ్యూ కండక్టుచేసి, ఏజీ రిలాక్సేషన్‌చేసి, అవకాశం కల్పించి వాళ్ళని పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో, మెయిన్ స్ట్రీమ్‌లో చేర్చుకునేందుకు ఉద్యోగావకాశాలు కల్పించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి వుందని మనవిచేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో శిశు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసే విషయంలో, అతి తక్కువ వేతనంతో, రూ. 450 నెలసరి జీతంతో సూపర్‌వైజర్స్ గాను, రూ. 350 నెలసరి జీతంతో ఆయాలుగాను 10, 15 సంవత్సరాలుగా వేలాది మంది పనిచేస్తున్నారు. అంగన్ వాడీలలో కూడా పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఐ.సి.డి.ఎస్. స్కీమును పైలట్ స్కీముగా ప్రవేశపెట్టింది. 1976లో కేంద్ర ప్రభుత్వం సేవా ధృక్పథంతో ప్రవేశపెట్టిన స్కీమ్మును అమలుచేయండి. ఈ మధ్య కాలంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ప్రైవేట్ వ్యక్తులకు అమలుకొరకు యివ్వడం వల్ల అది సరిగా అమలుకాలేదు. దేశంలో ఈ స్కీము క్రింద 48 ప్రాజెక్టులు వుండగా, అందులో సుమారు 38 వేల మంది దేశవ్యాప్తంగా పనిచేస్తున్నారు. మన ఆంధ్రప్రదేశ్‌లో 8 వేల మంది పనిచేస్తున్నారు. ఈ విషయంలో వేలాదిమంది సోదరీమణులు ధర్నా చేయడం కూడా జరిగింది. ఐ.సి.డి.ఎస్. స్కీమ్స్ నిర్వహణ విషయంలో ప్రైవేటీకరణ చేయకుండా కేంద్ర ప్రభుత్వ నిధులతో, రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వమే జీతభత్యాల బాధ్యత కూడ వహించాలి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదికను కూడా పంపించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

సోషల్ ఫారెస్ట్రీ విషయం మంత్రివర్యులు జగన్మోహన్‌రావుగారికి తెలియంది కాదు. మనం సామాజిక అడవుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నాము. తీవ్ర కరువు కాటకాల పరిస్థితి ఏర్పడకుండా సామాజిక అడవుల పెంపకం ద్వారా ఎకలాజికల్ బ్యాలెన్స్ వుండే విధంగా చేయవచ్చు. ఈ కార్యక్రమానికి గాను నెలకు రూ. 450కి పనిచేస్తున్న పరిస్థితి వుంది. ఈ కార్యక్రమం కోసం ప్రపంచబ్యాంకు రూ. 100 కోట్లు యివ్వడం జరిగింది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గ్రాంటులు కూడా యివ్వడం జరిగింది. వీరిని తాత్కాలిక ఉద్యోగులుగా కాకుండా, రెగ్యులరైజ్ చేసి మెయిన్ స్ట్రీమ్‌లో కలుపుకోవలసిన అవసరం వుంది. నెలవారీ జీతాలు కూడా సక్రమంగా యివ్వకుండా ఆరు నెలలు, సంవత్సరం కూడా అవడం జరుగుతోంది. కొన్ని సందర్భాల్లో సీనియర్ అధికారులయొక్క ఆదరణ లేకుండా సంవత్సరాల తరబడి తాత్కాలికంగా యిచ్చే జీతాలు కూడా యివ్వక దుర్భర పరిస్థితులు వున్నాయనేది మనవిచేస్తున్నాను. ఈ ఉద్యోగులు వందల్లో వున్నారు. ప్రపంచబ్యాంకు యిచ్చే నిధుల నుండి, ఒక స్పెషల్ రీకూట్‌మెంట్ బోర్డు ద్వారా వీరందరినీ రెగ్యులరైజ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల విషయంలో 1979లో కేంద్ర ప్రభుత్వం ఒక యాక్టు తీసుకువచ్చింది. కంట్రాక్టు లేబర్‌గా అంతకు

ముందు పనిచేస్తూ వున్నవారిని రెగ్యులరైజ్ చేస్తూ భవిష్యత్తులో కాంట్రాక్టు లేబర్‌ను నియమించే విధానం గురించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆ యాక్టును అమలుపరచవలసిందిగాను, ఎటియన్స్‌లో వున్న కాంట్రాక్టు లేబర్‌ని రెగ్యులరైజ్ చేయవలసిందిగాను కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతంలో వేలాదిమంది పంచాయత్‌రాజ్ పాఠశాలలలోను, గ్రామపంచాయతీ పాఠశాలలలోను పనిచేస్తున్నారు. వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయడం లేదు. జీ.ఓ. నెం. 413 ప్రకారం రాయలసీమలోని ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, గ్రామపంచాయతీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తెలంగాణాలో ఎందుకు అన్యాయం చేస్తున్నారు? తెలంగాణాలోని పాఠశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగ సోదరులకు, తాత్కాలికంగా పనిచేసే వారిని రెగ్యులరైజ్ చేయవలసిందిగా, మేజర్ పంచాయత్స్ విషయంలో స్పెషల్ ఆఫీసర్స్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చి రెగ్యులరైజ్ చేయవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దయచేసి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు వినాలి. స్పెషల్ రిక్రూట్‌మెంట్ పెట్టి, లేదా డిస్ట్రిక్ట్ సెలెక్ట్ కమిటీలను ఏర్పాటుచేసి అయినా సరే ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయాలి. మీరు ఎలాగూ క్రొత్త రిక్రూట్‌మెంట్స్ చేయడం లేదు. ఉన్న వారిని రెగ్యులరైజ్ చేయడం కోసం స్పెషల్ సెలెక్ట్ కమిటీలను నియమించవలసిందిగా పంచాయతీ రాజ్ మంత్రిగారిని కోరుతున్నాను.

ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి రంగారావుగారు పార్ట్‌టైమ్ లెక్చరర్స్ విషయంలో ఉన్నత స్థాయి చర్చలు జరుపుతామని, రెగ్యులరైజ్ చేయడంలో ఏ మాత్రం వెనుకంజ వేయమని అనడం జరిగింది. వారి మాట నిలబెట్టుకోవడానికి రెండు రోజుల కాల వ్యవధి మాత్రమే వుంది. ఈరోజే ఒక స్పష్టమైన ప్రకటన హౌస్‌లో చేయవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈ సమావేశాలు ముగిసేలోపలే శాసనసభ నాయకులతో చర్చిస్తామని ఆయన అన్నారు. అంతే కాకుండా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో మూడు సంవత్సరాల సీనియారిటీ వున్న వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేసే జీ.వో. వుంది. కానీ క్యాస్ట్ అంశం అడ్డు వస్తోంది. దాన్ని ఎగ్జామ్ చేసి పనిచేసే పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌కు సంబంధించి, సీనియారిటీ వున్న వారిని రెగ్యులరైజ్ చేయడానికి జీ.ఓ.ఎంఎస్.నెం. 100, తేదీ 15.4.93 ఇవ్వడం వచ్చింది. ఆ ప్రకారం వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో చాలా సంవత్సరాలుగా అసిస్టెంట్ డైరెక్టర్స్ నుండి ప్రమోషన్ ద్వారా లభించే ఎకౌంట్స్ ఆఫీసర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. కోట్లాది రూపాయలను ప్రైవేటు విద్యాసంస్థలకు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ క్రింద యిస్తున్నాము. ఎకౌంట్స్ ఆఫీసర్స్ లేక ఆడిట్ జరగడం లేదు. తనిఖీలు, అజమాయిషీ లేదు. సమీక్షా సమావేశాలు లేవు. సంవత్సరానికి రూ. 218 కోట్లు ప్రైవేటు కళాశాలలకు గ్రాంట్స్-యిన్-ఎయిడ్ క్రింద యిస్తున్నాము. ఆడిట్ కోసం తప్పకుండా తనిఖీ అధికారులను నియమించవలసిన

అవసరం వుంది· ప్రభుత్వం జీ·ఓ· ఇచ్చి ఒకటిన్నర సంవత్సరాలు గడిచినా ఎకౌంట్స్ ఆఫీసర్ల నియమకం జరగలేదు· ఎకౌంట్స్ డిపార్ట్‌మెంట్‌లో లెక్కల తనిఖీ లేకపోవడంవల్ల కోట్లాది రూపాయల కుంభకోణం జరుగుతోంది· అందువల్ల ఎకౌంట్స్ ఆఫీసర్ల నియామకం చేయవలసిందిగా కోరుతున్నాను·

ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, సర్వీస్‌లో వున్న టీచర్లకు రూ· 2 కోట్ల బకాయిలు చెల్లించవలసి వుండగా చెల్లించకుండా, తిరుపతి దేవస్థానం వారి ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్‌కు ఒక కోటి 70 లక్షల రూపాయలను విడుదల చేయడం జరిగింది· వ్యాయ్యర్ ఎడ్యుకేషన్‌లోని ఉపాధ్యాయులకు రూ· 2 కోట్ల బకాయిలు వున్నప్పటికీ చెల్లించలేదు· వెంటనే బకాయిలను చెల్లించవలసిందిగా కోరుతున్నాను·

ఈనాడు రాష్ట్రంలో సర్వీస్ మ్యాటర్స్ విషయంలో న్యాయం జరగడం లేదు· సర్వీస్ మ్యాటర్స్ విషయంలో ప్రధాన బాధ్యత జిల్లా కలెక్టర్లకు ఉంటుంది· మనం హరిజన, గిరిజన, బలహీనవర్గాలను గురించి, బ్యాక్‌వార్డ్ క్లాసెస్ గురించి మాట్లాడుతూ ఉంటాం· ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్యాక్‌వార్డ్ క్లాసెస్‌కు చెందిన జిల్లా కలెక్టరు ఒకరు కూడా లేరు· యస్·సి·లకు చెందిన జిల్లా కలెక్టర్ ఒకరు మాత్రమే వున్నారు· మిగతా వారంతా యితర కులాల వారు వున్నందువల్ల సర్వీస్ మ్యాటర్స్‌లో యస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు అన్యాయం జరుగుతోంది· కలెక్టర్ల నియామకాలు రాజకీయపరంగా జరగడంవల్ల ఈ రకంగా జరుగుతుందనేది మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను·

శ్రీ వి· వెంకటేశ్వరరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ విషయంలో ప్రభుత్వం సహాయం చేయవలసిన అవసరం ఎంతయినా వుంది· దాదాపు 2,852 మంది ఉద్యోగులకు సంబంధించిన యిస్యూ యిది· రాష్ట్రాభివృద్ధికి, పరిశ్రమల అభివృద్ధికి ఎలక్ట్రిసిటీ ఎంతో అవసరం· అందులో ఉద్యోగులకు న్యాయంగా, ధర్మంగా చేయవలసిన అవసరం ఉంది· అప్పుడే రాష్ట్రం విద్యుచ్ఛక్తి విషయంలో ముందుకు పోయే అవకాశం ఉంటుంది· 1975 నుండి ఎలక్ట్రిసిటీ బోర్డులో అంతకు ముందున్న సిస్టం తీసివేసి కాంట్రాక్ట్ లేబర్ సిస్టం పెట్టడం జరిగింది· రామగుండం, శ్రీశైలం, వి·టి·ఎస్·, మొదలైన చోట్ల చాలామంది కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నారు· పర్మనెంట్ వర్కర్స్‌తో సమానంగా గత పదిహేను సంవత్సరాలుగా వీరు పనిచేస్తున్నారు· వారిని పర్మనెంట్ చేయవలసిందిగా అనేక సందర్భాలలో విజ్ఞప్తి చేయడం జరిగింది· 1987లో ఒక కమిటీ కూడా వేయడం జరిగింది· ఆ కమిటీ చక్కగా పరిశీలన చేసి చాలా స్పష్టంగా రిపోర్టు యిచ్చింది· ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లోని ఉద్యోగులందరినీ పర్మనెంట్ చేయవలసిందిగా రికమెండ్ చేయడం జరిగింది· కంట్రాక్ట్ లేబర్‌లో స్కిల్డ్ లేబర్, సెమీ స్కిల్డ్ లేబర్, అన్‌స్కిల్డ్ లేబర్ అని మూడు రకాలు వున్నారు· అన్ని రకాల కాంట్రాక్ట్ లేబర్‌ను పర్మనెంట్ చేయాలని వాస్వా కమిటీ రిపోర్టు యివ్వడం జరిగింది·

కాని ప్రభుత్వం ఈ రోజున చెప్పినా స్పందించలేదు. గత్యంతరం లేక ఎలక్ట్రిసిటీ 11.20
బోర్డు ఎంప్లాయీస్ ఎ.పి. ఫెడరేషన్‌ను ఆశ్రయించారు. ఫెడరేషన్ చాలా స్పష్టంగా ఉ.
తీర్పు ఇచ్చినా కూడా వీరినెవరినీ కూడా పర్మనెంట్ చేయలేదు. 3 నెలల్లో పర్మనెంట్
చేయాలని ఏ.పి. ఫెడరేషన్ స్పష్టంగా తీర్పు ఇచ్చింది. దానితోబాటు ఎలక్ట్రిసిటీ బోర్డు
వాళ్లు కూడా ఒక లేఖ వ్రాశారు. లెటర్ నెం. డి.ఐ.ఆర్.పి.ఓ. 21/5991, 17.7.90లో
ఒక లేఖ వ్రాశారు. ఏమంటే ఫెడరేషన్ ఇచ్చిన తీర్పు ప్రకారం ఎలక్ట్రిసిటీ బోర్డు నడుచు
కుంటుంది, కార్మికులకు అనుకూలంగా వస్తే తప్పకుండా వాళ్లను పర్మనెంట్ చేస్తామని
చెప్పారు. 9.9.93న ఫెడరేషన్ తీర్పు ఇచ్చినా ఇంతవరకూ కూడా ఎటువంటి యాక్షన్
తీసుకోలేదు. కాంట్రాక్ట్ లేబర్ సిస్టం ఉండడంవల్ల కాంట్రాక్టర్లు మాత్రమే లాభపడు
తున్నారు. ప్రభుత్వానికి, లేబర్‌కు, ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి న్యాయం జరగడం లేదు.
మధ్యలో ఉన్న దళారీలు మాత్రం బాగుపడుతున్నారు. దీనిలో కాంట్రాక్టర్లకు ఇచ్చేది
రోజుకు స్కిల్డ్ పర్సన్స్‌కు రూ. 80 లు, సెమీ స్కిల్డ్ రూ. 70 లు, అన్ స్కిల్డ్‌కు
రూ. 60 లు చొప్పున ఇస్తున్నారు. కాని కాంట్రాక్టర్ లేబర్‌కు ఇచ్చేది స్కిల్డ్ లేబర్‌కు
రూ. 50 లు, సెమీ స్కిల్డ్‌కు రూ. 40 లు, అన్‌స్కిల్డ్‌కు రూ. 30 లు పే చేస్తున్నారు.
రాష్ట్రం మొత్తం మీద 2858 మంది పనిచేస్తుంటే రూ. 6,51,62,446 లు ప్రభుత్వం
ఎలక్ట్రిసిటీ బోర్డు వారికి పే చేస్తుంటే, కాంట్రాక్ట్ లేబర్‌కు కాంట్రాక్టరు పే చేసేది
రూ. 3,97,71,491 లు. 50 శాతం కాంట్రాక్టరుకి లాభం ఉంటుంది.
రూ. 2,53,90,951 లు కాంట్రాక్టరుకి లాభం ఉంటుంది. నేను అనేది వీళ్లనందరిని
పర్మనెంట్ చేస్తే రూ. 6,22,39,220 లు ఇవ్వవలసి ఉన్నప్పటికీ ఇంకా రూ. 28 లక్షలు
ప్రభుత్వానికి మిగులుతుంది. ఖచ్చితమయిన లెక్క ఉంది. నాదగ్గర ఎనాలసిస్ ఉన్నాయి.
కాంట్రాక్టరుకు పే చేసే దానికన్నా ప్రభుత్వానికి, ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఆదాయం వస్తుంది.
మంత్రిగారు మా జిల్లా వారే. యువకులు. ఈ విషయం కూడా ఆయన దృష్టికి తీసుకు
రావడం జరిగింది. కాబట్టి దయచేసి నేను మంత్రిగారిని కోరేది మంత్రిగారు కూడా
సానుభూతితో పరిశీలించగలనని చెప్పారు – ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కాబట్టి
కాంట్రాక్టర్లు లాభపడకుండా ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఫారెస్ట్ కార్పొరేషన్‌లో
1190 వర్కర్స్ పనిచేస్తున్నారు. వారికి నెలకు రూ. 450 లు ఇస్తున్నారు. 1986 నుంచి
నేటివరకు వారు పనిచేస్తున్నారు. కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, నాగేశ్వరరావుగారు అందరూ కూడా వివరంగా అన్ని
విషయాలు చెప్పారు. కాని నేను ఒకటి మాత్రం మీ ద్వారా ప్రభుత్వాన్ని అడగదలచు
కున్నాను. వివిధ డిపార్ట్‌మెంటులు ఎలక్ట్రిసిటీ బోర్డు కాని, పంచాయతీరాజ్ కాని,
ఎడ్యుకేషన్ కాని, రెవిన్యూ సర్వీసెస్‌కాని వీటిలో సరయిన అవగాహనలేకుండా ఉద్యోగ
నియామకాలలో, రెగ్యులరైజేషన్స్‌లో, ప్రమోషన్స్‌లో ఎన్నోసార్లు ట్రిబ్యునల్‌కు వెళ్లి
సుప్రీంకోర్టు, ఫెడరేషన్‌కు వెళ్లడంవల్ల సగం టైం అధికారులు వీటి పరిష్కార మార్గం
గురించే సమయం వెచ్చిస్తున్నారు. ఇప్పటికయినా సమగ్రమైన ఆలోచనచేసి డిపార్ట్‌మెంట్
వైజ్ రెవ్యూ పెట్టి చేయడానికి, భవిష్యత్తులో ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా ఒక
పరిష్కారమార్గాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందా?

విద్యాశాఖకు వస్తే పార్ట్‌టైం లెక్చరర్సుగురించి మనం చాలాసార్లు చర్చించుకున్నాము· మంత్రిగారు అసెంబ్లీ సమావేశాలు అయ్యేలోపల అందరినీ పిలిచి మాట్లాడి దీనికి పరిష్కార మార్గం కనుక్కుంటామని చెప్పడం జరిగింది· కానీ ఇప్పటివరకూ వారి నుంచి ఎలాంటి సందేశం లేదు· పరిష్కారానికి కాని, మాట్లాడడానికి కాని రాలేదు· వృత్తి విద్యా ఉపాధ్యాయుల సమస్య కూడా అట్లాగే ఉంది· ఇలా సమస్యలన్ని అలాగే పెడితే నడిచేది ఎలా? విద్య, వైద్యం,ఇంజనీరింగ్ అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేస్తున్నారు ప్రభుత్వానికి సరయిన అవగాహన లేకుండా ఈ ప్రామిస్‌లు చేస్తున్నారో ఉద్యోగ నియామకాలలో వాటికి ఇప్పటికయినా తక్షణమే ఆలోచన చేసి వాటికి పరిష్కార మార్గం ఆలోచన చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

డాక్టర్ టి· రాజేశ్వరరావు:– అధ్యక్షా, నేను కేవలం రెండు విషయాలు రెండు నిముషాల్లో చెబుతాను· జనరల్‌గా అసెంబ్లీ సెషన్ స్టార్ట్ కాగానే సెక్రటేరియట్ తెలుగు తల్లి విగ్రహం వద్ద ఉద్యోగస్తులు టెంట్స్ వేస్తారు· ఉద్యోగస్తులు సాధారణంగా టెంట్స్ వేశారంటే మెమోరాండమ్స్ పట్టుకుని మంత్రుల వద్దకు, గౌరవ ప్రతిపక్ష నాయకుల వద్దకు వస్తారు· వీటి విషయం పరిశీలించి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తారు· ఎ·పి వికలాంగుల సహకార సంస్థలో 70 మంది పనిచేస్తున్నారు· ఆనరబుల్ మినిస్టర్ ఫర్ వుమన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ మినిస్టరుగారికి మెమోరాండం ఇచ్చారు· వాళ్లు వికలాంగులు· వికలాంగుల సహకార సంఘంలో పని చేస్తున్నారు· గత 11 సంవత్సరాల నుంచీ పని చేస్తున్నారు· ఇప్పటి కయినా మంత్రిగారు వాళ్ల మీద దయచూపి వాళ్ల సర్వీసెస్ రెగ్యులరైజ్ చేసి తగిన వేతనాలు వారికి ఇప్పించేదానికి ప్రయత్నం చేస్తారా?

సిక్స్ పాయింట ఫార్ములా ప్రకారంగా అనేక రకాల సర్వీసెస్ రెగ్యులరైజ్ చేసే విషయంలో ఇబ్బందులెదురవుతున్నాయి· వాటిని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని అనుకున్నాము కాని ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో, ఆర్·అండ్ బి డిపార్ట్‌మెంటులో డెప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు వాళ్ల సర్వీసెస్, ప్రమోషన్స్ విషయంలో విపరీతమైన వ్యత్యాసం వుందని అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు· ట్రిబ్యునల్‌కు పోయారు· అ తరువాత హైకోర్టుకి పోయారు· చివరకు సుప్రీంకోర్టుకు వెళ్లారు· సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంటు కూడా ఇంతవరకూ అమలు చేయలేదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· సిక్స్ పాయింట్ ఫార్ములా విషయంలో తెలంగాణాలో ఉన్న జోన్స్‌లో పని చేసే డి·ఇ లు ఏ·ఇ లు ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటులో పని చేసే వాళ్లు వాళ్ల ప్రమోషన్స్ విషయంలో డిమాండ్స్ విషయంలో పరిశీలించి తగు న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· డెయిరీ టెక్నాలజీ మన దగ్గర కొత్తగా ప్రవేశపెట్టారు· ఇప్పటికే కొన్ని బ్యాచెస్ వచ్చాయి· చాలామంది డెయిరీ టెక్నాలజీ స్టూడెంట్స్‌కు ఏ రకమైన ఉద్యోగవకాశాలు లేవు· వారికి కనీన ఉపాధి అవకాశం డెయిరీలో కాని ప్రైవేటు ఫరమ్స్‌లో కాని ఇస్తే వాళ్లు ఫ్లరిష్ అయ్యే అవకాశం ఉంది· డెయిరీ టెక్నాలజీ కోర్సు కంప్లిట్ చేసిన వారికి తగిన అవకాశం ఇవ్వాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను·

అంగనవాడి వర్కర్స్ విషయం చెప్పారు. వాళ్లు ఫేమిలీ వెల్‌ఫేర్ ప్రోగ్రాంలో ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నారు. టోటల్ లిటరసీ ప్రోగ్రామ్‌లో వాళ్లు బాగా పనిచేస్తున్నారు. సోషల్ ఫారెస్ట్రీ వర్కర్స్ సామాజిక అడవుల పెంపకంలో క్రియాత్మకంగా నిర్వహిస్తున్నారు. గ్రామాలలో కొంత ఇప్పుడిప్పుడే అడవులు వస్తున్నాయి. వాళ్ల సర్వీసెస్ కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. సిక్స్ పాయింట్ ఫార్ములా డి.ఇ., ఏ.ఇ.ల సర్వీసెస్ రెగ్యులరైజేషన్, వికలాంగుల విషయంలో మళ్లీ ఒకసారి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే వికలాంగుల గురించి బడ్జెట్‌లో లేదు. గవర్నరుగారి ప్రసంగంలో లేదు. లక్షలాది మంది వికలాంగులున్నారు. వారి సర్వీసెస్ రెగ్యులరైజ్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, ఇప్పుడు గౌరవ చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ సర్వీస్ మ్యాటర్స్ పరిష్కరించిన సందర్భంలో ఒక రిలవెంట్ పాయింట్ చెప్పారు. వారిలో డిస్క్రిమినేషన్ కష్టపడి పనిచేసే విషయంలో ఎందుకు ప్రోత్సాహించడం లేదన్నారు. వారి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. తప్పుచేస్తే వీపు మీద కొట్టాలి. పొట్టమీద కొట్టకూడదు. ఇప్పుడు పొట్టనింపే సంగతి మాట్లాడుతున్నాము. వాస్తవానికి ఉద్యోగులు గుర్తించవలసిన అంశం ఒకటి ఉంది. మా దగ్గరకు వచ్చి వాళ్ల సమస్యలను చర్చింప చేస్తున్నారు. వారికి ప్రభుత్వానికి మధ్యవర్తులుగా ఉండి వాళ్ల సమస్యలను పరిష్కరించుకోవడానికి తోడ్పడుతున్నాము. వారి బాధ్యత కూడా వారు గుర్తించాలి. ప్రజలపట్ల బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. అవినీతికి, అక్రమాలకు, క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడకుండా, ప్రజలను వేధించకుండా వారు బాధ్యతతో పనిచేయవలసిన అవసరం ఉందని నేను ఈ వేదిక ద్వారా చెబుతున్నాను. అది ఒక భాగం. పొరపాటు చేస్తే వాళ్లకు శిక్ష వేయడం మరో భాగం. ఈ సమస్యలకు సంబంధించి చాలా వరకు గౌరవ సభ్యులు చెప్పారు.

మృత్తి విద్యా టీచర్ల ప్రాబ్లమ్స్, వ్యవసాయం, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ 11:30
మొత్తం 9 సమస్యలు మీద వివరంగా సభ్యులు చెప్పారు. వాటిని మళ్లీ రిపీట్ చేయను. ఉ: నేను ప్రభుత్వాన్ని కోరేది సమస్యలపట్ల సానుకూలమైన వైఖరితో ఇన్ని సమస్యలు తీసుకుని ఒక్కసారే పరిష్కరించలేకపోవచ్చు, కానీ ఏదో ఒక మేరకు పరిష్కరించి అందోళనకు దిగకుండా జాగ్రత్తగా మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది.

ఈ సందర్భంగా పోలీసు డిపార్ట్‌మెంటు గురించి చెప్పాలి. ఎస్.ఐ. రిక్రూట్‌మెంట్ ఏజ్ గురించి చాలా మంది గౌరవ సభ్యులు వివరించారు. ఏజ్ తగ్గించడం మంచిది కాదు. ఎప్పటి మాదిరిగా 28 సంవత్సరాలు ఉండాలి. దానిని మార్చకండి. పోలీసు డిపార్ట్‌మెంటులో ఒక భాగం హోం గార్డ్స్ పనిచేస్తున్నారు. ఈ హోం గార్డ్స్ కూడా పూర్తి టైం పనిచేస్తున్నారు. కాని రూ. 15, 20 లు రోజుకి ఇస్తున్నారు. అందులో కొంత మంది తప్ప మిగతా వాళ్లు శారీరకంగా పోలీసు కానిస్టేబుల్స్‌గా తీసుకోవడానికి అర్హులుగా వున్నారు. ప్రభుత్వం మొత్తానికి మొత్తం అర్హులను తీసుకుంటామని చెప్పి తరువాత 10 శాతం,

15 శాతం ఆ రకంగా పెట్టారు· దానికి బదులుగా నా రిక్వెస్ట్ ఏమంటే శారీరకంగా అర్హులైన వారిని పోలీసు కానిస్టేబుల్స్‌గా భర్తీచేయండి; శారీరకంగా అనర్హత కలిగిన వాళ్లను విద్యార్హతలను బట్టి ఏదయినా ఉద్యోగం ఇవ్వండి· అబ్జార్వ్ చేసుకోండి· సాధారణంగా పోలీసుల విషయంలో వాళ్ల డ్యూటీస్ పెరుగుతున్నాయి· పని భారం పెరిగింది· వారికి ఇన్‌సెంటివ్స్ పెంచవలసిన అవసరం ఉంది; వారిని ట్రాన్స్‌ఫర్స్ చేస్తున్నారు· దూర దూరంగా ప్రత్యేక డ్యూటీల మీద ఉంటున్నప్పుడు వాళ్ల కుటుంబ సమస్యలను దృష్టిలో పెట్టుకొని వాళ్ల బాధలను నివారించడానికి పూనుకోవాలని కోరుతున్నాను·

శ్రీ కె; ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా మంది అన్ని విషయాలు మాట్లాడారు· మళ్లీ ఆ విషయాల జోలికి వెళ్లకుండా చెబుతాను· ముఖ్యంగా ఈ సమస్యలన్ని గత 5, 6 సంవత్సరాల నుంచీ ఆ యూనియన్స్ స్వీకర్‌గారికి, ప్రభుత్వానికి అనేక పర్యాయాలు అర్జీలు ఇచ్చి ఇచ్చి నిరాశ నిస్పృహలతో వున్నారు· ఒక్కటి మేము చేశామని చెప్పండి; ఒక అసోసియేషన్ ఇచ్చిన దానిలో 5 న్యాయమైన కోర్కెలు చేశామని చెప్పలేదు; ఒక్కటి కూడా చేయలేదు· రోజు రోజుకి సమస్యలు పెరిగి పోతున్నాయి· ఈ సర్వీస్ మ్యాటర్స్ విషయంలో రోజు రోజుకి పెరిగిపోతున్నాయి· ఒక నిర్దుష్టమయిన విధానంతో కొన్ని సమస్యలు పరిష్కారం చేయగలిగామని చెప్పే అవకాశం ప్రభుత్వం కల్పించలేదు; సోషల్ ఫారెస్ట్రీ విషయంలో ప్రతి సంవత్సరం శాసన సభలో అనేక పర్యాయాలు సుమారు 120 మంది శాసన సభ్యులతో సంతకాలు చేసి అర్జీలు ఇచ్చారు· చెప్పమనండి అన్నర్· రెగ్యులరైజ్ చేయాలని అంటే రూ; 40౮ లు రూ· 450 లు స్కేల్ పెంచారు· 7, 8 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నారు· గవర్నమెంటు నిర్దుష్టంగా మేము రెగ్యులరైజ్ చేస్తాము ఉద్యోగాలకు భద్రత ఇస్తామని ఒక్కసారి కూడా చెప్పలేదు· వారు కార్యక్రమాలు ఈరోజు రూ· 5000లు జీతం తీసుకుంటున్న వారు కూడా చేయలేని పని మండల్, విలేజ్‌లో వున్న ఫారెస్టు వర్కర్స్ బేసిక్ యూనిట్‌గా పనిచేస్తున్నారు· ఈరోజు ఎన్విరాన్‌మెంట్ గురించి మొక్కలు పెంచడం జరిగింది· వాళ్ల వేతనం గురించి తేల్చలేదు·

వృత్తి విద్యా ఉపాధ్యాయుల గురించి; వృత్తి విద్యా విధానం అంతా ఉపాధి విధానంగా మనం మారుస్తున్నాము; మనం అనేక పర్యాయాలు ఈ శాసనసభలో చర్చించుకున్నాము· రూ; 600 లతో టెన్ స్కేల్ పెట్టి వారిని ఎంప్లాయీమెంట్ ద్వారా రిక్రూట్ వేసుకునే విషయం ఎన్నో పర్యాయాలు చర్చించాము; మంత్రిగారు కూడా రెండు, మూడు సార్లు సమాధానం చెప్పేటప్పుడు బాగా స్పందించారు· వారికి ప్రభుత్వం సానుకూల పరిష్కారం ఇస్తామని చెప్పారు; ఎప్పుడు పరిష్కారం చేస్తారు? ప్రతి సమస్యను సానుభూతితో పరిష్కారం చేస్తామని చెప్పడం కాదు· ఒక సంవత్సరమా, రెండు సంవత్సరాలా, మూడు సంవత్సరాలా, ఎప్పుడు పరిష్కారం చేస్తారు? 50 వేల మంది గ్రామ సేవికల గురించి విలేజ్ సర్వెంట్స్ గురించి రెవిన్యూ మంత్రిగారు మొన్న ఉన్నత స్థాయిలో సమావేశం పెట్టారు· రూ· 400 ల జీతం అంటే డెయిలీ వేజెస్ యాక్ట్ ప్రకారం మినిమం వేజ్ కూడా ఇవ్వలేని పరిస్థితి· నేను ఎన్నో పర్యాయాలు చెప్పాను· ఈ రోజు ఎవరయినా మినిమం వేజ్ ఇవ్వకపోతే

లేబర్ యాక్ట్ ప్రకారం పరిష్కారం చేస్తున్నాము. ప్రభుత్వం వాళ్లకు మినిమం వేజెస్ ఒప్పుకోకపోతే ప్రభుత్వాన్ని పరిష్కారం చేయలేదని అడగాలా? ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఎన్నికై వారు చెప్పిన సమస్యలను అర్థం చేసుకునీ మనం చేయగలమా? ఈరోజు 9 సమస్యలు ఇచ్చారు. ఈ విధంగా పేరుకుపోతుంటే వచ్చే శాసనసభకు 20 అవుతాయి. కనుక సరియన పరిష్కారం చేయండి. చిన్న చిన్న జీతగాళ్లు వందల మంది సెక్రటేరియట్ వద్ద ధర్నాలు చేస్తున్నారు. నెలనుంచి ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ సభ్యులు ఇచ్చే మిగతా విషయాలను పరిగణనలోకి తీసుకుని నిర్దుష్టంగా చేస్తామని మేము ఈ ప్రయత్నంలో ఉన్నామని దీనికి ఈ బడ్జెట్ కేటాయిస్తామని స్పష్టంగా చెప్పాలి. మాకు ఉద్యోగుల పట్ల సానుభూతి ఉందింటే ఆ సానుభూతితో సమస్య పరిష్కారం కాదు. దీనిని వెంటనే పరిష్కారం చేస్తామని శాసనసభలో చెప్పాలనీ ఆ మేరకు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు (బద్వేల్):– అధ్యక్ష, ఈనాడు ఈ కార్యక్రమం ఏదయితే తీసుకున్నామో వాస్తవంగా అజెండాలో 9 ఐటెమ్స్ పెట్టారు. ఇప్పుడు మిత్రుడు ఎర్రన్నాయుడు చెప్పినట్లు 9 కాదు దీనిలో చేర్చుకుంటూ పోతే దాదాపు 20 అంశాలు చేర్చుకోవచ్చు. గ్రామ సేవకులు, పార్ట్‌టైం లెక్చరర్స్ వివిధ డిపార్ట్‌మెంటులలో తెలుగు గంగ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, ఆర్. అండ్ బి. ఇలా రకరకాలుగా కేవలం రోజుకు రూ. 30, 40, 10, 15 లు నెలకు రూ. 400 లు 300లతో వాళ్లు ఉద్యోగాలు చేసుకుంటుంటే అవి కూడా కొంత కాలానికి మాత్రమే జీతాలు తీసుకుని మిగతా కొంతకాలం ఇంటి వద్ద ఉంటూ అధికారుల దయాదాక్షిణ్యాల మీద జీతాలు ఇస్తే తీసుకుని లేదంటే వాళ్లు ఇంటిలో ఊడిగం చేస్తూ ఉన్న పరిస్థితులను మనం చూస్తున్నాము. చాలాసార్లు వాళ్లు అసోసియేషన్ తరపున వచ్చి చెప్పడం జరిగింది. ఆ వివరాలు ఇప్పుడు చాలామంది తోటి శాసనసభ్యులు చెప్పారు. నేను ఇంతకు ముందు జీరో అవర్ మెన్షన్‌లో ఒకేషనల్ టీచర్స్, పార్ట్‌టైం లెక్చరర్స్ గురించి మంత్రిగారి దృష్టికి తెచ్చాను. వాళ్లు ఆందోళనా కార్యక్రమం ప్రకటించారు. దాదాపు ఏప్రిల్ 15వ తేదీనుంచి ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని చెప్పడం కూడా జరిగింది. ఈ సమస్యలపట్ల సరయిన రీతిలో స్పందించడం లేదు. విద్యాశాఖామంత్రిగారు ఆ విషయం గురించి సభ ముఖంగా చెప్పాలి. నాకు అర్థం కాని పరిస్థితి వుంది. ఇన్ని సమస్యలను దృష్టిలోపెట్టుకున్నప్పుడు కనీసం ఏ ఒక్కరయినా కనీస రీతిలో స్పందించి వాళ్లకు ఇవ్వవలసిన రీతిలో రిలీఫ్ ఇవ్వలేకపోతున్నారు. దీనికి కారణాలు ప్రభుత్వం ఏమని చెప్పినా, ప్రిన్సిపల్ సెక్రటరీస్, మిసిస్టర్స్ కాని మనకు చెప్పే ఏక్నెక సమాధానం ఫైనాన్షియల్ రిసోర్సెస్ అన్న పదం, ఫైనాన్షియల్ రిసోర్సెస్ ఉంది వాస్తవమే. మన దగ్గర బడ్జెట్ రీసోర్సెస్ బాగాలేదనుకుంటే ఈ రకమైన కార్యక్రమం ఎంతకాలం కొనసాగిస్తాము? దీనికి ఒకపరిష్కారమార్గం కనుగొనే పరిస్థితి లేదా అనే చీయటకు పోయిన తరువాత వాళ్లు మమ్ములనుఅడుగుతున్నారు. ఒకేషనల్ టీచర్స్, పార్ట్‌టైం లెక్చరర్స్

లేకపోతే క్లాసులు జరిగే పరిస్థితిలేదు· అటువంటప్పుడు వాళ్లతో ఎట్టివాకిరి చేయించుకుంటున్నారంటే తప్పు అనకపోతే హింస్ల బాధ అట్లావుంది కాని దానికి పరిష్కారమార్గం మాత్రం విద్యాశాఖమంత్రిగారు ఏ మాత్రం తీసుకున్నట్లు లేదు· కనీసం ఆ దశలో పయసించడం లేదు· చాలా బాధతో చెప్పేమాట· సంతోషంగా చెప్పేమాట కాదు· అదే నిధంగా సోషల్ ఫారెస్ట్ వర్క్ చేస్తున్న వాళ్లు నాకు తెలిపి నా జీల్లాలో 7, 8 సంవత్సరాలుగా కేవలం రూ· 5, 8, 12 లు రోజు కూలీతో పనిచేస్తున్నారు· అటువంటి వాళ్లు ఒక డివిజన్‌లో 100, 120 మంది పనిచేస్తున్నారు· అటువంటి పరిస్థితుల్లో నేను మీద్వారా వివిధ మంత్రులను కోరేది దయచేసి ఏదో ఈ సభా ముఖంగా చర్చించాలి కాబట్టి చర్చిస్తున్నాము అన్న విషయం కాకుండా ఆయా శాఖల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆ రకమైన స్ఫూర్తితో దానిని పరిష్కారం చేయడానికి పూనుకుంటారా, అది ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారన్నది ఆయా మంత్రులు ఈ సభలో చెబితే బాగుంటుంది· తద్వారా ఈ డిపార్టుమెంటులో పనిచేసే ఈ రకమయిన వాళ్లందరికీ ఊరట కలిగించినట్లు, న్యాయం చేకూర్చినట్లుగా ఉంటుంది· లాస్ట్‌లో ఒక విషయం· పార్ట్‌టైం లెక్చరర్స్, వోకేషనల్ టీచర్స్ మనం గత 4 సంవత్సరాలుగా రిక్రూట్ చేసుకుని అతిత్వరలో ఈ కార్యక్రమం పరిష్కారం చేస్తామని ఈ సభలో కూడా చెప్పాలని కోరుతున్నాను· కనీసం ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపుగా అయినా, విద్యాశాఖ మంత్రి దీన్ని గురించి స్పష్టమైన, నిర్దుష్టమైన ప్రకటన చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది· ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ, ముగిస్తున్నాను·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు.– అధ్యక్షా, ఎత్తి విద్య టీచర్స్ విషయంలో, వారు 1984 నుండి పనిచేస్తూ వున్నారు· వీరు రోజుకు నాలుగు గంటలు పనిచేస్తున్నారు· వీరు 400 పైచిలుకు స్కూల్స్‌లో పనిచేస్తున్నారు· వీరు పది సంవత్సరాలుగా పనిచేస్తున్నందున రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను· వీరు హైస్కూలు స్థాయిలో, జూనియర్, డిగ్రీ కాలేజ్ స్థాయిలో కూడా పనిచేస్తున్నారు· వీరందరినీ పర్మనెంట్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము·

పార్ట్ టైమ్ లెక్చరర్స్ విషయంలో మంత్రిగారు మీటింగ్ పెడతామన్ అన్నారు· కానీ ఇంతవరకు సమావేశానికి పిలవలేదు· జూనియర్, డిగ్రీ కాలేజెస్‌లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ లెక్చరర్స్ అందరినీ పర్మనెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను· రిజర్వేషన్లు యితరత్రా వోను ఇప్పటికి వేకెన్సీలు లేకపోయినా, భవిష్యత్తులో ఏర్పడే ఖాళీలలో భర్తీచేయవచ్చు·

కాలేజెస్‌లో కంటింజెన్సీ స్టాఫ్ వుంటారు· గత పది, పదిహేను సంవత్సరాలుగా నెలకు వంద రూపాయల జీతంతో వీరు స్కావింజెర్స్‌గా, వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు· రాష్ట్ర వ్యాప్తంగా ఈ కంటింజెన్సీ స్టాఫ్ సుమారు 4 వేల మంది వున్నారు·వారిని గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు· ప్రజాస్వామ్యంలో నెలకు వందరూపాయలు, అంటే రోజుకు మూడు రూపాయల కూలీతో పనిచేయించుకోవడం అనుచితం· వీరిని రెగ్యులరైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను·

యూనివర్సిటీ హాస్టల్స్‌లో సర్వర్స్, కుక్స్ పార్ట్‌టైమ్‌గా ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వీరందరినీ రెగ్యులరైజ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. వారి యూనివర్సిటీలో ఎన్.ఎం.ఆర్స్. వున్నారు. వీరు నెలకు రూ. 300 లేక రూ. 400 కి అంటే రోజుకు 25 రూపాయల కూలికి పనిచేస్తున్నారు. రెగ్యులర్ పోస్టులు చున్నట్లయితే. వీరిని పర్మనెంట్ చేయవలసిందిగా ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అంగన్ వాడీ టీచర్స్ విషయంలో, వారికి ఇచ్చే honorarium పెంచవలసిందిగా కోరుతున్నాము. టీచర్స్ రిక్రూట్‌మెంట్ సందర్భంగా వారికి ప్రాధాన్యం యివ్వవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సోషల్ ఫారెస్ట్రీ విషయంలో మొదట కెనడా ప్రభుత్వ సహాయంతో పనిచేయడం జరిగింది. ఇప్పుడు ప్రపంచ బ్యాంక్ యిచ్చే ఎయిడ్‌తో దాన్ని కంటిన్యూ చేస్తున్నారు. సోషల్ ఫారెస్ట్రీలో పనిచేసే వారి విషయంలో కనీసం వారిని క్వాలిఫికేషన్స్‌ను బట్టి వాచర్స్‌గానో, అటెండర్స్‌గానో, ఫారెస్టర్స్‌గానో రిక్రూట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

గ్రామ సేవకులు, తోటలు, తలారులు, వీరు రాష్ట్రంలో సుమారు 60 వేల మంది దాకా పనిచేస్తున్నారు. ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన అంశం. గ్రామ సేవకులకు యిస్తున్న కన్సాలిడేటెడ్ పే సరిపోవడం లేదని వారు మొన్నటి వరకు స్ట్రయిక్ చేశారు. వారి జీతాలు పెంచవలసిందిగా కోరుతున్నాను.

రెగ్యులరైజేషన్‌కు సంబంధించి బ్యాన్ పెట్టారు. యూనివర్సిటీస్, కార్పొరేషన్స్, గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్, ఎక్కడైనా సరే ఐదు సంవత్సరాలు పనిచేసి వుంటే, రెగ్యులర్ వేకెన్సీలు వచ్చినప్పుడు రెగ్యులరైజ్ చేయవలసిందిగాను, యిప్పుడు వున్నటువంటి బ్యాన్‌ను ఎత్తి వేయవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గ్రామ పాంతాలలో రోజుకు రూ. 25 వేతనంతో డాక్టర్లు పనిచేస్తున్నారు. వీరిని పర్మనెంట్‌గా పోస్ట్ చేస్తే పనిచేయడానికి సిద్ధంగా వున్నారు. మరో విషయం కూడా తమ ద్వారా తెలియచేయదలచుకున్నాను. డాక్టర్ సలేమా కురేషి అనే ఆమె ఎద్య విధానసభ కమీషనర్‌గా వున్నారు; ఆమె రిటైర్ కావడానికి నాలుగు నెలలు ముందే ఆమెకు రెండు సంవత్సరాలు రిఎప్పాయింట్‌మెంట్ ఇచ్చారు. కానీ అందులో పనిచేసే ఎన్.ఎం.ఆర్స్. గురించి పట్టించుకోవడం లేదు. మళ్ళీ విద్యా టీచర్స్ గురించి పట్టించుకోవడం లేదు. పార్ట్ టైమ్ టెక్చరర్స్ గురించి పట్టించుకోవడం లేదు; డాక్టర్ కురేషిగారి విషయంలో ముఖ్యమంత్రిగారికి యింటరెస్ట్ వున్నందువల్ల రిటైర్ కావడానికి నాలుగు నెలల ముందే రెండు సంవత్సరాలు రిఎప్పాయింట్‌మెంట్ ఇచ్చారు. కావలసిన వారికేమో రిఎప్పాయింట్‌మెంట్స్. జీతం లేని వారికేమో రూ. 100 కి, రూ. 400 కి పనిచేసే వారినేమో పట్టించుకోవడం లేదు.

ఎగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్ విషయంలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్ పెట్టారు. అదే విధంగా వెటరినరీ డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ విషయంలోను, ఇతర ఉద్యోగాల విషయంలోను యిదే రిజర్వేషన్ వర్తింపచేయవలసిందిగా కోరుతున్నాను. తెలుగు పండిట్స్, పి.యి.టిస్ , వీరి రిక్రూట్‌మెంట్ లేదు. వీరిని రిక్రూట్ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. టీచర్స్ పోస్టులు దాదాపు 25 వేల వరకు ఖాళీలు వున్నాయి. టీచర్ ట్రైనింగ్ అయి ఖాళీగా వున్న వారు చాలామంది వున్నారు. భర్తీచేయవలసిందిగా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. రిఎప్పాయింట్‌మెంట్ విసయం చెప్పండి. డాక్టర్ కురేషీగారికి రెండు సంవత్సరాలు రిఎప్పాయింట్‌మెంట్ ఎందుకు ఇవ్వవలసి వచ్చింది? ముఖ్యమంత్రిగారికి యింటరెస్ట్ వుండి కాబట్టి యిచ్చారా? ఆమె స్పెషలిటీ ఏమిటి? ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, నా ముందు మాట్లాడిన శాసనసభ్యులు మాట్లాడిన విషయాలలో ఒకటి కూడా మాట్లాడను. ఒకే పాయింట్ మాట్లాడతాను. భారత దేశ రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది. కానీ ఈ ప్రభుత్వం యిప్పటికీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్నైజ్ చేయలేదు. ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ వారు ప్రభుత్వానికి, ఈ శాసనసభకు ఒక ప్రత్యేక ప్రశ్న వేస్తున్నారు. రాజ్యాంగంలోని 319వ అధికరణం ప్రకారం సర్వీసులను ఎందుకు రినవేట్ చేయడంలేదు? 1947కు పూర్వం వున్న విదేశీ సామ్రాజ్యవాదుల, బ్రిటీష్ వారి నిబంధనలను ఇంకా కొనసాగిస్తారా? లేదా రాజ్యాంగ నిపుణుల్నెన పంచాయతీ రాజ్ శాఖామాత్యులు సమర సింహారెడ్డిగారిని ఈ విషయంలో ప్రత్యేకంగా సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను రాజ్యాంగంలోని 309వ అధికరణం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్నైజ్ చేస్తారా? ఆ నిబంధనలను ఎప్పుడు అమలులోనికి తీసుకువస్తారు? ప్రెసిడెంట్ ఆదేశాల మేరకో, మరెవరి ఆదేశాల మేరకో చేయడం మంచిది కాదు. 46 సంవత్సరాలు పూర్తి అయినా, ఈనాటికి ప్రభుత్వోద్యోగుల సర్వీసులను రాజ్యాంగబద్ధంగా రెగ్యులర్నైజ్ చేయడానికి శాసనసభద్వారా ఒక శాసనం ఎందుకు తీసుకొనిరాలేదు? వచ్చే శాసనసభలో అయినా అటువంటి శాసనం తీసుకురావడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా? మనమంతా రాజ్యాంగానికి బద్ధులం. రాజ్యాంగంలోని 309 అధికరణం ప్రకారం వెంటనే చర్యలు తీసుకుంటారా అంటూ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రశ్నిస్తున్నది.

శ్రీ సివాచ్. రామచంద్రరావు (తాళ్లరేవు):- అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖలోని నాలుగవ తరగతి ఉద్యోగులు మరియు పార్ట్ టైమ్ గుమాస్తాలు, స్వీపర్స్, స్కావెంజర్స్, ఎన్.ఎం.ఆర్స్. మొదలయిన వారు పనిచేస్తున్నారు. 10 సంవత్సరాల పైబడి పని చేస్తున్న వారందరిని రెగ్యులర్నైజ్ చేయవలసిందిగా కోరుతున్నాను. వారి జీతాలు కూడా పెంచవలసిందిగా కోరుతున్నాను. దానికి విరుద్ధంగా ఈనాడు 2/94 యాక్ట్‌ను పాస్ చేశారు. దానివల్ల లోకల్ బాడీల్లోను, ఇతర డిపార్ట్‌మెంట్‌ల్లో ఉండే వారి ఉద్యోగాలు పోతున్నాయి. ఉద్యోగస్తుల జీతాలను పెంచాలని, వారిని పర్మనెంట్ చేయాలని మనం ఇక్కడ చర్చిస్తూంటే,

కొండనాలుకను మందు వేయబోతే, ఉన్న నాలుక ఊడిపోయినట్లుగా, రమారమి 10, 15 వేల మంది ఉద్యోగాలు ఊడిపోతున్నాయి ఈ చట్టంవల్ల. ఈ చట్టం ద్వారా ఇప్పుడు ఎంప్లాయిమెంట్‌ల నుండి అభ్యర్థులను తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది. అయితే ఇంతకుపూర్వమే ఉద్యోగాల్లో ఉన్నవారిని మాత్రం పర్మనెంట్ చేసి, వారి సంక్షేమానికి పాటుపడవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ శాఖలో పనిచేసే గ్రామ సేవకుల జీతాలను నెలకు 800 రూపాయలు చేయాలని కోరున్నారు. దినసరిభత్యం క్రింద రోజుకు ప్రస్తుతం 3 రూపాయలు ఇస్తున్నారు. ఆ మూడు రూపాయలు దేనికి సరిపోవడం లేదు. కాబట్టి దానిని 15 రూపాయలకు పెంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుతూ, వెంటనే దానిని అమలుచేయాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:- అధ్యక్షా, పెద్దలు పువ్వాడ నాగేశ్వరారావుగారు, బోడేపూడి వెంకటేశ్వరరావుగారు, ఇందారెడ్డిగారు, ఎర్రన్నాయుడుగారు, శివరామకృష్ణా రావుగారు, కృష్ణయ్యగారు, రామచంద్రారావుగారు – ఇలా అనేకమంది స్వపక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఉద్యోగస్తులకు సంబంధించిన సమస్యలను ప్రస్తావించడం జరిగింది.

నాకు సంబంధించినంతవరకు, వృత్తి విద్యా ఉపాధ్యాయుల గురించి మరికొన్ని వివరాలు మాత్రం చెప్పదలచుకొన్నాను.

అధ్యక్షా, 1984లో వి.ఆర్. రెడ్డిగారి అధ్యక్షతన ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ సూచనల ప్రకారం కొన్ని పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించడం జరిగింది. జి.ఓ. నంబరు 230, తేదీ 27.3.85 ప్రకారం ప్రారంభ దశలో 8వ తరగతి నుండి ఏడు జిల్లాల్లో 105 పాఠశాలల్లో, 15 వృత్తి విద్యా కోర్సులను 1984–85వ సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ స్కీంను 8, 9 మరియు 10వ తరగతులకు కూడ విస్తరింపచేసి, 1984–85, 1986–87, 1987–88, 1988–89, 1989–90 సంవత్సరాల్లో 340 పాఠశాలలకు విస్తరింపచేసి, వి.ఆర్. రెడ్డి కమిటీ సూచనల ప్రకారం, 11 వృత్తి విద్యా కోర్సులను నేర్పడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ వృత్తి విద్యాకోర్సుల్లో – Sir, these are knitting and garment making, house-wiring, radio and T.V. repairing, Composing, printing and book-binding, first aid, firm machine repairs, horticulture, poultry, fishy-culture, sericulture and carpentary. వీటిని నేర్పేందుకు నెలకు 600 రూపాయల చొప్పున పార్ట్ టైమ్ బేసిస్ మీద కొంతమందిని అప్పాయింట్ చేయడం జరిగింది. నిజంగా, పువ్వాడ నాగేశ్వరరావు తరువాత ఇతర పెద్దలు చెప్పిన అభిప్రాయంతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నది. నిజానికి వీరి దగ్గర నేర్చుకొన్న విద్యార్థులు ఇంతకంటే ఎక్కువ

సంపాదించే అవకాశం కూడ ఉంది· కాని వీరు మాత్రం ఆ 600 రూపాయల ఉద్యోగంలోనే వున్నారు· వారిపట్ల రాష్ట్రానికి పరిపూర్ణమైన సానుభూతి ఉంది· అనేకర్రకాల విజ్ఞానపత్రాలు, ప్రజా ప్రతినిధుల ద్వారా, సర్వేస్ అసోసియేషన్ల ద్వారా ఎచ్చాయి· వాటిని పరిశీలించిన తరువాత నాకు కూడ అనిపించింది, 600 రూపాయలతో 10 సంవత్సరాల నుండి పనిచేయడం న్యాయంగా లేదని· అసలు విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే, ఏదైన స్కీంను ప్రయోగాత్మకంగా ప్రారంభించినపుడు, వాటి ఫలితాలు ఎలా వున్నాయో ప్రతి రెండు, మూడు, నాలుగు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించుకొని, ఆ స్కీంను కొనసాగించాలా, వద్దా, కొనసాగించదలిస్తే, అప్పటి దాకా పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఏ విధమైన ఉద్యోగ భద్రత కల్పించాలి, ఒకవేళ, ఆ స్కీం విజయవంతం కాకపోతే, ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వారికి ఏమైన ఉపాధి కల్పించడానికి అవకాశం వున్నదా మొదలైన విషయాలు సమీక్షించుకోవలసిన అవసరం ఉంది· కాని 1984 నుండి 1994 వరకు అటువంటిది జరగలేదు· ఈ ఉపాధ్యాయులను అనిశ్చిత పరిస్థితుల్లో జీవితాంతం ఉంచకూడదు అనే ఉద్దేశ్యంతో నేను 27·1·1994న ఒక సమీక్ష కమిటీని వేయడం జరిగింది· డాక్టర్ విజయ్‌కుమార్, డైరెక్టర్, ఫాకల్టీ అండ్ కరికులమ్ డెవలప్‌మెంట్, జె·ఎన్·టి·యు·, హైదరాబాదును ఛైర్మన్‌గా నియమించడం జరిగింది· ప్రొఫెసర్ ఎ·కె· మిశ్రా, ప్రొఫెసర్ ఆఫ్ వొకేషనల్ ఎడ్యుకేషన్, ఎన్·సి·ఇ·ఆర్·టి·, న్యూఢిల్లీ మెంబర్‌గా ఉన్నారు· శ్రీ డి· బాలకృష్ణమూర్తి, డైరక్టర్, ఎన్·సి·ఇ·ఆర్·టి·, హైదరాబాద్ మెంబర్-కన్వీనర్‌గా వున్నారు· మూడు నెలల లోపల మాకు రిపోర్టు ఇవ్వమని చెప్పాం· దీనికి కొంత డబ్బు ఖర్చు అవుతుంది· అది పెద్ద కష్టం కాదు· దానిని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఏర్పాటుచేసి, తగిన విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది· జూన్ నెలాఖరులోపల వారు రిపోర్టు సబ్‌మిట్ చేస్తారు· సబ్‌మిట్ చేసిన తరువాత, వారికి తగిన న్యాయం చేకూర్చే పద్ధతిని ప్రభుత్వం పరిశీలిస్తుంది· అంతేకాకుండా, వృత్తి విద్యా కోర్సులు ఎంతవరకు విజయవంతం అయింది, లేనిది, ఇప్పుడు వున్న పరిస్థితులు ఏమిటి? కోర్సులు బాగా ప్రామర్యం చేయించి విద్యార్థులకు అవి ఏ విధంగా ఉపయోగపడతాయి, వొకేషనల్ కోర్సులను స్ట్రెంగ్థెన్ చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి కూడ సూచించవలసిందిగా డాక్టర్ విజయ్‌కుమార్ కమిటీని ఆదేశించడం జరిగింది· అదే విధంగా····

శ్రీ పి· నాగేశ్వరరావు:– సార్ టు సేవ్ టైమ్, మేము డైరెక్టుగా అడిగాం· మీరు పాలసీ మ్యాటర్స్ గురించి డిస్‌కస్ చేద్దామంటే చేద్దామండీ· కమిటీకి చాల అంశాలు రిఫెర్ చేశారండీ· అవి అన్నీ కాకుండా, డైరక్టుగా అడుగుతున్నాను, 600 రూపాయలనుండి 900, 1200 రూపాయలు పెంచడానికి ఎంత కాలం పడుతుంది? తతిమా అంశాలు గురించి తరువాత మాట్లాడుకోవచ్చండీ····· పాజిటివ్‌గా చెప్పమనండి·

డాక్టర్ పి·వి· రంగారావు:– మూడు నెలలలో మాకు రిపోర్టు వస్తుంది· పాజిటివ్‌గానే నేను ఆలోచిస్తాను· డబ్బు విషయం కొద్దిగా కష్టమైనా, ఖర్చును భరించి, తగిన న్యాయం చేయడానికి పరిశీలిస్తాం·

ఇకపోతే, పార్ట్ టైమ్ లెక్చరర్ల గురించి చెప్పారు. 31వ తేదీలోగా నేను మీటింగ్ ఏర్పాటుచేస్తానని చెప్పాను. ఒక నిష్పత్తి ప్రకారం పార్ట్ టైమ్ లెక్చరర్లకు ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం వుంది. డైరక్టుగా ఎంతమందికి ఇవ్వాలి, ప్రమోషన్ ఛానల్‌లో ఎంత మందికి ఇవ్వాలి? డైరక్టు రిక్రూట్‌మెంట్ నిష్పత్తి ఎంత? ప్రమోషన్ ఛానల్ నిష్పత్తి ఎంత? 1991వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఏ విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది, ట్రిబ్యునల్, హైకోర్టు, ఎస్.ఎల్.పి. ద్వారా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని వారికి ఎంతమేరకు న్యాయం చేయడానికి అవకాశం ఉంది మొదలైన పూర్తి వివరాలను స్వపక్ష ప్రతిపక్ష సభ్యులకు, ఇంటరెస్టు ఉన్న ప్రతిఒక్కరి ముందర ఉంచుతాను. న్యాయపరిమితులు, మా పరిమితులను కూడ సభ్యుల ముందు ఉంచి, వారి సూచనల మేరకు పార్ట్ టైమ్ లెక్చరర్లకు న్యాయం చేయడానికి ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది.

అధ్యక్షా, యికపోతే జూనియర్ కళాశాలల్లో వున్న వృత్తివిద్యా ఉపాధ్యాయుల 12.00
గురించి. ఈ స్కీమును కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం 75 శాతం మ.
యిస్తోంది. 75 శాతం యిచ్చే కేంద్ర ప్రభుత్వాన్ని మేము అభ్యర్థించకుండా, వారి సూచనలు మేము తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. వారి సూచనలు తీసుకుని, తగినంత మేరకు ఉన్నత పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయని, అక్కడ వృత్తి విద్య విజయవంతం అవుతున్నదని మాకు సమాచారం వుంది. కానీ జూనియర్ కళాశాలల్లో అలా లేదని, రకరకాల ఆరోపణలు వస్తున్నాయని కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపించాం. వారు 75 శాతం ఖర్చు భరిస్తున్నారు కాబట్టి వారి సూచనలు తీసుకుని, దానిని పూర్తిగా సమీక్షించి చేయాలేగాని ఈ నిముషమే నిర్ణయించడం సాధ్యం కాదు. ఇక పార్ట్ టైమ్ లెక్చరర్ల విషయంలో మాత్రం Sir, before 31st of this month, I am going to have a meeting with Opposition Leaders and we will definitely review the entire situation.

శ్రీ ఎస్. చంద్రశేఖర్:- అధ్యక్షా, ఎ.పి.ఎస్.ఇ.బి.లో కాంట్రాక్టు లేబర్ గురించి సభ్యులు అడుగుతూ వారిని పర్మనెంటు చేయాలని సూచనలిచ్చారు. గత 15 సంవత్సరాలుగా ఎ.పి.ఎస్.ఇ.బి. జోనల్ సెషన్సులో దాదాపు 2,258 మంది కాంట్రాక్టు లేబర్ పనిచేస్తున్నారు. కాంట్రాక్టు అవ్వాల్సిన యాక్టు వచ్చేక దానికి ఒక ఎడ్వయిజరీ కమిటీ వేసి, ఎక్కడ జోనల్ సెషన్సులో ఈ ఎబాలిషన్ యాక్ట్ ప్రకారం కాంట్రాక్టు లేబరును తీసివేయాలో పరిశీలించడానికి చర్యతీసుకున్నాం. కమిటీ రిపోర్టు గవర్నమెంటుకు సమర్పించడం జరిగింది. ఈ మధ్యకాలంలో కాంట్రాక్టు లేబరును తీసి వేస్తున్నారని కోర్టుకు వెళ్ళారు. కోర్టు వారు 9.9.1993లో ఒక రిపోర్టు ఇచ్చి వారిని పరిశీలించమని సూచించడం జరిగింది. దానిమీద యిప్పటికే 2 మీటింగులు ఏర్పాటుచేయడం అయింది. కాంట్రాక్టర్ల దగ్గర పనిచేసే కాంట్రాక్టు లేబరు లిస్టు ఒకటి తయారుచేయడం జరిగింది. ఈ ఏప్రిల్ 7వ తేదీన నేను, లేబర్ మినిస్టర్‌గారు, సంబంధిత అధికారులతో కూర్చుని ఈ సమస్యా పరిష్కారానికి కృషిచేస్తామని తప్పనిసరిగా చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఆ పరిష్కారం ఆశాజనకంగా వుండాలని, పాజిటివ్‌గా వుండాలని కోరుతున్నాం·

శ్రీ ఎస్· చంద్రశేఖర్ (పాలేరు):– పాజిటివ్‌గా చేయడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తాం· తదుపరి, ఎ·ఇ·ల విషయం చెప్పారు· డిప్లమా యింజనీరు, డిగ్రీల వారి మధ్య వున్న వ్యత్యాసం విషయంలో వారి అసోసియేషన్లతో మా ఇంజనీర్లతో మా బోర్డు వున్న సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నాం·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– థర్మల్ స్టేషన్లలో వున్న కాజువల్ లేబర్ గురించి చెప్పండి·

శ్రీ ఎస్· చంద్రశేఖర్:– ఈ నెల 7వ తేదీన లేబర్ మినిస్టర్, సంబంధిత అధికారులతో నేను ఒక మీటింగు ఏర్పాటుచేశాను· అందులో పరిశీలిస్తాం·

డాక్టర్ పి· జగన్మోహనరావు (బొబ్బిలి):– పదకొండు మంది గౌరవ సభ్యులు ఈ వీలేజి ఫారెస్టు వర్కర్ను గురించి మాట్లాడటం జరిగింది· పెద్దలు శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుగారు మంచి మిత్రులు· వారు మొదటిసారిగా ఒక మంచి మాట చెప్పమన్నారు· ఈ వీలేజి ఫారెస్టు వర్కర్సుకు 1994–95 సంవత్సరంలో కూడా యిదే అనరోరియం కంటిన్యూ అవుతుందని మీద్వారా ఒక మంచిమాట వారికి చెబుతున్నాను· వారి పూర్వాపరాలు యిలా వున్నాయి: 1986–87 లో 'సిడా' ఎయిడెడ్ సోషల్ ఫారెస్ట్రీ స్కీము' కింద 400 రూపాయలు గౌరవ వేతనంగా వీరిని తీసుకోవడం జరిగింది· 'అనరోరియం' అని ఎందుకన్నానంటే, ఎవర్నైతే ఉద్యోగం వేస్తూ, యితరత్రా ఆదాయం పొందుతూ వున్నారో వారికి ఈ స్కీమును అప్పగించి, సమర్థవంతంగా చెట్లు నాటే కార్యక్రమం అప్పచెప్పాలనే ఉద్దేశంతో మొట్టమొదటగా ఈ స్కీమును ప్రవేశపెట్టడం జరిగింది· ఇది ఒక బృహత్తర, మహత్తర కార్యక్రమం కాబట్టి, దీనిమీద మంచి శ్రద్ధ వుంచాలనే ఉద్దేశంతో యువతీ యువకులను ఆనాడు తీసుకోవడం జరిగింది· తరువాత 1989లో ఈ గౌరవ వేతనాన్ని 450 రూపాయలకు పెంచడం జరిగింది· అయితే ఈ స్కీం 1990–91తో పూర్తి అయిపోయింది· తరువాత సెకండ్ ఫేజ్ మనకు రాలేదు· 1991–92, 1992–93, 1993–94 వరకు మేము సోషల్ ఫారెస్ట్రీలో ఎఫారెస్టేషనును పెట్టుకుని, వీరికి ఈ భృతి యివ్వడం జరుగుతోంది· వారు చక్కని కార్యక్రమం చేశారని సభ్యులు అన్నారు· సుమారుగా మొత్తం మీద 20 శాతం చెట్లు వారు నాటినవి ఈనాడు ఫలితాన్ని యిస్తూ, నిలబడ్డాయి· కొన్ని జిల్లాలలో అయితే 50 శాతం సర్వయివల్ శాతంవుంది· ఈ చెట్లు నాటే కార్యక్రమం వల్ల వాతావరణ సమతుల్యం, యింకా మిగిలిన అనేక లాభాలు ప్రజలకు అందించగలిగాము· ఒక ప్రిన్సిపల్ సి·సి·ఎఫ్· పోస్టును; ఒక సి·సి·ఎఫ్· పోస్టును, యింకా ఒక స్పెషల్ సెక్రటరీ పోస్టును కూడా 'ఫోర్‌గో' చేయడానికి యిష్టం వుంది కానీ, సోషల్ ఫారెస్ట్రీ వింగును క్లోజ్ చేసే యిష్టం·మాత్రం మాకు లేదని గమనించాల్సిందిగా కోరుతున్నాను· బడ్జెటు డిమాండ్సుకు జవాబు యిచ్చినపుడు చెప్పాను, కొత్తగా డిపార్టుమెంట్సు వారి యొక్క బడ్జెట్‌లో ఒక శాతం యిందుకు కేటాయించాలని· ఆర్· అండ్ బి·, ఇరిగేషన్,

సోషల్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్సులో వారికి వున్న ఖాళీ స్థలాలలో చెట్లు నాటే కార్యక్రమం తీసుకోవాలనే చెప్పాం. వరల్డ్ బ్యాంకు సహకారంతో ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డిగారి హయాంలో వారి సామర్థ్యం వల్ల 353 కోట్ల రూపాయలు సాధించకో గలిగాం. దానిలో వీరిని రిక్రూట్స్ చేసుకునే ఉద్దేశ్యంతో 1993 ఏప్రిల్‌లో మేము, ప్రిన్సిపల్ సి.సి.ఎఫ్. ప్రిన్సిపల్ సెక్రటరీకి వ్రాసిన దానిలో 4వ పాయింట్‌గా పెట్టాం. vide Ref. No.25585/92, dt. 1.3.1993. Further it is submitted that the Forest Department has taken up the World Bank Aided Forestry Project, which is scheduled to be appraised during April, 1993 and every effort would be made to increase the honorarium of the village forest workers and to absorb them in regular vacancies as and when they get their names sponsored by the respective employment exchanges. ఇది ప్రభుత్వం తాలూకు చిత్తశుద్ధిని తెలుపుతుంది. దీని విషయంలో వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టు నుంచి వచ్చిన టీమ్ వారు ఈ నిబంధనకు ఒప్పుకోలేదు. వారు ఒప్పుకోని కారణంగా అనరోరియం ఎక్కువ చేయడానికి, వారికి పోస్టులు యివ్వడానికి అవకాశం లేకపోయింది. గౌరవ సభ్యులు ముద్దు కృష్ణమ నాయుడుగారు, సభ్యులు చెప్పారు యిందులో గ్రాడ్యుయేట్ వున్నారని. వారు ఫారెస్ట్ మినిస్టరుగా చేశారు. వారికి తెలుసు. అర్హతలను బట్టి ఆ పోస్టులు వచ్చే అవకాశం వుంది. వాస్తవమే. మేము ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీల ద్వారా నిబంధనలకు అనుగుణంగా ఎవర్నైనా వచ్చి సెలక్టు అయితే తప్పకుండా తీసుకునే అవకాశం వుంది. వారికి సబ్జెక్టు కూడా వుంటుంది. వారు సెలక్టు అయ్యే అవకాశం కూడా వుంటుంది. నిబంధనల ప్రకారం వచ్చిన వారికి మేము అవకాశం కల్పిస్తాము. ఈ కన్సిడరేషన్ ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను. ఈ విషయం తెలియచేస్తూ సభ్యులు యింకా ఏవైనా అడిగితే సమాధానం చెప్పగలనని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. వారికి ధన్య 12:10
వాదాలు తెలుపుతున్నాను. ఇప్పటికి వారు గ్రాడ్యుయేట్లయి 7 సంవత్సరాలు అయింది. 28 మ. సంవత్సరాల వయోపరిమితి దాటితే మీరు రిక్రూట్ చేసుకోరు. ఈ విషయంలో ఏ పద్ధతి అనుసరించబోతున్నారు?

డాక్టర్ పి. జగన్మోహనరావు:- పెద్దలు వెంకటేశ్వరరావుగారికి చాలా విషయాలు తెలుసు. నియమనిబంధనల ప్రకారం మేము వారిని అబ్జార్బ్ చేయడం జరుగుతుంది. నేను వారికి ఇక్కడ ఎడ్‌హాక్ రూల్స్ తీసుకువచ్చి మాట్లాడడంలేదు. గత 7, 8 సంవత్సరాలుగా ఈ డిపార్ట్‌మెంట్‌లో వుండి చాలా సర్వీసు చేశారు. ఎడ్‌హాక్ రూల్స్ ఫ్రేమ్‌చేస్తే వచ్చే అవకాశం తప్ప రెగ్యులర్ ఎంప్లాయిమెంట్ నుండి తేవడానికి ఎటువంటి వెయిటేజ్ లేదు.

అవకాశం కలిగితే వారిపట్ల మాకు పూర్తి సానుభూతి వుంది. ఈ డిపార్ట్‌మెంట్ వారి సర్వీసు లను క్రమబద్ధీకరించండి అని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి:– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రింద బాపట్లలో వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల పనిచేస్తున్నది. ఇందులో 30 సీట్లు వున్నాయి. 1993 ఆఖరువాటికి 138 మంది విద్యార్థులు ఈ కళాశాల నుండి పట్టభద్రులయ్యారు. హైదరాబాదు రాజేంద్రనగర్ వద్ద ప్రత్యేక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటుచేయాలనే ప్రతిపాదన ఏదీ లేదు. ఇంతకుముందే అక్కడ ఒక కళాశాల వుంది. వ్యవసాయ ఇంజనీరింగ్‌లో బి-టెక్- డిగ్రీ ప్రారంభించాలని ఉద్దేశించినప్పుడు అవసరం ఉండే రాష్ట్ర నీటి అభివృద్ధి సంస్థ, అయకట్టు అభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ఆగ్రో సంస్థ వారిని తమ తమ సంస్థలలో ఎక్స్‌టెన్షన్ ఇంజనీరింగ్‌కుకల ఉద్యోగ అవకాశాలను సూచించమని కోరడం జరిగింది. ఆ ప్రకారం వివిధ శాఖలలో సంవత్సరానికి 25 నుండి 35 మంది అవసరం ఉంటుందని కలోచన చేయడం జరిగింది. ఆ ఆలోచనతో అనాడు ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుచేయడం జరిగింది. ఆయా సంస్థలలో వివిధ కారణాల చేత ఆ ఉద్యోగాలు భర్తీచేయలేదు. వాళ్ళు రిప్రజెంట్ చేస్తే ప్రభుత్వం ఒక కమిటీని వేసి ఏ ఏ సంస్థలలో ఖాళీలు వున్నాయి? వెంటనే భర్తీచేయడానికి వీలుంటుందా అని ఆలోచన చేశాము. సాయిల్ కన్‌జర్వేషన్, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో 48 పోస్టులు భర్తీచేయమని ఆదేశాలు ఇచ్చారు. మిగిలిన వారు పదే పదే రిప్రజెంట్ చేశారు. వాళ్ళను ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఏవిధంగా తీసుకోవాలి అనే విషయం మీద స్పష్టంగా ప్రభుత్వం ఆర్డర్ జారీచేసి ఖాళీలను భర్తీచేయాలని హైలెవెల్ కమిటీ రికమండ్ చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని తగిన ఆదేశాలు జారీచేయడానికి 4వ తేదీన సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి తగు నిర్ణయం తీసుకొని, ఉపాధి కల్పించే అవకాశాన్ని, ఉపాధికి ఉన్న పరిస్థితిని తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– మహిళలకు 30 శాతం రిజర్వేషన్ అడిగాము. దాని గురించి చెప్పండి. ఒక రిప్రజెంటేషన్ మహిళలు ఇచ్చారు. వారు 30 శాతం ఇవ్వమని డిమాండ్ చేస్తున్నారు.

శ్రీ కె. జానారెడ్డి:– ఈ విషయం నా దృష్టికి రాలేదు. నేను పరిశీలన చేసి రిజర్వేషన్ విషయంలో తగు నిర్ణయం తీసుకొంటాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు.– ఇప్పుడు చాలామంది మహిళలు ఈ రంగంలో వున్నారు. మిగిలిన డిపార్ట్‌మెంట్స్‌లో పెడుతున్నారు. మీరు కూడా ఎనౌన్స్ చేయండి. తప్పు లేదు.

శ్రీ కె. జానారెడ్డి:– ఇప్పటికే తీసుకుంటున్నాము. వాటిలో రిజర్వేషన్ కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

దీన్ని నడపలేరు. యీ ఆర్థిక స్థితి నుంచి మీరు బయటపడాలంటె, రైతులు – మీరు ఏమి టంటె, రైతు పండించె పంటలకు సవోర్టు ప్రైసెస్ మీరు ఇవ్వండి? డంకల్ అనేటటువంటి వ్యక్తి మన నెత్తిమీద వచ్చి కూర్చున్నాడు. యిది ఏదో మామూలుగా అంటున్నారు ప్రతి పక్షాలు, ఉపయోగించుకుంటున్నాయి అంటున్నారు. దాని ప్రభావం ఎలా వుందంటె – 'ఇందుగలడందు లేడని సందేహము వలదు – ఎందెందు వెదకి చూచినా అందందే గలడు దానవాగ్రిణి కంబే'. నేను అనేది ఏమిటంటె, ఎక్కడ చూసినా, ఏ స్తంభంలో చూసినా, ఆ దేవుడే కనిపిస్తాడు. దీని ప్రభావం అన్నిరంగాలలో కనిపిస్తుంది. వ్యవసాయరంగం, అనేక రంగాలలో కనిపిస్తున్నది. అందువల్ల, దీన్ని మనం నమ్ముకుంటె మాత్రం పొదుగులోపాలు పిండి ఆ గోవు యిచ్చే పాలతో బాధతీరుతుంది అంటే పొరపాటు పడినవారము అవుతాము. ఆ నిర్వహించేవారు ఎవరో, డంకెల్ యొక్క ప్రలోభం వల్ల ప్రమాదం లేదని చెప్పేవారు ఎవరో వారికి అర్థం కాపడంలేదు. దీన్ని చాలా తేలికగా చూడకూడదు – దీన్ని చాలా సీరియస్‌గా ఆలోచనచేయవలసిన అవసరం వుంది. ఏ రకంగా చేస్తే పండించినటువంటి వ్యవసాయ ఉత్పత్తికి గిట్టుబాటు ధర లభిస్తుంది? యీ రోజు పండింది మంచి ధర వుందని రైతు మురుస్తున్నాడు. ఆ రకంగా ధరలు కాస్త, సవోర్టు ప్రైసెస్ నిలబట్టుకోవడానికి ప్రయత్నం చేయాలి. బడ్జెట్‌యొక్క ప్రభావం అంత చూపించలేదు కాని, దోహదకారి కావాలి. అది అయ్యేటట్లు లేదు. అందువల్ల యింత పెద్దమొత్తాన్ని మా నుంచి అధికారాన్ని పొందే ముందు యీ నాలుగు మాటలు చాలు మీకు. విమర్శనాత్మక రూపంలో చెప్పినా దీన్ని సద్భావంతో స్వీకరించి మొత్తంమీద యీ డబ్బును సద్వినియోగం చేయండి? యీ డబ్బులను దుర్వినియోగం చేయకుండా, ఐటెమ్ వారిగా తీసుకోండి? ఇంతకు ముందు కొన్ని పద్దులు ఖర్చుకాలేదు. ఖర్చుచేయగూడదని ఎవరు అన్నారు. పనిచేయకుండా చేతులు ముడుచుకుని కూర్చోమన్నారా? ఆ రకంగా చేసి డబ్బులు మిగిలించాలి అని ఎవరు అన్నారు? ఏదో ఒక రకంగా ప్రగతి సాధించాలి; ఆంధ్రదేశంలో ప్రగతికోసం కృషిచేయండని చెప్పి యీ వినియోగబిల్లును మంజూరుచేసి అప్పగిస్తే, మేరు గోళ్ళు గిల్లుకుంటూ, పేళ్ళు కుక్కుకుంటూ, ఏ పని లేనటువంటివారిగా కూర్చునే ఆ పద్ధతిలో వుండకూడదు. లేనట్లయితే మీ బాధ్యతలను విస్మరించిన వారవుతారు. అందువల్ల ఆయా పద్దులకు న్యాయం కలిగించే విధంగా, అడ్డగోలుగా దుర్వినియోగం కాకుండా సద్వినియోగం కావ డానికి కృషిచేస్తే, ఆ కార్యక్రమాలు కొద్దో గొప్పో ఫలించి, ఆ రంగానికి న్యాయం జరుగు తుంది. అందువల్ల కొన్ని పద్దులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతను విస్మరించకుండా, యిచ్చినటువంటి అధికారాన్ని పూర్తిగా స్వీకరించి అమలుచేయాలని నేను ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ఏది ఏమయినా ఈ ద్రవ్య వినియోగ పద్దు ఆశాజనకంగా లేదు. ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం 8 కోట్ల మంది గగ్గోలు పడవలసిన స్థితిలో వున్నారు అని తమద్వారా మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, ఇప్పుడు ద్రవ్య వినియోగ బిల్లు ఆమోదం కోసం వచ్చింది. నేను ప్రభుత్వాన్ని ఒక మాట అడుగుతున్నాను. ఈ ఆమోదం పొందే ముందు ప్రభుత్వం ఒక హామీ యివ్వవలసిన అవసరం వుంది. అది ఏమంటే ఈ

డబ్బు అవినీతికి, ఆరోపణలకు ఆస్కారం లేకుండా, ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా, దుర్వినియోగపరచకుండా, ఇది ఖర్చుపెట్టగలము అని ఒక మాట నిశ్చకు హామీ యివ్వవలసిన అవసరం వుంటుందని మనవిచేస్తున్నాను. ఎందుకు ఈ మాట చెబుతున్నా నంటే కమర్షియల్ ట్యాక్సెస్ విషయంలో రూ. 2,400 కోట్ల అంచనా మీరు మాపించారు, వసూలు చేయగలము అని; ఎలా చేస్తారండీ? గతంలో, ప్రీవియస్ గవర్నమెంట్ హయాంలో ట్యాక్సేషన్ కలెక్షన్ 97 శాతం జరిగింది. మీ టైమ్‌కు వచ్చేసరికి 85 శాతానికి కలెక్షన్ రేటు పడిపోయింది; దాని అర్థం ఏమిటి? మీరు ఎలా వసూలుచేస్తారు? రూ. 2400 కోట్లకు గాను రూ. 288 కోట్లు మీకు తక్కువ వస్తుంది. మిగతా డబ్బు ఎలా పుట్టిస్తారు? దీని వెనుక అవినీతి, రాజకీయ ప్రమేయం లేకుండా వుంటే ఈ కలెక్షన్ ఎందుకు డౌన్ అవుతుంది? అందుకే నేను మొట్టమొదటి తమరి నుండి హామీని కోరాను. నేను చెప్పిన దానిలో పొరబాటు వుంటే గౌరవ ఆరోగ్య శాఖ మంత్రిగారు కరెక్ట్ చేయవచ్చు.

టెండర్స్ విషయంలో పి.డబ్ల్యుడి. టెండర్స, యస్.ఆర్.బి.సి., వరల్డ్ బ్యాంక్, సి.యి.ఆర్.పి. వర్క్స వీటి టెండర్స ఏ రేటుకు పోయాయి? నార్మల్ రేటులో ఒక్క టెండర్ అయినా వుందా? 150 శాతం మొదలు 250 శాతం వరకు ఎక్సెస్‌కు యిచ్చుకున్నాము. దీని వెనుక ఏదీ లేదంటే ప్రజలు ఎలా నమ్ముతారు? ప్రభుత్వంలో వుండే వారికి సంబంధం వుందా లేదా? సంబంధం వుందని ప్రజలు అనుకుంటున్నారు. అందువల్లనే నేను నా ప్రసంగం ప్రారంభంలోనే హామీ కోరాను. టెండర్ షెడ్యూల్స్ లాక్కొని చీపివేసే దశకు వచ్చారండీ. ఈ మధ్యనే మనం చూశాము, అంటే ఏమిటి? పరిపాలనలో వుండే ఏ శక్తి అయినా దన్నుగా వుండకపోతే, ఆ విధంగా పిరుక్కొని చించి వేసే శక్తి అతనికి ఎలా వచ్చింది? ఎవరక్కైనా అటువంటి శక్తి వచ్చిందంటే ప్రభుత్వంలో వుండే మంత్రుల సానుభూతి లేకుండా అటువంటి పరిస్థితి వస్తుందా అని అడుగుతున్నాను. మనం ప్రాజెక్టుల కొరకు ల్యాండ్ యాక్విజిషన్ చేశాము. నష్టపరిహారం చెల్లించే విషయంలో అవినీతి చోటు చేసుకుందనే విషయం, ఏ స్థాయిలో చోటు చేసుకుందనేది మనందరి దృష్టికి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ డబ్బును సక్రమంగా ఖర్చుచేయడానికి హామీ వుండాలని అడుగుతున్నాను; ఎక్సైజు, ట్యాడీ, వాటికి సంబంధించిన సొసైటీలు వున్నాయి. విశాఖలో ఛేఫ్ ప్రమోటర్స్‌గా యిద్దరు వున్నారు; హైదరాబాదులో ప్రమోటర్స్ వున్నారు. వీరందరూ పట్టణాలలోనే వుంటున్నారు; వీరిలో ఎవరూ చెట్టు ఎక్కేవారు కారు. కానీ వీరు కోట్లు గడిస్తున్నారు; అటువంటి వారికి యివి ఇచ్చాము.

చేనేత కార్మికులను గురించి చెబుతాను; చేనేత కార్మికుల పరిస్థితి అతి దయనీయంగా వుంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఆత్మహత్యలు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందనే అంశం గమనించవలసిందిగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటికే నూలు, రసాయనాల ధరలు విపరీతంగా పెరిగాయి. సాధారణంగా నిజాయితీగా వుండే జెన్యూయన్ సొసైటీల దగ్గర బట్ట కొనుగోలు చేయడం లేదు; బోగస్ సొసైటీల దగ్గర కొనుగోలు చేస్తున్నారు. లేదా పవర్ లూమ్స్ వారి నుండి కొనుగోలు చేస్తున్నారు.

జెన్యూయన్ సొసైటీల కార్మికులు పని లేకుండా నూలు, రసాయనాల ధరల పెరుగుదల కారణంగా నానా అవస్థలు పడుతున్నారు. దీన్ని గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అందరు అధికారులలోను అవినీతి వుందని నేను అనడం లేదు. అట్లా అని అసలు వారిలో అవినీతి లేదని అనుకోవడానికి వీలు లేదు. ఏ పోలీసు స్టేషన్ అయినా అవినీతి లేకుండా వున్నదా అని అడుగుతున్నాను. ప్రతి పోలీసు స్టేషన్‌లోను పేద వారు కాగితం తీసుకుని వెడితే లంచం లేకుండా పని గడవని పరిస్థితి వుంది. యాంటీ కరప్షన్ బ్యూరో ఒకటి వుంది. వారయినా సక్రమంగా పని చేయగలుగుతున్నారా అని అడుగుతున్నాను. నల్గొండ జిల్లాలో కోటి ఎనభై లక్షల రూపాయల ధనం, మాడా క్రింద గిరిజనులకు కేటాయించిన ధనం దుర్వినియోగం అవుతే, మేము చెప్పినప్పటికీ యిప్పటికీ విచారణకు పూనుకోలేదు. యాంటీ కరప్షన్ బ్యూరో వారు విచారించే పరిస్థితి లేకుండా ప్రలోభం, ఒత్తిడి ఎక్కువ అవుతోంది. ఈ విషయం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

హాస్టల్ విద్యార్థుల విషయం తీసుకుందాం. వారికి నెలకు రూ. 100 యిస్తున్నారు. దానిలో రోజుకు మూడు యిడ్లీలు కూడా రావు. చాలీ చాలకుండా యిచ్చి వదవమనడం ఏమి బాగుంది? ఇదేమి పద్ధతి? ఇప్పుడున్న ధరలకు అనుగుణ్యంగా వారి ఉపకారవేతనం రేటు పెంచవలసిందిగా కోరుతున్నాను. దీన్ని కూడా ప్రభుత్వం గమనంలో వుంచుకోవాలి.

ఇళ్ల స్థలాల విషయంలో ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 35 కోట్ల చిల్లర పెట్టి నట్లున్నారు. అంతకుముందు సంవత్సరం రూ. 28 కోట్లు పెట్టారు. అధ్యక్షా, తమకు కూడా తెలుసు, ఇదంతా పాత బకాయిల చెల్లింపుకే సరిపోతోంది. ఈ సంవత్సరం కేటాయించిన డబ్బు ఏ విధంగా ఖర్చు చేయబోతున్నారని అడుగుతున్నాను. కోర్టులకు వెళ్లిన తరువాత 10, 15 సంవత్సరాల కాలం గడిచినా కేసులు ల్యాండ్ యాక్విజిషన్ కేసులు పరిష్కారం కాకుండా వున్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని జీ.ఓ.లో ఒక షరతు విధించడం జరిగింది. ఇప్పుడు తగ్గించినట్లు చెబుతున్నాము కాబట్టి ఆ షరతు అడ్డు లేక పోవచ్చు; కానీ కోర్టుల అడ్డు విపరీతంగా వుంది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తప్ప ఏమి చేయడానికి వీలు కాదు. కోస్తా ప్రాంతంలో ఇళ్ల స్థలాలు యిచ్చి 10, 15 సంవత్సరాలు గడిచినా ఇంకా చాలా స్థలాలు ఖాళీగా వున్నాయి. చాలా లో లెవెల్‌లో స్థలాలను యిచ్చారు. లెవెలింగ్ చేయించడానికి పూనుకోకుండా కేవలం స్థలాలను యిచ్చి నంతమాత్రాన ప్రయోజనం లేదు. లెవెలింగ్ కోరకు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టవసలిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, గ్రామ ప్రాంతాలలో వ్యవసాయ కార్మిక స్త్రీలు, ఇతర పేద స్త్రీలు మరుగుదొడ్లు లేకుండా, మరుగులేకుండా, తమ గౌరవం కాపాడుకోలేని పరిస్థితి ఉత్పన్నం అవుతూ వుంది. దీన్ని గురించి ప్రభుత్వం ఏమయినా ఆలోచించిందా? కావాలంటే

ఒకటి కట్టిస్తామంటే అయ్యేది కాదు; ప్రతి యింటికి మరుగు దొడ్డి నిర్మాణానికి సహాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

మిగతా విషయాల్లో ఒక ఎత్తు, కరువు విషయం ఒక్కటి ఒక ఎత్తు. కరువు ప్రాంతం ఒకటి రెండు రోజులు సుడిగాలి పర్యటన చేసి అధికారులు చుట్టూ చేరుకుని ఫోటోలకోసం పోజులిచ్చి కిలోమీటర్ల మేర గుత్తెడు గడ్డి తెప్పించిన అగత్యం ఉంది.

గృహనిర్మాణం మంచి కార్యక్రమం. అందరూ కావాలంటున్నారు కానీ 1.50
ప్రభుత్వం ఈ విషయంలో ప్రణాళికాబద్ధంగా పనిచేయడం లేదు, కక్షలో ఉంది. ఎన్నికలకు ముందు ఉన్న సాంప్రదాయం ఏమిటి? ఎన్నికలు గతంలో మాదిరి ఎంత్రీ ఇయర్లలో కాకుండా తీసుకుని, కొన్ని శాంక్షన్స్ ఇచ్చేవారు. ఇవ్వడం లేదు ఇప్పుడిప్పుడే అర్థమవుతూ మారు వస్తోంది. ఏమంటే కాంగ్రెస్ నాయకులు ఎన్నికలకి వస్తే, వారికి మజూరు తోందనే సమాచారం ఉంది. ప్రభుత్వం వారిని రాచిబ్బి వారి ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు వారనుకోవచ్చు. ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీది, వారి కార్యకర్తలదే సొత్తం కాదు. ప్రజలందరిదీ. ఆ విధంగా వారు ప్రవర్తిస్తే తప్పతీస్కకు గురి అయ్యేది వారే కనుక ఇది వరకున్న పద్ధతి పాటించాలి; ఆ విధంగా చెయ్యకపోతే వారికే నష్టం కలుగుతుందని చెబుతున్నాను; గిరిజనులున్నారు. ఏం చేశారండీ వారికోసం? ఏమిచ్చారండీ ఇందులో కనీసం వారు తెచ్చే మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ – చింతపండు, ఇప్పపువ్వు, కుంకుళ్లు, చీపుళ్లు మొదలైన వాటికి సరసమైన ధర చెల్లించే స్థితిలో లేరు గిరిజన కార్పొరేషన్ ఉంది వారు గిరిజనుల నుంచి కారు చౌకగా కొంటారు చింతపండును కిలో రూ. 2 50 కు వారి నుంచి కొంటారు. మార్కెట్లో కిలో రూ. 17 నుండి రూ 20 వరకూ అమ్ముతారు. గిరిజన కార్పొరేషన్ కిలో రూ. 2.50 కు కొంటారా? ఇదెక్కడి అన్యాయం? వారిని ఉద్ధరించడానికి ఇదేనా పద్ధతి? ఇక భూములు ఏవీ వారి పేర్లతో ఉండవు. కొనుగోళ్లు జరుగుతున్నాయి. వాటిని నిలిపే స్థితిలో ప్రభుత్వం లేదు. ఈ విషయాలన్నీ ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాలి.

భూ సంస్కరణల విషయం ఉంది. దీని విషయం అందరికీ తెలిసిందే. ఈ విషయాలు పరిష్కరించడం లేదు; ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని నేను వాదను. ఎందుకంటే రాజకీయ సంకల్పం ఉందా అని అడుగుతున్నాను; పంచవర్ష ప్రణాళికలలో చాలా సందర్భాలలో ఇదే ప్రశ్న వేశాము; ఇప్పుడు కూడా అడుగుతున్నాను. ప్రభుత్వానికి భూసంస్కరణ విషయంలో పరిష్కారం చెయ్యడానికి రాజకీయమైన సంకల్పం ఏమయినా ఉందా? అది లేదే. అందువల్లనే ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. దారిద్ర్యానికి సొల్యూషన్ కనిపించకుండా పోతోంది. తగిన చర్యలు తీసుకోవడం లేదు. ఉదాహరణలు చెప్పాలంటే చాలా ఉన్నాయి; ప్రకాశం జిల్లా కర్రోరు – ఉలవపాడు వద్ద సర్వే నెం: 88లో 360 ఎకరాలు ప్రభుత్వ బంజరు ఉంది; దీనిని ఎక్కడనుంచో కర్నాటక నుంచి పాటిల్ అక్వాస్

అనే అయన వచ్చి కంపెనీ పెట్టి ఆక్రమించుకుని, రొయ్యల చెరువు త్రవ్వించుకున్నాడు· ప్రభుత్వం చూసిందా? ప్రభుత్వ భూములను భూబకాసురులు – ఇక్కడి వారే కాదు, ఎక్కడి నుంచో వచ్చి ఆక్రమించుకుంటున్నారు· ప్రభుత్వం కళ్ళప్పగించి చూస్తుంటే ఎట్లా? వీటిని ఆపవలసిన అవసరముంది; ఆపండి; బంజరు భూముల విషయంలో, సీలింగ్ భూముల విషయంలో చాలా చోట్ల చాలా సంఘటనలు జరుగుతున్నాయి; వాటిని పరిష్కరించాలి·

పరిపాలన విషయం : అడ్మినిస్ట్రేషన్ అన్నది ఇప్పుడు చాలా అస్తవ్యస్థంగా ఉంది· మంత్రులు జిల్లాలకు వెడతారు; ఎంతమంది మంత్రులండీ? నెలకు, వారానికి ఎంత మంది వెడతారు? ఎక్కడకు వెళ్ళినా, అక్కడుండే అధికారులు వారి వెంటనే ఉండాల్సి వస్తుంది· ప్రజాప్రతినిధులు కానీ, సామాన్యులు కానీ కార్యాలయాలకు వెడితే ఎవరూ ఉండరు· అదేమంటే ఆ మంత్రిగారు వచ్చారు, ఈ మంత్రిగారు వచ్చారు, అక్కడకు వెళ్ళాము అంటారు; ఇదేమిటి? ఇంతకు ముందు కూడా చూశాం· ఈ విధంగా లేదు· మంత్రులు వెడతే మాకేం అభ్యంతరం లేదు కానీ అధికారులను వారి చుట్టూ తిప్పుకునే పద్ధతి మంచిదికాదు· దానివల్ల ప్రజలకు ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది· ప్రభుత్వం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉంది; దానిని అరికట్టాలి· చాలా విషయాలున్నాయి పరిశ్రమల మూత, విద్యుత్ సంక్షోభం, కొరత, మంచినీటి కొరత, వైద్య సౌకర్యాలు పేదలకు, సామాన్యులకు అందుబాటులో లేకపోవడం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల అరికట్టలేకపోవడం, భూసంస్కరణ సమస్య పరిష్కారం కాకపోవడం, వ్యవసాయ కార్మికులకు ఇప్పుడు గల ధరలకు తగినట్లు వేతనాలు సవరించకపోవడం – ఇదంతా ఎవరిని ఉద్ధరిస్తున్నట్లు? వ్యవసాయ కార్మికుల వేతనాలు సవరించడం అంటే ప్రభుత్వ ధనమేమీ కేటాయించే పని లేదు; ఈనాడున్న ధరలతో కనీస వేతనాల చట్టాన్ని సవరించి అమలు చెయ్యండి· దానికి ముందుకు రారు· ఆ పని చెయ్యాలి· శాసనం చెయ్యాలని మీ ముందు బిల్లు ఉన్నా పట్టించుకోరు; శాసనసభలో తీర్మానించారే? ఈ ప్రజలందరి పరిస్థితి కఠినంగా ఉంది; ప్రభుత్వం ఈ కష్టజీవుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని చెయ్యకపోతే ఎట్లా? వీరికి సంబంధించిన సమస్య ఏదీ కూడా ఇప్పటికీ పరిష్కారం కాలేదు· పెద్ద పెద్ద కోటీశ్వరులకు అవుతాయి· దోపిడీదారుల పని జరుగుతోంది; డెకాయిట్స్, మర్డరర్స్‌కు ఇదొక స్వర్గసీమగా, ఆనంద నిలయంగా కాంగ్రెస్ పరిపాలన ఉంది· కష్ట జీవులకు నరక యాతనగా ఉంది; ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సిన్నర్స్‌కు పారడైజ్‌గా ఉంది; పాపాత్ములకు ఆనందనిలయం; స్వర్గసీమ; Hell to all toiling masses. నష్టజీవులకు నరకకూపంగా ఉంది; ఈ పరిస్థితిని సృష్టించిన పాలకులకు త్వరలో ప్రాయశ్చిత్తం జరిగి తీరుతుందని తెలుపుతూ, నాకీ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను·

శ్రీ ఎ; నరేంద్ర (హిమాయత్‌నగర్):– అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు తెలపాలి; సభ ప్రారంభం అయినప్పటి నుంచీ ఈ రోజే నాకు అవకాశం వచ్చింది· ఏ రోజూ కూడా మాట్లాడడానికి నాకు అవకాశం రాలేదు; కాంగ్రెస్ మీద తెలుగుదేశం, తెలుగుదేశం మీద కాంగ్రెస్ – ఒకరి మీద ఒకరు బురద జల్లుకోవడమే జరుగుతోంది; కాబట్టి ఈ

సమావేశాలను అసలెందుకు పెడుతున్నామని నావంటి వారికి అర్థం కానడం లేదు. రేపు, ఎల్లుండితో అయిపోతాయి; ఒక్కటైనా బడ్జెట్ డిమాండ్ మీద సరిగ్గా చర్చ జరిగిందా? ప్రజలకు ఉపయోగించే చర్చలు ఏమయినా జరిగాయా? ప్రజలకు అవసరమైన విషయాలు మాట్లాడుతున్నామా? లేదే; ఏం మాట్లాడాలి? ఎందుకు సభకు వస్తున్నామని అసలీ విషయాలు లోతయిన విషయంగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. జాగ్రత్తగా చూసి, అన్నిటినీ సరిగ్గా నడవడానికి అందరూ సహకారం చేసే ప్రయత్నం చెయ్యాలి. ఒక వ్యక్తి గురించి, ఒక సంస్థ గురించి, ఒక విధానాన్ని గురించి మనం నిర్ణయాలు తీసుకుంటాము. . కష్టమైనా ప్రభుత్వం అంటుంది సీలింగ్ పెడుతున్నామని; కాని సీలింగ్ పరిధిలోకి అనేక వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారు. ప్రొద్దరాబాదును అనుకునే ఉన్న ప్రాంతాలలో చేస్తున్నారు. హరిజనులకు గవర్నమెంట్ తరఫున ఇచ్చిన భూమిని కబ్జా చేస్తున్నారు.

హరిజనులకు ఇచ్చిన కట్టేస్తే వాటిని కొనుగొల్పేశారు. అక్కడున్న దళారులనే 2.00 క్లోజ్ చేశారు. ఓవర్ హెడ్ ట్యాంకులను విరగకొట్టేశారు. 500 ఎకరాల గుర్తుపట్టలేని భూమిని కబ్జాచేశారు; కబ్జా పరిస్థితులను అయినా అసెంబ్లీలో చర్చించడానికి అవకాశం లేదు. నిన్న జూబ్లీహిల్స్ గురించి చర్చించాము. అవకతవకలు జరిగాయని అనేక విధాల అన్యాయం జరిగిందని రౌడీలు గుండాలు పెద్ద వాళ్ళు రాజకీయ నాయకుల ప్రమేయంతో ఇవన్నీ సాగిస్తున్నారని అనుకుంటున్నాము కాని ఒక వ్యక్తి ఒక సంస్థ 500 ఎకరాలు కబ్జా చేస్తే అడిగే నాథుడు లేడు; అనేక విధాల అన్యాయాలు జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీలకు రూ. 5 వేలు చెల్లించాలి; కాని చెల్లించకుండా ఎగొట్టేశారు. రూ. 50 లక్షలు ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఇవ్వాలి; అది కూడా ఇవ్వకుండా ఆపేశారు. ఎలక్ట్రిసిటీలో ఎంత దారుణం జరుగుతున్నదంటే వ్యవసాయ బావులకని విమ్కల్ తీసుకుని వానిని ఇండస్ట్రీస్‌కి వాడుతున్నారు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఇంత అవినీతి జరుగుతుంటే ఎలక్ట్రిసిటీ బోర్డు ఏమి చేస్తున్నదో అర్థం కాని పరిస్థితి; అవినీతి యధేచ్ఛగా కొనసాగుతోంది; ఎవరూ అడ్డుకునే పరిస్థితి లేదు; ఎందుకంటే అందరికీ అన్నీ విధాలుగా మామూళ్ళు అందచేస్తున్నారు; ఎవరూ పట్టించుకునే పాపాన లేరు. ఈ విధంగా దౌర్జన్యాలు చేస్తున్న వ్యక్తులను బయటకు తేవాలని మేము ప్రశ్న వేస్తే మాకు అవకాశం లేదు; మాకు ఏమీ తోచడం లేదు. ఏ ఉద్దేశ్యంతో మేము వస్తున్నామో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది; ఈ విధంగా అన్యాయాలకు గురవుతున్న వ్యక్తులు ఈ సమాజంలో అనేకమైన వారున్నారు. ప్రొద్దరాబాదు ప్రక్కనే కోయిల్ గ్రామంలో సంఘీ ఇండస్ట్రీస్ వారు జరుపుతున్న అక్రమాలకు అరికట్టమని ఆందోళన చేస్తుంటే గూండాలను పంపించి మాజీ ఎం.ఎల్.ఏ. ఇంద్రసేనా రెడ్డి మీద హత్యా ప్రయత్నం చేశారు. ఎవరికి చెప్పుకోవాలి? ప్రక్కనే ఉన్న పోలీసు స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చినా ఇంతవరకూ ఖాతరు చేయలేదు. ఫిబ్రవరి 4వ తేదీన హత్యా ప్రయత్నం జరిగింది. పోలీసు స్టేషన్‌లో నమోదు చేశాము. ఇంతవరకూ హంతకులను పట్టుకోలేదు; ఆ కారు ఆ ఇండస్ట్రీ యజమానికి సంబంధించినది. వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదు; దారుణాలు జరుపుతున్న వ్యక్తులు ఇంకా సమాజంలో ఉన్నారు. ఆ వ్యక్తులను మన ప్రభుత్వం అంతా కూడా సమర్థత ఇస్తున్నది.

ఈ విధంగా జరుగుతున్న ఈ పరిస్థితిని బయటకు తీసుకురావాలని సభ ముందు ఉంచాలని ప్రజల ముందు పెట్టాలంటే నా లాంటి వాడికి అవకాశం లేదు· కనీసం ఈసారి అయినా నాకు అవకాశం ఇచ్చారు· ద్రవ్య వినియోగ బిల్లు మీద మాట్లాడాను· అనేక విషయాలు మంత్రి రోశయ్యగారు చెప్పారు· ఈ ద్రవ్యవినియోగ బిల్లు రూ· 760 కోట్లు ఉన్న దానినీ కుదించి అనేక విధాల అది చేసి ఇది చేసి దాదాపు రూ· 230 కోట్లకు కుదించారు· ఈ రూ· 230 కోట్ల లోటు బడ్జెట్‌ను ఈ రోజు ద్రవ్య వినియోగ బిల్లు ద్వారా చాస్ చేయమని మా ముందు పెట్టారు· మేము ఒప్పుకున్నాం, ఒప్పుకోకపోయినా మీరు మాత్రం చాస్ చేసుకుంటారు· మన ఆర్థిక శాఖ మంత్రిగారు సభలో చెప్పాలి· మన రాష్ట్రానికి వస్తున్న రెవిన్యూ అంతా మన గవర్నమెంట్ సర్వెంట్స్‌గా పనిచేస్తున్న వ్యక్తుల జీతాలకే సరిపోవడం లేదన్న విషయం స్పష్టంగా ఫైనాన్స్ మినిస్టర్‌గారు సభలో చెప్పారు·

రాష్ట్రంలో డెవలప్‌మెంటల్ వర్క్స్ ఏ విధంగా చేసుకుంటాము, రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి పథంలోకి పోతుందన్నది నాలాంటి వాడికి ఆలోచనా శూన్యంగా ఉంది· రెవిన్యూలో డబ్బు లేదు, అంటే అప్పు చేయాలి· వేలాది కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి ఎడ్యుకేషన్‌కు ఇంత, దీనికి అంత, దానికి అంత అని కేటాయిస్తున్నారు· ఈ డబ్బు తీసుకురావడం కాదు, 1, 2, 3, 4 లేక 10 సంవత్సరాలయిన తరువాత రెవిన్యూ పెరిగే ఆలోచనా విధానం ప్రభుత్వం దగ్గర లేదు· రీజనరేట్ చేయడానికి అవకాశం ఉన్నా ఆ అవకాశం తక్కువగా కనబడుతోంది· కేవలం అప్పులు చేస్తే మాత్రం మనం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకుని డానికి ఇంత దీనికి ఇంత అని కేటాయింపులు చేస్తున్నాము· ప్రభుత్వం సారా బందు చేసింది· సారా బందు చేయడం ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది· మాకు వచ్చే రెవిన్యూ తగ్గిపోయింది· దానివల్ల ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది అంటున్నారు· గ్రామాల్లో అనేక విధాలుగా నాటుసారా, దొంగసారా అమ్మే వాళ్ళు ఎక్కువ మంది కావడం, వాళ్లకు అందరికీ కూడా అధికారంలో ఉన్న కొంతమంది వ్యక్తులు సహకారం చేయడం, వాళ్లంతా విచ్చలవిడిగా దోపిడీలు, మర్డర్స్ చేయడం జరుగుతున్నది· అనేక విధాలుగా····

(బెల్)

నేను ఇంకా మొదలు పెట్టలేదు· అప్పుడే బెల్ కొడితే ఎలా అధ్యక్షా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అందరికీ అవకాశం ఇవ్వాలి కదా? కన్‌క్లూడ్ చేయండి·

శ్రీ ఎ· నరేంద్ర:– ఈ విధంగా ఉండే పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో రెవిన్యూ ఏ విధంగా మీరు రీజనరేట్ చేస్తారు? కనీసం ఎలా చేస్తారో ఫైనాన్స్ మినిస్టర్‌గారు బడ్జెట్‌లో తెలపలేదు· ప్రయారిటీస్ ఫిక్స్ చేసుకోవలసిన అవసరం ఉంది· ఏ విధంగా ప్రయారిటీస్ దేనికి ఇవ్వాలన్నది చేయాలి· చేయకుండా రొటీన్‌గా ఆ ప్రభుత్వంలో రూ· 70 కోట్లు ఫలానా డిమాండ్‌కు వెచ్చిస్తే, నేను రూ· 70 కోట్లు వెచ్చిస్తున్నాను అని తెలుపుకోవడం

తప్ప ఈ విధంగా ఒకరికంటే ఒకరు ఎక్కువ చూపించుకుంటూ రోజీస్ పద్ధతిలో తయారవు తున్నాయి. పరిస్థితుల్లో సంస్కరణలు జరపవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితిని గమనించి బడ్జెట్‌లో వారు ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవలసిన విషయాన్ని చక్కగా కూడా చర్చించకుండా వదిలేసారు. ఇంత వినియోగిస్తున్నాము, ఇంత భరిస్తు పెట్ట బోతున్నాము అని చెప్పడంతో సరిపోతోంది.

మన రాష్ట్రంలో ప్రాధాన్యతలు దేనికి ఇవ్వాలో దానికి ఇవ్వకుండా హైయ్యర్ పోస్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. మొదట్లో ఒకటి, రెండు పోస్టులు ఉన్న దానిలో ఇప్పుడు 20 అయ్యాయి. చీఫ్ కన్సర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ ఉంది. మొదటే మన రాష్ట్రంలో ఫారెస్టు తగ్గిపోయింది. ఫారెస్ట్ కొట్టుకుపోయేవాళ్లు దొంగలనంగా నరికే వాళ్లు ఎక్కువయి ఫారెస్ట్ తగ్గిపోతోంది. సి.డి.ఎఫ్. ఒక్కడు ఉండేవాడు. ఈరోజు 10 మంది వున్నారు. ఫారెస్ట్ తగ్గిపోయింది. అధికారులు ఎక్కువయ్యారు. కర్ణం కాకుండా ఉంది. మొదలు ఒక ఐ.జి. ఉండేవారు. ఇప్పుడు ఐ.జి.ఆఫ్. పోలీస్, డి.జి.పి.లు, డి.ఐ.జి.లు, డి.జి.లు విపరీతంగా పెరిగిపోయారు. దేనికోసం పంచారో అర్థంకావడం లేదు. ఇవన్ని పెంచుకుంటూ పోతున్నా లా అండ్ ఆర్డర్ లేదు. క్రింది స్థాయిలో పోలీసు యంత్రాంగాన్ని ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉన్నా దాని గురించి పట్టించుకోవడం లేదు. కానిస్టేబుల్స్‌ను రేషియో మెయిన్‌టెయిన్ చేయడం లేదు. టీచర్లు, ఎల్.డి.సి.లు చిన్న చిన్న అవసరమైన పోస్టులు ఫిలప్ చేయడం లేదు. బ్యాన్ చేయకపోయినా సూచనలు ఇస్తున్నారు. సర్కులర్స్ ఇస్తున్నారు. కన్సరన్డ్ డిపార్ట్‌మెంటులకు ఎల్.డి.సి.లను, టీచర్ల పోస్టులను ఎవరినీ భర్తీచేసుకోకుండా ఉండడం కోసం ఈ ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుని సర్కులర్స్ ద్వారా అధికారులను హెచ్చరిస్తున్నారు. ఇరిగేషన్, ఆర్. అండ్ బి. డిపార్ట్‌మెంటులలో 30 మంది సి.ఇ.లు, ఐ.ఎస్.సి.లు దాదాపు 20 మందిని పెంచారు. కాని పనుల అభివృద్ధి శూన్యం. అభివృద్ధి కుంటుపడిపోతున్నది. అనేక ప్రాజెక్టులు అమలుకాకుండా ఉండే పరిస్థితి ఉంది. ఇంతమంది ఇ.ఎస్.సి.లను, 2.10
సి.ఇ.లను పెంచుకుని లాభం ఏమిటి? అడ్మినిస్ట్రేషన్ విషయానికి వస్తే బాటంలో నిల్, మ. టాప్‌లో ఎక్కువ అయిపోతున్నది. దానివలన అడ్మినిస్ట్రేషన్ పడిపోయే ప్రమాదం ముంచుకు వస్తున్నది. దీని నుంచి మన రాష్ట్రాన్ని కాపడవలసిన అవసరం వున్నది. ఈ మినిస్ట్రీస్‌లో లేకపోతే ఆఫీసులలో, కార్పొరేషన్‌లలో అనేక అవకతవకలు జరుగుతూ వున్నాయి. ఉదాహరణకు చెప్పాలంటే కార్పొరేషన్ ఆఫీసులను మెనర్ రిపేర్స్ పేరుతో రిన్నోవేట్ చేసే దానికి దాదాపు కోటి రూపాయలు ఖర్చుపెట్టారు. చిన్న, చిన్న పెట్టీ కాంట్రాక్టర్స్‌కు ఇంత వరకు బిల్లులు పే చేయలేదు. ఆ విధంగా డోలాయమాన పరిస్థితిలో వున్నారు. ఈ విధంగా ఛైర్మన్‌లు కానీ, ఎం.డి.లు కానీ, పెద్ద, పెద్ద ఆఫీసర్లు కానీ ఎందుకు ఖర్చు పెడు తున్నారు? ఒక సెక్రటరీగారు తన ఆఫీసును రిన్నోవేట్ చేయడం కోసం రూ. 3 లక్షలు ఖర్చు చేశారని మొన్ననే విన్నాను. ఈ విధంగా ఎంతమంది ఆఫీసర్లు, ఎంతమంది సెక్రటరీలు, ఎంతెంత ప్రభుత్వ సొమ్మును ఖర్చుపెట్టి ఆఫీసులను రిన్నోవేట్ చేసుకుంటున్నారనే పట్టిక టేబుల్ మీద పెట్టవలసిన అవసరం వున్నది. అనేక మంది అఫీషియల్స్ ఈ విధంగా

ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని అడిగే దిక్కు లేదు; కంట్రోల్ లేదు· చెకప్ లేదు· దీనిని అపవలసిన అవసరం వున్నది· ఖర్చుకు ఒక సీలింగ్ పెట్టవలసిన అవసరం వున్నది; లేకపోతే ఈ ఖర్చులతో అన్యాయం అయి రాష్ట్రం మునుగుకుపోయే ప్రమాదం వున్నది; ఒక్క కార్పొరేషన్ కూడా ఈ రోజుకు సరిగ్గా నడవడం లేదు; దివాళా తీస్తున్నాయి· అన్‌వాంటెడ్ పర్సన్స్‌ను, ప్రభుత్వంకు అవసరం అయిన వ్యక్తులను, లేదా వాళ్లకు 'జీ హుజూర్' అనే వ్యక్తులను దొడ్డదారిన ఛైర్మన్‌లను చేసి అనేక విధాలుగా ఈ ఛైర్మన్‌లు, ఎం;డి·లు పెట్టే ఖర్చు ఎక్కువ కావడం వల్లనే ఈ కార్పొరేషన్‌లు మొత్తం లాభాలతో నడవక నష్టాలకు గురి అవుతున్నాయనే విషయం గమనించవలసిన అవసరం వున్నది· నిజంగా చెప్పాలంటే మొన్ననే అర్బన్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ఈ హౌస్‌లో వుండే ఎం;ఎల్;ఏ;నే ఛైర్మన్ అయ్యారు· ఆ ఎం·ఎల్·ఏ·గారు ఆ ఆఫీసును అనేక విధాలుగా తీర్చిదిద్దడం కోసం కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు· దేనికి ఆ విధంగా ఖర్చు పెట్టడం? ఇప్పుడు వుండే ఆఫీసు నడవదా? ఆ ఆఫీసుతో మ్యానేజ్ చేయవచ్చు గదా? ఆ విధంగా బోర్డులలో ఆఫీసర్లు, ఛైర్మన్‌లు పెట్టే ఖర్చు విపరీతంగా పెరగడం వల్లనే ఈ కార్పొరేషన్‌లు లాభాల్లో లేకుండా నష్టాలతో నడుస్తున్నాయి· ఈ కార్పొరేషన్స్‌లో, ఈ బోర్డులలో ఆఫీసర్లు ఛైర్మన్లు కన్వేయన్స్ అలవెన్స్ తీసుకుని మరల గవర్నమెంట్ కార్లు వాడుతున్నారు; అంటే రెండు విధాలుగా లాభం పొందడానికి ప్రయత్నం చేస్తున్నారు· వీటన్నిటిని చెకప్ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? విచ్చలవిడిగా వారి చేతులకు పగ్గాలు అప్పచెప్పి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం జరుగుతున్నది· మన రాష్ట్రంలో డెవలప్‌మెంట్ ఏ మాత్రం లేకుండా నష్టాల ఊబిలోకి ఈ కార్పొరేషన్‌లు కూరుకుపోవడం జరుగుతున్నది; నిజంగా మన ప్లాన్ సైంటిఫిక్ అండ్ నేషనల్ బేసిస్ మీద నిర్ణయాలుజరగాలి; కానీ ఈ రోజు వరకు ఆ విధంగా జరగడం లేదు· ఒక ప్రాంతానికి ఎక్కువ ఖర్చుపెట్టడం, ఇంకో ప్రాంతానికి తక్కువ ఖర్చుపెట్టడం, ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టే విధంగా విధానాలు రూపొందించడం జరుగుతూ వున్నది· దానివలన ఒక ప్రాంతంలో బాధలు పెరిగిపోయి, ఇంకో ప్రాంతంలో సుఖంగా వుండే పరిస్థితి ఏర్పడడం జరుగుతున్నది; ఉదాహరణకు తెలంగాణా ప్రాంతంలో అనేక విధాలుగా అన్‌డెవలప్డ్ ఏరియాలు వున్నాయి; కానీ తెలంగాణా విషయంలో ఏమీ చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు· వాస్తవానికి చెప్పాలంటే ప్రభుత్వం ఇచ్చిన హామీలను తెలంగాణా ప్రాంతంలో నిలుపుకోలేని పరిస్థితి వున్నది; నేను ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టడానికి మాట్లాడడం లేదు· కానీ అభివృద్ధి నిరోధక వ్యతిరేకం జరుగుతున్నది· దానిని మాత్రం నేను ప్రస్తావిస్తున్నాను; ఉదాహరణకు చెప్పాలంటే తెలంగాణా ప్రాంతంలో ఆర్·టి·సి; బస్సులు అశోక్ ల్యాండ్‌వి నడుస్తున్నాయి; కోస్తా ఆంధ్ర, మిగతా వేరే ప్రాంతాలలో టాటా మెర్సిడెస్ బస్సులు నడుస్తున్నాయి; ఇక్కడ టాటా బస్సులు ఎందుకు నడవడం లేదని అడుగుతే అయ్యా, తెలంగాణాలో అభివృద్ధి లేదు; టాటా బస్సులు సున్నితమైనవి· ఈ రోడ్ల మీద నడిపితే ఆ బస్సులు త్వరగా పాడయిపోతాయి· అందువలననే అశోక్‌లేల్యాండ్ బస్సులు నడుపుతున్నామని అధికారులు, మంత్రులు చెబుతున్నారు· ఒక ప్రక్కన తెలంగాణా అభివృద్ధికి నోచుకోలేదు అని స్పష్టంగా చెబుతూ కూడా, ఈ విధంగా అభివృద్ధి కోసం

చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పడానికి ఇంకా అనేక, అనేక ఉదాహరణలు వున్నాయి. తెలంగాణా గురించి చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు. ఆలోచించండి; తెలంగాణాలో 40 శాతం జనాభా వున్నది. ఏరియా 42 శాతం వున్నది తెలంగాణా ప్రాంతం ఇన్‌కం 44 శాతం మన స్టేట్‌కు వున్నా కూడా ఏ శాతం ప్రకారంగా తెలంగాణాలో ఖర్చు పెడుతున్నారనేది స్పష్టంగా సభా ముఖంగా అడుగుతున్నాను. నిజంగా చెప్పాలంటే గోదావరి నీరు 70 శాతం, కృష్ణా నీరు 59 శాతం తెలంగాణా ఏరియాలో వున్నది; అయినా కూడా ఈ నీరు తెలంగాణా ప్రాంతంలో ఏ మాత్రం యుటిలైజ్ అవుతుందనేది ఆలోచిస్తే ఏమీ లేదు; చాలా తక్కువ నీరు తెలంగాణా ప్రాంతంలో యుటిలైజ్ చేసుకోవడం జరుగుతున్నది; 1975వ సంవత్సరంలో గోదావరి నీటి విషయం స్టేట్‌లో ఒక ఇంటర్ అగ్రిమెంట్ జరిగింది. దానిలో 35 మీడియం ఇరిగేషన్ కొత్త స్కీములకు నీరు ఎలాట్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది; కానీ ఒక్క స్కీము అయినా ఈ రోజు వరకు ప్రభుత్వం పెట్టిందా అంటే ఏ మాత్రం లేదనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. దీనివలన ఈ ప్రభుత్వం, తెలుగుదేశ ప్రభుత్వం రెండు కూడా తెలంగాణా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారనేది స్పష్టంగా కనబడుతున్నది.

(బెల్)

ఇక వేకర్ సెక్షన్స్ అనేకం వున్నాయి; నేను వాటి జోలికి పోను; ఇంకో అవకాశం వచ్చి నప్పుడు మాట్లాడుతాను; కరప్షన్ విషయం సభలో అనేకసార్లు చర్చకు వచ్చింది. ముఖ్య మంత్రిగారు, వారి కుమారుడి గురించి లేదా మిగతా సభ్యులు చేసిన ఆరోపణల గురించి రేపో, ఎల్లుండో మాట్లాడుతాను.

ఇక ఇండస్ట్రీస్ విషయం సార్; ఆల్విన్ కంపెనీ విషయం నాకు సంబంధించినది. 2.20
ఆల్విన్ విషయంలో ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు; ఆల్విన్ కంపెనీలోని ఒక యూనిట్‌ను మ. ప్రైవేటైజేషన్ చేశారు; ఇంకా, వాచ్ డివిజన్, ఆటో డివిజన్‌లున్నాయి. వాటి గతి ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఇంకా అనేకమంది కార్మికులు భయాందోళనలతో ఉన్నారు. వారిని రక్షించేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్య ఏమిటి?

తరువాత లా అండ్ ఆర్డర్ విషయానికి వస్తే, నాకు తెలిసినంతవరకు, ఈ హైదరా బాద్ నగరంలో ఐ.ఎస్.ఐ., యాక్టివిటీస్ ఎక్కువ అయ్యాయని హైదరాబాద్ నగర పోలీసు కమీషనరే అంగీకరించాడు. ఆ యాక్టివిటీస్‌ను కంట్రోల్ చేసేందుకు, ఐ.ఎస్.ఐ.ను ఇక్కడ లేకుండా చేసేందుకు ప్రభుత్వం తీసుకొంటున్న చర్య ఏమిటి? కొంతమంది వీధుల విడిగా తిరుగుతూ భయానక పరిస్థితులను సృష్టిస్తున్న విషయం మనకు తెలిసిందే. ఇంతకుముందు హైదరాబాద్‌లో కమ్యూనల్ రయట్స్ జరిగి 154 మంది చనిపోయారు. దాని మీద ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు ఏమ్మెంది? సభలో ఆ రిపోర్టును ఇంత వరకు ఎందుకు పెట్టలేదు. ఈ సిటీలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడవలసిన [illegible] ఎంతో

ఉంది· పాకిస్థాన్‌కు చెందిన అనేక మంది వ్యక్తులు వీసా గడువు తీరినా, ఇక్కడే నివసిస్తూ, హాయిగా ఉండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది· దానిని కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది· దానికొరకు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను; వెంటనే యాక్షన్ తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ, మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను·

ఖాజీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ (యాకూత్‌పురా) :— మిస్టర్ రోషయ్యగారు మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదు. ఆయన సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఆయన సమాధానం చెప్పకుండా ఎలా వెళ్ళిపోతారు? ఆయన సమాధానం చెప్పాలి. ఆయన సమాధానం చెప్పకుండా వెళ్ళిపోవడం సరికాదు. ఆయన సమాధానం చెప్పాలి. ఆయన సమాధానం చెప్పాలి. ఆయన సమాధానం చెప్పాలి

آپ انصاف کیجیے ۔ ہم بھی ہندوستان کے شہری ہیں ۔ ہم بھی آندھرا پردیش میں شہر حیدرآباد میں رہتے ہیں ۔ ہم پاکستان سے نہیں آئے ۔ ہم باہر سے نہیں آئے ۔ اگر پاکستان کے لوگ یہاں پر آکر چھپ کر پھر رہے ہیں یقیناً انھیں پکڑنا چاہیئے ہم بھی اسکی تائید کرتے ہیں ۔ غیر آدمی آکر ہمارے ملک میں ایسی حرکت کرے ہم اسکی تائید نہیں کرینگے ۔ لیکن اسکا نام لیکر اسکی آڑ لیکر ' آئی ایس آئی کا نام لیکر ھندو پریشد ' بی جے پی والے ہم پر بم ڈال رہے ہیں ۔ نام انکا ہو رہا ہے ۔ کام انکا چل رہا ہے ۔ لا اینڈ آرڈر کا مینٹین رکھنا حکومت کا کام ہے ۔ یقیناً آپ آئی پی ایس آفیسرس کو بڑھا رہے ہیں ۔ ٹھیک ہے ۔ اولڈ سٹی کے اندر کتنے ناکے ٹوٹی پھوٹی حالت میں ہیں ۔ بیٹھنے کیلئے کوئی جگہ نہیں ہے ۔ اسکے علاوہ میٹلہ برج پولیس کوارٹرس کے جو پولیس والے وظیفہ پر ہٹ گئے ہیں وہ لوگ آباد ہیں ۔ نظام کے زمانے میں پولیس والوں کے پیسے سے یہ کوارٹرس بنائے تھے ۔ نظام سرکار اپنے خزانہ سے نہیں بنائی تھی ۔ ڈیوٹیس کے جو پیسے بچ رہے ہیں ۔ وہاں پر دیواریں اٹھا کر ان لوگوں کو پریشان نہیں کیا جانا چاہیے ۔ آپ جو چاہے کر رہے ہیں ۔ یہ آپ کی جائیداد نہیں ہے ۔ جو لوگ آباد ہیں ان ہی لوگوں کو یہ جائیداد دے دینا چاہیئے آپ کی اس قسم کی حرکت ہم برداشت نہیں کرینگے ۔ ہمارے منسٹر مسٹر رنگاراؤ صاحب ۔ یہ کہہ رہے ہیں کہ اولڈ سٹی کے اندر اردو کلاسس ہیں کیونکہ بچے نہیں آرہے ہیں ۔ میں حکومت کو یہ بتانا چاہتا ہوں کہ اردو مدارس جتنے بھی تھے انکو ھندو بستیوں میں ڈال دیا گیا ہے وہاں پر اردو پڑھنے والے کہاں سے مل سکتے ہیں ۔ آپ اردو میڈیم اسکولس کو ختم کرنا چاہتے ہیں ۔ تمہارے ڈپارٹمنٹ والے پیسہ لیکر مال کھا کر اسکولوں کو خالی کرا رہے ہیں ۔ ایسی جگہ مدارس کو لیجا کر ڈال رہے ہیں جس جگہ اردو پڑھنے والے کوئی نہیں ہوتے ۔ خود بخود مدارس ختم ہو جائینگے ۔ آنیوالے دنوں میں اردو کے نام و نشان کو ختم کرنا چاہتے ہیں ۔ اردو کی ترقی کیلئے کوئی سہولیتیں نہیں دے رہے ہیں ۔ اردو اکیڈیمی قائم کرنے سے کیا فائدہ ۔ انکو کوئی سہولیتیں نہیں ہیں ۔ آپ اردو کو کیا کرنا چاہتے ہیں ۔ اردو اکیڈیمی میں اردو کمپیوٹر کی ٹریننگ دے رہے ہیں ۔ لیکن ان لوگوں کو نوکری کہاں پر دینے والے ہیں ۔ ہر جگہ اردو کو محروم کر دیا جا رہا ہے ۔ خود اسمبلی کے اندر آپ کے آفس میں اردو سے تلگو اور تلگو سے اردو میں ٹرانسلیشن ہوتا تھا ۔ آپ ہم لوگوں کو جو بل دے رہے ہیں وہ بھی اردو میں نہیں دے رہے ہیں ۔ آپ خود اسمبلی کے اندر اردو کو ختم کر دینا چاہتے ہیں تو پھر باہر اردو کیلئے آپ کیا کر رہے ہیں ۔ ٹیکس کا کیا حال ہے ۔ بلدیہ کے اندر ٹیکس من مانی بڑھاتے جا رہے ہیں ۔ ڈبرسانی کے اندر من مانی چارجس بڑھاتے جا رہے ہیں ۔ کوئی پوچھنے والا نہیں ہے ۔ ٹیکس من مانی بڑھاتے جا رہے ہیں کوئی قانون نہیں ہے ۔ ہر چیز پر قیمتیں اضافہ کرتے جا رہے ہیں ۔ قلی قطب شاہ ابن ٹیولپمنٹ اتھارٹی کیلئے آپ کونسا بجٹ دے رہے ہیں ۔ اسکو جو بھی بجٹ دیا جا رہا ہے ایک طرف بجٹ دیا جا رہا ہے تو دوسری طرف سے کھینچ لیا جا رہا ہے ۔ " کیا خوب سودا نقد ہے اس ہاتھ دیا اس ہاتھ لیا " ۔ ۴ کروڑ روپیئے میں سے دو کروڑ روپیئے عثمانیہ ہاسپٹل کی بلڈنگ بنانے کیلئے لے لیئے گئے ۔ میں پوچھنا چاہتا ہوں کہ آپ نے مائناریٹیز کیلئے کتنا بجٹ رکھا ۔ مسلمانوں کیلئے کیا ریزرویشن رکھے ہیں ۔ آپ نے جو بلدیہ کا بل لایا ہے ہمیں آئندہ دنوں کے اندر کوئی بھی سیٹ ہمارے لیئے رہنے والی نہیں ہے ۔ ریزرویشن کے اندر ہم بالکل ختم ہو جائیں گے ۔ ہمکو کہیں بھی جگہ نہیں مل سکیگی ۔ آپکی حکومت بھی ٹکنے والی نہیں ہے ۔ میں حکومت سے گذارش کر رہا ہوں کہ کم سے کم نوکریوں میں ہمارے لئے گنجائش رکھی جائے ۔ اوقاف کی جائیدادوں کا تحفظ کیا جائے ۔ آپ نے مجھے جو وقت دیا اس کا شکریہ ادا کرتا ہوں ۔

2·30 మ· శ్రీ ఎం· ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, నేను ముఖ్యంగా 3 విషయాలు చెప్పదలచుకున్నాను· ఇదివరకు తెలంగాణాకు సంబంధించిన అన్నిపార్టీల శాసనసభ్యులూ కలిసి ఎం· చిన్నారెడ్డి గారి మెమొరాండం గత ముఖ్యమంత్రిగారికి సమర్పించారు· అప్పుడు వారు ప్రత్యేకమైన అధికారులను వేసి అన్ని పాయింట్ల మీద వివరంగా రిపోర్టు తీసుకుని శాసన సభకి సమర్పిస్తామని అన్నారు· తెలంగాణా ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని వాగ్దానం చేశారు· ఇప్పటి ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ఆ సమస్య లేవనెత్తినపుడు తప్పకుండా చూస్తామని, అన్నారు· కాని ఈ రోజు వరకు అది జరగలేదు· ఇది ఆఖరు అసెంబ్లీ సమావేశాలు· వర్షాకాలంలో జరిగితే వారం పది రోజులు జరిగితే జరగవచ్చు· ఎలక్షన్లు దాపోతున్నాయి· ఈ రోజు వరకూ అది రాలేదు· మీ ప్రభుత్వం కనీసం మళ్లీ ఎలక్షన్లు రప్పించలోపునైనా రెండు మూడు నెలల్లోనైనా తెలంగాణా శాసనసభ్యులు యిచ్చిన మెమొరాండం మీద తీసుకునే యాక్షన్ తెలియచేస్తారా? తెలియచేయాలని చాలా బలంగా కోరుతున్నాను·

రెండవది, ప్రాజెక్టుల విషయానికి వస్తే తెలంగాణా ప్రాంతానికి ప్రాణప్రదమైనది ఇచ్చంపల్లి ప్రాజెక్టు· దాని ఊరుపేరు తెలియకుండా చేస్తున్నారు· ఇచ్చంపల్లి ప్రాజెక్టు తర్వాతనే పోలవరం ప్రాజెక్టును కట్టాలి· నేను పోలవరానికి వ్యతిరేకిని కాను· కాని యిచ్చంపల్లి ప్రాజెక్టు కట్టిన తర్వాతనే పోలవరం కట్టాలి· లేదా రెండూ ఒకేసారి పూర్తి చేయాలి· ఇచ్చంపల్లిని ఉద్దేశపూర్వకంగా వదలివేస్తున్నారు· నిర్లక్ష్యం చేస్తున్నారు· ఇంతకంటే అన్యాయం ఒక ప్రాంత ప్రజలకు మరి వుండదు· పులిచింతల ప్రాజెక్టు కట్టారన్నారు· వున్న వారికే మరిన్ని పంచభక్ష్య పరమాన్నాలంటే పులిచింతల ప్రాజెక్టు అన్నమాట· అక్కడ వున్న డెల్టా ప్రాంతాన్ని స్టెబిలైజు చేయడానికి అని అంటున్నారు· అటు గుంటి దానికి ప్రయారిటీ ఏమిటి? మిగిలిన ప్రాజెక్టులన్నీ కట్టేక లాస్టు ప్రయారిటీ పులిచింతలకు యివ్వాలి· అటువంటి దానికి ఫస్టు ప్రయారిటీగా పెట్టమంటున్నారు· కేవలం ధనవంతుడైన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారు·

మూడవది, ట్రైబల్స్ విషయం· నేను మొదటి నుంచీ చెబుతున్నాను· 1976 అనంతరంలో లంబాడీలను ఎరుకలను ట్రైబల్స్ జాబితాలో వేర్చారు· అటవీ ప్రాంతంలో అంతకు కాలం నుంచే బ్రిటీషు కాలం నుంచీ, నైజాం కాలం నుంచి కొంత ప్రత్యేకమైన గర్వంతో బ్రతుకుతున్న ఈ ఆదివాసులు, గోండులు, కోయలు, కొండరెడ్లు వీరందరినీ పెద్ద చేపలు చిన్న చేపలను మింగినట్లు ఈ లంబాడీలు వగ్గెరాలు వీరి మీద పడుతున్నారు· అనాదు ఆర్యులు భారతదేశం మీద దండెత్తినట్లు ఈ మైదాన ప్రాంత ట్రైబల్సు అడవి ప్రాంతంలో వుండే ట్రైబల్సు మీద దండెత్తి వారి భూములను తీసుకున్నారు· స్కీములను తీసుకున్నారు· విద్యలోను, ఉద్యోగాలలోను యిచ్చే రిజర్వేషన్లు కాజేస్తున్నారు· ఇక్కడ రెండు విషయాలు· అయ్యా, మైదాన ప్రాంతంలో వుండే ట్రైబల్స్‌ను ట్రైబల్స్‌గా గుర్తించండి· వారి జనాభా నిష్పత్తి ప్రకారం డబ్బు యివ్వండి· ఆ నిష్పత్తి ప్రకారం ఉద్యోగాలలోను, రాజకీయ సంస్థలలోనూ కూడా రిజర్వేషన్లు యివ్వండి· కాని వాళ్లు

షెడ్యూల్డ్ ఏరియాలలో అడుగుపెట్టకుండా మాత్రం చూడండి; అక్కడ వుండే ట్రైబల్స్‌కు యివ్వబడే ఫండ్స్ గాని, వారికివ్వబడే పొలిటికల్ రిజర్వేషన్స్ కాని, ఉద్యోగాల రిజర్వేషన్స్ గాని వీరు ఉపయోగించుకోకుండా చూడండి. అట్లాగే ఆ ప్రాంతాల వాళ్ళ భూములను వీరు కొనకుండా చూడండి. తక్షణమే చేయండి. లేకపోతే చాలా అన్యాయం అవుతుంది. వారికి ప్రాంతీయ స్వపరిపాలన అవసరం. వారు అభివృద్ధి కావడానికి ఇది అవసరం. దీనితో బాటు పనిచేయడానికి టైము తీసుకున్నప్పటికీ వెంటనే మైదాన ప్రాంత ట్రైబల్స్‌ను షెడ్యూల్డ్ ఏరియాలలో వున్న ట్రైబల్స్‌ను కనీసం ఎ, బి. సి తరగతులుగా చేయండి. కొండకోన వుండి, వాడి వ్యవసాయం చేసుకుంటున్న వారిని 'ఎ' తరగతిగా చేసి, కోయలు, గోండులు, మైదాన ప్రాంతాలలో కొండ కింద అడవిలో సాగుచేసుకునే వాళ్ళను 'బి' తరగతిలో గాను, మైదాన ప్రాంతాలలో వుండే, ఎరుకలు వారికి 'సి' తరగతి గాను చూడండి. ఇలా పాక్కులను మరొకరు వారించుకుంటూ పోవడం అన్నది కన్నా ముఖ్యంగా మైదాన ప్రాంతాల ట్రైబల్స్ షెడ్యూల్డ్ ఏరియాలలోకి వీళ్ళు చొచ్చుకొని పోకుండా చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు అవసరమని కోరుతున్నాను. ఈ సవరణ విషయం మీరు స్పందించి, స్పష్టంగా హామీ యివ్వాలని కోరుతున్నాను.

Deputy Speaker:- Reply by the Finance Minister.....

శ్రీ కె. రోశయ్య:- ఈ ఎప్రాప్రియేషన్స్ బిల్లును చాలా మంది కలిసి సభ ముందు వుంచిన తర్వాత పెద్దలు యిప్పటి వరకూ ఏడుగురు మాట్లాడారు. నాకు చాలా సంతోషంగా వుంది చాలా మంది సూచనలు యిచ్చారు ప్రభుత్వం కూడా ఆలోచించి, కేవలం మీరు అదనపు వ్యయ ఏనియోగానికి అడగటమే కాకుండా వీటిని ఎలా చేస్తే మంచి కూడా వుండాలని అడిగారు. అన్నటి వంటి ప్రోత్సాహంగా ఎనభైమంది పైచిలుకు శాసనసభ్యులలో దాదాపుగా 44 పద్దులవరకూ కూడా సరి కు సరిపడా లేకుండా కోతలో పెట్టబడినవి దీనికి బాధ్యులు ఎవరనేది, ఎవరికి వారు గుండెల మీద చెయ్యి వేసుకొని ఆలోచించాల్సిన అవసరం వుంది. దురదృష్టవశాత్తూ, దీనికి ఎవరు బాధ్యులో వారే సూటిగా చెప్పలేని పట్టుపట్టనట్టు వుండటం ఆచారం. కాని ఈ ప్రభుత్వం అలా కాదు. అక్కడ శా.ఎ.సి లోను, యిక్కడ శాసనసభ వేదిక నుంచి కూడా రిపీటెడ్‌గా నేను, బహుశా అడగనటువంటి రోజు వుండదు. దయచేసి, మిగిలిన చిన్నచిన్న విషయాలను తర్వాత సరిచేసుకుందామని, మీరు మరొకరూపంలో అడిగితే చర్చించుకునే అవకాశం వుంటుందని, మేము అభ్యంతరం తెలుపుతున్నా అన్నాం. కాని డిమాండ్స్ మీద చర్చ చేసుకుంటే, మీ అమూల్యమైన సలహాలు వస్తే, ప్రభుత్వం పని మెరుగుపర్చుకోడానికి వీలుంటుందని నేను అడగనటువంటి సందర్భం ఉందా? మీరు చెప్పండి. అడుగుతుంటే కూడా అవకాశం కల్పించాలి. ఎన్నిసార్లు స్పీకర్‌గారిని అభ్యర్థించడం, మిమ్మలను అభ్యర్థించడం జరిగింది? కానీ ఆ సత్యం మీరు అంగీకరించలేకపోతే అంగీకరించలేక పోయారు గానీ దానిని వక్రీకరించి చెప్పవద్దు. చెబితే

బాధ కలుగుతుంది గానీ మాట్లాడిన మిత్రులలో అశోక్ గజపతి అన్నారు, మిగిలిన వాళ్లు కూడా సమయం లేకపోయింది అని ఎవరినీ నిందిస్తున్నారు? ఇప్పుడయినా స్టేట్‌మెంట్ ఇవ్వమనే అంటున్నారు· ప్రజలు తప్పకుండా స్టేట్‌మెంట్ చేస్తారు· శాసనసభ వేదికనుండి సమస్యలు చర్చించాలనే ఆసక్తి ఉండబట్టే ఇన్ని ప్రయత్నాలు చేశాను· ఆ అవకాశం రాకపోయినా, అంతటితో నిరాశపడి మీ సలహాలు తీసుకోవద్దు అనే భావనతో ప్రభుత్వం లేదు· మీకు తెలుసు· డిపార్ట్‌మెంటల్ కన్సల్టేటివ్ కమిటీలు ఏర్పాటుచేశాము· ఆ ఏర్పాటుచేయడంలో ఉద్దేశ్యం అవకాశం ఉన్నప్పుడు కలుద్దామని అనుకొన్నాము· శాసనసభ సమావేశాలలో జరిగిన చర్చలలో డిమాండ్స్ అన్ని గిలెటీన్ కావడం చూచిన తరువాత····

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– కన్సల్టేటివ్ కమిటీలు వేశారు అన్నారు· సంతోషం· ఇంతవరకు ఒక్క సమావేశం అయినా జరిగిందా అని అడుగుతున్నాను·

శ్రీ కె· రోశయ్య:– బహుశా మీకు తెలియకపోతే తెలుసుకోండి· మీరు లేరేమో· పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ కన్సల్టేటివ్ కమిటీని పిలిచారు· నన్ను మాట్లాడనివ్వండి· నేను చెప్పింది సాంతం వింటే మీరు మాట్లాడడానికి అవకాశం ఉండదు· కన్సల్టేటివ్ కమిటీ ఇదివరలో వేశారు· కానీ ఇంతవరకు పిలవనివి చాలా వున్నాయి· నాకు ఇప్పుడు ఏమని పిస్తున్నది అంటే శాసనసభ వేదిక నుండి బడ్జెట్ డిమాండ్స్ పెన మేము ఆశించిన రీతిలో చర్చకు అవకాశం లేకుండా పోయింది కాబట్టి సాధ్యమయినంత త్వరలో ప్రాధాన్యత కలిగిన డిపార్ట్‌మెంట్లను పిలిచి త్వరలో అక్కడయినా మీ సలహాలు తీసుకొనే దానికి ప్రయత్నం చేస్తాము· మాకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంది· ప్రజాస్వామ్య సూత్రాల మీద విశ్వాసం ఉంది· మీ సలహాలు కావాలని కోరుకుంటాము· వీని మా పనితనాన్ని మెరుగు పరచుకోవాలి అనుకొంటాము తప్ప మీరు సలహాలు చెబుతుంటే చెవుల్లో దూది పెట్టుకొని ఎగపడకూడదు అనే స్వభావం మాపార్టీది కాదు· మీ సలహాలకు ప్రయత్నం చేస్తూనే వుంటాము·

అన్నింటికంటె మించి ఒక మాట చెప్పారు· ప్రతిసారి కూడా ఇక్కడ మాట్లాడినా, బయట మాట్లాడినా చాలామంది, ఎక్కువమంది ప్రతిపక్షం తాలుకువాళ్లు ఈ ప్రభుత్వం దివాళా తీసింది, ఈ ప్రభుత్వం దివాళా తీసింది అని అంటున్నారు· మొన్న మొన్న ఒక స్నేహితుడు చెప్పాడు, రోశయ్య నెత్తిన రూపాయి పెట్టి పాట పాడితే పైసాకు కూడా కొనరని· నిజమే· నా నెత్తిన రూపాయి పెడితే పాట ఎవరు పాడతారు? కండవుండి, కోసుకుంటే పనికివచ్చే శరీరం ఉన్నవాళ్ల మీద రూపాయి పెడితే పావలాకు కొంటారు· తలకాయ మీద పెట్టడం కాదు· మీరు అంకెలు చూడమని కోరుతున్నాను· గత సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కాకుండా, రమారమి 1833 కోట్ల రూపాయల అదనపు డిమాండ్స్‌తో మీ ముందుకు వచ్చాను· ఈ డిమాండ్స్ ఏమిటి అనే ఆలోచన వుండవమ్మ· మీకు ఇచ్చిన సమాచారంలో వుంది· రెడీ రిఫరెన్స్ కోసం రెండు మూడు ప్రాధాన్యత కలిగిన విషయాలు చెబుతాను· అధ్యక్షా, ప్లాన్ క్రింద ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులు పెట్టుకున్నాము· మీరంతా అడిగారు· పవర్ & ఎలిమినేషన్ క్రింద ప్రాజెక్టు ఏమయిందని· ఇదివరలో కూడా

అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లో ఇప్పటివరకు సఫలీకృతం అయినవాటికి డబ్బు కేటాయించి, మరికొన్ని అదనంగా తరువాత వస్తే వాటికి కూడా డబ్బు కేటాయించవలసి వచ్చింది. ఎక్స్ టర్నల్ ఎయిడెడ్ బడ్జెట్‌లో ప్రొవైడ్ చేసింది కాకుండా ప్లాన్‌లో 403 కోట్ల రూపాయలు అదనంగా పెట్టవలసి ఉంది. అలాగే సి.ఇ.ఆర్.పి. వర్క్స్. మిత్రులు రాజుగారు మాట్లాడుతూ, ఒకమాట అన్నారు, హౌస్ కమిటీ నివేదిక చదివి వినిపించారు. విమర్శ విమర్శ కోసం చేయవద్దు అని వినయపూర్వకంగా కోరుతున్నాను. సెకోన్స్ ఎమర్జెన్సీ రీకనస్ట్రక్షన్ ప్రాజెక్టు ఆంధ్రదేశానికి ఒకవరం వంటిదని మనవిచేస్తున్నాను. కోస్తా తీరం సర్వనాశనం అయితే, భీభత్సం అయితే, కాలువలు లేకుండా పోతే, మురుగునీటి సౌకర్యం మృగ్యం యితే, రోడ్లన్నీ బద్దలు బద్దలు అయితే, తిరిగి పునర్నిర్మాణం చేసుకోడానికి ప్రాజెక్టు లేకపోతే, ఆనాడు డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రపంచ బ్యాంకు నుండి 713 కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకు నుండి సహాయం సాధించారు. ఈ వివరాలు మీకు తెలుసు. 940 కోట్ల వరకు ఇప్పుడు ఖర్చుపెట్టాము. 940 కోట్లు ఖర్చు పెడితే, 1, 2 లేకపోతే 4 ఉండవచ్చు, లేవని చెప్పను. తప్పు జరిగినచోట అంగీకరిస్తూ, మేము హౌస్‌కమిటీ వేశాము. ఎక్కడ పొరబాటు జరిగిందని శాసనసభలో ప్రస్తావన చేసినప్పుడు మేము చెవులకు చేతులు అడ్డం పెట్టుకొని మేము వినం, అన్నీ బాగున్నా అక్కరలేదు, మేము మహర్షులం, దైవాంశ సంభూతులం అనలేదే? ఎప్పుడూ చెప్పలేదు. పొరబాటు జరిగితే విచారిస్తాము. హౌస్ కమిటీలో రాజుగారు గుర్తు పెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీ మెజారిటీ ఉన్నది నిజమే. విచారణ చేసి సత్యం చెప్పాము తప్పసత్యం మరుగుపరచడానికి భేషజంతో తప్పుజరగలేదని చెప్పడానికి ప్రయత్నం చేశామా? లేదే? సి.ఇ.ఆర్.పి. మీద విమర్శ వద్దు. పొరబాటుచేస్తే వాళ్లమీద చర్య తీసుకుంటాము. మన అందరికీ తెలుసు. దాదాపు మనం అందరం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చినవారమే. మీకు తెలుసు. సి.ఇ.ఆర్.పి. వర్క్స్ కోస్తా తీరంలో అమలుచేసిన తరువాత యావరేజ్‌గా 4, 5 క్వింటాలు అదనంగా పండిందని ఒక నిపుణుడు చూచి చెప్పిన మాట. ఈ వర్క్స్ అమలుచేసిన తరువాత ఈ సంవత్సరం అధికపంట వచ్చిందని లెక్కవేసి చెప్పారు. అది అథారిటేటివ్ అని చెప్పను. కాని ఆ నిపుణుడు 250 కోట్ల విలువయిన అదనపు పంట పండింది అని అన్నమాట వాస్తవం. ఈ విధంగా ఒక నాలుగు సంవత్సరాలపాటు పంట వస్తే మంచిదే కదా. ఇది కాకుండా అధ్యక్షా, తెలుగుగంగ ప్రాజెక్టు ఉంది. 128 కోట్ల రూపాయలు అదనంగా పెట్టాము. ఇందాక ఒక మిత్రులు మాట్లాడుతూ తెలుగుగంగ ప్రాజెక్టుకు మద్దాసు ప్రభుత్వం ఇచ్చింది మీరెందుకు ఇవ్వలేదని అన్నారు. అది కరక్టు కాదు. 188 కోట్లు ఈ సంవత్సరం ఖర్చుపెడితే, మద్దాసు ఇచ్చింది 65 కోట్లు. మిగిలింది మనం పెట్టాము. ఇంకా వుంటే ఎక్కువ పెట్టాలనే ఆలోచన ఉంది. కెసి కెనాల్‌కు 13 కోట్లు అదనంగా పెడుతున్నాము. ఎస్.ఎఫ్.సి.కి 9 కోట్లు అదనంగా ఇస్తున్నాము. వ్హాదరాబాదు ఆల్విన్‌కు కూడా – నరేంద్రగారు బహుశా బయటకు వెళ్లినట్లున్నారు. ఆయనకు తెలుసు, నాకు తెలుసు. ఆల్విన్ అంటే భయం వేస్తోంది. మిగతాది మాట్లాడితే భయంలేదు గానీ ఆల్విన్ అంటే భయం వేస్తోంది. దానికి 29 కోట్లు. శ్రీశైలం ల్యాండ్ ఎక్విజిషన్‌కు 35 కోట్లు. వ్హాదరాబాదు రింగ్ రోడ్డు 6 కోట్లు. లైట్ రైల్ ట్రాన్సిట్ సిస్టంకు 7 కోట్లు. సింగరేణి

కాలరీస్ ఫెనాన్షియల్ మేనేజ్‌మెంట్ రీకనస్ట్రక్షన్ చేయడానికి కేంద్ర ప్రభుత్వంతో మన ముఖ్యమంత్రిగారు చర్చించి ప్రధాన మంత్రిగారి తోడ్పాటు తీసుకొని ఈవేళ సింగరేణి కాలరీస్ సంస్థను మరొకసారి మంచిసంస్థగా నడపడానికి 107 కోట్లు పెడుతున్నాము. ఎ.పి.ఎస్.ఇ.బి.కి 28 కోట్లు. డ్రైనేజ్ సెస్‌కు 16 కోట్లు పెట్టాము. అన్నీ కలిపితే ప్లాన్ క్రింద రమారమి 11 వందల కోట్ల రూపాయలు అదనంగా ప్రొవైడ్ చేయడం జరిగింది. నాన్ ప్లాన్ పెరిగింది. ఈ సంవత్సరం కూడా బడ్జట్‌లో 687 అంచనా కావలసి వస్తుంది అని అనుకొంటే అంతా ప్రొవైడ్ చేయలేకపోయాము. 420 కోట్లపైన ప్రొవైడ్ చేశాము. అయితే రిక్వయిర్డ్ ఇంత ఉంటుంది ఇప్పుడు ఇంత ప్రొవైడ్ చేశాము అన్నప్పుడు రేపయినా మీవద్దకు అదనపు ఎక్స్‌పెండిచర్ కోసం రావాలి. రెవెన్యూస్ట్రం ల్యాస్టియర్ కంటె 137 కోట్లు అదనంగా ఖర్చయింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి మనకు చాలాకాలంగా ఈ బియ్యం ధరలలో వ్యత్యాసం వస్తున్నది. ఇది రీకన్సిలియేషన్ కావడం లేదు. వారు ఒక మాట అంటున్నారు. మనం ఒక మాట అంటున్నాము. కాగితాల మీద రాసుకోవడం, లెక్కలు చూస్తే 350 కోట్లు ఎడ్జస్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది. పోలీసుకు 29 కోట్లు, పెన్షన్లకు 37 కోట్లు, అప్‌క్యాప్ నాబార్డ్ ఋణం చెల్లించవలసి వస్తే 10 కోట్లు ఇచ్చాము. ఇవన్నీ కలిపితే మొత్తం 11 వందల కోట్లు ప్లాన్ క్రింద, నాన్‌ప్లాన్ క్రింద 562. మొత్తం 1833 కోట్ల వరకు అదనపు వ్యయం. దీనికి మీవద్దకు వచ్చి మీ పర్మిషన్ కోరవలసిన అవసరం ఏర్పడింది ఇది కాకుండా అశోక్ గజపతిగారు మాట్లాడుతూ, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ 1993-94లో తగ్గిపోయిందిఅన్నారు. 1992-93లో
2 50 92 కోట్లు కంటె ఈ సంవత్సరం 35 కోట్లు తగ్గిందని అన్నారు. దయచేసి రాజుగారిని
మ. మరొకసారి వారి మెమొరీని రీకలెక్ట్ చేసుకోమని కోరుతున్నాను. ఇప్పుడు చెప్పండి కూడా కలుపుకుంటే, సప్లిమెంటరీ డిమాండ్స్‌లో రూ. 160 కోట్లు ప్రొవైడ్ చేశాము. అంటే రూ. 160 ప్లస్ రూ. 35 – రూ. 195 కోట్లు. అంటే గత సంవత్సరం 93 కోట్లు కంటే ఎంత హెచ్చో మీరు అలోచించమని కోరుతున్నాను. ఇదే కాదు, మన రాష్ట్రానికి అనేకమైన సమస్యలున్నాయి. తమకు తెలుసు. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతం కాని, రాయలసీమ ప్రాంతం కాని, కోస్తాలో కొన్ని మెట్ట ప్రాంతాలలో కాని, వేసవి కాలం వస్తే, తీవ్రమైన దుర్భిక్ష వాతావరణం ఎదురవుతుంది. చాల ఇబ్బందులకు లోనవుతున్నాము. ఎన్ని చెసినా, ఇంకా ఆక్రోదనలు వినపడుతున్నాయి. పశుగ్రాసం కొరత ఉంది అంటున్నారు, ట్యాగే నీటికి ఇప్పటికే కొన్ని గ్రామాలలో ఎర్రడి ఏర్పడిందనే మాట పెద్దలు చెప్పారు, నిజమే. అందుకే, అనుభవం కలిగిన ముఖ్యమంత్రిగారు కనుకే, ఆయన కూడా రాయలసీమలో దాదాపుగా కరువు పీడిత ప్రాంతం నుంచి వచ్చిన వారు కాబట్టి 1992 నవంబరులోనే రాబోయె వేసవి కాలం ఎలా ఉండబోతుందనే మాట ఆలోచన చేసి కార్యక్రమాలు తీసుకున్నారు. అలాగే ఈ సంవత్సరంలో కూడా డ్రౌట్‌ను టాకిల్ చేయడంలో ఈ ప్రభుత్వం ఏమరుపాటుగా ఉండదు. ఈ ప్రభుత్వం కావలసిన అన్ని కార్యక్రమాలూ తీసుకొంటుంది అనే మాట మీకు మనవిచేస్తున్నాను. ఈ డ్రౌట్, ఫ్లడ్స్, వీటి క్రింద 1992-93లో రూ. 45 కోట్లు ఖర్చుపెడితే, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో, 1993-94లో రూ. 70 కోట్లు ఖర్చు పెట్టాము. రాబోయే వేసవి కాలంలో కూడా ఏ మేరకు అవసరమైతే ఆ మేరకు ప్రొవైడ్ చేస్తాము. నేను ప్రత్యేకంగా సభకు హామీ ఇస్తున్నాను, సభ ద్వారా ఆంధ్ర

ప్రజానీకానికి కూడా మనవిచేస్తున్నాను. త్యాగాలే నేటి కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వమన్నాము. నోర్లు లేని గ్రామం ఏడ్చినా ఉన్నట్లయితే, అవసరమైతే బయటనుంచి ప్రాజెక్టులకు ఏమి చేసి అయినా సరే, త్యాగడానికి నీరు ఇవ్వాలే తప్ప, మిగిలిన కార్యక్రమాలకు ఏమి లేదనే చెప్పవచ్చు కాని త్యాగే నీటికి డబ్బు లేదని చెప్పడం చాలా కష్టం. త్యాగే నేడు అంటే, మన్మోహన్‌గారికి హైదరాబాదులో.....

(అంతరాయం)

బహుశ వారి ఉద్దేశ్యం ఇంకా హైదరాబాదులో చాలా తీవ్రమైన ఎద్దడి ఉంది అని వారి భావన కావచ్చు. హైదరాబాదు కూడా ఆంధ్రదేశంలో బాగంగా ఉంది కనుక, హైదరాబాదు క్యాపిటల్ సిటీ కనుక ఇక్కడ ఉన్న నీటి ఎద్దడి నివారణ చేయడానికి ప్రయత్నం చేస్తాము తప్ప, ఇక్కడ నుంచి బయటకు తీసుకువెళ్లి మిమ్మల్ని ఇబ్బంది పెట్టము. మనం అందరం ఇక్కడ ఉన్నాము కాబట్టి ఎటువంటి ఇబ్బందులూ వచ్చే ఆస్కారం లేదని మనవిచేస్తున్నాను. ఫ్లడ్ ఫ్లో కెనాల్‌కు సంబంధించినంతవరకూ ప్రొవిజన్ ఏమీ పెట్టలేదు, మేరు ఊరికే మాటలు మాట్లాడితే ఎట్లా అన్నారు. రాజుగారికి తెలుసు. ఆయన పరిపాలనలో కొంత భాగ స్వామ్యం తీసుకుని, అనుభవం కలిగిన వారు. అది ఇన్‌వెస్టిగేషన్‌లో ఉంది. ఇన్‌వెస్టిగేషన్ పూర్తి అయి, ఫీజిబిలిటీ రిపోర్టు వచ్చిన తరువాత తప్పనిసరిగా దానిపై కార్యక్రమం తీసుకోవాలనే భావన ఉంది తప్ప, ఊరికే మాట చెప్పి ఒదిలిపెట్టేవాడిని కాదు. మరి అందరు శాసనసభ్యులు దానికి సంబంధించిన ప్రస్థావన వచ్చినప్పుడు ప్రభుత్వ కృషిని అభినందించారు.

(అంతరాయం)

వంశధార గురించి కూడా ఎర్రన్నాయుడుగారికి కూడా తెలుసు, ఒరిస్సాతో ఉన్న పేచీ వల్ల ఒరిస్సా వారు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి క్లియరెన్స్ రాకుండా అడ్డు పడుతున్నారు. ఒరిస్సా వారితో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ టి. సీతారాం (అముదాలవలస):- అధ్యక్షా, గతంలో ఒరిస్సా ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌గారు హైదరాబాదు వచ్చినపుడు చాలా స్పష్టంగా చెప్పారు. నేను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా వున్నాను, 105 ఎకరాల సబ్‌మెర్షన్‌కు అనుమతి ఇవ్వడానికి మా నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు, మేము ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము. తరచు ఆంధ్ర రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అస్థిరత్వంతో ఉండడంవల్ల ముఖ్యమంత్రులు మారుతుండడం వల్ల, వారికి శ్రద్ధ లేదు అనేటటువంటిది Categorically he made a Statement in Hyderabad only. బహుశ వారి స్టేట్‌మెంట్ చదవలేదేమో, దయ చేసి మేము అడుగుతున్నాము, మీరు చిత్తశుద్ధితో, కమిట్‌మెంట్‌తో అక్కడ మన తెలుగు వారైన పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నారు, సిన్సియర్‌గా ప్రయత్నం చెయ్యండి. దాని సమాధానం మేరకు చెప్పకండి. మేము ఏదో విమర్శిస్తే మీరు సమాధానం చెప్పే పరిస్థితి కాదు. నిజాయితీతో, చిత్తశుద్ధితో మేము పరిష్కరిస్తామనే అస్యూరెన్స్ మీరు ఇవ్వండి.

శ్రీ కె· రోశయ్య:– సీతారాంగారూ, దయచేసి ఒక్క మాట· ఒరిస్సా ముఖ్య మంత్రి ఏమి మాట్లాడారో నేను స్పష్టంగా రీపొడ్యూస్ చేయలేను· మీరు చూచి ఉంటారు, ఆ ప్రాంతంనుంచే వచ్చారు· నేను ఈ వేదిక మీదనుంచే ఒరిస్సా ముఖ్యమంత్రిగారికి···· మనం జరుపుతున్న చర్చలు – ఇది ఒకటే కాదు, పవర్ సెక్టార్‌లో, మనకూ, వారికీ ఉన్న జాయింట్ సెక్టార్‌లో ఉన్న సమస్యలు కాని, ఎంత చిన్న విషయాల్నైనా కాని మనం ఎంత ఇబ్బంది పడుతున్నామో కావాలంటే మిమ్మల్ని ఎప్పుడైనా కూర్చోబెట్టి మాట్లాడడానికి నాకు అభ్యంతరం లేదు· ఈ వేదిక మీద నుంచి మాట్లాడి, వారి మనసుకు కష్టం కలిగించి····

శ్రీ టి· సీతారాం:– అధ్యక్షా, మేము గతంలో ఒకసారి వంశధార పోరాట సమితి తరఫున ఢిల్లీ వెళ్లి చర్చలు చేయడం జరిగింది· అప్పుడు ఉన్నటువంటి మనూభాయ్ కొటాడియా, సెంట్రల్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు ఏమి చెప్పారంటే, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగారిని కొన్ని వివరణలు అడిగాము (1) రీహాబిలిటేషన్ క్లియరెన్స్ : వంశధార సెకండ్ ఫేజ్ త్యాగేటప్పుడు 11 వేల మంది నిర్వాసితులు అయ్యే అవకాశం ఉంది, వారికి పునరావాస కార్యక్రమం ఎక్కడ వస్తుంది? (2) పర్యావరణానికి సంబంధించి ఒకటి – ఈ రెండింటికే వంశధార ఫేజ్ – 2 గురించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని మేము అడిగాము, the moment when the clarification comes from the Andhra Pradesh, మేము అనుమతి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది· అప్పుడు గౌరవ ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు వివరణ త్వరలో పంపిస్తామని చెప్పడం, మేము పత్రికలలో చదవడం జరిగింది·

శ్రీ కె· రోశయ్య:– నేను చాలా స్పష్టంగా మనవిచేస్తున్నాము· ప్రత్యేకంగా, ఆ వివర ఉన్నటువంటి శ్రీకాకుళం, విజయనగరం జిల్లా ప్రాంతాలకు ఉపయోగపడే వంశధార ఫేజ్–2 గురించి చిత్తశుద్ధితో, సీరియస్‌గా ప్రయత్నం చేస్తున్నాము తప్ప, అలక్ష్యం చేయడం కాని, పట్టపట్టనట్లుగా ఉండడం కాని, వారికి పంపవలసిన సమాచారం పంప కుండా ఉన్నామనే అపోహ కాని ఎవరికీ ఉండవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను· వారు ఒక మాట అన్నారు, వారితోపాటుగా నేను కూడా ఏకీభవిస్తున్నాను· ముఖ్యమంత్రులు మారుతున్నారు, అందువల్ల మాకు సరిగా కుదరడంలేదనే మాట వారు అని ఉంటే ఉండ వచ్చు· మీరు అన్నారని నేను అనడం లేదు, మేము అంటే, ముగ్గురు, నలుగురు ముఖ్య మంత్రులం మారాము, మా డెమోక్రసీయే వేరు, ఏడు సంవత్సరాలు ఒకరేకదా ముఖ్య మంత్రిగా ఉన్నారు· ఆ కాలంలో క్లియరెన్స్ తెస్తే ఎవర్నైనా ఒద్దు అన్నారా? అప్పుడు దానికి బిజూ పట్నాయక్ ఏమి సమాధానం చెబుతారు? నేను మరీ మర్యాదగా ఉంటే కష్టం· Please, I am on my feet. నేను రెండు సార్లు మీరు లేస్తే నేను ఒబ్జెక్ట్ చేస్తే, దయచేసి మీరు కూర్చోండి· నేను మనవిచేసేది వంశధార ఫేజ్ – 2 గురించి తప్పనిసరిగా ఒరిస్సా ముఖ్యమంత్రితో మాట్లాడి, వారితో సర్దుబాటు చేసుకునేదానికి, వారికి తోడ్పాటు చేసుకునేదానికి ప్రయత్నం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం దగ్గర మనం ఇవ్వవలసిన సమాచారం ఇచ్చి క్లియరెన్స్ పొందడానికి ప్రయత్నం చేస్తామనే మాట మనవిచేస్తున్నాను·

ఈ సభలో విద్యాధరరావుగారు లేరు. చాలాసార్లు వారి కాని, వారు స్నేహితులు కాని, అక్కడ అటువైపు వారూ అనే కాదు, ఇటువైపు ఉన్నటువంటి వారు ప్రత్యేకంగా కోస్తా తీరంలో ఉన్నటువంటి వారు చాలా మంది వెటర్నరీ కాలేజ్ ఆ ప్రాంతంలో రావాలనే కోరిక చాలా కాలంగా చెబుతున్నారు. ఈ సభా వేదిక మీద కూడా చర్చ జరిగింది. ప్రభుత్వం వైపు నుంచి నేను ఒకానొక సందర్భంలో మేము మౌలికంగా అంగీకరిస్తున్నాను అని చెప్పాను. ఎక్కడ దీనిని పెట్టాలి అనే మాట చచ్చినప్పుడు ఆలోచన చేసి, ప్రభుత్వం వియజనగరమ్మైతే బాగుంటుందనే భావనకు వచ్చాము. బహుశ, ఆ ప్రాంతం అభివృద్ధి కోసమే కాకుండా... ఒక సందర్భంలో విశాఖపట్నం అయితే బాగుంటుందని అన్నారు, కాని, అక్కడ అర్బనైజేషన్ పెరుగుదల ఉంది, అక్కడ కంటె విజయనగరమ్మైతే సముచితంగా ఉంటుంది అనే భావనలో, ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సాధ్యమైనంత తొందరలో వెటర్నరీ కాలేజీ ఏర్పాటుచేయడానికి ప్రయత్నం చేస్తామన్న మాట మనవిచేస్తున్నాను. సర్వేసు మేటర్స్ మీద ఇంతకుముందు చర్చ జరిగింది. మరొకమాట రాజుగారో, ఎవరో అన్నారు, వారిని మనం బాండెడ్ లాబర్‌గా చూస్తున్నాము అనేమాట. ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఏ క్రింది తరగతి ఉద్యోగిని కూడా బాండెడ్ లేబర్‌గానో, మరొకరకంగానో చూచే అవకాశం లేదు. ఎప్పుడు కూడా కుటుంబ సభ్యులలాగా చూస్తున్నాము. కలిసి పనిచేసుకోవాలనే నమ్మకంతో ఉన్నటువంటిది, వారి అందరి సహకారము తీసుకొంటున్నాము, చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చని అకుంఠితమైన విశ్వాసముఉన్న ప్రభుత్వం కాబట్టి వారికి ఏదైనా కోర్కెలు ఉంటే, మాట్లాడుతున్నాము. సాధ్యమైనంత మేరకు అంగీకరిస్తున్నాము, న్యాయమైన చోట. కాని చోట అయ్యా, బాబూ, మీరు అర్థం చేసుకోండి, రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి ఇది అని చెబుతున్నాము. రాజుగారికి ఒక మాట గుర్తుచేస్తున్నాను. బాగా చదువుకున్నటువంటి డాక్టర్స్‌ను దినసరి వేతనం మీద 1987 ఆ ప్రాంతంలో రోజుకు రూ. 50/- చొప్పున అపాయింట్ చేశారు. దీనిని ఇప్పుడు మీరు మాట్లాడిన మాటలతో జోడించి మీరు జస్టిఫై చేసుకుంటారా అని అడుగుతున్నాను. ఏమయినప్పటికీకూడా అలాంటి 3.00
దినసరి వేతనం మీద పని చేసే డాక్టర్స్‌కి గౌరవప్రదం కాదు, ప్రభుత్వానికి గౌరవప్రదం మ.
కాదు అనే భావనతో వారికందరికి రెగ్యులర్ పే స్కేల్స్ ఇచ్చి ఒక పద్ధతిలో రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇదివరలో చేశాము, మరలా ఇప్పుడు చేస్తున్నాము. మనం కూడా వారినందరిని యాజ్ ఇ టీజ్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు లేకపోయినా చాలా లోతుగా పరిశీలన చేశాము. దాని కారణం కొందరు డాక్టర్స్‌ని డి.ఎమ్. అండ్ హెచ్.ఓ.లు అపాయింట్ చేశారు, మరికొందరిని ఆ రోజున దినసరి వేతనం మీద రీజినల్ డైరెక్టర్ అపాయింట్ చేశారు. మరికొంత మంది డాక్టర్స్‌ని డైరెక్టర్ ఆఫ్ పాల్ట్ అపాయింట్ చేశారు. వీటికి ఒక క్రమమయిన పద్ధతిలో రిక్రూట్‌మెంట్ జరగలేదు. ఒక ఏజెన్సీ ద్వారా సాగలేదు. ఎడ్‌హాక్ బేసిస్‌మీద చేశారు. అలా ముగ్గురు, నలుగురు అధికారులు మూడు, నాలుగు షరతులతో చేస్తే వారిని రెగ్యులరైజ్ చేయడం సాధ్యంకాక ఒక క్వాలిఫ్యింగ్ టెస్ట్ పెట్టి డాక్టర్స్‌ని రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటివరకూ రమారమి 4 సంవత్సరాల కాలంలో 1526 మంది డాక్టర్స్‌ని రిక్రూట్ చేయడం జరిగింది. ఫర్‌దర్ రిక్రూట్‌మెంట్‌గా 381 డాక్టర్స్‌ని రిక్రూట్ చేయడానికి ప్రాసెస్ కమెన్స్ అయ్యింది.

ఏప్రిల్ 5వ తారీఖున ఇంటర్వ్యూ ప్రారంభం కాబోతుంది· దాని తర్వాత విశాఖపట్టణం, తరువాత హైదరాబాద్ ఈ రకంగా దినసరి వేతనాన్ని కొనసాగించకుండా, వారిని చులకనగా చూడకుండా వారి సర్వీసులు ఉపయోగించుకోవాలనే భావనతో సిస్టమ్యాటిక్‌గా రిక్రూట్‌మెంట్ చేస్తున్నామనే మాట మనవిచేస్తున్నాను· ఆరోగ్య శాఖ నేను చూసే కారణంగా మీత్రులు సలహాలు చెప్పారు· ఎరాడికేషన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ గురించి రాజుగారు స్టాటిస్టికల్‌గా చెప్పారు· ప్రపంచంలో చూస్తే, భారతదేశం చాలా పేదరికంతో ఉన్న దేశం· ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశం మనది· ప్రపంచ జనాభాలో చూస్తే మన భారతదేశంలో అంధత్వం ఉన్నవారి సంఖ్య బాధాకరంగా ఉంది· భారతదేశంలో మన రాష్ట్రంలో గణనీయ మయిన సంఖ్యలో వున్నారు· అందుకు అంధత్వ నివారణ కోసం ఇక్కడ కంటి ఆసుపత్రులు కాకుండా 4 రీజినల్ ఆసుపత్రులు పెట్టి, అదీకాక సాధ్యమయినన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో కంటి డాక్టర్స్‌ని పెట్టి అంధత్వ నివారణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాము· ఇది మాత్రం చాలదు· మన కృషితో ఫలితాలు అన్నీ రావు అనే భయంతో, ఇటీవల ప్రపంచ బ్యాంక్ సహాయంతో భారత ప్రభుత్వం నాలుగు – అంటే మన రాష్ట్రం లేనప్పటికీ – 4 రాష్ట్రాలలో సంపూర్ణంగా ఎరాడికేషన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ ప్రోగ్రామ్ పెట్టి నప్పుడు 1992లో నేను ఆర్థిక శాఖ చూచే అవకాశం కలిగినప్పుడు కేంద్ర ప్రభుత్వంలో ఆనాటి మంత్రిగా వున్న పోతేదార్‌ని పర్సనల్‌గా కలిసి వారికి రిప్రజెంట్ చేసి వారికి నచ్చ చెప్పిన తరువాత ఆంధ్రప్రదేశ్‌ని కూడా ఈ ప్రోగ్రామ్‌లో ఐదవ రాష్ట్రంగా కలుపుకొన్నాము· ఇప్పుడు మొత్తం 5 రాష్ట్రాలు· రాబోయే 5 ఏళ కాలంలో – రేపటి నుండి అంటే 1·4·94 నుండి ప్రోగ్రామ్ కమెన్స్ అవుతుందని వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో అంధత్వ నివారణ కోసం ఇన్ ఫేజెస్ మొత్తం ఈ ప్రాజెక్ట్‌ని అమలుచేసుకుంటామని మనవిచేస్తున్నాను· విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాలుగానీ ఆంధ్ర దేశంలో గ్రామీణ ప్రాంతాలలో లెప్రసీ ఎలా ఉండేది ఎంత ఇన్‌సిడెంట్ ఉండేది వీరిని ఆలోచన చేయమని కోరుతున్నాను· 1000లో 18 మందికి మించి ఉన్న రోజులు ఉన్నాయి, 12 మందికి మించిన రోజులు వున్నాయి, 18 మందిదాకా మొత్తం స్టేట్ గురించి చెబుతున్నాను· కొన్ని ప్రాంతాలలో కాన్‌సెంట్రేటెడ్‌గా ఉన్న సందర్భాలు వున్నాయి· లెప్రసీ ఎరాడికేషన్ పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకొని మనము ప్రయత్నం చేస్తున్నాము· సేవా సంస్థల తోడ్పాటు తీసుకొని ప్రయత్నం చేస్తున్నాము· దాని కారణన దాదాపు ఇప్పుడు 1·4 కి వచ్చింది· అంటే 1000 మందిలో 1·4కి వచ్చింది, నాకు విశ్వాసం ఉంది, 2000 ఏ·డి·కి హెల్త్ ఫర్ ఆల్ లక్ష్యాన్ని పెట్టు కున్నప్పటికీ ఆ లక్ష్యాన్ని సంపూర్ణంగా కానీ లెప్రసీకి సంబంధించినంతవరకూ 2000 ఏ·డి· నాటికి మనము సంపూర్ణంగా ఎరాడికేట్ చేసే అవకాశం మన రాష్ట్రంలో ఉందని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను· హెల్త్‌కి సంబంధించి ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్‌లో చాలా కార్యక్రమాలు తీసుకున్నాము· వీరినందరిని రమ్మనికోరితే తీరిక ఉన్నావారు వచ్చారు· తీరికలేని వారు రాలేదు· రాకపోయినప్పటికీ ఈ కార్యక్రమంలో వీరు కూడా శ్రద్ధ తీసుకోవాలి· ప్రజలలో ఆలోచన కలిగించాలి· చిన్న కుటుంబం, పరిమిత కుటుంబం ఉంటే ఆ కుటుంబ యజమానులు, ఆ కుటుంబ సభ్యులకు మాత్రమే సౌఖ్యం కాకుండా రాష్ట్రానికి దేశానికి ఎంతో ప్రాధాన్యం చేకూర్చేమాట అందరికీ చెప్పాలని మీద్వారా కోరుతున్నాను· ప్రత్యేకంగా అడుగుతున్నాను· రామయ్యగారు మాట్లాడుతూ ఒక మాట

అన్నారు. ఈ డబ్బు ఖర్చు చేయడానికి మేము అనుమతి ఇస్తాము, మేము అంగీకరించినా, అంగీకరించకపోయినా మీరు అనుమతి తీసుకుంటారు కానీ ఇది నీతివంతంగా ఖర్చు పెట్టాలని ఆయన అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ఖర్చుపెట్టాలని అన్నారు. ఆయనతో ఏకీభవిస్తున్నాను. ఈ ప్రభుత్వ ధ్యేయం ప్రభుత్వ లక్ష్యం అవినీతికి ఆస్కారం లేకుండా ఖర్చుపెట్టాలి. కానీ ఆరోపణలు చేసేవారిపైన ఉంటుంది. ఆరోపణలు చేయాలనుకుంటే వారికి అడ్డు ఏమి ఉంటుంది. పగలూ రాత్రి అనే తరతమబేధాలు అక్కర్లేదు. నేను నిన్న లెక్కవేశాను. అసలు పెండ్లికానివాడికి భార్యలేని వారికి ఐదుగురు పిల్లలు ఉంటే ఎవరికి చెప్తారు. రామయ్యగారిని వినయపూర్వకంగా అడుగుతున్నాను. మార్క్సిస్ట్ నాయకులు పెద్దలు, గౌరవనీయులు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్‌లో 16, 17 సంవత్సరాలుగా ముఖ్య మంత్రిగా వున్నారు. మార్క్సిస్ట్ అయినా అందరూ కూడా గౌరవించే పెద్దలలో ఒకరు. నాకూ ఆయనంటే గౌరవము. ఏదో ఎలక్ట్రిక్ సామానులు కొనడంలో ఆయన కొడుకు కుంభకోణం చేశారని అక్కడ ఆయన మీద ఆరోపణలు వచ్చాయి. వస్తూనే ఉంటాయి. నేను ఒక్కటే మనవిచేస్తున్నాను. ఆయన ఈమధ వచ్చింది కాబట్టి మా మీద వచ్చింది ఫరవాలేదు అని చెప్పే వాదన కాదు. ఆరోపణలు రావడం వేరు. ప్రభుత్వం నడక వేరనే మాట మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో అవినీతికి ఆస్కారం లేకుండా – ఎక్కడయినా అవినీతి కరమయిన విషయాలు జరిగాయనే మాట మా నోటీస్‌కి వచ్చినప్పుడు హౌజ్ కమిటీలాంటివి కానీ తగు విచారణ కానీ చేసి శిక్షను అమలుచేస్తూ నడపించడానికి ఎల్లపేళలా ప్రయత్నం చేస్తున్నాము. ముందు కూడా చేస్తామనే మాట మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రి రైతాంగానికి సంబంధించినంతవరకూ వారు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని భావించే వారిలో నేను ఒకణ్ణి. మిత్రులు ఒకటి, రెండు మాటలు అన్నారు. మిర్చి ధర, పత్తి ధర పడిపోయిందని అన్నారు. వారిని వెరిఫై చేయమని కోరుతున్నాను. అనుకొన్న రీతిలో ధరలు తగ్గాయనే మాట కాదు. ఎకనామికల్ ఫ్యాక్ట్స్, లేదా కంపారిటివ్‌గా ఎప్పుడో ఒకరోజు వచ్చిన ధర వచ్చిందా లేదా అనే మాట కాదు. ఇప్పుడు మిర్చి కానీ, పత్తికి గానీ ధాన్యానికిగానీ వేరుశనగకుగానీ రైతాంగానికి ఒక రకమయిన మంచిధరలే వున్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, రైతులకు గిట్టుబాటు ధర ఒక్కసారి ఆలోచించమనండి. ఈనాడు సూపర్‌వైజర్ వెరైటీ ధాన్యానికి రూ. 275/–లు చేసి కొనుగోలు చేయవలసిన పరిస్థితి ప్రభుత్వం పాటించింది. ఈనాడు ఎంతకు కొంటున్నారో ఒక్కసారి ఆలోచించమనండి. పత్తి రైతు వద్ద ఉన్నప్పుడు రూ. 1200/–, 1400/– అమ్మింది. అది వ్యాపారస్థుల దగ్గరకు వెళ్లాక పెరిగింది. టొబాకో నెల రోజులు డిలే అయింది, ప్లాట్‌ఫార్మ్స్ ఓపెన్ చేయక. ఎండుమిర్చి, పచ్చిమిర్చి ధర ఎంత ఉందో ఒక్కసారి ఆలోచించమనండి.

శ్రీ కె. రోశయ్య:– విద్యాధరరావు రేపు మాట్లాడుదురుకానీ కొన్ని అర్గ్యుమెంట్ చెప్పడానికి వీరికి శక్తి ఉంది అర్గ్యూ చేయడానికి అవకాశం వుంది. నేను అంత సమయాన్ని తీసుకోడానికి తయారుగా లేను. ఇది సందర్భం కాదు. నేను కౌంటర్ అర్గ్యుమెంట్

చెప్పడం మొదలుపెడితే ఇబ్బందిలో పడతారు అయన. దాని జోలికి నేను వెళ్లడం లేదు. నేను మనవిచేసేదేమంటే ప్రస్తుతం ధరలు సంతృప్తిగానే ఉన్నాయి. బాగా ఉందని చెప్పడం లేదు. ధాన్యానికి సంబంధించినంతవరకూ సూపర్‌ఫైన్ గానీ, ఫైన్‌గానీ, కోర్స్‌గాని ప్రభుత్వ మద్ధతు ధరలు ప్రకటించింది. దానికి తగ్గితే ఫుడ్ కార్పొరేషన్ విల్ గెట్ ఇన్ టు ది మార్కెట్. ఎక్కడయినా సరే ధాన్యం ధర మద్ధతు ధరకన్నా తగ్గింది అనే మాటవస్తే తప్పని సరిగా ఈ ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ వారిని ఎలర్ట్ చేసి అక్కడ పర్చేజ్ సెంటర్స్ పెట్ట డానికి ప్రయత్నం చేస్తాము, వీరి సమాచారం కోసం మనవిచేస్తున్నాను. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిని – ఈ మధ్య భారతదేశం మొత్తంమీద కేంద్ర ప్రభుత్వ గోడౌన్‌లలో రూ. 2 కోట్ల 22 లక్షల టన్నుల ఆహారదాన్యాలు నిలువ వున్నాయి. మా దగ్గర గోడౌన్‌లో స్థలం లేదు కాబట్టి ఆంధ్రప్రదేశంలో 30 లక్షల టన్నుల ప్రొక్యూర్‌మెంట్ అయిపోతే మాకు అక్కరలేదనే భావన వ్యక్తంచేసి వారి అంతర్గతమయిన కరెస్‌పాండెన్స్‌లో వారు వ్రాసుకుంటే ఈ వార్త నేనూ, జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రితో మనవిచేసిన తర్వాత ఆయన రియాక్ట్
3.10 అయి మా ఎదుటే ఫుడ్ కార్పొరేషన్, ఢిల్లీ వారితో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వంలో
ము. ప్రధానమంత్రి కార్యాలయానికి చెప్పి ఇది జరగడానికి వీలు లేదని, చెప్పాము. ఇది రైతులకు అనర్ధదాయకంగా ఉంటుందని, మీకు అవసరమైతే ఇక్కడ ఉన్న స్టాక్స్ మరొక చోటకు అయినా తరలించుకొని వెళ్లిపోయినా, ఇక్కడ గో డౌన్స్‌ని ప్రొవైడ్ చేయవలసినదే లేదు, అన్నపూర్ణ అయిన ఆంధ్ర దేశములో ధాన్యాగారమని పేరుపడ్డ ఈ రాష్ట్రంలో మేము వద్దన్నా మీరు కావాలని తీసుకువెళితే, అయ్యా తక్కువగా బెంగాల్‌లో తీసు కొన్నారు. తమిళనాడులో తీసుకొన్నారు, ఉత్పత్తి మనంత అయిన కానీ మమ్మల్ని వదలి పెట్టేరేమంటే, లేదు లేదని కావాలని ప్రొక్యూర్ చేసినది మీరు, ఈ రోజు రైతులు పండించి నది ధర రావలసివస్తే మరొక మార్కెట్ లేదంటే, మాకు అక్కరలేదంటే కుదరదని మీరు తీసుకోవాలని వారికి నచ్చ చెప్పాము. మళ్లీ మాట్లాడి ధాన్యాన్ని ప్రొక్యూర్‌మెంట్ ధర పడి పోకుండా, దానికి తగ్గకుండ, ధర చెల్లించేలాగా చూడడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. మరొకసారి కూడా అనేకమంది సలహాలు ఇచ్చారు, బహుశా రేపు, ఎల్లుండి మీరే కాకుండా ఇంకా చాలా మంది ఇచ్చేవారు వున్నారు, అన్ని సలహాలు వీరాము. ఈ రెండు ద్రవ్య వినియోగపు బిల్లును ఆమోదించమని ఈ సభను ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, అధ్యక్షా....

శ్రీ కె. రోశయ్య:– ఒక మనవి, ఒక్క క్లారిఫికేషన్‌తోనే ఇది ఆగదు. ఇప్పుడు సమయం 3.11 నిమిషాలు అయ్యింది, మళ్లీ తిరిగి 4.00 గంటలకు సమావేశం కావాల్సి ఉంది.

(అంతరాయం)

THE ANDHRA PRADESH APPROPRIATION BILL, 1994

Mr. Speaker:- The question is:

"The Andhra Pradesh Appropriation Bill, 1994 be taken into consideration."

"The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1994 be taken into consideration."

The motions were adopted and the Bills were considered.

CLAUSES 2, 3, SCHEDULE, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE

Mr. Speaker:- The question is:

"That Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bills."

The motion was adopted and Clauses 2, 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bills.

Sri K. Rosaiah:- Sir, I beg to move:

"The Andhra Pradesh Appropriation Bill, 1994 be passed."

"The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1994 be passed."

Mr. Speaker:- Motions moved.

(Pause)

The question is:

"The Andhra Pradesh Appropriation Bill, 1994 be passed."

"The Andhra Pradesh Appropriation (No. 2) Bill, 1994 be passed.

The Motions were adopted and both the Bills were passed.

PASSED (TWO BILLS)

1993, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ బిల్లు (1993 సం.పు 29వ నెం. ఎల్.ఏ. బిల్లు) (విశేష సమితి నివేదించిన రూపంలో)

Sri D.K. Samarasimha Reddy:- Sir, I beg to move:

"The Andhra Pradesh Panchayat Raj Bill, 1993 as reported by the Select Committee be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో 73, 74వ రాజ్యాంగ సవరణ వచ్చిన పిదప రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన పిమ్మట ఉన్నటువంటి పంచాయతీ రాజ్ చట్టాన్ని ఒక సమగ్ర చట్టముగా ఏ విధంగా గ్రామ పంచాయతీ అని ఒక చట్టము, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్‌లో ఉన్నటువంటి ఒక చట్టము, రెండు వేరు వేరు చట్టాలు ఎన్నో కోర్టు తీర్పులతో ఎన్నో ఇబ్బందులలో ఉన్న వ్యవస్థలన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఒక సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించుకొని చేసినటువంటి ఎన్నో కార్యక్రమాల ఫలితంగా ఈనాడు 73వ రాజ్యాంగ సవరణలో ఉన్నటువంటి ఎన్నో అంశాలను పొందుపరుస్తూ ఒక సమగ్ర చట్టాన్ని ఈనాడు ప్రవేశపెట్టడం జరిగింది. శాసన భలో ఈయొక్క బిల్లు ప్రవేశపెట్టిన పిదప శాసనసభ ఆమోదముతో సభ్యుల కోరికపై దీనిని సెలక్ట్ కమిటీకి నివేదించడం జరిగింది. సెలక్ట్ కమిటీ పరిశీలనలో పలు అంశాలు చేసుకొన్న పిదప సెలక్ట్ కమిటీ దాదాపు దీంట్లో తీసుకొన్న అనేకమైన నిర్ణయాల ఫలితంగా, 17 సిటింగ్స్ చేసిన పిదప రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో పలువురు పంచాయితీ వ్యవస్థతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం వున్న వ్యక్తులు కలిసి తాము ఇచ్చిన సలహాలు స్వీకరించాలని కోరిన దానికి అనుగుణంగా వారి సలహాలను దృష్టిలో ఉంచుకొంటూ మొత్తము మీద ఏకగ్రీవంగా ఈ పంచాయితీ రాజ్ బిల్లు పై సెలక్ట్ కమిటీ రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. కొన్ని అంశాలపై మాత్రం ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు తెలుగుదేశం పార్టీ వారు కొన్ని అంశాలపై డిసెంట్ నోట్, సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం.)కి చెందిన వారు కొన్ని అంశాలపై డిసెంట్ నోట్ ఇవ్వడం జరిగింది. ప్రధానముగ డిసెంట్ నోట్ అంటూ ఉండడం స్థానిక సంస్థలకు పార్టీల పరంగా ఎన్నికలు జరపాలా? పార్టీరహితంగా ఎన్నికలు జరపాలా అన్న దానిని తర్జనభర్జనలు జరిపిన పిదప ప్రభుత్వం దీనిని పార్టీరహితంగా జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి డిసెంట్ ఈ మూడు రాజకీయ పక్షాలు ఇవ్వడం జరిగింది. మిగతా అందరూ ఏకగ్రీవంగా సుముఖత వ్యక్తం చేయడం జరిగింది. అని గౌరవ సభ్యుల దృష్టికి తెస్తున్నాను. దానితోబాటు అధ్యక్షా, పార్టీరహిత ఎన్నికయా అన్న నిర్ణయం ఒక అంశం కాగా, ఇంకా ఒక అంశం ఏమంటే మండల పరిషత్, జిల్లా పరిషత్ పేర్ల విషయంలో ఒక డిసెంట్ ఇవ్వడం జరిగింది. 73వ రాజ్యాంగ సవరణలో అన్ని అంచలకు ఒక గ్రామపంచాయితీ రెండవ అంచ కూడా ఇంకొక పంచాయితీ, మూడవ అంచ కూడా ఇంకొక పంచాయతీ అనే మెథడ్స్‌లో పంచాయితీ అనే డెఫినిషన్ గురు ఉంచుకొని బిల్లులో గ్రామ పంచాయితీ, జిల్లా ప్రజాపరిషత్ ఉంచగా దానిని సెలక్ట్ కమిటీలో మండల పంచాయితీ అనే
3-20 పదాలు మండల పరిషత్‌గా మార్చాలని కొందరు సభ్యులు సూచించారు. జిల్లా పంచాయితీ
మ. పోయి జిల్లా పరిషత్‌గా పెట్టమని కొందరు సభ్యులు సూచించారు. అలాగే మండల

పంచాయితీ మండల పరిషత్తుగానూ, జిల్లా పంచాయితీలను జిల్లా పరిషత్తుగా బిల్లులో పొందుపరచడం జరిగింది॥ కానీ ఇందులో ప్రధాన ప్రతిపక్షం వాళ్లు (టి॥డి॥పి॥) వాళ్లు మండల ప్రజా పరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తుగా – ప్రజా అని కూడా చేర్చమని కోరారు॥ తర్జనభర్జనల అనంతరం అది మండల పర్షిషత్తు, జిల్లా పరిషత్తు అంటేనే బాగుంటుందని దానిని పెట్టడం జరిగింది॥ అంతే తప్ప వేరేమీ కాదని మనవిచేస్తున్నాను॥ దాని మీద కూడా ఒక డిసెంట్ నోట్ యివ్వడం జరిగింది॥ ఈ 3 అంశాలపై డిసెంట్‌లు అన్నారు॥ మొత్తం మీద ఈ డిస్క్వాలిఫికేషన్ ఆఫ్ కాన్‌డిడేట్స్‌లో డ్రింక్స్‌కు అలవాటు పడిన వారు, నార్కొటిక్స్‌కు అలవాటు పడిన వారిని మోరల్ గ్రౌండ్స్ క్రింద శాశ్వతంగా డిస్క్వాలిఫై చేయడానికి ఒక అంశాన్ని వారు సలహా యిచ్చారు॥ దానిని కూడా పొందుపరచలేకపోయినందుకు వారు (టి॥డి॥పి॥ వారు) తమ వ్యతిరేకతను తెలిపారు॥ వీటితోబాటు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒక బెనిఫిషియరీ కమిటీ అని వుంది, దీనిని చట్టంలో ఎలాగ పొందుపరుస్తున్నారన్నది, ఏర్పాటుచేస్తారన్నది చెప్పాలి అనీ కూడా తెలుపనందుకు వారు ఒక డిసెంట్ తెలిపారు॥ ఒక్క టి॥డి॥పి॥ వారు తప్ప వేరే ఎవరూ, ఏ రాజకీయ పార్టీలూ వీటిని గూర్చి తెలుపలేదు॥

శ్రీ కె॥ విద్యాధరరావు:– బెనిఫిషియరీ కమిటీ గూర్చి కొంచెం క్లియర్‌గా చెప్పండి॥

శ్రీ డి॥కె॥ సమరసింహారెడ్డి:– వీటితో సెక్షన్ 25 – ఎఫ్‌లో విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అన్న పదాన్ని యాడ్ చేయవలసిందిగా వారు కోరారు॥ అంటే గ్రామ పంచాయతీ మీటింగులో విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరును మరియు రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఆఫీసరును కూడా పిలిచి, రెవిన్యూ, వారిని కూడా దీని క్రింద తీసుకురావలసిందిగా వారు కోరారు॥ దానిని పొందుపరచలేదని దానిని ఒక డిసెంట్‌గా వచ్చింది॥ ఇకపోతే గ్రామ పంచాయతీ, మండల పంచాయతీ గూర్చి మీకు తెలుసు; జిల్లా పంచాయతీ అధికారిని ఒకరు వుంటారు॥ ఈ జిల్లా పంచాయతీ అధికారిని, వారిని స్పెసిఫిక్‌గా – స్పష్టంగా డిస్పోజల్ ఆఫ్ ఛైర్మన్ ఆఫ్ ది జిల్లా పరిషత్తు కంట్రోలులో పెట్టవలసిందిగా వారు కోరారు॥ అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని పంచాయతీ వ్యవస్థ, డెవలప్‌మెంట్ యాస్పెక్ట్‌లో డీలే చేస్తుంది॥ రెవిన్యూ వ్యవస్థ, రెగ్యులేటరీ వ్యవస్థలో డీలే చేస్తుంది॥ ఈ రెండింటికి మధ్య జిల్లా కలెక్టరు సంధానకర్తగా – ఒక న్యూడల్ ఏజన్సీగా వుంటారు॥ యం॥టి॥ రాజు రిపోర్టుకు అనుగుణంగా, ఇంతకు ముందు అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్‌కు వచ్చిన కొన్ని రిపోర్టులను, నివేదికలను దృష్టిలో వుంచుకుంటూ జిల్లా కలెక్టరుకు, జిల్లాలో వున్నటువంటి పట్టును దృష్టిలో వుంచుకుని న్యూడల్ ఏజన్సీగా పంచాయతీ రాజ్ వ్యవస్థను, రెగ్యులేటరీ వ్యవస్థకు మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తూ చేస్తున్న దానికనుగుణంగా రాష్ట్రంలో పంచాయతీ రాజ్ కమీషనర్‌కు వున్నటువంటి అధికారాలన్నింటినీ ప్రతి జిల్లాలో కూడా డెలిగేట్ చేస్తూ జిల్లా కలెక్టరుకు కమీషనర్ పవర్స్ డెలిగేట్ చేయడం జరిగింది॥ అలా కమీషనరు క్రింద డి॥పి॥ఓ॥ ఫంక్షన్ చేస్తున్నాడు॥ జిల్లాపరిషత్తు డి॥పి॥ఓ॥ నిర్వర్తించే విధానాలకు, దీనికి సంబంధం ఉండదు కాబట్టి ఆయన డైరెక్టుగా కలెక్టరు క్రింద ఉండేటట్లు పెట్టడం జరిగింది॥ అలా జిల్లాపరిషత్

ఛైర్మన్ క్రింద పెట్టడానికి వీలులేదన్న ఒక డిసెంట్‌కు కూడా వారు నోట్ యివ్వడం జరిగింది· ఇక జిల్లా పరిషత్ రెజల్యూషన్స్ ఇంప్లిమెంటేషన్స్ ఆన్సరబిలిటీ విషయంలో వారు for the purpose of implementation of the resolutions of the Zilla Parishad, accountability will be there for the C.E.O. (Chief Executive Officer). He should be kept in direct administrative control. అనే విషయమే సి·ఇ·ఓ· should be kept in direct administrative control. ఛైర్మన్ అన్నప్పుడు అడ్మినిస్ట్రేటివ్‌గా పంచాయత్ వ్యవస్థను నిర్వహించే తీరు దృష్టిలో వుంచుకుంటూ చట్టంలో పొందుపరుస్తూ ఛైర్మన్‌కు యిచ్చిన అధికారాల పరిధిలో యివి వస్తాయి అన్న ఉద్దేశ్యంతో అక్కౌంటబిలిటీ is enough. It is not administrative control. అన్న ఉద్దేశముతో దీనిని పెట్టడం జరిగింది· ఇది పొందుపరచనందుకు కూడా ఒక డిసెంట్ నోట్ యివ్వడం జరిగింది· ఇకపోతే స్టేట్ లెవెల్‌లో డెవలప్‌మెంట్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసి జిల్లాపరిషత్ ఛైర్మన్‌లనందరినీ డెవలప్‌మెంట్ కమిటీలో సభ్యులుగా, దానికి సి·ఎం·ను ఛైర్మన్‌గా, పంచాయితీరాజ్ మినిస్టర్‌గారు వానికి కన్వీనర్‌గా ఉండేటట్లుగా ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిందిగా సలహా యిచ్చారు· గౌరవనీయ సభ్యుల సలహాను సెలక్ట్ కమిటీలో పొందు పరచడానికి అంగీకరించలేఉదని కూడా ఒక డిసెంట్ టి·డి·పి· వారు యివ్వడం జరిగింది· అలాగే డ్రైరీ ప్రెసిడెంట్స్‌ను కూడా జిల్లా పరిషత్తులో సభ్యులుగా చేయమని వారడిగారు, కానీ డెయిరీ ప్రెసిడెంట్స్ రాష్ట్రం అంతటా లేరు, కొన్ని చోట్ల మాత్రమే వున్నారు· మరి వాళ్లను యిందులో తీసుకురావడానికి వున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకుంటూ జిల్లా పరిషత్‌లో సభ్యులుగా చట్టప్రకారం కేంద్రీయ బ్యాంకు వారిని, కేంద్రీయ సంస్థల వారినీ, అలాగే డిస్ట్రిక్ట్ కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వాళ్లనూ తేవడం జరిగింది· ఎందుకంటే ప్రతి జిల్లాలో వారు వుంటారు కాబట్టి· ఆర్టికల్ 14కు సంబంధించి దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి సభ్యత్వం యివ్వలేకపోయినందుకు కూడా టి·డి·పి· వారు డిసెంట్ యిచ్చారు· అలాగే సర్పంచ్ రెంట్ ఆఫ్ అప్పీల్-చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఏ పద్ధతిలో రివిజినల్ పవర్స్ కూడా యివ్వాలని అన్నారు· దానిని ఒప్పుకోలేదు· డిస్ట్రిక్ట్ సెలెక్ట్ కమిటీలో ఏమీ చెప్పలేదని అన్నారు· ప్రధానంగా ఈ చట్టంలో నేను కొన్ని విషయాలు తమ దృష్టికి తేసుకురావాలి· అంటే ఒక కాంప్రెహెన్సివ్ లెజిస్లేషన్‌గా చట్టంలో రావలసింది, చట్టంలో రావాలి, రూల్ మేకింగ్ పవర్స్ క్రింద రూల్స్‌లో రావలసినది రూల్స్‌లో రావాలి· చాలామటుకు ఇనెబిలిటీగా ప్రొవిజన్ రూల్స్ ప్రకారం దాని క్రింద ఏర్పాటుచేసే ధోరణి తప్ప వేటినీ తీసివేసే సమస్య ఉత్పన్నం కాదు· రూల్స్ యిస్యూ చేసినా రూల్స్ మళ్లీ శాసనసభకు వస్తాయి కాబట్టి బిల్ ఏదో వాల్యూమ్‌నిస్ కారాదు· కాంప్రెన్సివ్‌గా వుండాలన్న విషయాలను ప్రాక్టికల్‌గా దీనిని పొందుపరచాలన్న ఉద్దేశ్యంతో, ఒక ప్రాగ్మెటిక్ వ్యూతో ఈ బిల్లు రూపొందించాము· సభ్యులంతా దీనిని ఆమోదించాలి·

శ్రీ ఎం· ఓంకార్:- మీరు సెలెక్ట్ కమిటీకి పోయిన తరువాత చేసిన మార్పులమీద ప్రధానంగా చెప్పండి· దాని వివరణ....

శ్రీ డి॰కె॰ సమరసింహారెడ్డి:– దానికే వస్తున్నాను॰ బిల్లులో ప్రధానంగా వున్నటు వంటి అంశాలు॰ గ్రామ పంచాయతీ ఎన్నికలు డైరెక్టుగా వుండాలా? లేకపోతే ఇన్‌డైరెక్టుగా వుండాలా అన్నది॰ మొట్టమొదట నేను శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టి నప్పుడు సర్పంచ్ ఎన్నిక ఇన్‌డైరెక్ట్ మెథడ్‌లో జరపాలని పెట్టడం జరిగింది॰ వీకర్ సెక్షన్స్‌కు సంబంధించిన రూరల్ ఏరియాకు సంబంధించిన వాళ్లనూ ఇద్దరిని నామినేట్ చేయడానికి వుండే పద్ధతిలో ఈ పట్టంలో పొందుపరచడం జరిగింది॰ దీనితోబాటు మండల ప్రజా పరిషత్‌లో గ్రామ పంచాయితీకి చెందిన సర్పంచుల సభ్యులుగా వాళ్లే వుండాలా లేదాన్నదీ, అలాగే మండల ప్రజా పరిషత్ వాళ్లు జిల్లా పరిషత్తులో సభ్యులుగా వుండాలా లేదాన్నది ప్రధానాంశంగా అందరి దృష్టిలో ఉంది॰ సెలెక్టు కమిటీలో దీని గూర్చి తీవ్రంగా చర్చలు జరిపి అందరి అభిప్రాయాలు సేకరించిన అనంతరం Government has an open mind. It is not there with a closed mind. We are prepared to receive your valuable suggestions. Whatsoever comes from the Floor Leaders which are acceptable definitely will be made part and parcel of this enactment. నేను ఆరోజు శాసనసభ గౌరవ సభ్యులకు మనవిచేసాను॰ ఆ ప్రకారంగా తీసుకున్న తరువాత This Bill indicates open-mindedness of the Government. అని కూడా నేను మనవిచేస్తున్నాను॰ ఇందులో సభ్యుల కోరిక ప్రకారం శాసన సభలోగానీ, బయటగానీ ఎవరైనా సరే వ్యక్తపరచిన అభి ప్రాయాలను ప్రత్యక్షంగాగానీ, పరోక్షకంగాగానీ పంచాయతీరాజ్ వ్యవస్థతో సంబంధం వున్న వాళ్లు ఇచ్చిన సలహాలను దృష్టిలోపెట్టుకుని గ్రామ పంచాయితీ సర్పంచ్‌ని నేరుగా ప్రజలే ఎన్నుకునే పద్ధతిని సెలెక్ట్ కమిటీ రెకమెండ్ చేసి సభ్యుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందుపరచడం జరిగింది॰ అలాగే ఇద్దరు సభ్యులను నామినేట్ చేసే పద్ధతిని కూడా తీసువేయడానికి కమిటీ బిల్లులో రెకమెండ్ చేయడం జరిగింది॰ మండల ప్రజా పరిషత్‌లో గ్రామ సర్పంచ్‌లను పర్మినెంట్ ఇన్వయిటీస్‌గా పెట్టే పద్ధతిలో లింక్ యివ్వడం జరిగింది॰ జిల్లా పరిషత్తు, మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులను పర్మినెంట్‌గా ఇన్వయిటీస్‌గా అక్కడ కూడా వుండేటట్లుగా ప్రతి మీటింగ్‌కూ వాళ్లు హాజరు అయ్యేటట్లుగా కూడా వాళ్లకు అవకాశం కల్పించడం జరిగింది॰ అధ్యక్షా, శాసనసభ్యులకు ఇంతకుమునుపు ఒక 3·30
నియోజకవర్గంలో 5 మండలాలు ఉంటే ఒక మండలంలో శాసన సభ్యునిగా సభ్యులకు ఉండే మ॰ పద్ధతి ఉండేది॰ ఈ బిలుఉల్లో శాసనసభ్యులకు ఒక నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉంటే అన్ని మండలాల్లో సభ్యత్వం ఇస్తూ పొందుపరచడం జరిగింది॰ అలాగే జిల్లా పరిషత్తులో ఎం॰పి॰లకు కూడా అదే పద్ధతిలోపల పొందుపరచడం జరిగింది॰ అన్నిటిని మించి ప్రధానంగా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులు, స్త్రీల పట్ల కనిపిస్తున్నటువంటి ప్రత్యేకమైన శ్రద్ధ చిత్తశుద్ధికి నిదర్శనంగా కనిపిస్తుంది॰ రాజ్యాంగ సవరణలో వాటితోబాటు అదనంగా కూడా కొన్ని రక్షణలు కల్పించి రిజర్వేషనలు పొందుపరచడం జరిగింది॰ హరిజనులకు ఇంతవరకు ఉన్నటువంటి 16 శాతం నుంచి 18 శాతానికి, గిరిజనులకు 6 శాతం నుంచి 8 శాతానికి మార్చడం జరిగింది॰ వీటితోబాటుగా వెనుకబడిన తరగతుల వారికి 1/3 అంటే 33·33 శాతం రిజర్వేషనులు పనులు పొందుపరచడం

జరిగింది· అన్నీ విషయాలలోను స్త్రీలకు 1/3 రిజర్వేషనలు వచ్చే పద్ధతిలోపల గ్రామ పంచాయితీలో, మండల పరిషత్తులో, జిల్లా పరిషత్తులో, ఎస్·సి·, ఎస్·టి·, బి·సి·లకు జనరల్‌గా 1/3 వంతు వచ్చే పద్ధతిలోపల ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది· అంతే కాకుండా మెనారిటీస్‌కు సంబంధించి నా స్నేహితులు మస్కతిగారు, జానీగారు, షబ్బీర్ అలిగారు, బయటనుంచి ఎంతోమంది వచ్చి అడిగారు· మేము ఎన్నికల్లో నిలబడి గెలవలేము, మెనారిటీస్‌కు ఏదో పద్ధతిలో ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు· అందుకొరకు మండల పరిషత్తులో మెనారిటీస్‌కు సంబంధించి ఒక సభ్యున్ని కోఆప్షచేసుకోడానికి ఇందులో పొందుపరచడం జరిగింది· జిల్లా పరిషత్తులో ఇద్దరు సభ్యులను కోఆప్ట చేసుకొనే పద్ధతిలో ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది· ప్రధానమైన అంశం – జిల్లా పరిషత్తులో 7 స్టాండింగ్ కమిటీలు వున్నాయి· 7 స్టాండింగ్ కమిటీలలో కూడా ఛైర్మన్‌కే మొత్తం స్టాండింగ్ కమిటీల్లో – ప్రతి సభ్యునికి ఏదో ఒక స్టాండింగ్ కమిటీలో మెంబర్ షిప్ వచ్చే విధంగా నామినేట్ చేస్తే ఛైర్మన్స్ ఆఫ్ ది స్టాండింగ్ కమిటీస్ నామినేట్ చేసే అధికారం పొందుపరచడం జరిగింది· జిల్లా పరిషత్తు ఛైర్మన్‌కు అధికారం కట్టబెట్టడం జరిగింది· ఇంతవరకు లేనిది – మొదటి పర్యాయంగా రెండు స్టాండింగ్ కమిటీలు స్త్రీల కొరకు ప్రత్యేకంగా రిజర్వేషన్ చేయడం జరిగింది· ఈ బిల్లులో చాలా అంశాలను పాత బిల్లు మీద ఎంతో ప్రయోగాత్మకంగా మార్పులు కూడా ప్రాగ్మెటిక్ వ్యూతో తీసుకురావడానికి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసినటువంటి బిల్లులో 73 రాజ్యాంగ సవరణలవల్ల కొన్ని కొత్త అంశాలను అదనంగా జోడించవలసివచ్చింది· అది ఏమిటంటే రెండవ అంచపు మూడవ అంచపు గ్రామ పంచాయతీకి టెరిటోరియల్ కానిస్టిట్యూయన్సీ ఫారంచేయవలసి ఉంటుంది· అది తెలుగులో ప్రాదేశిక నియోజకవర్గం అంటారు· గ్రామ పంచాయతీలో వార్డులు అంటూ ఉంటాయి· జనాభాప్రాతిపదికనే మెంబర్స్ వస్తారు· ఎన్ని వార్డులు వస్తాయో నిర్ణయిస్తూ ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది· మండలి పరిషత్తులో కావలసివస్తే 3 వేల నుంచి 4 వేల వరకు చేస్తే బాగుంటుందని సెలక్ట్ కమిటీలో ఉన్నటువంటి సభ్యులు అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు· బిల్లులో 5వేల వరకు ఒక ప్రాదేశిక నియోజక వర్గం అనుకున్నాము· కాని సభ్యుల కోరిక మేరకు అందరూ 3 వేల నుంచి 4 వేల వరకు ఉంటే బాగుంటుందనే పద్ధతిలో సలహా ఇచ్చారు· ఆ సలహాను అంగీకరిస్తూ ప్రాదేశిక నియోజకవర్గం ఏర్పాటు చేయడానికి ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది· ప్రతి మండలం ఒక ప్రాదేశిక నియోజకవర్గం జిల్లా పరిషత్తుకు ఉండేటట్లు ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది· ఇదే పద్ధతిలో పవర్స్ ఆఫ్ ది డివల్యూషన్ 3 లెవెల్స్‌లో 73 రాజ్యాంగ సవరణలో 11వ షెడ్యూల్డులో ఇన్‌టర్‌డ్యూస్ చేశారు· 11వ షెడ్యూలు క్రింద 29 సబ్జెక్ట్‌ను పంచాయతీరాజ్ వ్యవస్థకు కట్టబెట్టినారు· 29 సబ్జెక్ట్‌ను కానిస్టిట్యూషన్ ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థకు కట్టబెట్టడం జరిగింది· గ్రామ పంచాయతీలో అదనంగా ఫంక్షనల్ కమిటీలు కొన్ని ఏర్పాటుచేశాము· ఫంక్షనల్ కమిటీలలో హెల్త్ శానిటేషన్, రూరల్ వాటర్ సప్లై ఫ్యామిలీ ప్లానింగ్, ఆ గ్రామంలో అవసరమైనటువంటి కొన్ని చర్యలు తీసుకొనే పద్ధతిలోపల ఫంక్షనల్ కమిటీలు కూడా ఏర్పాటుచేయడానికి ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది· సర్పంచికి ప్రధానంగా ఒక ఇబ్బందికరమైన అంశం ఉంది·

మూడు మాసాలలో సర్పంచ్ మీటింగు జరపకపోతే సెక్షన్ 25(2) ఆటోమ్యాటిక్‌గా డిస్ క్వాలిఫికేషన్ ఇన్‌కర్ అయ్యేవాడు॥ ఈ డిస్‌క్వాలిఫికేషన్ ఇన్‌కర్ కావడానికి నోటీసు ఇచ్చి ఆర్డరు పాస్ చేయాలా లేకపోతే వూరికే తెలిపితే చాలా అనే అంశం మీద ఫుల్‌బెంచ్ సుప్రీం కోర్టు దాకా ఈ అంశాన్ని తీసుకుపోవడం జరిగింది॥ ఫుల్ బెంచి తీర్పు ప్రకారం అది ఒట్టి ఇంటిమేషన్ మటుకే నోటీసు ఇచ్చి ఎంక్వైరీ చేయవలసిన అవసరం లేదు అన్నారు॥ మనం పెద్ద ఎత్తున రిజర్వేషన్లు పేద వర్గాలకు, వెనుకబడిన తరగతులకు హరిజనులకు, గిరిజనులకు ఇస్తున్నాము॥ ఎంతోమంది చదువురానటువంటి వారు, చట్టం తెలీయనటు వంటి వారు ఉంటారు॥ వాళ్లు ఈ డిస్‌క్వాలిఫికేషన్‌కు సఫర్ అవడం, వాళ్లను తీసివేయడం, మరల అపీలుకు రివిజన్‌కు పోవడం ఎన్నో ఇబ్బందులకు గురి అవుతూ ఉంటారు॥ ఆ అంశం నుంచి కూడా వాళ్లకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆ పాత చట్టంలో ఉన్నటు వంటి అంశాన్ని కూడా తీసివేయడం జరిగింది॥ ఇందులో మీటింగ్ కన్వీన్ చేయవలసిన బాధ్యత ఆ గ్రామంలో ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుది॥ పెద్ద పంచాయతీ అయితే ఆటోమ్యాటిక్‌గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉంటారు॥ కొన్ని పంచాయతీలకు వి॥డి॥ఓ॥ ఉండి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేనిచోట అక్కడ యాక్టు గ్రూపు అవసరం చట్టంలో పొందుపరచడం జరిగింది॥ ఈ యొక్క మీటింగ్ కన్వీన్ బాధ్యత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మీద పెట్టడం జరిగింది॥ అలాగే మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులలో బాధ్యత సంబంధించినటువంటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు మీద పెట్టడం జరిగింది॥ ఇది ప్రధానంగా పేదవర్గాలకు కావలసి నటువంటి రక్షణ ఇచ్చి సత్సంకల్పంతో అయొక్క చట్టంలోని ఇబ్బందులు తొలగించి ఈ చట్టంలోపల పొందుపరచడం జరిగింది॥ ఎన్నో వివరాలతో, మార్పులతో గ్రామ పంచాయితీ ఆదాయాన్ని పెంపొందించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థకు కావలసినటువంటి ఆదాయం సక్రమంగా అందించడానికి ఒక ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటుచేయడానికి అందులో ఎంతమంది సభ్యులు ఉండాలనేది ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది॥ వీటితోబాటు ఎన్నికలు ఎలా నిర్వహించాలి, ఎన్నికల నిర్వహణలో శాసనసభకు, పార్లమెంటుకు 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఖచ్చితంగా జరుగుతాయో పంచాయతీరాజ్ వ్యవస్థకు కూడా ఒక ఎలక్షన్ కమీషన్ ఏర్పాటుచేసే పద్ధతిలో దాని వివరాలు రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది॥ ఈ బిల్లు పాస్ అయిన తక్షణమే దానిని రాష్ట్రపతి ఆమోదానికి పంపవలసి ఉంటుంది॥ రాష్ట్రపతి ఆమోదం అయిన విమ్మట ఒక సంవత్సరం కాలంలోపల ఎలక్షన్స్ ఖచ్చితంగా జరిపితీరవలసిందే అనే అంశాన్ని దీనిలో పొందుపరుచడం జరిగింది॥ ఎట్టి పరిస్థితులలోను పోస్టుపోను చేయడానికి వీలులేదు॥ ప్రభుత్వం పరిస్థితిని అంచనా వేసుకొన్న పిదప సభ్యులు సభ్యత్వాన్ని పరిగణలోనికి తీసుకొన్న పిదప ఎలక్టోరోలు లిస్టు తయారుచేయవలసి వుంటుంది॥ రిజర్వేషన్లుకు సంబంధించి ఎన్యూమరేషన్ చేయ వలసి వస్తుంది॥ ఎన్నికలు జరపడం అంటే అది వూరకే ఇలా చేసినామని చెప్పడానికి వీలు లేదు॥ ఓటర్లు లిస్టు తయారుచేయడం అంటే తమకు తెలుసు॥ ఎలక్షన్ కమీషన్, గవర్న మెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు ఏమంటారు॥ మేము తయారుచేసినటువంటి లిస్టు మీరు తీసుకోడానికి వీలులేదు॥ మీరు సపరేట్‌గా ఎలక్టరోలు లిస్టు చేసుకోండి అంటున్నారు॥ 3·40 ఎలక్టోరోల్ లిస్టు తయారుచేయాలని అన్నప్పుడు ఎన్యూమరేషన్ చేసుకోవలసి వస్తుంది॥ మ॥

కొత్తగా ఎవర్నైనా ఈ యాక్టు అయిన తరువాత ఓటర్లుగా రిజిస్టరు అవుతామనే వారికి అవకాశం ఇవ్వవలసి వస్తుంది· తీసివేయవలసిన వారిని తీసివేయవలసి వస్తుంది· ఈ పద్ధతిలో చేయవలసిన దానిని పూర్తిచేసుకొని ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుంది· ఇది 3 నెలలలో అయిపోతుందా, 3 నెలలో చేసుకోవచ్చా? మాగ్జిమం పీరియడ్ ఒక సంవత్సరం· ఒక సంవత్సరం కన్నా ఎక్కువ దాటడానికి వీలులేకుండా ఇందులో పొందుపరచడం జరిగిందని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తున్నాను· ఈ బిల్లుకు సెలక్ట్ కమిటీలో చక్కగా సహకరించారు· చాలా బాగా సలహాలు ఇచ్చారు· అందరి సలహాలను పొందుపరుస్తూ రూపొందించిన బిల్లు ఇది· ఫ్యామిలీ ప్లానింగ్ గురించి అడిగారు· ఫ్యామిలీ ప్లానింగ్‌కు సంబంధించి – ఈ చట్టం అయిన ఒక సంవత్సరం తరువాత ఇద్దరిని మించి సంతానం కన్నటువంటివారికి డిస్‌క్వాలిఫికేషన్ తెచ్చే పద్ధతిలో చట్టంలో ప్రవేశపెట్టడం జరిగిందని మనవిచేస్తున్నాను· ఇది ఆల్‌మోస్ట్ యూనానిమస్ బిల్లు, యునానిమస్ రిపోర్టు· ఇది మిగతా రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉండే పద్ధతిలో This is a Bill of Andhra Pradesh people, and it is a matter of pride for everybody in Andhra Pradesh Legislature. అనే ధోరణిలో మనమందరం దీనిని ఆమోదించుకుందామని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, విలేజి బెనిఫిషరీ కమిటీ గురించి చెప్పలేదు· అది ఏ విధంగా కానిస్టిట్యూట్ అవుతుంది, ఎంతమంది మెంబర్స్ ఉంటారు, ఎలాగ ఎలక్ట్ అవుతారు, ఆ బెనిఫిషరీ కమిటీ ఫంక్షన్స్ ఏమిటి?

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, ఓటర్ల లిస్టు విషయంలో – కేంద్ర ప్రభుత్వం వారు జనరల్ ఎన్నికలకోసం తయారుచేసిన ఓటర్ల లిస్టు వాడుకోకూడదని అన్నారు· అదేమి పద్ధతి? ఇంతవరకు ఆ లిస్టును ఆధారం చేసుకొని మనం గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిపాము కదా? అటువంటప్పుడు అదే ఓటర్స్ లిస్టు కాకుండా ఇంకొక ఓటర్ల లిస్టు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? కానిస్టిట్యూషన్‌కు ఇది ఏమైనా బ్రేండింగా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, పెద్దలు ఓంకార్‌గారు వ్యక్తపరచినటువంటి అభిప్రాయంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తాను· కాని అక్కడ ఉన్నటువంటి పెద్దలు శేషన్‌గారు దానిని తీసుకొనడానికి వీలులేదు, ఎలక్షన్ కమీషనర్‌గా నాకున్నటువంటి హక్కు ఇది, నేను ఈవిధంగా ఉత్తర్వు ఇస్తున్నాను అని వారినుంచి ఉత్తర్వులు వచ్చాయి· అది ఇబ్బందికరంగా వచ్చింది కనుక i have to take them into confidence. Let them first know my difficulty.కనుక మీముందు నేను మనవిచేసాను అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను· అక్కడున్నటువంటి ఇబ్బందులు మీకు తెలుసు· ఇప్పుడు సెపరేట్‌గా మనం పేరు మార్చి కొత్త లిస్టు అని తయారుచేయాలి· కొత్త లిస్టు అని తయారుచేసినపుడు చట్టం క్రింద కొత్తగా ఓటర్లుగా చేరేవారికి నోటీసు, అవకాశం ఇవ్వాలి· తీసివేయవలసిన వారికి తీసివేయడానికి అవకాశం ఇవ్వాలి· Some process has

to go on and we have to complete that process. అది లేకుండా చేస్తే చట్టం ముందు నిలబడదని తమకు తెలిసినటువంటి అంశమే॥ కనుక నేను అది మనవిచేసాను॥ శ్రీ విద్యాధరరావుగారు విలేజీ బెనిఫిషరీ కమిటీ సంగతి అడిగారు॥ విలేజి బెనిఫిషరీ కన్‌సెప్షన్ అనేది పశ్చిమ బెంగాల్‌లో క్యాబినెట్ సబ్ కమిటీ టూర్ చేసిన సందర్భంలో తెలుసుకొనడం జరిగింది॥ గ్రామానికి సంబంధించినటువంటి డెవలప్‌మెంట్ వర్క్సును చేబట్టే విధానంలో ఆలస్యం జరగకుండా ఖచ్చితంగా ఎప్పటికప్పుడు గ్రామస్థులే చేసుకునే పద్ధతిలో దానిని ఏర్పాటుచేసుకున్నటువంటి పద్ధతిని వారు మొదలుపెట్టారు॥ కనుక We are really impressed by that method. దానికోసం ఇక్కడ విలేజీ బెనిఫిషరీ కమిటీని వొండు పరిచాము॥ దానిలో ఎంతమంది సభ్యులు అనేది రూలు మేకింగ్ పవర్ క్రింద రూల్స్‌లో తెస్తాము॥ ఆ రూల్సు ఖచ్చితంగా శాసనసభ ముందుకు వస్తాయని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొని వస్తూ దీనిని ఆమోదించవలసినదిగా కోరుతున్నాను॥

(ఇంటరప్షన్స్)

శ్రీ కె॥ విద్యాధరరావు:– అధ్యక్షా, మేము మాట్లాడతాము॥

మిస్టర్ స్పీకర్:– మీరు కొంచెము అర్థం చేసుకోండి॥ దీనిని సెలక్ట్ కమిటీకి పంపించాలని అన్నారు, పంపించడం జరిగింది॥

Sri K. Vidyadhara Rao:- Basically, there are 3-4 issues on which we seek clarification. It is an important Bill. You can't rush like that. మీరు అవకాశం ఇవ్వండి॥ పంచాయతీ రాజ్ బిల్లు వచ్చినప్పుడు మీతో చెప్పాను॥ మాకు 24 గంటల సమయం కావాలని చెప్పాము॥ ఇది తొందర పడి మేము చెప్పేది కాదు॥ ఇప్పుడు ముందు శ్రీ కర్రా సుబ్బారెడ్డిగారు మాట్లాడతారు॥ తరువాత ఒకరిద్దరు మాట్లాడతారు, అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను॥

మిస్టర్ స్పీకర్:– ఒకరిద్దరు మాట్లాడితే ఏమీ కాదు కాని మొత్తం మాట్లాడ డానికి లేస్తున్నారు॥

శ్రీ కె॥ విద్యాధరరావు:– తప్పదు సార్॥ ఇది ముఖ్యమైన బిల్లు॥ Ycu cannot rush up.

శ్రీ డి॥కె॥ సమరసింహారెడ్డి:– అధ్యక్షా, సెలక్ట్ కమిటీలో వారికి సంబంధించి ఇద్దరు సభ్యులున్నారు॥ వారు ఇచ్చినటువంటి డిసెంట్ నోటును కూడా తమ ముందు ఒక్క అక్షరం వొల్లిపోకుండా ఒక్కొక్క అంశాన్ని నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ చెప్పాను॥ క్లాజ్ వైజ్ నేను ఎక్స్‌ప్లెయిన్ చేస్తూ చెప్పాను॥ ప్రధానమైన అంశాల మీద యాక్చువల్‌గా చెబితే

అరగంటలో పాస్ చేసుకోవలసిన బిల్లు ఇది· It is almost unanimous. We are sitting with an open mind. Whatever suggestions they gave, we have accepted. అని నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను· No Government has functioned in the way, in which we are functioning. You have to congratulate.

Sri K. Vidyadhar Rao:- We have to go on record, and discuss.

Mr. Speaker:- If you want clarifications, you may wait, he would give. I never said you should not discuss. First let the Minister complete.

శ్రీ కె· విద్యాధరరావు:- మేము డిస్కస్ చేయాలి·

Mr. Speaker:- He is ready to discuss.

శ్రీ పి· శేషిరెడ్డి (పత్తికొండ):- అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను· మండల పరిషత్‌లకు, జిల్లా పరిషత్‌లకు కాబోయే అధ్యక్షులు డైరెక్టుగా ఎన్నికకాబడతారా? లేక ప్రాదేశిక నియోజకవర్గాలద్వారానే వారు ఎన్నిక అవవలసి ఉంటుందా? ఈ ప్రాదేశిక నియోజకవర్గాలను ఏ విధంగా నిర్వహించబోతున్నారు? ఒక్కొక్క మండలంలో ఎన్ని ప్రాదేశిక నియోజక వర్గాలు ఉంటున్నాయి? జిల్లాపరిషత్‌లకు కూడా ప్రాదేశిక నియోజకవర్గాలను ఏవిధంగా విభజిస్తున్నారు అనే విషయాన్ని బిల్లులో క్లియర్‌గా చెప్పలేదు· దయచేసి మంత్రిగారు దానిని గురించి చెప్పాలని కోరుతున్నాను·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, నేను ఆ అంశం ఎక్స్‌ప్లెయిన్ చేసాను· మళ్లీ గౌరవ సభ్యులకు తాము కోరితే నేను చెబుతాను· ప్రాదేశిక నియోజకవర్గాల నుంచి ఎన్నిక కావలసి ఉంటుందని నేను మనవిచేసాను· జిల్లా పరిషత్‌కు ప్రతి మండలం ఒక ప్రాదేశిక నియోజకవర్గం అవుతుంది· మండల పరిషత్‌లో 3 వేల నుంచి 4 వేల ప్రజల వరకు ఒక్కొక్క ప్రాదేశిక నియోజకవర్గం ఏర్పడుతుంది·

శ్రీ కె· సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):- అధ్యక్షా, మా పార్టీ సభ్యులు ఎలాగు డిసెంట్‌ను తెలియజేసారు· మా పార్టీ సభ్యులు చెప్పిన విషయాలను మీరు ఒప్పుకోకపోవచ్చు కాని దీనిలో కొన్ని లూప్‌హోల్స్ వున్నాయి· అవి మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తాను· సబ్జక్ట్ టు కరక్షన్ – క్లాజు 180 ఉంది· One member shall be elected to the Zilla Panchayat from each territorial constituency,

specified in 170.... ఎవరు ఓటర్సు? There is no clause prescribed. ఈ జిల్లా పరిషత్ మెంబర్స్‌ను ఎవరు ఎన్నుకోవాలి అనే విషయం ఇందులో లేదు· ఎవరు ఓటర్స్ అన్న విషయం ఈ బిల్లులో లేదండి· There is no specific clause stating that so and so voters will elect Z.P. Members. One member has to be elected as Z.P. Chairman. ఎవరు ఎన్నుకోవాలి అనే విషయం లేదు· ఆ 180 క్లాజు చూడండి· అలాగే క్లాజు 151 ఉంది· With regard to Section 151 (Election of Members from territorial constituencies).

Mr. Speaker:- Let the Minister explain.

Sri K. Subbareddy:- 151 (1) one Member shall be elected to the Mandal Panchayat from each territorial constituency specified in section 150 by the method of secret ballot, from among persons who are registered voters in the Mandal Panchayat. అంటే దీనిలో వారి ఉద్దేశమేమిటంటే మండలాలలో వున్న ఓటర్లందరూ ఆ టెరిటోరియల్ కానిస్టిట్యూయెన్సీ నుంచి ఒక మెంబర్‌ను ఎన్నుకోవాలా లేకపోతే టెరిటోరియల్ కానిస్టిట్యుయెన్సీలో వున్న ఓటర్స్ ఆ మెంబర్‌ను ఎన్నుకోవాలా అనేది డౌట్‌ఫుల్‌గా ఉంది, క్లియర్ చేయండి· 'from among persons who are registered voters in the Mandal Panchayat.' అంటే మండల్ల పరిధిలో వున్న ఓటర్లందరూ టెరిటోరియల్ కానిస్టిట్యూయెన్సీనుంచి ఒక మెంబర్‌ను ఎన్నుకోవాలి అన్నారు, ఇది ఇంప్లిమెంట్ చేయడానికి వీలులేదు· టెరిటోరియల్ కానిస్టిట్యూయెన్సీలో ఉన్న ఓటర్స్ మాత్రమే ఎన్నుకోవాలని ఉండాలి· దయచేసి ఈ రెండు వర్డ్‌ను సరిచేయాలని చెపుతున్నాను, ఎవరు ఎన్నుకోవాలి? whether the voters in the territorial constituency of voters in the Mandal.... వారు ఎన్నుకోవాలా ఆ మెంబర్‌ను? ఈ రెండు దయచేసి చూడమనండి, నేను చెప్పింది సబబుగా ఉంటే ఎమెండ్‌మెంట్స్ పెట్టమనండి· 3·50 మ·

శ్రీ డి· చినమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, ఒక్కొక్క పంచాయతీలో అనేక పల్లెలు వున్నాయి· మాదగ్గర అయితే 14 తండాలు కలిసి ఒక గ్రామ పంచాయతీ పరిధిలో వున్నాయి· జనాభా తక్కువే ఉండవచ్చు కాని ఏరియా చాలా దూరంగా ఉంది· దూరదూరంగా వుండి ఒకే పంచాయతీ క్రింద వుండడానికి అవకాశంలేనటువంటి ప్రాంతాలు వున్నాయి· అలా కాకుండా వెయ్యి మంది జనాభా అనో లేక 500 మంది జనాభా అనో నిర్ణయంచేసి అంత కంటే ఎక్కువ వున్న వాటిని ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుచేస్తే బాగుంటుంది· పరిపాలనా సౌలభ్యంకోసం ఈ విధంగా చేయాలని కోరుతున్నాను· అదే విధంగా రెవిన్యూ గ్రామ పరిధిలోగల ప్రభుత్వ భూములలో ఫల వృక్షాలుగానీ, ఇతర వృక్షాలుగానీ ఉంటున్నాయి· వాటిద్వారా వచ్చే ఆదాయం పంచాయతీలకు వచ్చేటట్టు చూడాలని కోరుతున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా·····

మిస్టర్ స్పీకర్:– మీరు కమిటీలలో ఉన్నారా?

శ్రీ పి· నాగేశ్వరరావు:– నేనూ, బోడెపూడి వెంకటేశ్వరరావుగారు కమిటీలో మెంబర్స్‌గా వున్నాము· మేము చాలా కష్టపడి బిల్‌ను తయారుచేసాము, చాలా హిండ్రెన్స్‌ను రిమూవ్‌చేశాము· అయితే మాకు వున్న ఒకే ఒక సమస్య ఏమిటంటే మేము సింబల్ గురించి అడిగాము· బిల్లులో ప్రతిఒక్కటీ మేము యాక్సెప్ట్ చేశాము· 73వ కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్‌కు లోబడే ఈ బిల్లును తయారుచేయాలి· దానికి లోబడే తయారుచేశాం, కాబట్టి ఇంతకన్నా మంచి బిల్లు తయారుచేయడం సాధ్యం కాదు· ఒకే విషయం ఏమిటంటే పార్టీ సింబల్ కావాలన్నాం, దాని గురించి మేము డిసెంట్ కూడా పెట్టాం, అది తప్ప ప్రతీది మేము యాక్సెప్ట్‌చేశాం·····

మిస్టర్ స్పీకర్:– ప్రతీది ఒప్పుకొన్నామన్నారు····

శ్రీ పి· నాగేశ్వరారవు:– పార్టీ సింబల్ వుండాలన్నాం, అది తప్ప మిగతావి ఒప్పు కొన్నాం· ఒక టి·డి·పి· వారు డిసెంట్‌కూడా ఉంది, వారు చెప్పవలసింది వారు చెపుతారు· సింబల్ గురించి చెప్పాం, రెండవది ఏమిటంటే విత్‌ఇన్ సిక్స్ మంత్స్ అవుతే కూడా బాగుంటుందని మా అభిప్రాయం· అవి తప్ప ఈ బిల్లు యునానిమస్‌గా పాస్ కావాలనే ఉద్దేశంతో మేము సహకరించేస్తున్నాం·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, జిల్లా పంచాయతీలలో శాసనసభ్యులకు అవకాశం కల్పించారు, అలాంటప్పుడు ఓటింగ్ హక్కు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి?

Sri D.K. Samarasimha Reddy:- Not for the Chair Person but for the other things he will have the voting right. Under the 73rd amendment Chair Person has to be elected from among the territorial constituency. ఎం·ఎల్·ఏ·లు, ఎం·పి·లు ఎక్స్–అపిషియో మెంబర్స్‌గా వున్నారు· except not voting for the Chair Person election.... అనేది తప్ప మిగతా అన్నింటిలో వారికి ఓటింగ్ రైట్ ఇచ్చే పద్ధతిలో చేయడం జరిగింది·

శ్రీ కె· ఎర్రన్నాయుడు:– రెండవది ఏమిటంటే మేజర్ పంచాయతీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ వున్నారు· గ్రామ పంచాయతీలలో ఉన్న విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్స్‌నే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌గా పెడతామన్నారు· నేను మనవిచేసేది ఇది పర్మనెంట్ వ్యవస్థ కాబట్టి వి·డి·ఓ·లను నార్మల్ డ్యూటీస్‌నుంచి డిస్టర్బ్ చేయకుండా రెండు, మూడు పంచాయతీలకు

కలిపి పర్మినెంట్‌గా ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించాలి॰ వారి ఖర్చులను పంచాయతీ ఫండ్స్‌నుంచి భరించాలి, లేదా ప్రభుత్వమే భరించాలి॰ వి॰డి॰ఓ॰ కొన్ని ఫంక్షన్స్‌కు రిస్ట్రిక్ట్ అయ్యారు, అలాంటప్పుడు వీటిని ఆయనను టెంపరరీగా పెడితే పెట్టండి కాని ఇది 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిగే వ్యవస్థ కాబట్టి వారికి పవర్స్ ఇచ్చి రెండు, మూడు పంచాయతీలకు కలిపి ఒక పర్మినెంట్‌గా ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించ మని కోరుతున్నాను॰ దీని గురించి క్లారిఫై చేయాలి॰

శ్రీ కె॰ సాయిరెడ్డి:– అధ్యక్ష, గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖామాత్యుల అధ్వర్యంలో సెలక్ట్ కమిటీవారు ఒక మంచి చట్టాన్ని రూపొందించినందుకు వారిని అభినందిస్తున్నాను॰ ముఖ్యంగా సర్పంచ్ పదవులకు డైరెక్ట్ ఎన్నికలు పెట్టాలన్నది సభ్య లందరి కోరిక॰ దీని గురించి గత సమావేశంలో సభ్యులుచేసిన సూచనలకు అనుగుణంగా బిల్లును రూపొందించినందుకు కమిటీ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను॰ ఇక రెండవ విషయం ఏమిటంటే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన శాసనసభ్యులు, నాయకులు పార్టీ ప్రాతిపదిక మీద ఎన్నికలు నిర్వహించాలని కోరారు॰ అయితే నేను ఏ పార్టీకి చెందిన వాడిని కాబట్టి పంచాయతీరాజ్ సంస్థలలో, కోఆపరేటివ్ సంస్థలలో రాజకీయ ప్రమేయం ఉండ కూడదని కోరేవాడిని॰ అందువల్ల పార్టీ ప్రాతిపదికతో నిమిత్తం లేకుండా ఎన్నికలు జరప డానికి నిర్ణయించినందుకు కూడా నేను మంత్రిగారినీ, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను॰ ఇక ఇందాక చినమల్లయ్యగారు చెప్పినట్టు గ్రామ పంచాయతీ ఏర్పాటుకు జనాభా ప్రాతి పదిక కాకుండా డిసెన్స్‌కు కూడా దృష్టిలో ఉంచుకోవాలి అన్నారు॰ అయితే చిన్న చిన్న పంచాయతీలను ఏర్పాటుచేస్తే వాటికి సరైన వనరులు లేక కనీసం కరెంటు బిల్లు కూడా చెల్లించలేని పరిస్థితులు ఉంటాయి కాబట్టి ఈ విషయాలను దృష్టిలోపెట్టుకొని మూడు వేలు, ఐదు వేలు జనాభా వుండాలన్నది పాటించాలి॰ ప్రొవిన్షియల్ కౌన్సిల్ విషయంలో జిల్లా పరిషత్‌లోగల పాపులేషన్ రేషియోనుకూడా సరిగా మూడాలని కోరుతున్నాను॰ అదే విధంగా గ్రామ పంచాయతీలకు సరైన వనరులు ఉండేట్టు చూడడానికి ఆయా పంచాయతీ పరిధిలోగల పండ్ల చెట్లు, ఇతర చెట్లు, అలాగే చేపల చెరువులద్వారా వచ్చే ఆదాయం పంచాయతీలకు వచ్చేట్టు చూడాలి॰ అదే విధంగా మండల పరిషత్ అధ్యక్షులకు, శాసన సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు జిల్లా పరిషత్‌లలో స్థానం కల్పిస్తామన్నారు, సంతోషం॰ అయితే ఎన్నికల విషయంలో సెంట్రల్ చట్టానికి విరుద్ధంగా లేకుండా చూడాలి॰ అందు వల్ల మండల పరిషత్ మీటింగ్స్‌లో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నారా లేదా అనేది దయచేసి చెప్పాలి॰ సర్పంచ్ మండలాలలో, మండల 4.00
అధ్యక్షులకు జిల్లా ప్రజా పరిషత్తులో పాల్గొని ఓటింగు రైటు వున్నదా లేదా దయచేసి సా॰ చెప్పాలి?

శ్రీ జి॰ అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– గతంలో ఎనాక్టమెంటుకు పెట్టే టప్పుడు సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరడం జరిగింది॰ సెలెక్ట్ కమిటీకి పంపించిన

తరువాత చాలా ఇంప్రూవ్‌మెంట్ కనిపిస్తున్నది· అప్పుడు నామినేట్ పద్ధతి అన్నారు – డైరెక్ట్‌ను ఎలక్షన్స్ లేవన్నారు· సెలెక్ట్ కమిటీకి పంపించిన తరువాత అన్ని పొలిటికల్ పార్టీలు చాలా చక్కటి అడ్వయిజెస్ యిచ్చారు· గవర్నమెంట్ కూడా డైరెక్ట్ ఎలక్షన్ గతంలో మాదిరిగా ఒప్పుకున్నారు· నామినేషన్‌కు బదులుగా కోఆప్షన్ పెట్టారు· చాలా సంతోషకరమైన విధానం· యింతకు ముందు కూడా డి·సి·సి·లో కోఆప్షన్ విధానం వుండేది· అటువంటిది పెట్టడం జరిగింది· మా తాలూకా మెంబర్స్ డిసిడెంటు తెలియచేశారు· ముఖ్యంగా చెప్పాలంటె, ఫ్యామిలీ వెల్‌ఫేర్ గురించి – ఒక సంవత్సరం వరకు వుంచి, ఆ తరువాత ఇద్దరు పిల్లల కంటె ఎక్కువ వుంటె డిస్‌క్వాలిఫికేషన్ పెట్టారు· మా పార్టీ వారు కూడా చెప్పారు· మద్యపాన నిషేధం గురించి అందరూ ఆలోచిస్తున్న విషయం· మద్యం సేవిస్తే కూడా డిస్‌క్వాలిఫై చేయాలి· ఛైర్మన్లకు పవర్స్ యివ్వాలి· డిస్ట్రిక్ట్ పంచాయత్స్ ఆఫీసర్ ఆయన అధీనంలో పెట్టాలి· కలెక్టర్ చేతిలో పెట్టకూడదు· డిసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ చేయాలి·

శ్రీ పి· శేషిరెడ్డి:– అధ్యక్షా, సమగ్ర చట్టాన్ని తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను· రాబోయే కాలంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకుని కంటెస్ట్ చేయబోయే క్యాండిడేట్‌కు యిద్దరు కన్నా ఎక్కువ పిల్లలు వుంటె అనర్హులుగా చేస్తూ చట్టాన్ని తీసుకువచ్చినందుకు మంత్రిగారిని నిజంగా అభినందించాలి· కాని, ప్రభుత్వం ప్రస్తుతం పూర్తి మద్యపాన నిషేధం ప్రవేశపెట్టబోతోంది భవిష్యత్తులో కూడా యీ మద్యరహిత సమాజాన్ని స్థాపించాలనేటటువంటి ప్రభుత్వ కృషికి అనుగుణంగా త్యాగే వారిని – సారాని ఇతర మద్యపానం చేసే వారిని గాని అనర్హులుగా ప్రకటించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్ (డోర్నకల్):– మండల ప్రజాపరిషత్ అధ్యక్షులుగా ఎన్నికైన తరువాత ఖాళీ అయితే ఎన్నికలు జరిపిస్తారా? అట్లాగే వుంచుతారా? రెండు – ఎం·ఎల్·ఏ·కు వారి నియోజకవర్గ పరిధిలో వుండె ఏ ఒక్క మండలంలోన్నైనా ఓటింగ్ హక్కు కల్పించారా? ఎం·ఎల్·ఏ·కు గాని, ఎం·పిస్·కు గాని ఓటింగు హక్కు కల్పిస్తే బాగుంటుంది·

Sri D.K. Samarasimha Reddy:- With all humility at my command I have to submit to this House through you that whatever doubts are expressed by Members, most of them have been taken care of in this Bill. I feel they must have read the Bill. They might forgotten and if they refresh their memory, they will remember. Let them go through the material. It is incorporated in the Select Committee recommendations of the Bill.

శ్రీ కె॥ విద్యాధరరావు:- అధ్యక్ష, యీ బిల్లుయొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమి అంటే....

శ్రీ పి॥ కృష్ణమూర్తి (బందరు)- అధ్యక్ష

మిస్టర్ స్పీకర్:- కోపానికి రాకుండా అర్థం చేసుకోండి॥ నేను ఒకరికి, ఒకరికి యిస్తున్నాను॥

శ్రీ కె॥ విద్యాధరరావు:- బిల్లు యొక్క ఉద్దేశ్యం ఏమిటంటె, అధికార వికేంద్రీకరణ చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ తీసుకురావడం జరిగింది॥ ముఖ్యంగా 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపాలని, స్థానిక సంస్థలను బలపరచాలని అధికార వికేంద్రీకరణ చేయాలని, అదే విధంగా, యీ బిల్లును మీరు సెలెక్ట్ కమిటీకి రెఫర్‌చేయడం అన్ని రాజకీయ పక్షాల సూచనలను అంగీకరించడం జరిగింది॥ ఇక్కడ, ముఖ్యంగా మూడు విషయాలున్నాయి॥ గ్రామ పంచాయతీ సర్పంచును ఎన్ను కున్నాక మళ్ళీ ప్రత్యేకంగా బెనిఫిషరీస్ కమిటీ ఒకటి నిర్ణయించారు॥ దానికి రూల్స్ తరువాత ఫ్రేమ్ చేస్తామని అన్నారు॥ సర్పంచ్‌ను డైరెక్ట్‌గా ఎలక్షన్ ద్వారా గ్రామ ప్రజలు ఎన్నుకున్న తరువాత మళ్ళీ ప్రత్యేకంగా బెనిపిషరీ కమిటీ గ్రామాభివృద్ధి కోసం ఏర్పాటు చేయాలనే ఆలోచన సరైంది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను॥ గతంలో విలేజీ డెవలప్‌మెంట్ కమిటీస్ వుండేవి॥ ఏదైనా వర్కు టేకప్ చేయాలంటె, డెవలప్‌మెంట్ కార్యక్రమం చేయాలంటె విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ద్వారా టేకప్ చేయడం, ఎగ్జిక్యూట్ చేయడం జరిగేది॥ ఇప్పుడు ప్రత్యేకంగా బెనిఫిషరీ కమిటీని నిర్ణయించి దాని ప్రకారంగా రూల్సు క్రొన్ని ఏర్పాటు చేస్తా మనడం కానిస్టిట్యూషన్‌కు వ్యతిరేకం- ఒకసారి ఆలోచించాలి॥ He must have the powers to decide and he should have the control. Don't try to minimise the authority of the Sarpanch who is elected directly. కాబట్టి, దయచేసి Do not try to minimise the authority of the Sarpanch. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మండల పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గురించి కూడా చెప్పారు॥ ప్రతిపక్షాల వారు కూడా సూచనచేశారు॥ He should be under the administrative control of the Z.P. Chairman. అపరేటివ్ కంట్రోల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ క్రింద వుండాలే కాని ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం వుండ కూడదనే విషయం గమనించవలసిందిగా మనవిచేస్తున్నాను॥ అన్ని పార్టీల వారు సూచనలు 4.10 చేశారు॥ ఈనాడు పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్స్ కానీ, మండల్ టెరిటోరియల్ మెంబర్స్ సా॥ కానీ, జిల్లా పరిషత్ టెరిటోరియల్ మెంబర్స్ కాని They should be elected on party symbol and on party basis. అని అడిగాము॥ ఎందుకు పార్టీ బేసిస్ కావాలని అడిగామో గమనించవలసిందిగా కోరుతున్నాను॥

Mr. Speaker:- You were also a Member.

Sri K. Vidyadhara Rao:- I was not there. I was appointed without my knowledge. I have proposed Sri Yethiraja Rao. Unfortunately, it took lot of time to replace with Sri Yethiraja Rao. It is not my fault. If party simble is there, there will be accountability to the Party. ఎప్పుడయితే ప్రజలు ఎన్నుకున్నారో – పంచాయతీ బోర్డ్ ప్రెసిడెంట్స్ కానివ్వండి, మండల్ టెరిటోరియల్ మెంబర్స్ కానివ్వండి, జిల్లా పరిషత్ టెరిటోరియల్ మెంబర్స్ కానివ్వండి, వారిని ప్రజలు ఒకసారి ఎన్నుకున్న తరువాత యిష్టానుసారం వ్యవహరించకుండా ఎప్పుడయితే పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా వారు వ్యవహరిస్తారో, అప్పుడు డిస్‌కాలిఫికేషన్ యాక్ట్ ప్రకారం They have authority over the party members. అలా కాకుండా, అంటే పార్టీ సిస్టం కాకుండా, డైరెక్ట్ ఎన్నిక పెడితే They do not come under the scrutiny of the political parties. They are affiliated to the Party, accountable to the Party. పార్టీ సిస్టం వుండదు కాబట్టి వీరు ప్రజా వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఏమీ చేయాలనేది వుండదు· పార్టీ సిస్టం పెడితె పార్టీల కంట్రోల్ వుంటుంది కాబట్టి ఈ రకంగా ఎకౌంటబిలిటీ ఎక్కువ వుంటుంది కాబట్టి పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నారు· ప్రజాస్వామ్యంలో ప్రజలే తీర్పు యిస్తారు· పార్టీ విధానాలు, సిద్ధాంతాల పైన ప్రజల తీర్పు కోసం పోతున్నాము· మనం నడుస్తున్న విధానం సరి అయినదా, కాదా అనేది తెలుసుకోవడం ఈ ఎన్నికల ద్వారానే రాజకీయ పక్షాలకు సాధ్యం అవుతుంది· స్థానిక సంస్థల ఎన్నికలు కూడా పార్టీ సిద్ధాంతం మీదనే పెట్టాలని, తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను· విలేజ్ ఎడ్వయిజరీ కమిటీ, అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు వుండాలని, పార్టీ సిస్టం ఎన్నికలు వుండాలని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ పి· కృష్ణమూర్తి:– అధ్యక్షా, క్లాజ్ 150లో మండలాలకు, టెరిటోరియల్ కాన్‌స్టిట్యూయెన్సీలకు మూడు వేలు, నాలుగు వేలు జనాభా అన్నారు· కానీ జిల్లా పరిషత్తులకు ఎంత జనసంఖ్య అన్నది చెప్పలేదు· రెండు – పిల్లలను గురించి ఆందోళనగా వుంది· ముగ్గురు పిల్లలు వుంటే అది డిస్‌క్వాలిఫికేషన్ అవుతుంది· కవలలు, ముగ్గురు, నలుగురు కూడా పుడుతున్నారు· ఆ పెడితే ఏమి చేయాలి? అధ్యక్షా, తమరు మా రెస్క్యూకి రావాలి· రెండు కాన్పులు అని పెడితే సరిపోతుంది· అది కూడా పరిగణనలోనికి తీసుకోవాలి· మద్యపానం విషయంలో మన ప్రభుత్వం టోటల్ ప్రొహిబిషన్ పెట్టాలనే ఉద్దేశ్యంతో వుంది· సారాయి త్రాగే వారిని, ఆ వ్యాపారం చేసే వారిని, అమ్మే వారిని డిస్‌క్వాలిఫై చేయాలని, ఆ విధంగా ఎమెండ్‌మెంట్ తేవాలని కోరుతున్నాను· మూడు – కోఆప్టెడ్ మెంబర్స్, మండల్స్‌లో ఎలెక్ట్ అయి వచ్చిన సభ్యుల మాదిరిగా, కోఆపరేటివ్ సొసైటీస్‌లో మాదిరిగా, కాంటెస్ట్ చేసే అవకాశం వుందా? అతను ఎలక్టెడ్ మెంబర్,

నామినేటెడ్ మెంబర్ కాదు॥ మండల్ పరిషత్ మెంబర్స్‌చే ఎలక్ట్ కాబడిన వారికి అవకాశం యిస్తారా? విలేజ్ ఎడ్వయిజరీ కమిటీల విషయంలో నాకు చాలా అనుభవం వుంది॥ మేము గ్రామాల నుండి వచ్చిన వారమే॥ పెద్దలు నలుగురు కూర్చుంటారు॥ వారి పాట 400 రూపాయలు పెడతారు॥ ప్రెసిడెంటు పాట రూ॥ 4,000 పెడతారు॥ అటువంటివి కాకుండా ఖచ్చితంగా రూల్స్ వర్తింపచేయాలని పంచాయతీరాజ్ మినిస్టర్‌గారిని కోరుతూ ఈ యాక్ట్ తీసుకువచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను॥

